www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

13వేల అడుగుల ఎత్తులో.. 2 వరుసల్లో

అరుణాచల్‌లో సెలా టన్నెల్ ప్రారంభించిన మోదీ
ఈ బృహత్తర ప్రాజెక్టు పొడవు 12 కిలోమీటర్లు
ఏడాది అంతా చైనా సరిహద్దులకు బలగాలు,
ఆయుధ సామగ్రిని తరలించడానికి అవకాశం
మోదీ గ్యారెంటీలకు ఈశాన్యమే రుజువు
కాంగ్రెస్ 20 ఏళ్లలో చేయలేనిది ఐదేళ్లలో చేశాం
అరుణాచల్, అసోం పర్యటనల్లో ప్రధాని వ్యాఖ్యలు

14



ఆదివారం | 10-3-2024 | పేజీలు: 14+ 28 పేజీల ఆదివారం అనుబంధం | వెల (Price) : Rs. 8.00 | సంపుటి (Volume) : 64 సంచిక (Issue) : 325 | శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, మాఘమాసం, బహుళపక్షం; తిథి: అమావాస్య మ. 2.29 తదుపరి పాడ్యమి; నక్షత్రం: పూర్వాభాద్ర రా. 1.56 తదుపరి ఉత్తరాభాద్ర; వర్జ్యం: ఉ. 10.32-11.56; దుర్ముహూర్తం: సా. 4.46-5.34; అమృతఘడియలు: రా. 6.56-8.20; రాహుకాలం: సా. 4.30-6.00; సూర్యోదయం: 6.31; సూర్యాస్తమయం: 6.21 | హైదరాబాద్ సిటీ*

Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

మా ప్రభుత్వాన్ని కూల్చే
మొనగాడున్నాడా?

టచ్ చేస్తే మా కార్యకర్తలు గొయ్యిలో పాతి పెడతారు.. కేసీఆర్ ఫాంహౌస్‌లో ఇటుక పెళ్లలూ మిగలవు

అసెంబ్లీకి వచ్చే దమ్ము లేదు.. మా కళ్లలోకి చూసే ధైర్యం లేదు
ధర్నా చౌక్ వద్దన్న వాళ్లే ఇప్పుడు అక్కడ ధర్నాలు చేస్తున్నారు
కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రిజర్వేషన్ లెక్కలు చెబుతా
లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో డిపాజిట్లు వస్తాయేమో చూసుకోండి
మోదీని బండకేసి కొట్టేందుకు తెలంగాణలో ప్రజలు సిద్ధం
ఆయన సంసారం సక్కగా లేకే అతుకుల బొంతలా పొత్తులు
అభివృద్ధిని అడ్డుకుంటే నగర బహిష్కరణ తప్పదు: సీఎం రేవంత్
డబుల్ డెక్కర్ కారిడార్ ప్రారంభంతోపాటు
పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి


మేడ్చల్ ప్రజాదీవెన సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, మేడ్చల్, ఉప్పల్, హైదరాబాద్ సిటీ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తల కష్టంతో.. సంపూర్ణ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే మొనగాడు ఈ రాష్ట్రంలో ఉన్నాడా!? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీకి వచ్చి మాట్లాడే దమ్ము లేదని, తమ కళ్లల్లోకి చూసే ధైర్యం లేదని, కానీ, సర్కారు ఆరు నెలల్లో కూల్తదని, మూడు నెలల్లో పోతదని అంటున్నారని కేసీఆర్‌ను ఉద్దేశించి దుయ్యబట్టారు. "దోచుకుని దాచుకున్న డబ్బుతో ఏమైనా చేయవచ్చనే భ్రమలో ఉన్నవారే ప్రభుత్వాన్ని కూలగొడతామని అంటున్నారు. ఒకవేళ పడగొట్టాలనే ఆలోచన చేస్తే ఇక్కడికి కూతవేటు దూరంలోనే ఫాంహౌజ్ ఉంది. కాంగ్రెస్ కార్యకర్తలు అనుకుంటే ఫాంహౌజ్ గోడలు కాదు ఇటుక పెళ్లలు కూడా మిగలవు బిడ్డా. మా కార్యకర్తలు తలచుకుంటే గొయ్యి తీసి పాతి పెడతారు. మేం మంచోళ్లం కాబట్టే మీరు ఇంకా బజార్లో తిరుగుతున్నారు. ప్రతిపక్షంలోనే భయపడలేదు. ఇప్పుడు అధికారం మాదే. మాతో

మిగతా 13వ పేజీలో...

మిగిలిన 2 గ్యారెంటీలకు శ్రీకారం

రేపు భద్రాద్రిలో 'ఇందిరమ్మ ఇల్లు' ప్రారంభం
12న మహిళలకు రూ.2,500 సాయం?
పరేడ్ గ్రౌండ్‌లో ఎస్‌హెచ్‌జీ మహిళల సదస్సు
అక్కడే వడ్డీ లేని రుణాలపైనా సీఎం ప్రకటన
సదస్సుకు ముందు మంత్రివర్గ సమావేశం
గవర్నర్ కోటా ఎమ్మెల్సీ, రైతు భరోసాలపై చర్చ!

ఆర్టీసీ ఉద్యోగులకు
21% ఫిట్‌మెంట్

జూన్ 1 నుంచి అమలు
53,071 మందికి లబ్ధి
ఏటా రూ.418కోట్ల భారం
ప్రభుత్వంలో విలీనాన్ని పరిశీలిస్తున్నాం: పొన్నం

15 మంది జంప్..!

కొత్త పలుకు



లోక్‌సభ ఎన్నికలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ విషమ పరీక్షగా ఉండబోతున్నాయి. దశాబ్దం తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సుస్థిరంగా కొనసాగాలంటే ఆ పార్టీకి యాభై శాతానికి పైగా లోక్‌సభ సీట్లు లభించాలి. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా ఎదగాలంటే ఇప్పుడు ప్రధాన ప్రతిపక్ష స్థానాన్ని కొట్టేయాలని చూస్తున్న భారతీయ జనతా పార్టీ, తన ఆకాంక్ష నెరవేరాలంటే కనీసం ఐదారు స్థానాలు గెలుచుకోవాలి. మూడు నెలల క్రితం అధికారాన్ని కోల్పోయిన భారత రాష్ట్ర సమితిది మరీ విచిత్రమైన పరిస్థితి. లోక్‌సభ ఎన్నికల్లో కనీసం రెండు మూడు స్థానాలైనా గెలుచుకొని సగం పైగా స్థానాలలో ద్వితీయ స్థానంలో నిలబడని పక్షంలో ఆ పార్టీ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది.

ప్రధాన పోటీ కాంగ్రెస్-బీజేపీ మధ్యనే కేంద్రీకృతం అయిందన్న అభిప్రాయం బలంగా వ్యాపించడం వల్ల బీఆర్ఎస్ శ్రేణుల మనోస్థైర్యం సన్నగిల్లుతోంది. సిట్టింగ్ ఎంపీలు కొందరితో పాటు మాజీ ఎంపీలు సైతం పార్టీని వదిలి బీజేపీలో చేరుతున్నారు. ఎన్నికల వరకు ఎమ్మెల్యేలు అందరూ ఐక్యంగా పార్టీకి అండగా ఉంటారా? ఉండరా? అన్న సందేహాలు కూడా మొదలయ్యాయి. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ముఖ్యులతో టచ్‌లోకి వెళ్లారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తమవైపు తిప్పుకొనే విషయంలో ఇంతకాలం విముఖంగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాజాగా మనసు మార్చుకున్నట్టు తెలిసింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రభుత్వం సుస్థిరంగా ఉండాలంటే పార్టీ బలాన్ని పెంచుకోవాల్సిన అవసరాన్ని ఆయన గుర్తించారు.

తాజా సమాచారం ప్రకారం జంట నగరాలు, రంగారెడ్డి జిల్లాల నుంచి గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలలో అత్యధికులు కాంగ్రెస్ పార్టీతో టచ్‌లోకి వెళ్లారు. చేరికలకు తలుపులు తెరిస్తే గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు ఒక్క ఎమ్మెల్యే కూడా మిగలకపోవచ్చునని అంటున్నారు. ప్రస్తుతానికి ఇద్దరు మినహా మిగతా వారంతా కాంగ్రెస్‌లో చేరడానికి సుముఖత వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుత సమాచారం ప్రకారం పదిహేను మందికి పైగా ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిపోవడానికి సిద్ధంగా ఉన్నారు. లోక్‌సభ ఎన్నికలలోపే ఈ చేరికలు జరిగిపోతే భారత రాష్ట్ర సమితికి కోలుకోలేని దెబ్బ తగులుతుంది.

తన పార్టీ నుంచి వలసలను నిరోధించడానికి కేసీఆర్ ఏం చేస్తారో చూడాలి. లోక్‌సభ ఎన్నికల్లో కనీసం పది స్థానాలను హస్తగతం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం రేవంత్ రెడ్డి వ్యూహాన్ని సిద్ధం చేస్తున్నారు.

గత ఎన్నికల్లో నాలుగు సీట్లు గెలుచుకున్న బీజేపీ ఇప్పుడు అంతకంటే ఎక్కువ సీట్లు నెగ్గడం కోసం పావులు కదుపుతోంది. ఐదు, అంతకు మించి సీట్లు గెలుచుకోగలిగితే రాష్ట్రంలో బీజేపీ ప్రధాన ప్రతిపక్షంగా అవతరిస్తుంది.

లోక్‌సభ ఎన్నికల తర్వాత బీజేపీ నుంచి ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడమే సీఎం రేవంత్ సమర్థతకు గీటురాయి కానుంది. బీజేపీ మాత్రం సేఫ్ జోన్‌లో ఉంది. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఏర్పాటు దాదాపు ఖాయంగా కనిపిస్తున్నందున ఆ పార్టీ నేతలు సమరోత్సాహంతో ఉన్నారు. అసలు సిసలు విషమ పరీక్షను కేసీఆర్ ఎదుర్కోబోతున్నారు. ఉద్యమ సమయంలో, అధికారంలో ఉన్న తొమ్మిదిన్నరేళ్లలో అపర చాణక్యుడిగా, రాజకీయ గండరగండడుగా పేరొందిన కేసీఆర్ ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల తర్వాత పార్టీని నిలబెట్టుకోగలరా? లేదా? అన్న పరీక్షను ఎదుర్కోబోతున్నారు.

రెండవసారి అధికారంలోకి వచ్చాక టీడీపీని, చంద్రబాబును ఈసడించుకున్న కేసీఆర్, ఇప్పుడు అదే టీడీపీని ప్రేరణగా తీసుకొని ప్రతిపక్షంలో రాణిద్దామని చెప్పడం కాలమహిమే!

ఈసీలో కలకలం!

ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ అనూహ్య రాజీనామా

లోక్‌సభ ఎన్నికల ముంగిట సంచలనం
గత నెలలో మరో కమిషనర్ పదవీ విరమణ
ఎన్నికల సంఘంలో మిగిలింది సీఈసీ ఒక్కరే
కొత్త కమిషనర్ల నియామకానికి సిద్ధం
గోయల్ రాజీనామాపై ప్రతిపక్షాల ధ్వజం
ఆయన నియామకమూ వివాదాస్పదమే
2022లో స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన
మరుసటి రోజే కమిషనర్‌గా నియామకం
అప్పట్లో కేంద్రాన్ని తప్పుబట్టిన సుప్రీంకోర్టు
ఈ పరిణామం ఆందోళనకరం: కాంగ్రెస్
ఎన్నికల కమిషన్‌లో ఒక్కరే ఉన్నారు: టీఎంసీ
14-16 తేదీల మధ్యన
ఎన్నికల షెడ్యూల్ ప్రకటన!
వచ్చే నెలాఖరులో ఏపీలో పోలింగ్



న్యూఢిల్లీ, మార్చి 9: లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ మరికొన్ని రోజుల్లో విడుదల కానున్న తరుణంలో సంచలనం చోటు చేసుకుంది. ఎన్నికల సంఘం (ఈసీ) కమిషనర్ అరుణ్ గోయల్ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. అరుణ్ గోయల్ రాజీనామాతో ఈసీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాత్రమే మిగిలారు. ఇద్దరు కమిషనర్లలో ఒకరైన అనూప్‌చంద్ర పాండే గత నెలలో రిటైరయ్యారు. అరుణ్ గోయల్ పదవీ కాలం 2027 డిసెంబరు 5వ తేదీ వరకు ఉంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో సీఈసీ రాజీవ్ కుమార్ పదవీ విరమణ చేసిన తర్వాత ఆ పదవిని అరుణ్ గోయల్ చేపట్టే అవకాశం కూడా ఉంది. కానీ, ఆయన హఠాత్తుగా రాజీనామా చేయటం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశం అయ్యింది. ఆయన రాజీనామాకు గల కారణాలేమిటో వెల్లడి కాలేదు. 2022 నవంబరులో ఎన్నికల కమిషనర్‌గా అరుణ్ గోయల్ నియామకం కూడా వివాదాస్పదమైంది. 1985 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన అరుణ్ గోయల్ కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. రిటైర్మెంట్‌కు కేవలం ఆరు వారాల వ్యవధి మిగిలి ఉండగా.. 2022 నవంబరు 18న స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. ఆ మరుసటి రోజే ఆయనను కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమిషనర్‌గా నియమించింది. దీనిని వ్యతిరేకిస్తూ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ సంస్థ

మిగతా 14వ పేజీలో...

ఎన్డీయేలోకి టీడీపీ

ఏపీలో బీజేపీతో కుదిరిన పొత్తు

టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి పోటీ.. రాష్ట్రం కోసం.. దేశం కోసమే కలిశాం
మూడు పార్టీల ఉమ్మడి ప్రకటన.. ఈ నెల 17 లేదా 18న కూటమి సభ
చిలకలూరిపేటలో ప్రచార భేరి.. హాజరుకానున్న ప్రధాని మోదీ!

న్యూఢిల్లీ/అమరావతి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీతో తెలుగుదేశం పార్టీ, జనసేనకు పొత్తు కుదిరింది. రానున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఈ మూడు పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయి. జనసేన ఇప్పటికే ఎన్డీయేలో భాగస్వామిగా కొనసాగుతుండగా.. తాజాగా టీడీపీ కూడా చేరింది. పొత్తుకు సంబంధించి మూడు పార్టీల అధ్యక్షులు జేపీ నడ్డా, చంద్రబాబు, పవన్ కల్యాణ్ శనివారం సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఈ పొత్తుకు ఏపీ ప్రజలు హృదయపూర్వకంగా మద్దతిస్తారని, తమ కూటమి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని తెలిపారు. "దేశ ప్రగతి, ఆంధ్రప్రదేశ్

మిగతా 3వ పేజీలో...


శనివారం ఢిల్లీలో అమిత్ షాతో బాబు



బీఆర్ఎస్-బీఎస్పీ పొత్తు ఉండేనా?

పొత్తులుండవన్న మాయావతి
కూటముల్లో కలవమనే చెప్పారు..
బీఆర్ఎస్‌తో పొత్తుపై కాదు: ప్రవీణ్

హైదరాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు కార్యరూపం దాల్చకముందే నీలినీడలు కమ్ముకున్నాయి. దీర్ఘకాలిక వ్యూహంతో బీఎస్పీతో పొత్తు పెట్టుకోవాలనుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రయత్నం నెరవేరడంపై అనుమానాలు తలెత్తుతున్నాయి. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఈ నెల 5న స్వయంగా కేసీఆర్ నివాసానికి

మిగతా 12వ పేజీలో...





అందోలులోని శిల్పాలను పరిశీలిస్తున్న ఈమని నాగిరెడ్డి

అందోలులో వెయ్యేళ్ల నాటి అద్భుత శిల్పాలు!

» అవి 9-11 శతాబ్దాల మధ్య నాటివి: ఈమని నాగిరెడ్డి

జోగిపేట, మార్చి 9: సంగారెడ్డి జిల్లా అందోలులోని రంగనాయకసాగర్ (పెద్దచెరువు) కట్టపైనున్న శిల్పాలు దాదాపు వెయ్యేళ్ల కిందటివని ప్రముఖ పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా సీఈవో డాక్టర్ ఈమని నాగిరెడ్డి తెలిపారు. శనివారం ఆయన ఈ శిల్పాలను పరిశీలించారు. అందోలులోని శ్రీరంగనాథాలయం గోపురం ముందున్న మహిషాసుర మర్దిని తదితర శిల్పాలు.. రాష్ట్రకూటులు, కల్యాణి చాళుక్యుల హయాం క్రీస్తుశకం 9-11 శతాబ్దాల మధ్య చెక్కినవని వెల్లడించారు. అలాగే చెరువుగట్టున నాగులకట్టపై వెలిసిన చెన్నకేశవ, జనార్దన, నాగదేవతల విగ్రహాలు.. కల్యాణి చాళుక్యులు, కాకతీయుల కాలం 11-13 శతాబ్దాల మధ్యవని వివరించారు. చెన్నకేశ విగ్రహం చుట్టూ ఉన్న మకర తోరణం, శ్రీదేవి, భూదేవి దశావతార శిల్పాలకు చారిత్రక ప్రాధాన్యముందన్నారు. ఈ శిల్పాలు అలనాటి అద్భుత శిల్ప కళానైపుణ్యానికి అద్దం పడుతున్నాయని చెప్పారు.

విశాఖకు మరో రెండు వందేభారత్ రైళ్లు

» విశాఖ-పూరి ఒకటి

» సికింద్రాబాద్-విశాఖ మధ్య అదనంగా మరొకటి

విశాఖపట్నం, మార్చి 9(ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర ప్రజలకు మరో రెండు వందే భారత్ రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ రెండూ విశాఖపట్నం నుంచి నడుస్తాయి. పూరి-విశాఖపట్నం స్టేషన్ల మధ్య ఒకటి, విశాఖపట్నం-సికింద్రాబాద్ మధ్య మరొకటి అదనంగా రానుంది. వీటిని ప్రధాని మోదీ ఈ నెల 12న ప్రారంభించనున్నారు. రెగ్యులర్‌గా నడిచే తేదీలను అధికారులు తర్వాత ప్రకటిస్తారు. 20841/20842 నంబరుతో పూరి-విశాఖపట్నం-పూరిల మధ్య శనివారం మినహాయించి వారానికి ఆరు రోజులు వందేభారత్ నడుస్తుంది. 20841 నంబరు రైలు పూరిలో ఉదయం 5.15 గంటలకు బయలుదేరి 11.30 గంటలకు విశాఖపట్నం చేరుతుంది. ఇటు నుంచి 20842 నంబరుతో మధ్యాహ్నం 3.15 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి 11.30 గంటలకు పూరి చేరుకుంటుంది. ఈ రైలు ఖుర్దా రోడ్, బరంపూర్, పలాస, శ్రీకాకుళం రోడ్, విజయనగరం స్టేషన్లలో ఆగుతుంది. విశాఖపట్నం-సికింద్రాబాద్ మధ్య కొత్తగా ప్రారంభించే రైలు 20707/20708 నంబర్లతో గురువారం తప్ప మిగిలిన రోజులు నడుస్తుంది. 20707 నంబరుతో సికింద్రాబాద్‌లో ఉదయం 5.05 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 1.50 గంటలకు విశాఖపట్నం వస్తుంది. 20708 నంబరుతో ఇక్కడ మధ్యాహ్నం 2.35 గంటలకు బయలుదేరి అదేరోజు రాత్రి 11.20 గంటలకు సికింద్రాబాద్ చేరుతుంది. ఈ రైలు వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్లలో ఆగుతుంది.

ఫూలే బీసీ గురుకులాల సంస్థ కార్యదర్శిగా సైదులు

హైదరాబాద్ సిటీ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): మహాత్మా జ్యోతిబా ఫూలే వెనుబడిన తరగతుల గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శిగా ఐఎఫ్ఎస్ అధికారి బి. సైదులు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీచేశారు. సైదులు గతంలో గ్రామీణాభివృద్ధి సంస్థలో జాయింట్ కమిషనర్‌గా సేవలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పలుమార్లు ఉత్తమ అధికారిగా అవార్డులను అందుకున్నారు. ప్రస్తుతం చార్మినార్ జోన్ ముఖ్య అటవీ సంరక్షణాధికారిగా పనిచేస్తున్న సైదులును రాష్ట్రప్రభుత్వం బీసీ గురుకులాల సంస్థ కార్యదర్శిగా నియమించింది.

జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులుగా రాంచందర్, జాటోత్ హుస్సేన్

న్యూఢిల్లీ/ హైదరాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడిగా మహబూబాబాద్ జిల్లాకు చెందిన జాటోత్ హుస్సేన్ నాయక్, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడిగా పెద్దిపల్లి జిల్లాకు చెందిన వడ్డేపల్లి రాంచందర్ నియమితులయ్యారు. ఈ మేరకు కమిషన్ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించాలని కేంద్ర గిరిజన, సామాజిక న్యాయశాఖ శనివారం వారిద్దరికీ లేఖ రాసింది.

ఫిట్‌మెంట్‌పై ఆర్టీసీ ఉద్యోగ సంఘాల హర్షం

హైదరాబాద్, మార్చి9 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించడం పట్ల సంస్థ ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. సర్కారు నిర్ణయాన్ని తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి అశ్వత్థామరెడ్డి, టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి వీఎస్.రావులు స్వాగతించారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) సెక్రటరీ జనరల్ హనుమంతు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రవాణ శాఖ ముఖ్య కార్యదర్శి కెఎస్. శ్రీనివాసరాజు, ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌లు సచివాలయంలో రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్కలను కలిసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. 21 శాతం ఫిట్‌మెంట్‌కు కృషి చేసిన సంస్థ ఎండీ వీసీ సజ్జనార్‌ను బస్‌భవన్‌లో ఆర్టీసీ ఉద్యోగులు, అధికారులు ఘనంగా సన్మానించారు. కాగా, ప్రభుత్వ ఉద్యోగులకు, టీచర్లకు ఇతర అన్ని వర్గాలకు 30 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతమే ప్రకటించడం పట్ల ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్ ఆర్టీసీ బోర్డు మాజీ డైరెక్టర్ ఎం.నాగేశ్వర్‌రావులు అసంతృప్తిని వ్యక్తం చేశారు.

వరంగల్ వాసికి అమెరికా ప్రతిష్ఠాత్మక అవార్డు

» అనిల్ బోయినపల్లికి స్మాల్ బిజినెస్ అవార్డు-2024



హైదరాబాద్, మార్చి 9(ఆంధ్రజ్యోతి): అమెరికాలో స్థిరపడ్డ వరంగల్ వాసి అనిల్ బోయినపల్లికి ప్రతిష్ఠాత్మక పురస్కారం దక్కింది. తమ వ్యాపారంతో అమెరికా ఆర్థికరంగానికి మద్దతుగా నిలుస్తున్న వ్యాపారులకు యునైటెడ్ స్టేట్స్ స్మాల్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ ప్రతి ఏటా అవార్డులను ప్రకటిస్తుంది. ఈ ఏడాదికి అనిల్‌ను ఎంపిక చేశారు. వర్జీనియాలో స్కై సొల్యూషన్స్ పేరుతో కంపెనీ ప్రారంభించి అక్కడి వ్యాపారులకు మద్దతుగా ప్రత్యేక సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేసినందుకు ఈ పురస్కారం ప్రకటించారు. వరంగల్‌కు చెందిన అనిల్ కాకతీయ వర్సిటీలో మాస్టర్స్ పూర్తిచేసి అమెరికాలో స్థిరపడ్డారు. కొన్నేళ్లపాటు వివిధ కంపెనీల్లో పనిచేసి 2008లో సొంతంగా కంపెనీ ప్రారంభించి వర్జీనియా కేంద్రంగా కార్యకలాపాలు అమెరికా అంతటా విస్తరించారు. తనకు ప్రతిష్ఠాత్మక గుర్తింపు లభించడంపై అనిల్ సంతోషం వ్యక్తం చేశారు.

యాదగిరీశుడి బ్రహ్మోత్సవాలు... సీఎం రేవంత్‌కు ఆహ్వానం

యాదగిరిగుట్ట/హైదరాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వార్షిక తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలకు రావాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని దేవస్థాన ప్రతినిధి బృందం ఆహ్వానించింది. ఈ మేరకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శనివారం సచివాలయంలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో రేవంత్‌రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. దేవస్థాన అర్చకులు సీఎం రేవంత్‌రెడ్డికి స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనం చేశారు. అదేవిధంగా మంత్రులు.. శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రధానార్చకులు లక్ష్మీనరసింహాచార్యులు, ఈవో రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

బ్యారేజీలు ఎలా కట్టారు?

భూ పరీక్షలకు డైమండ్ డ్రిల్లింగ్ చేశారా?.. ఏ అంశాల ఆధారంగా డిజైన్లను ఆమోదించారు?

» కాళేశ్వరం ఉద్యోగులను ప్రశ్నించిన ఎన్‌డీఎస్ఏ కమిటీ

హైదరాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): "బ్యారేజీలను ఏ విధంగా కట్టారు? కట్టడానికి ముందు ఇన్వెస్టిగేషన్ జరిగిందా? భూ పరీక్షల కోసం డైమండ్ డ్రిల్లింగ్ చేశారా? ప్లానింగ్ ఏ విధంగా చేశారు? క్వాలిటీ కంట్రోల్ సర్టిఫికెట్లు ఇవ్వడానికి ముందు బ్యారేజీల నిర్మాణాన్ని పరిశీలించారా? పనులు పరిశీలించాకే సర్టిఫికెట్లు జారీ చేశారా?" అంటూ కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణాల్లో పాలుపంచుకున్న ఇంజనీర్లను జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) నిపుణుల కమిటీ ప్రశ్నించింది. శనివారం ఉదయం జలసౌధకు వచ్చిన చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని బృందం ఉదయం 9 నుంచి సాయంత్రం 6:40 గంటల దాకా అధికారులు, ఉద్యోగులను వంతులవారీగా ప్రశ్నించింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం, అన్నారం, సుందిళ్లలో సీపేజీలు బయటపడటంతో.. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు వీటిపై అధ్యయనం చేయడానికి ఎన్‌డీఎస్ఏ కమిటీ రాష్ట్రానికి వచ్చిన విషయం తెలిసిందే. కాగా, గురు, శుక్రవారాల్లో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించిన నిపుణుల కమిటీ శనివారం.. 2016 నుంచి ఇప్పటిదాకా వాటి నిర్మాణంలో భాగస్వాములైన అధికారులతో (సర్వీసులో ఉన్నవారు, పదవీ విరమణ చేసినవారు, బదిలీ అయినవారితో) జలసౌధలో సమావేశమయింది. వారిని ప్రతి అంశంపైనా ప్రశ్నించింది. నిర్మాణ సంస్థల వారిని కూడా ఆరా తీసింది. ఉద్యోగులను ఒక్కొక్కరిని వంతుల వారీగా ప్రశ్నించిన కమిటీ.. ఆ సమయంలో అధికారులెవరినీ లోపలికి అనుమతించలేదు. పైగా, జలసౌధ ఇరువైపులా తలుపులన్నీ మూసేశారు. మీడియా ప్రతినిధులను కూడా అనుమతించకుండా ఆంక్షలు విధించారు.

డిజైన్‌లో సగమే...

బ్యారేజీల నిర్మాణంలో కీలకమైన డిజైన్‌లకు నీటిపారుదల శాఖ సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీవో) అనుమతినివ్వడంతో.. ఏ ప్రాతిపదికన డిజైన్లు సిద్ధం చేశారు? డిజైన్ల ఆమోదం కోసం ఏయే అంశాలను ప్రామాణికం చేసుకున్నారు? భూ పరీక్షల నివేదికలు ఉన్నాయా? వంటి వివరాలను నిపుణుల కమిటీ ఆరా తీసింది. అయితే సీడీవోను పూర్తిస్థాయిలో ఆరా తీయనందున.. డిజైన్లతో సంబంధం ఉన్నవారంతా ఢిల్లీకి రావాలని కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ ఆదేశించారు. దీంతో భారీగా ఫైళ్లు, ఉద్యోగులను తరలించడం ఇబ్బందులతో కూడుకున్న వ్యవహారమని, ఎన్‌డీఎస్ఏ కమిటీయే వీలు చూసుకొని హైదరాబాద్ రావాలని నీటిపారుదల శాఖ అధికారులు కోరగా.. నిపుణుల కమిటీ సమ్మతి తెలిపింది. అయితే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లకు సంబంధించి ఎన్‌డీఎస్ఏ నిపుణుల కమిటీ కోరిన సమాచారం తాలూకు సాఫ్ట్ ఫైళ్లతోపాటు పత్రాలకు సంబంధించిన బ్యాగులను సోమవారం ఢిల్లీకి పంపించనున్నారు.



తాత్కాలిక నివేదిక ఇవ్వండి: ఈఎన్‌సీ

ప్రాణహితకు ఏటా మే నెల నుంచే వరదలు వస్తుంటాయని, ఈలోపు బ్యారేజీకి మరమ్మతులు చేసుకోవడానికి వీలుగా తాత్కాలిక నివేదిక ఇవ్వాలని ఎన్‌డీఎస్ఏ నిపుణుల కమిటీని నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ (జనరల్) జి.అనిల్‌కుమార్ కోరారు. వరదలు వచ్చేలోపు మరమ్మతులు చేసుకుంటేనే బ్యారేజీలను కాపాడుకోగలమని గుర్తు చేశారు. ఈ సందర్భంగా జాతీయ డ్యామ్ సేఫ్టీ చట్టం ప్రకారం నియమించిన డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానల్ (డీఎస్ఆర్‌పీ) నివేదికను ఎన్‌డీఎస్ఏ నిపుణుల కమిటీకి అందజేశారు. అన్నారం, సుందిళ్లలో సీపేజీలను కట్టడి చేయడానికి గ్రౌటింగ్ చేయాలని, మేడిగడ్డ బ్యారేజీ అప్/డౌన్ స్ట్రీమ్ సీసీ బ్లాకులతో పాటు బ్యారేజీ కుంగిన చోట అదనంగా సీకెంట్ పైల్స్, స్టీల్ పైల్స్ వేసి.. తాత్కాలికంగా మరమ్మతులు చేయాలని ఆ కమిటీ నివేదిక ఇచ్చింది. ఇక వానాకాలంలో బ్యారేజీల గేట్లన్నీ తెరిచే ఉంచాలని, వరదలన్నీ పూర్తిస్థాయిలో తగ్గాకే గేట్లు దించాలని కమిటీ గుర్తు చేసింది.

ఆ ఇద్దరు మాజీ ఈఎన్‌సీలు దూరం..

ఎన్‌డీఎస్ఏ నిపుణుల కమిటీతో భేటీకి ఇద్దరు మాజీ ఈఎన్‌సీలు సి.మురళీధర్, నల్లా వెంకటేశ్వర్లు దూరంగా ఉన్నారు. నిపుణుల కమిటీ పిలిస్తే వస్తానని ప్రకటించి.. మురళీధర్ హైదరాబాద్‌లోనే అందుబాటులో ఉండగా, ఆరోగ్యం బాగాలేదని పూర్వ రామగుండం ఈఎన్‌సీ నల్లా వెంకటేశ్వర్లు ముఖం చాటేశారు. కాళేశ్వరంలోని లింక్-1లో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలతోపాటు పంప్‌హౌస్‌లు ఉన్నాయి. లింక్-1 పనులన్నీ నల్లా వెంకటేశ్వర్లు పర్యవేక్షణలోనే జరిగాయి. నల్లా వెంకటేశ్వర్లుపై కేసు పెట్టాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నివేదిక కూడా ఇచ్చింది. పనులు కాకుండానే పూర్తయినట్లు సర్టిఫికెట్లు ఇప్పించడంలో నల్లా వెంకటేశ్వర్లుదే కీలక పాత్ర అని, బ్యాంకు గ్యారంటీలు కూడా రిలీజ్ చేయడం ద్వారా నిర్మాణ సంస్థకు అనుచిత లబ్ధి చేకూర్చారని విజిలెన్స్‌తోపాటు కాగ్ తప్పుబట్టింది.

అక్కడ ఎన్నికలైతే మాకు గృహజ్యోతి ఆపేస్తారా?

» మేము కరెంటు బిల్లులు కట్టం.. సీఎం రేవంత్ స్పందించాలి

» పాలమూరులో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్

» పాలనాపరంగా ఉమ్మడి పాలమూరులో ప్రస్తుత వికారాబాద్‌లోని కొన్ని గ్రామాలు

» వారికి అమలు కాని గృహజ్యోతి..



కులకచర్ల, మార్చి 9: మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వికారాబాద్ జిల్లా ప్రజలకు కూడా గృహజ్యోతి పథకం వర్తించడం లేదు. ప్రస్తుత వికారాబాద్ జిల్లాలోని కొన్ని గ్రామాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా అంతటికీ గృహజ్యోతి పథకం ఈ నెలలో వర్తించదని, కరెంటు బిల్లు కట్టాలని విద్యుత్ శాఖ అధికారులు జిల్లా ప్రజలను కోరుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఫిబ్రవరి 27న గృహజ్యోతి పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించారు. కానీ, మహబూబ్‌నగర్ జిల్లాలో అంతకుముందు రోజే రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎమ్మెల్సీ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేసింది. చౌడాపూర్ మండలం, కొడంగల్ నియోజకవర్గంలోని ఉమ్మడి మద్దూర్ మండలంలో 49 పంచాయతీలు, ఉమ్మడి గ్రాకోస్గి మండలంలో 26 పంచాయతీలు కొత్త జిల్లాల పరంగా వికారాబాద్‌లో విస్తరించి ఉన్నప్పటికీ పాలనాపరంగా ఇవి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్నాయి. దీంతో ఎన్నికల కోడ్ వికారాబాద్ జిల్లాకు కూడా వర్తిస్తుందని అధికారులు చెబుతున్నారు. అందువల్ల గృహజ్యోతి పథకం అమలు కాదని ప్రజలు కరెంటు బిల్లులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారు. అయితే, "పక్క జిల్లాలో ఎన్నికలు జరిగితే మాకేంటి.. మేము బిల్లు చెల్లించేది లేదు" అంటూ వికారాబాద్ జిల్లా ప్రజలు తెగేసి చెప్తున్నారు. ఆందోళన చెందుతున్నారు. దీనిపై సీఎం రేవంత్ స్పందించాలని కోరుతున్నారు.

లోకం తీరు



ఉష్ణోగ్రతలు

కేంద్రం	గరిష్ఠం	కనిష్ఠం
నిజామాబాద్	37.2	20.8
ఆదిలాబాద్	37.0	16.2
హనుమకొండ	36.6	20.7
రామగుండం	37.4	20.8
ఖమ్మం	36.0	25.0

ఢిల్లీ సంఘటన ప్రతి ఒక్కరినీ కదిలించింది: ఒవైసీ



హైదరాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలపై పోలీసులు చేసిన దాడి ప్రతి ఒక్కరినీ కదిలించిందని మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యానించారు. ఈ సంఘటనను ప్రపంచమంతా చూసిందని అన్నారు. ముస్లింలు శుక్రవారం సామూహిక ప్రార్థనల సమయంలో రహదారులపైకి రావడం సర్వసాధారణమైన విషయం అని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ నేతృత్వంలోనే ఢిల్లీలోని యావత్ పోలీసు యంత్రాంగం పని చేస్తుందని అన్నారు. ప్రధాని మోదీ ముస్లింలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, ఘోరాలపై దృష్టి సారించి వాటిని నివారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా, రాష్ట్రంలో రానున్న ఐదేళ్ల పాటు కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉంటుందని అసదుద్దీన్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టే అభివృద్ధి పనులకు తమ మద్దతు ఉంటుందని ఆయన ప్రకటించారు.

ఐక్యరాజ్యసమితిలో 'అరకు కాఫీ'

» మహిళా దినోత్సవాన ప్రత్యేక చర్చ

» గిరిజన మహిళల పాత్రపై అభినందనలు

» భారత నారీ శక్తి అద్భుతమని వక్తల కితాబు

ఐక్యరాజ్యసమితి, మార్చి 9: ఆంధ్రప్రదేశ్‌లోని అరకు లోయలో గిరిజనులు సాగు చేసే 'అరకు కాఫీ'కి అంతర్జాతీయంగా మరో ఘనత దక్కింది. ఐక్యరాజ్య సమితిలో అరకు కాఫీపై ప్రత్యేక చర్చ జరగడంతో పాటు ప్రశంసలు లభించాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఐక్యరాజ్య సమితిలో భారత శాశ్వత ప్రతినిధి బృందం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా 'అరకు కాఫీ ప్రయాణం'పై ప్రత్యేక చర్చ జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఐక్యరాజ్య సమితి నాయకులు అరకు కాఫీని, భారత నారీ శక్తిని ప్రశంసించారు. భారత్ అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు డెన్నిస్ ఫ్రాన్సిస్ అన్నారు. వ్యవసాయం, ఆర్థిక, డిజిటల్ సాంకేతికత, ఆరోగ్యం, విద్య, అంతరిక్షం, విమానయాన రంగాల్లో భారత మహిళలు రాణిస్తున్నారని ప్రశంసించారు. అరకు కాఫీకి అంతర్జాతీయంగా పేరు రావడంలో గిరిజన మహిళలు ఎంతో కృషి చేశారని కొనియాడారు. గిరిజన మహిళల విజయగాథ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ ఏడాది జనవరిలో తాను భారత పర్యటనకు వెళ్లినపుడు 'నారీ శక్తి'ని ప్రత్యక్షంగా చూశానని గుర్తు చేసుకున్నారు. అరకు కాఫీతో ఆ ప్రాంత గిరిజనులకు సాధికారత, గౌరవం లభించాయని వక్తలు పేర్కొన్నారు. అరకు కాఫీ ఎంతో రుచిగా, నాణ్యతగా ఉండేలా గిరిజనులు స్థిరమైన సాగు పద్ధతులు పాటిస్తున్నారని భారత ప్రతినిధి బృందం పేర్కొంది. కాఫీ సాగు నుంచి కోత వరకు ఉత్పత్తి ప్రక్రియలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని వివరించింది.

యువతలో బీపీ, షుగర్

30 ఏళ్లు దాటిన వారిలో ముప్పు .. రాష్ట్రంలో 19 లక్షల మందికి బీపీ

» 10 లక్షల మందికి మధుమేహం

» ఎన్‌సీడీ పరీక్షల్లో విస్తుపోయే లెక్కలు



హైదరాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ఉరకలేస్తున్న యువత ఉడుకు నెత్తురులోకి బీపీ, షుగర్ ప్రవేశిస్తున్నాయి. గుట్టుగా ఒంట్లోకి జొరబడి.. మెల్లగా ఆరోగ్యాన్ని కుదేలు చేస్తున్నాయి. ఎప్పుడో వృద్ధాప్యంలో రావాల్సిన ఈ జబ్బులు.. యుక్త వయస్కుల్లో కనిపించడం కలవరపెడుతోంది. తెలంగాణలో 30 ఏళ్లు దాటిన వారు బీపీ, షుగర్ ముప్పును ఎదుర్కొంటున్నారని వైద్య శాఖ హెచ్చరికలు జారీ చేస్తోంది. 19 శాతం మంది ఆ రెండింటి బారిన పడినట్లు లెక్కలు చెబుతున్నాయి. రాష్ట్రంలో 30 ఏళ్లు దాటిన వారికి వైద్యశాఖ నాన్ కమ్యూనికబుల్ డీసీజెస్(ఎన్‌సీడీ)(అంటు వ్యాధులు కాని రోగాలు) స్ర్కీనింగ్ చేస్తోంది. జనవరి గణాంకాల ప్రకారం 12.4 శాతం మంది రక్తపోటు, 6.6 శాతం మంది షుగర్‌తో బాధపడుతున్నట్లు తేలింది. తెలంగాణలో 30 ఏళ్లదాటిన వారు 1.82 కోట్ల మంది ఉన్నారు. వారందరికీ ఎన్‌సీడీ స్ర్కీనింగ్ చేయాలని వైద్య శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసం ఇంటింటి సర్వే చేస్తోంది. అందులో భాగంగా జనవరి చివరి నాటికి 1.51 కోట్ల మందికి పరీక్షలు చేసింది. అందులో 19.21 లక్షల మందికి బీపీ ఉన్నట్లు తేలింది. 9.98 లక్షల మంది మధుమేహంతో బాధపడుతున్నట్లు వెల్లడైంది. ప్రస్తుతం ఎన్‌సీడీ సర్వే ఇంకా కొనసాగుతోంది.

బాధితుల్లో మెదక్ ఫస్ట్..

రాష్ట్రంలో బీపీ, షుగర్ బాధితులు అత్యధికంగా మెదక్ జిల్లాలో ఉన్నారు. ఈ జిల్లాలో 30 ఏళ్లు దాటిన వారిలో 3,57,153 మందికి పరీక్షలు చేశారు. అందులో 83,581 మందికి బీపీ, 51,247 మందికి షుగర్ ఉన్నట్లు తేలింది. అంటే పరీక్షలు చేయించుకున్న వారిలో 23 శాతం మంది రక్తపోటు, 14 శాతం మంది షుగర్‌తో బాధపడుతున్నట్లు వెల్లడైంది. ఇక రెండో స్థానంలో వరంగల్ జిల్లా నిలిచింది. ఆ జిల్లాలో 4,31,949 మందికి టెస్టులు చేయగా.. 68,657 మందికి బీపీ, 34,716 మందికి షుగర్ ఉన్నట్లు తేలింది. అంటే 16 శాతం మంది బీపీ, 8 శాతం మంది షుగర్ వ్యాధిగ్రస్తులని వెల్లడైంది. చాలా మందికి వారు బీపీ, షుగర్‌తో బాధపడుతున్న సంగతే తెలియడం లేదు. ఇక తెలిసిన వాళ్లలో చాలా మంది నిత్యం ఔషధాలను వాడటం లేదు. కేవలం 40 శాతం మందే రోజూ మందులు వేసుకుంటున్నట్లు వైద్య శాఖ పరిశీలనలో తేలింది. దాంతో బీపీ, షుగర్ నియంత్రణలోకి రావడం లేదని వైద్య శాఖ అధికారులు చెబుతున్నారు. దీనికి తోడు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎండోక్రైనాలజిస్టులు అందుబాటులో ఉండటం లేదు. ముఖ్యంగా జీవనశైలి కారణంగానే ఎన్‌సీడీల ముప్పు పెరుగుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. బీపీ, షుగర్ మాత్రమే కాదు.. గుండె, మూత్రపిండాల జబ్బులు, కేన్సర్ కేసులు కూడా తెలంగాణలో బాగా పెరుగుతున్నాయి. చాలా మంది 30లోపే వీటి బారిన పడుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. తీవ్రమైన ఒత్తిడిలో పని చేయడం, సమయానికి తినకపోవడం, ప్యాకేజ్డ్ ఫుడ్స్ ఎక్కువగా తినడం, శారీరక శ్రమ అస్సలు లేకపోవడం లాంటివి ప్రధాన కారణాలుగా వైద్యులు చెబుతున్నారు.

ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి



మద్యం, ధూమపానంతో పాటు ఇటీవల డ్రగ్స్ తీసుకునే వారి సంఖ్య కూడా బాగా పెరిగింది. అది కూడా ఎన్‌సీడీల తీవ్రత పెరగడానికి కారణమవుతోంది. గత పదేళ్లతో పోల్చితే వీటి బారినపడేవారి సంఖ్య ఎక్కువవైంది. ముఖ్యంగా 30 ఏళ్లు వచ్చేసరికి బీపీ, షుగర్, ఊబకాయంతో బాధపడేవారు ఎక్కువగా ఆస్పత్రులకు వస్తున్నారు. ఇది కొంచెం ఆందోళనకర అంశం. సరైన జీవనశైలి లేకపోవడం వల్ల బీపీ, షుగర్‌తో పాటు గుండె పోటు, బ్రెయిన్‌స్ట్రోక్, కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉండటం, ఊబకాయం రోగులు పెరుగుతున్నారు. సాధ్యమైనంత వరకు జీవనశైలిని మార్చుకునే ప్రయత్నం చేయాలి.

- డాక్టర్ రాంప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ వైద్య కళాశాల, ఖమ్మం.

తెలంగాణ పోలీసు శాఖలో నారీశక్తి

» రాష్ట్రంలో పెరుగుతున్న మహిళా ప్రాతినిధ్యం

» నియామకాల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు

» ప్రస్తుతం 4,700 మంది మహిళా సిబ్బంది

» కొత్తగా శిక్షణ పొందుతున్న వారు విధుల్లో చేరితే పది వేలకు చేరనున్న సంఖ్య



హైదరాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతోంది. ఇప్పటికే పలు కీలక విభాగాలకు అధిపతులుగా మహిళా అధికారులు ఉన్నారు. పోలీస్ నియామకాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు జరుగుతోంది. దీంతో మహిళా పోలీసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. తెలంగాణ పోలీస్ శాఖలో ప్రస్తుతం సుమారు 4,700 మంది మహిళా సిబ్బంది ఉన్నారు. ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన చాలా మంది మహిళలు ప్రస్తుతం శిక్షణ తీసుకుంటున్నారు. వీరంతా విధుల్లో చేరితే రాష్ట్రంలో మహిళా పోలీసుల సంఖ్య పది వేలు దాటే అవకాశం ఉంది. మహిళా పోలీసుల సంఖ్య పెరగడం, పోలీసు స్టేషన్లలో మహిళా పోలీసులు అందుబాటులో ఉండడం వల్ల స్త్రీలు, ఆడపిల్లలు తమకు ఏదైనా సమస్య ఎదురైనప్పుడు నిర్భయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదులు చేస్తున్నారు. మరోపక్క, మహిళల రక్షణ అంశంలో పోలీసు శాఖ ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. మహిళల కోసం ప్రతి పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ల ఏర్పాటు చేశారు. అదనపు డీజీపీ నేతృత్వంలో ప్రత్యేకంగా మహిళా భద్రత విభాగం పని చేస్తోంది. ఈవ్‌టీజింగ్ వంటి చర్యల నుంచి మహిళలను కాపాడేందుకు షీటీమ్స్ పని చేస్తుండగా, లైంగిక వేధింపులకు గురైన మహిళలకు సాయం చేసేందుకు, ఆపదలో ఉన్న చిన్నారులను రక్షించేందుకు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న ఈ భరోసా కేంద్రాలు త్వరలో అన్ని జిల్లాల కేంద్రాల్లోనూ ఏర్పాటు కానున్నాయి. డయల్-100 వంటి అత్యవసర నెంబరుకు అందిన ఫిర్యాదులే కాదు.. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా మహిళలు చేసే ఫిర్యాదులకు పోలీసులు సత్వరం స్పందిస్తున్నారు. అలాగే, సైబర్ నేరాల నుంచి ఆడపిల్లలను రక్షించేందుకు 'సైబర్ కాంగ్రెస్' పేరుతో పోలీసు శాఖ విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇప్పటి వరకు సుమారు 50 కళాశాలల్లో సైబర్ సేఫ్టీ క్లబ్బులు ప్రారంభించారు.

అధికారుల నిర్లక్ష్యం.. అల్లాడుతున్న వన్యప్రాణులు

» కవ్వాల్ అభయారణ్యంలో కనిపించని నీటి జాడలు

» వేసవిలో ముందస్తు చర్యలు చేపట్టని అటవీ శాఖ



కవ్వాల్ అభయారణ్యంలోని పాలవాగు బీట్ పరిధిలో నీటి నిల్వలులేక ఖాళీగా కనిపిస్తున్న సాసర్‌పిట్

ఆదిలాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): అధికారుల నిర్లక్ష్యంతో కవ్వాల్ అభయారణ్యంలో వన్యప్రాణులు దాహంతో అల్లాడుతున్నాయి. అటవీ ప్రాంతాన్ని అనుకుని ఉన్న చెరువులు, కుంటలు, వాగులు, ఒర్రెలు, చెక్‌డ్యాంలు అడుగంటడంతో నీరు దొరక్క విలవిలలాడిపోతున్నాయి. ఈ క్రమంలో దాహార్తిని తీర్చుకునేందుకు మైదాన ప్రాంతాలకు తరలి వచ్చి వేటగాళ్ల ఉచ్చులో చిక్కుకుంటున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో ప్రస్తుతం 38 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేసవి కాలం ప్రారంభమవుతున్నా వన్యప్రాణుల దాహం తీర్చేందుకు అటవీశాఖ ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించడం లేదు. వేసవిలో వన్యప్రాణుల దాహం తీర్చే సాసర్ పిట్స్ నిరుపయోగంగా మారాయి. వాటిలో నీటిని నిల్వ చేయకుండా వదిలేయడంతో వాటి నిండా చెత్తాచెదారం నిండింది. వేసవిలో వన్యప్రాణుల ఆకలి, దప్పికను తీర్చేందుకు పచ్చిగడ్డి మైదానాలు, నీటి వసతి కోసం ప్రతి సంవత్సరం లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నా ఆశించిన ఫలితం కనిపించడం లేదు. 2017-18 వన్యప్రాణుల గణాంకాల ప్రకారం ఆదిలాబాద్ జిల్లా అడవుల్లో 1,332 శాఖాహార జంతువులు, 171 మాంసాహార జంతువులు ఉన్నట్లు అధికారిక లెక్కల ప్రకారం తేలింది. అయితే ప్రస్తుతం ఈ సంఖ్య గణనీయంగా తగ్గిపోయినట్లు తెలుస్తుంది. ఇకనైనా అటవీశాఖ అధికారులు వేసవిని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలను చేపట్టాలని వన్యప్రాణుల ప్రేమికులు కోరుతున్నారు.

జగన్ మళ్లీ వస్తే హోదా రాదు!

- ఇప్పటికే పాతికేళ్లు వెనకబడ్డాం
- ఎన్నికల్లో ఎవరు డబ్బులిచ్చినా తీసుకోండి
- అదంతా మాఫియాలతో సంపాదించినదే
- పీసీసీ అధ్యక్షురాలు షర్మిల వ్యాఖ్యలు



విజయవాడ / ఇబ్రహీంపట్నం, మార్చి 9(ఆంధ్రజ్యోతి): "తెలంగాణ రాజధాని హైదరాబాద్. కర్ణాటక రాజధాని బెంగళూరు. తమిళనాడు రాజధాని చెన్నై. ఇవన్నీ శరవేగంగా అభివృద్ధిలో దూసుకుపోతున్నాయి. మన రాష్ట్రంలో మాత్రం రాజధాని లేదు. అభివృద్ధి లేదు. ఈ పదేళ్లలో మన రాష్ట్రం 25 ఏళ్ల వెనక్కిపోయింది" అని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. జగన్ మళ్లీ సీఎం అయితే రాష్ట్రానికి ఇక ప్రత్యేక హోదా రాదని స్పష్టం చేశారు. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లిలో 'ఇందిరమ్మ అభయం' పథకం యాప్‌ను శనివారం ఆవిష్కరించారు. అనంతరం షర్మిల మాట్లాడుతూ.. కేంద్రంలో పదేళ్ల అధికారంలో ఉన్న బీజేపీ ఏపీకి ఇచ్చిన ఏ హామీనీ నిలబెట్టుకోలేదని విమర్శించారు. ప్రత్యేక హోదాను ఇవ్వకపోగా, రాజధాని నిర్మాణం చేయలేదని మండిపడ్డారు. బీజేపీ రాష్ట్రానికి ఎలాంటి సాయం చేయకపోయినా జగన్, చంద్రబాబు ఆ పార్టీకి ఊడిగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. హోదా ఇవ్వకపోయినా, పోలవరం పూర్తి చేయకపోయినా, రాజధాని నిర్మాణం విస్మరించినా బీజేపీకి ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మూకుమ్మడి రాజీనామాలు చేస్తామన్న జగన్ అధికారంలోకి రాగానే వదిలేశాడని ధ్వజమెత్తారు. ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో ప్రజల చేతుల్లో ఉన్న ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించేటప్పుడు ఆలోచించాలని షర్మిల సూచించారు. వైసీపీ, టీడీపీలు పెద్దపెద్ద మూటలు తీసుకుని వస్తాయని, ఎవరు ఎంత డబ్బులు ఇచ్చినా తీసుకోవాలన్నారు. ఆ డబ్బంతా ప్రజలదేనని, మాఫియాల ద్వారా పోగేసిందేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

ఎన్డీయేలోకి టీడీపీ

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర అభివృద్ధి కోసం, అక్కడి ప్రజల అభ్యున్నతి కోసం ఉత్తేజవంతమైన, దూరదృష్టి కలిగిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో బీజేపీ, టీడీపీ, జనసేన కలిసికట్టుగా పనిచేస్తాయి. గత పదేళ్లుగా దేశాభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిర్విరామంగా పనిచేస్తున్నారు. టీడీపీ, జనసేనతో కలిసి పనిచేయడం వల్ల ఏపీ ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయి" అని ప్రకటనలో మూడు పార్టీల అధ్యక్షులు పేర్కొన్నారు. బీజేపీ, టీడీపీ మధ్య చిరకాల సంబంధాలున్నాయని, తెలుగుదేశం 1996లోనే ఎన్డీయేలో చేరిందని, వాజపేయి, మోదీ ప్రభుత్వ హయాంలో కలిసి పనిచేశామని గుర్తు చేశారు. జనసేన పార్టీ 2014 ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇచ్చిందని తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో సీట్ల పంపిణీపై చర్చలు జరుగుతాయని ప్రకటించారు. అయితే బీజేపీ, జనసేనకు కలిసి 30 అసెంబ్లీ స్థానాలు, 8 పార్లమెంటు స్థానాలు ఇచ్చేందుకు టీడీపీ అంగీకరించినట్లు ప్రచారం జరుగుతోంది. కాగా, పొత్తు అంశంపై అమిత్‌షా 'ఎక్స్'లో స్పందించారు. టీడీపీ, జనసేనను ఎన్డీయేలోకి మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని తెలిపారు. 'ఏపీ ప్రజల ఆకాంక్షలు త్వరితగతిన నెరవేర్చేందుకు ఈ బంధం తోడ్పడుతుంది' అని అమిత్‌షా పేర్కొనగా, 'ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రగతిలో కొత్త శకాన్ని సృష్టిస్తాం' అని చంద్రబాబు ప్రతిస్పందించారు.

17 లేదా 18న కూటమి సభ

పొత్తు కుదిరిన నేపథ్యంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఈ నెల 17 లేదా 18న ఉమ్మడి సభ నిర్వహించనుంది. ఈ తొలి ఉమ్మడి ప్రచార భేరికి పల్నాడు జిల్లా చిలకలూరిపేట వేదిక కానుంది. 17న సభ నిర్వహించనున్నట్లు, ప్రధాని నరేంద్ర మోదీ కూడా హాజరు కానున్నట్లు టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు తెలిపారు. ఒకవేళ ఆ రోజున ప్రధానికి సమయం కుదరకపోతే.. సభను ఒకరోజు వాయిదా వేసి 18న నిర్వహించేందుకు చంద్రబాబు సమ్మతి తెలిపినట్లు సమాచారం. ఈ సభ కోసం చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద 150 ఎకరాల స్థలాన్ని గుర్తించారు. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు శనివారం ఈ స్థలాన్ని పరిశీలించారు. రాష్ట్రంలోని మొత్తం 175 నియోజకవర్గాల నుంచి ఈ సభకు హాజరవుతారని... సభ ఏర్పాట్లను సమన్వయ పరిచేందుకు మూడు పార్టీల నేతలతో కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పారు.

ప్రభంజనం సృష్టిస్తాం!

- మా కూటమి ఘనవిజయం ఖాయం
- జగన్‌తో 20 ఏళ్లు వెనుకబడిన ఏపీ
- రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే ఈ పొత్తు
- మైనారిటీలకు ఆందోళన అక్కర్లేదు
- ఢిల్లీలో చంద్రబాబు ఉద్ఘాటన



శనివారం ఢిల్లీలో అమిత్ షాతో జనసేన అధినేత పవన్ కల్యాణ్

న్యూఢిల్లీ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): రానున్న ఎన్నికల్లో ఏపీలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభంజనం ఖాయమని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఉద్ఘాటించారు. పొత్తుపై సంయుక్త ప్రకటన విడుదల చేసిన అనంతరం.. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనక్కి తీసుకెళ్లిన జగన్ అరాచక పాలనను అంతం చేయడమే ధ్యేయంగా తమ మధ్య రాజకీయ అవగాహన కుదిరిందని తెలిపారు. త్వరలోనే ఉమ్మడి ప్రచారం కూడా మొదలవుతుందన్నారు. ఏపీ అభివృద్ధిని కోరుకునే ముస్లిం మైనారిటీ సోదరులంతా తమకు ఓటు వేస్తారని ధీమా వ్యక్తం చేశారు. "నా లక్ష్యం రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే. గతంలో ఎలాంటి రాజకీయ నిర్ణయాలైనా రాష్ట్రాభివృద్ధి, ప్రజల ప్రయోజనాలు, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకునే తీసుకున్నా. గత ఎన్నికల ముందు కూడా రాష్ట్రాభివృద్ధి కోసమే బీజేపీతో పోరాడాను. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను పునర్నిర్మించాల్సిన అవసరం, బాధ్యత ఉన్నాయి. అందుకు కేంద్ర సహకారం కావాలి. అందుకే ఎన్డీయేలో భాగస్వాములమయ్యాం" అని చంద్రబాబు వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అజెండా కూడా దేశాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేయడమేనని, దేశమంతటా అభివృద్ధి జరుగుతుంటే ఆంధ్రప్రదేశ్ వెనుకబడి ఉండడం ఆయనకూ ఇష్టం లేదని చంద్రబాబు తెలిపారు. వైఎస్ జగన్‌కు అభివృద్ధి అంటే అర్థం కూడా తెలియదని విమర్శించారు. తనను విమర్శించిన వారిని, మీడియాను అణచివేస్తారని, ఆయనది ఒక విపరీతమైన మానసిక ప్రవృత్తి అని అన్నారు. "జగన్ ప్రభుత్వాన్ని జనం చీదరించుకుంటున్నారు. ఏపీని అప్పుల కుప్పగా మార్చారు. రాబోయే రోజుల్లో ఇక అప్పు కూడా పుట్టని పరిస్థితి వచ్చింది" అని చంద్రబాబు తెలిపారు.

వేస్ట్ వాటర్ మేనేజ్‌మెంట్‌పై MSME క్లస్టర్ యూనిట్లలో ఒకరోజు సెమినార్ సహిత వర్క్‌షాప్
MSME Development & Facilitation Office
నిర్వాహకులు
వాటర్ వేస్ట్ మేనేజ్‌మెంట్ (WWM) ఆర్గనైజేషన్ వారి సహకారంతో MSME - డెవలప్‌మెంట్ ఫెసిలిటేషన్ కార్యాలయం, హైదరాబాద్
తేది: 15.03.2024 వేదిక: MSME-DFO, బాలానగర్, హైదరాబాద్.
లక్ష్యం
➜ పరిశ్రమలలో నీరు మరియు వ్యర్థాల నిర్వహణపై అవగాహన.
➜ ASCI, WWM, PCBల అనుభవజ్ఞులైన అధ్యాపకులు మరియు ఇతర ప్రముఖ నిపుణులు నుండి ఈ రంగంలోని వివిధ నిపుణులు అందించిన క్రమపద్ధతులు, పరిష్కారాల గురించి వివరించడం
పాల్గొనడం: కార్యక్రమానికి హాజరు కావాలనుకునే ఆసక్తిగల సభ్యులు /పరిశ్రమ యూనిట్‌లు తమ నామినేషన్లను 15 మార్చి 2024 లోగా ఇమెయిల్: clustermsmeapts@gmail.com కి పంపగలరు.
సంప్రదించండి: అసిస్టెంట్ డైరెక్టర్ / మో: 7010311021

ARMY PUBLIC SCHOOL GOLCONDA
HYDERABAD. TELE : 040-29882249, 9052823270
ANTICIPATED VACANCY FOR ARMY PUBLIC SCHOOL GOLCONDA HYDERABAD FOR THE AY 2024-25
1. ACCOUNTANT (REGULAR).
(a) Commerce Graduate or fifteen years service as a clerk in the Defence Services.
(b) Basic computer application course of Army/Diploma in Computer Applications of not less than one year duration. Knowledge of double entry system of accounting, excel sheet and accounting software.
(c) Minimum 5 years experience as an Accounts Clerk in the Defence Services/reputed organization.
2. LDC (03). Ex-Servicemen rank uptoHav (clk) or Graduate with Computer literate and having accounts knowledge with 05 years experience.
3. Receptionist (01) Ex-Servicemen rank uptoHav (clk) or Graduate with Computer literate with 05 years experience and good communication skills.
4. Paramedic Staff (Nurse) (01). 10+2 with Science and computer literate with 05 years experience.
5. Computer Lab Asst (01). Minimum 10+2 with 01 year Diploma in Computer Science and knowledge of Hardware, Peripheral and Networking.
6. Science Lab Attendant (02). 10+2 with Science and computer literate wit 05 years experience.
7. Supervisor Administration (01). ESM rank upto HAV/JCO with Computer Literate and 5 years of experience in administration preferably in an academic institution and ability and willingness for liaison work with various Govt/Non-Govt organisation.
8. Multitasking Staff (03)
9. Gardener (04)
10. Watch & Ward Staff (02)
11. Peon (01)
(8–11: Matriculation + 05 years of experience)
12. Aayah (08). Class VIII pass with 02 years of experience.
Application forms are available in the School Website www.apsgolconda.edu.in. Application form along with xerox copies of educational qualifications/discharge to be sent to the Army Public School Golconda, Hydershakote, Ibrahimbagh Post, Hyderabad – 500 031 along with a Demand Draft of Rs 100/- in favour of Army Public School Golconda Payable at Hyderabad. Last date for submitting application forms in the school by 20 Mar 2024.
Note : No application form will be accepted through mail.



కొమురవెల్లి మల్లన్నకు వైభవంగా పెద్దపట్నం

మహాశివరాత్రిని పురస్కరించుకుని కొమురవెల్లి మల్లికార్జున స్వామికి శనివారం వేకువజామున ఒగ్గుపూజారులు పెద్దపట్నం వేశారు. అనంతరం మల్లన్నకు ఘనంగా లగ్గం నిర్వహించారు. ఇదే సమయానికి గర్భగుడిలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం జరిపి మల్లికార్జున స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగించారు. ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో స్వామికి పట్టు వస్త్రాలను సమర్పించి తోట బావి ప్రాంగణంలో ఒగ్గు పూజారులు పెద్ద పట్నం తీర్చిదిద్దారు. - కొమురవెల్లి

రాజంపేట నుంచి కిరణ్‌కుమార్?

- రాజమండ్రి నుంచి పురందేశ్వరి?
- హిందూపూర్ నుంచి సత్యకుమార్!
- నరసాపురం సీటు రఘురామకే?
- ఎంపీ అభ్యర్థులపై బీజేపీ కసరత్తు

(అమరావతి - ఆంధ్రజ్యోతి)

ఏపీలో పొత్తులు ఖరారు కావడంతో... అభ్యర్థుల ఎంపికపై బీజేపీ దృష్టి సారించింది. ఏపీలోని మూడు ప్రాంతాల నుంచి నాలుగు వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చేలా పార్లమెంటు స్థానాలను ఎంపిక చేసుకున్నట్లు తెలిసింది. వెనుక బడిన వర్గాలకు చెందిన సత్య కుమార్‌ను హిందూపురం నుంచి బరిలో దించబోతున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాయల సీమలో మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డిని రాజంపేట నుంచి పోటీలో నిలపనున్నట్లు తెలుస్తోంది. తిరుపతి(ఎస్సీ) నుంచి కర్ణాటక మాజీ సీఎస్ రత్నప్రభ లేదా ఆమె కుమార్తె నీహారిక పేర్లు వినిపిస్తున్నాయి. కోస్తాంధ్రలో పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి రాజమహేంద్రవరం స్థానం నుంచి పోటీ చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. 2014లో బీజేపీ విజయం సాధించిన నరసాపురం నుంచి వైసీపీ రెబల్ ఎంపీ రఘురామకృష్ణ రాజుకే అవకాశం మెండుగా ఉందని తెలుస్తోంది. గిరిజన ప్రాంతాల్లో పాగా వేసేందుకు ఎక్కువగా ఆసక్తి చూపుతున్న బీజేపీ గతంలో విజయం సాధించిన విశాఖపట్నం ఉమ్మడి జిల్లాలోని అరకు స్థానం నుంచి మాజీ ఎంపీ కొత్తపల్లి గీతను రంగంలోకి దించనున్నట్లు తెలుస్తోంది.

అసెంబ్లీ స్థానాలు వీరికేనా?

అసెంబ్లీ స్థానాల్లోనూ బీజేపీ బీసీ, ఎస్సీ, ఎస్టీల్లో ఒక్కొక్క స్థానం తీసుకుని ఆ వర్గాలను బరిలో దించబోతోందని తెలుస్తోంది. అల్లూరి జిల్లా పాడేరు(ఎస్టీ) ఉమా మహేశ్వరరావు; విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం విష్ణుకుమార్ రాజు; పి. గన్నవరం(ఎస్సీ) అయ్యాజీ వేమ; కైకలూరు కామినేని శ్రీనివాస్ లేదా తపన చౌదరి; గుంటూరు పశ్చిమ వల్లూరు జయ ప్రకాశ్, ధర్మవరం వరదాపురం సూర్యనారాయణ పేర్లు వినిపిస్తున్నాయి. అయితే, బీసీల్లో పీవీఎన్ మాధవ్(విశాఖ), మట్టా ప్రసాద్(కృష్ణా), పాకా సత్యనారాయణ (పశ్చిమ గోదావరి) పేర్లు కూడా వినిపిస్తున్నాయి. జమ్మలమడుగు నుంచి ఆదినారాయణ రెడ్డి టికెట్ ఆశిస్తున్నారు.

అమూల్ పాలు
అమూల్ చాయ్ మజా
ఇప్పుడు మన హైదరాబాద్‌లో

అమూల్ పాలని తాగుతోంది ఇండియా

హైదరాబాదీ యువతికి సౌదీలో నరకం

- పాకిస్థానీ భర్త చేతిలో చిత్రహింసలు
- బంగ్లాదేశ్ బాలికతో మరో పెళ్లి.. వేధింపులు
- ఇంటి నుంచి తప్పించుకున్న హైదరాబాదీ
- భారత్‌కు పంపాలంటూ బాధితురాలి కుటుంబ విన్నపాలు



నిందితుడు రెహ్మాన్

హైదరాబాద్ సిటీ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌కు చెందిన ఓ యువతి సౌదీలో తన పాకిస్థానీ భర్త చేతిలో ప్రత్యక్ష నరకాన్ని అనుభవించిన ఉదంతమిది. బాధితురాలి తల్లి భారత విదేశాంగ శాఖకు రాసిన లేఖ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. రాజేంద్రనగర్‌కు చెందిన బాధిత యువతికి 10 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. భర్త వరకట్నం ఇవ్వడం లేదంటూ ఆమెను వదిలేశాడు. ఇంటిపక్కన ఉండే ఓ వ్యక్తి సలహా మేరకు ఆ యువతిని సౌదీ అరేబియాలో డ్రైవర్‌గా పనిచేసే అలీ హుస్సేన్ అజీజ్-ఉర్-రెహ్మాన్‌కు ఇచ్చి వివాహం చేశారు. పెళ్లి సమయంలో అజీజ్ తాను బంగ్లాదేశీనని చెప్పి మోసగించాడు. అతను పాకిస్థాన్ జాతీయుడని బాధితురాలు సౌదీకి వెళ్లాక గానీ తెలియలేదు. 2013లో పెళ్లవ్వగా.. 2014 ఫిబ్రవరిలో సౌదీలోని మక్కాలో మకాం పెట్టాడు. ఆ సమయంలో బాధితురాలి తల్లి కూడా సౌదీకి వెళ్లారు. ఆమె ఉమ్రా పూర్తిచేసుకుని, భారత్‌కు తిరిగి వచ్చారు. ఆ తర్వాత అజీజ్ తన నిజస్వరూపాన్ని బయటపెట్టాడు. బాధిత యువతిని భార్యగా కాకుండా.. తన కోరిక తీర్చే విలాస వస్తువుగానే పరిగణించేవాడు. బయటకు వెళ్లనిచ్చేవాడు కాదు. అతను డ్యూటీకి వెళ్లినా.. ఇంటి బయట నుంచి తాళం వేసేవాడు. భర్త దారుణంగా హింసిస్తున్నా భరిస్తూ వచ్చిన బాధితురాలు.. ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చారు. మూణ్నెల్ల క్రితం అజీజ్ బంగ్లాదేశ్‌కు చెందిన ఓ బాలికను రెండో పెళ్లి చేసుకున్నాడు. ఆమెను 20 వేల రియాల్స్(రూ.4.50 లక్షలు) పెట్టి కొన్నట్లు తెలుస్తోంది. ఆమెను ఇంటికి తీసుకువచ్చి, హింసించేవాడు. ఈ దారుణాలను చూడలేకపోయిన బాధితురాలు.. తన ముగ్గురు పిల్లలు, బంగ్లాదేశ్ బాలికతో కలిసి, డూప్లికేట్ తాళం చెవితో ఆ ఇంట్లోంచి బయటపడింది. ఆ తర్వాత సౌదీలో ఉచిత బస్సు సేవలను ఉపయోగించుకుని, జెడ్డా నగరాన్ని చేరుకుంది. అక్కడ సెహారీ హోటల్ సిబ్బందికి తమ దీనగాథను వివరించింది. ఆ హోటల్ సిబ్బంది వారందరికీ తాత్కాలిక బస, భోజన ఏర్పాట్లు చేశారు. సమాచారం అందుకున్న బాధితురాలి కుటుంబ సభ్యులు ఎంబీటీ నేత అంజదుల్లాఖాన్‌ను సంప్రదించి, ఆయన సాయంతో విదేశాంగ శాఖకు లేఖ రాశారు. తమ కూతురు, మనవళ్లను భారత్ రప్పించాలంటూ ఆ లేఖలో విదేశాంగ శాఖను కోరారు. కాగా.. సెహార్ హోటల్ సిబ్బంది బంగ్లాదేశీ బాలిక కుటుంబ సభ్యులకు కూడా సమాచారం అందించారు.

ఎస్సారెస్పీలో గల్లంతై యువకుడి మృతి

- మేనల్లుడిని కాపాడి కొడుకును కోల్పోయిన తండ్రి

మెండోర, మార్చి 9: శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో (ఎస్సారెస్పీ) గల్లంతై శనివారం మరో యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. శివరాత్రి రోజు శుక్రవారం.. ఎస్సారెస్పీలో మునిగి ముగ్గురు యువకులు మరణించిన ఘటన మరువక ముందే మరో దుర్ఘటన జరిగింది. నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం అడవి మామిడిపల్లి ఎక్స్‌రోడ్ గ్రామానికి చెందిన మక్కల మహేష్(24) నీట మునిగి మరణించాడు. మహేష్‌ను కాపాడుకునేందుకు తండ్రి విఫలయత్నం చేశారు. అడవి మామిడిపల్లి ఎక్స్‌రోడ్ గ్రామానికి చెందిన మక్కల రెడ్డి తన కుటుంబసభ్యులతో కలిసి శనివారం పోచంపాడ్ వచ్చారు. మక్కల రెడ్డి కొడుకు మహేష్(24), మేనల్లుడు దండుగుల శ్రీనివాస్ పుణ్యస్నానం ఆచరించేందుకు ఎస్సారెస్పీలోని మొదటి పుష్కరఘాట్‌లో దిగారు. కాసేపటికే వారిద్దరూ ప్రవాహంలో కొట్టుకుపోయారు. ఇది గమనించిన మక్కల రెడ్డి వాళ్లని కాపాడేందుకు నీళ్లలోకి దిగి తొలుత మేనల్లుడు శ్రీనివాస్‌ను ఒడ్డుకు చేర్చాడు. వెంటనే కుమారుడి కోసం మళ్లీ నీళ్లలోకి వెళ్లగా.. అప్పటికే మహేష్ గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు గజ ఈతగాళ్లతో గాలింపు చేపట్టి మహేష్ మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చారు.

ఖమ్మం-సూర్యాపేట జాతీయ రహదారిపై ప్రైవేటు బస్సు బోల్తా

- ముగ్గురికి తీవ్రగాయాలు
- స్వల్పంగా గాయపడ్డ మరో పదిమంది

కూసుమంచి, మార్చి 9 : ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం లోక్యాతండ సమీపంలో ఖమ్మం-సూర్యాపేట జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున ప్రైవేటు బస్సు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఏపీలోని కాకినాడ, సామర్లకోట ప్రాంతాలకు చెందిన ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా మరో 10 మందికి స్వల్ప గాయాలయ్యాయి. శుక్రవారం రాత్రి హైదరాబాద్ నుంచి ప్రైవేటు ట్రావెల్స్ బస్సు కాకినాడ బయలుదేరింది. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం లోక్యాతండ ప్రాంతానికి చేరుకోగానే డ్రైవర్ నిద్రమత్తుతో బస్సు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఒక్కసారిగా సర్వీస్‌రోడ్డులోకి దూసుకెళ్లి పల్టీ కొట్టింది. బస్సులో 31 మంది ప్రయాణిస్తుండగా ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మరో 10 మందికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 వాహనంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన ప్రయాణికులు వేరే వాహనాల్లో స్వస్థలాలకు వెళ్లిపోయారు. ప్రమాదంపై కూసుమంచి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు

వరుడు కావలెను



★ హిందూ మాల : B.Tech / C.Govt. / SBI BANK / Asst మేనేజర్ / Good Salary / 5'4" ఎత్తు / 25 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. ఫోన్: 7207233788 AJH-002260
★ రెడ్డి /విడో/వయస్సు:30y / డిగ్రీ / OWN BUSINESS / కలిగిన అందమయిన వధువుకి వరుడు కావలెను (కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు) అన్ని కులాల వారికి సంబంధాలు చూడబడును. Ph: 8143011223 AJH-002282
★ కుల ఆస్తి పట్టింపు లేదు / కమ్మ / విడో / 40y / 5'4" / Cardiologist Doctor / మంచి ఆస్తి గల అందమైన వధువుకు 1, 2వ వరుడు కావలెను. వాట్సాప్ : 9581645941 AJH-002235
★ కుల పట్టింపు లేదు / 23y & 25y & 27y & 29y & 30y & 32y & 33y & 35y & 36y & 37y & 39y & 40y & 42y & 43y & 44y & 45y & 47y & 48y & 50y & 51y & 53y & 55y & 57y & 59y/ 'మాసేవ' (Since 1998) : PH/WA: 9291503949 AJH-3722
★ 60y / రెండవ పెళ్ళి / విడో / ఫెయిర్ / Govt. Rtd / పిల్లలు లేరు /సొంత ఇల్లు రెంట్స్, / సొంత ప్రాపర్టీ / ఏ బాదరబందీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్ : 7995376608 AJH-3722
★ 59y / రెండవ పెళ్ళి / విడో / ఫెయిర్ / Govt ఫ్యామిలీ పెన్షన్/ సొంత ఇల్లు రెంట్స్ ప్రాపర్టీ /ఏ బాదరబందీలేని అందమైన వధువుకు వరుడు కావలెను. (కుల/ఆస్తి పట్టింపు లేదు) ఫోన్ : 9030858258 AJH-3722
★ కమ్మ / కుల ఆస్తి పట్టింపు లేదు / 33y / 5'5" / Good Looking B.Tech/ Software Job / మంచి ల్యాండ్ గల వధువుకు హిందూ ఫ్యామిలీ వరుడు కావలెను. వాట్సాప్ : 9581648524 AJH-002235
★ ఆర్య వైశ్య / 22y & 24y & 25y & 27y & 29y & 31y & 32y & 34y & 36y & 39y & 43y & 42y & 44y & 45y & 46y & 48y & 50y & 52y & 53y & 55y & 57y & 58y & 60y & 62y/ జి.సుబ్రహ్మణ్య గుప్తా "మాసేవ" (Since 1998) : PH/WA: 9291503949 AJH-3722
★ కుల ఆస్తి పట్టింపు లేదు/ కమ్మ / విడో / 46y / 5'6"/Radiology Doctor / మంచి ఆస్తి గల అందమైన వధువుకు 1వ, 2వ వరుడు కావలెను. వాట్సాప్ : 8367713616 AJH-002235
★ వడ్డెర / ఏకైక కుమార్తె / B.Tech / C. Govt. / క్లర్క్ / SBI బ్యాంక్ / మంచి జీతం / 5'4" ఎత్తు / 26 సం.ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్ : 9618579861 AJH-14077
★ బ్రాహ్మణ / 30y / 5'3"/ ఇంటర్ / Pvt. జాబ్ / అందమైన వధువుకు తగిన జాబ్ / బిజినెస్ / పురోహితం వరుడు కావలెను. ఫోన్ : 9701743336 AJH-14077
★ రెడ్డి / 46y / 5'4" /డిగ్రీ/ Govt. Employee / సొంత ఇల్లు / బాగా స్థిరపడిన పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. ఫోన్ : 7396608019 / 8019484384 AJH-002234
★ వైశ్య / 53y / 5'4" / బిజినెస్ / పొలం / విడో వధువుకి వరుడు కావలెను. పిల్లలున్నా OK. కుల ప్రసక్తి లేదు. ఫోన్ : 8019484384 / 7396608019 AJH-002234
★ కుల పట్టింపు లేదు / చౌదరి /లేట్ మ్యారేజ్ / 42y / 5'5" / Doctor MD రేడియాలజిస్ట్ / మంచి ఆస్తి గల వధువుకు 1, 2వ వరుడు కావలెను. వాట్సాప్ : 7659957257 AJH-002235
★ రెడ్డి / కుల ప్రసక్తి లేదు / Age : 30, Qly:MBA, ట్రావెల్స్ Business కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం OK) Ph: 9121300377 AJH-002282
★ రెడ్డి / కుల, ఆస్తి ప్రసక్తి లేదు /విడో/ 30yrs / OWN SHOP / OWN HOUSE & AGRICULTURE LAND / పిల్లలు లేని అందమయిన వధువుకి వరుడు కావలెను. 1st (or) 2nd OK. Ph: 9912511231 AJH-002282
★ బ్రాహ్మణ /28y/5'4" / 1st మ్యారేజ్ / Qua:Inter , Pvt. Job / Good Salary / పౌరోహితం also OK, 2nd మ్యారేజ్ also OK వరుడు కావలెను. ఫోన్: 9347422789 AJH-002281
★ కుల పట్టింపు లేదు /50y / Widow / Andhra / ఫ్యామిలీ పెన్షనర్ / మంచి జీతం / సొంత సూపర్ మార్కెట్ బిజినెస్ /మంచి ఆదాయం/ పిల్లలు లేరు / వధువుకు వరుడు కావలెను. (HYD OK). Ph:7075948409 AJH-002281
★ కుల పట్టింపు లేదు /42y / Widow / Andhra / పిల్లలు లేరు / బ్యాంక్ ఎంప్లాయి / మంచి జీతం / సొంత ఇల్లు / చదువు ప్రసక్తి లేదు / అందమైన వధువుకు వరుడు కావలెను. Ph:9989350417 AJH-002281
★ కుల పట్టింపు లేదు/విడో /60y / Andhra / Govt. Retd. Employee / Family Pension / Good Salary / పిల్లలు సెటిల్డ్ / Own House / Lands / అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7286976721 AJH-002280
★ కుల, ఆస్తి ప్రసక్తి లేదు/విడో /48y / Tenali / Vijayawada/ Govt. Head Master / Good Salary / 1 Girl Settled/ Agriculture Lands / అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8374476725 AJH-002280
★ ఆచారులు (విశ్వబ్రాహ్మన్స్) : 10th to డిగ్రీ, సొంత ఇల్లు, ఫాదర్ కార్పెంటర్ వర్క్, బ్రదర్ మ్యారేజ్‌గా ఉన్న అమ్మాయిలకు మంచి వరులు కావలెను. సెల్ : 9676896226 AJH-002280
★ ఆచారులు (విశ్వబ్రాహ్మన్స్) : 10th To డిగ్రీ, సొంత ఇల్లు, ఫాదర్ కార్పెంటర్ వర్క్, బ్రదర్ మ్యారేజ్‌గా ఉన్న అమ్మాయిలకు మంచి వరులు కావలెను. సెల్ : 91103 29179 AJL_180462
★ కుల పట్టింపు లేదు / విడో / పిల్లలు లేరు / 58 Y / అమెరికా నుంచి వచ్చిన వాళ్ళు / Own Business / రెంట్స్ / మంచి ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. సంప్ర. 83175 07910 AJB-1013
★ పద్మశాలి : మొదటి సంబంధం, 26 సం॥రాలు 10th To డిగ్రీ, పద్మశాలి. రెండవ సంబంధం. 30 To 45 సం॥రాలు. సొంత ఇల్లు, స్థిరాస్తి ఉన్న వారికి వరులు కావలెను. సెల్ : 91103 29179 AJL_180462
★ రెడ్డి, పోకనాటి, మోడికాళ్ళు పుట్టిన సం॥ 95,96 UK నందు మంచి ఉద్యోగం చేస్తున్న వరుడు కావలెను. Cell : 98660 99827 AJC-2037
★ కాపు : 1st మ్యారేజ్, 27 సం॥రాలు, డిగ్రీ To B.Tech., కాపు. 2nd మ్యారేజ్, 34 సం॥రాలు డిగ్రీ సొంత ఇల్లు ఉన్న వారికి వరులు కావలెను. సెల్ : 91103 29179 AJL_180462
★ రెడ్డి డాక్టర్ / 1990/ 5'-10" / M.D. (DVL) / డెర్మటాలజిస్ట్ / మంచి ప్రాపర్టీ / పేరెంట్స్ Hyd లో సెటిల్డ్ వధువుకు / Hyd లో వెల్ సెటిల్డ్ / 5'-11" పైన ఎత్తు గల రెడ్డి వరుడు కావలెను. సెల్ :94404 61893 AJK-15064
★ రెడ్డి : 1st మ్యారేజ్, (Age 25 To 45) డిగ్రీ, ప్రైవేట్ జాబ్, సొంత ఇల్లు, స్థిరాస్తి ఉన్న అమ్మాయిలకు మంచి వరులు కావలెను. సెల్ : 91103 29179 AJL_180462

వధువు కావలెను



★ బలిజ / 35y మొదటి పెళ్ళి / ఫెయిర్ / డిగ్రీ / కంప్యూటర్ ఆపరేటర్ & మెడికల్ ఏజెన్సీ / కరీంనగర్‌లో సొంత ఇల్లు గల వరునికి తగిన వధువు కావలెను. డైరెక్ట్ : 9440378427 AJH-3722
★ కుల పట్టింపు లేదు / 53y రెండవ పెళ్ళి / సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయి / వెల్‌సెటిల్డ్ వరునకు టీదరికంగా ఉన్నా పర్వాలేదు / ఏ బాదరబందీలేని వధువు కావలెను. డైరెక్ట్ : 9499947658 AJH-3722
★ రజక / B.Tech / C. Govt. Asst. ఇంజినీర్ / ONGC / మంచి జీతం / 6' ఎత్తు / 31 సం.ల అందమైన వరుడికి అందమైన వధువు కావలెను. ఫోన్ : 8897389698 AJH-14077
★ కమ్మ / B.Tech / MS / సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ / US / మంచి జీతం / 6' ఎత్తు / 28 సం.ల అందమైన వరుడికి అందమైన వధువు కావలెను. ఫోన్ : 9618579861 AJH-14077
★ SC మాదిగ / B.Tech / Govt. అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ పోస్టల్ / పోస్టల్ Dept. / మంచి జీతం / 5'8" ఎత్తు / 30 సం.ల అందమైన వరుడికి అందమైన వధువు కావలెను. ఫోన్ : 7032058965 AJH-14077
★ కాపు / 34y / MSc / Govt. ఎంప్లాయి / మంచి జీతం /మంచి ప్రాపర్టీ/ వరునికి 1వ, 2వ వధువు కావలెను. కుల పట్టింపు లేదు. ఫోన్ : 8340059430 AJH-14077
★ మున్నూరుకాపు / B.Tech (సివిల్)/ Govt. A.E / రెవెన్యూ Dept. / మంచి జీతం /5'8" ఎత్తు / 28 సం.ల వరునికి తగిన వధువు కావలెను. ఫోన్ : 9912280929 AJH-14077
★ రెడ్డి / 35y/5'8"/ G.Employee / 10 Acres Land వరుడికి Degree చదివిన మిడిల్‌క్లాస్ అమ్మాయి కావలెను. డైరెక్ట్ : No Brokers. ఫోన్ : 8019468462 AJH-002234
★ వైశ్య (బ్రైవర్): వయస్సు: 56, పిల్లలు లేరు, ఒంటరి, మంచి సంపాదన కలిగిన వరునికి తగిన వధువు కావలెను. కుల ప్రసక్తి లేదు, నోబ్రోకర్స్ డైరెక్ట్, Ph: 7386213167. AJG-184677
★ కుటుంబ కలహాల వల్ల ఒంటరిగా ఉంటున్న 30y / 5'6" / డిగ్రీ బిజినెస్ దూదేకుల వరునికి వధువు కావలెను. కుల & కట్న ప్రసక్తి లేదు. డైరెక్ట్ : 6301238816 AJH-002282

కళ్యాణ వేదిక

★ మన ముదిరాజ్ మ్యాట్రిమోని, ముదిరాజ్ వధూవరుల వివాహ పరిచయ వేదిక : మార్చి 31 (ఆదివారం) సీతాఫల్‌మండి, సికింద్రాబాద్ నందు నిర్వహించబడును. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.500/-, ఫోన్ : 9985555136 / 9014342767 AJH-14077
★ 14/04/2024 బ్రాహ్మణ వధూవరుల స్వయంవరం (Online) Free Registration. Bhavani Matrimony, Hyd. Ph: 9704656103 (9533608887 - Whatsapp) AJH-3722
★ Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE, Govt, Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్ర: 9704656103 / 9533608887 (Whatsapp) AJH-3722
★ సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే. అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 8555980066 AJH-002281
★ మైత్రి కళ్యాణవేదిక. రెడ్డీలకు మాత్రమే. US / LOCAL సంబంధాలు చూడబడును. LB NAGAR, Hyd. G.S. REDDY, Ph: 8019468462, 8897213126 AJH-002234
★ గుడె వెంకటప్పయ్య చౌదరి, కమ్మ వధూవరుల వివాహ వేదిక. కమ్మ వారికి మాత్రమే. కానూరు, విజయవాడ & చైతన్యపురి, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్. సంప్ర. 94401 53991 AJB-181894
★ తేది 10.03.2024న 1వ అన్ని కులాల వధూవరుల, వివాహ పరిచయ వేదిక 1 సీటు 100 రూ॥లు, సాయిశ్రీ కాలనీ రోడ్ నెం. 4, ఇ.నెం. 6-2-397, ఎ.జి. కాలేజ్ ప్రక్కన, నల్లగొండ సీట్లు 60, 9618418981, ఐపోయేటా AJY_134929

గమనిక
ఆంధ్రజ్యోతి తలంబ్రాలు ఒక వివాహ వేదిక మాత్రమే.
ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. మీరు జరిపే లావాదేవీలకు ఆంధ్రజ్యోతి పత్రిక బాధ్యత వహించదు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

తలంబ్రాలు ప్రకటనల కొరకు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు.
9703618806, 9985921386, 9985921380

ఆంధ్రజ్యోతి

▲ తమసోమా జ్యోతిర్గమయ

ఆర్కే RK



కొత్త పలుకు

యూట్యూబ్‌లో 'కొత్త పలుకు' కోసం QR Code scan చేయండి

15 మంది జంప్..!

లోక్‌సభ ఎన్నికలు తెలంగాణలోని మూడు ప్రధాన పార్టీలకూ విషమ పరీక్షగా ఉండబోతున్నాయి. దశాబ్దం తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సుస్థిరంగా కొనసాగాలంటే ఆ పార్టీకి యాభై శాతానికి పైగా లోక్‌సభ సీట్లు లభించాలి. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా ఎదగాలంటే ఇప్పుడు ప్రధాన ప్రతిపక్ష స్థానాన్ని కొట్టేయాలని చూస్తున్న భారతీయ జనతా పార్టీ, తన ఆకాంక్ష నెరవేరాలంటే కనీసం ఐదారు స్థానాలు గెలుచుకోవాలి. మూడు నెలల క్రితం అధికారాన్ని కోల్పోయిన భారత రాష్ట్ర సమితిది మరీ విచిత్రమైన పరిస్థితి. లోక్‌సభ ఎన్నికల్లో కనీసం రెండు మూడు స్థానాలైనా గెలుచుకొని సగం పైగా స్థానాలలో ద్వితీయ స్థానంలో నిలబడని పక్షంలో ఆ పార్టీ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది. స్థూలంగా మూడు పార్టీల పరిస్థితి ఇది. ప్రస్తుత అంచనాల ప్రకారం భారత రాష్ట్ర సమితి ఒకటి రెండు స్థానాలైనా గెలవగలదా? అన్న ప్రశ్న రాజకీయ పరిశీలకుల నుంచి వినిపిస్తోంది. దక్షిణ తెలంగాణ

> భారతీయ జనతా పార్టీ విషయానికి వస్తే, ఆ పార్టీ శాసనసభ ఎన్నికల్లో ఎనిమిది స్థానాలను మాత్రమే గెలుచుకున్నప్పటికీ ప్రస్తుతం మంచి ఊపు మీదే ఉంది. దక్షిణ తెలంగాణలో పార్టీ బలహీనంగా ఉన్న విషయాన్ని గమనించిన కమలనాథులు ఆ దిశగా ఫోకస్ పెట్టారు. ప్రజల్లో అంతో ఇంతో పట్టు ఉన్న నాయకులను గుర్తించి ఎంపీ అభ్యర్థులుగా బరిలో దించే ప్రయత్నాల్లో ఉన్నారు. ఖమ్మం నుంచి జలగం వెంకట్రావ్, మహబూబాబాద్ నుంచి సీతారాం నాయక్‌ను పార్టీలో చేర్చుకున్నారు. ప్రధాని మోదీ ఇప్పటికే తెలంగాణలో రెండు రోజులు ప్రచారం చేశారు. తెలంగాణలో బలపడితే ఆ తర్వాత ఇతర దక్షిణాది రాష్ట్రాలకు విస్తరించవచ్చునన్నది కమలనాథుల మనోగతం. కర్ణాటకలో ఈసారి బీజేపీ మెజారిటీ ఎంపీ సీట్లు గెలుచుకుంటుందన్న అభిప్రాయం బలంగా ఉంది. తెలంగాణలో కూడా మరింత దూకుడు ప్రదర్శిస్తే మెజారిటీ సీట్లు గెలుచుకోవచ్చునని లెక్కలు వేసుకుంటున్నారు. ప్రధాని మోదీ గ్లామర్ అదనపు బలం కనుక లక్ష్య సాధన అసాధ్యం కాదని బీజేపీ నాయకులు నమ్ముతున్నారు.

లోని కొన్ని స్థానాలలో ఆ పార్టీ ద్వితీయ స్థానానికే పరిమితం కావడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రధాన పోటీ కాంగ్రెస్–బీజేపీ మధ్యనే కేంద్రీకృతం అయిందన్న అభిప్రాయం బలంగా వ్యాపించడం వల్ల బీఆర్ఎస్ శ్రేణుల మనోస్థైర్యం సన్నగిల్లుతోంది. ఈ దుస్థితి నుంచి బయటపడడం కోసం కేసీఆర్ ఏం చేస్తారో చూడాలి. అయితే మరికొద్ది రోజుల్లో చోటుచేసుకోబోయే పరిణామాలు బీఆర్ఎస్‌కు మనుగడ ఉంటుందా? ఉండదా? అన్నది స్పష్టంచేస్తాయి. సిట్టింగ్ ఎంపీలు కొందరితో పాటు మాజీ ఎంపీలు సైతం పార్టీని వదిలి బీజేపీలో చేరుతున్నారు. ఎన్నికల వరకు ఎమ్మెల్యేలు అందరూ ఐక్యంగా పార్టీకి అండగా ఉంటారా? ఉండరా? అన్న సందేహాలు కూడా మొదలయ్యాయి. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ముఖ్యులతో టచ్‌లోకి వెళ్లారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తమవైపు తిప్పుకొనే విషయంలో ఇంతకాలం విముఖంగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాజాగా మనసు మార్చుకున్నట్టు తెలిసింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రభుత్వం సుస్థిరంగా ఉండాలంటే పార్టీ బలాన్ని పెంచుకోవాల్సిన అవసరాన్ని ఆయన గుర్తించారు. 2014లో కేసీఆర్‌కు కూడా 63 మంది ఎమ్మెల్యేలే ఉండేవారు. దీంతో ప్రభుత్వ సుస్థిరత కోసం తెలుగుదేశం, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఆయన టీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ బలం కూడా 64 మందే. ఈ కారణంగా నాడు కేసీఆర్ చూపిన బాటలో ఇప్పుడు తాము కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటే తప్పేమిటి అని కాంగ్రెస్ ముఖ్యులు ప్రశ్నిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం జంట నగరాలు, రంగారెడ్డి జిల్లాల నుంచి గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలలో అత్యధికులు కాంగ్రెస్ పార్టీతో టచ్‌లోకి వెళ్లారు. చేరికలకు తలుపులు తెరిస్తే గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు ఒక్క ఎమ్మెల్యే కూడా మిగలకపోవచ్చునని అంటున్నారు. ప్రస్తుతానికి ఇద్దరు మినహా మిగతా వారంతా కాంగ్రెస్‌లో చేరడానికి సుముఖత వ్యక్తంచేస్తున్నారు. తమాషా ఏమిటంటే, గ్రేటర్‌లో గెలిచిన శాసనసభ్యులు అందరూ గతంలో తెలుగుదేశం, కాంగ్రెస్ తరఫున గెలిచి బీఆర్ఎస్‌లో చేరినవారే. ప్రస్తుత సమాచారం ప్రకారం పదిహేను మందికి పైగా ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిపోవడానికి సిద్ధంగా ఉన్నారు. లోక్‌సభ ఎన్నికలలోపే ఈ చేరికలు జరిగిపోతే భారత రాష్ట్ర సమితికి కోలుకోలేని దెబ్బ తగులుతుంది. ఫిరాయింపులకు గతంలో తెర లేపింది కేసీఆరే కనుక ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే పనిచేసినా వారిని ప్రశ్నించే నైతికత ఆయనకు ఉండదు. ఈ పరిస్థితిని అనుకూలంగా మలచుకోవడానికి కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. 2014లో అత్తెసరు మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసి వచ్చినందున ఫిరాయింపులను ప్రోత్సహించినా కేసీఆర్‌ను ప్రజలు సమర్థించారు. 2018లో 88 స్థానాలను గెలుచుకున్నప్పటికీ ఫిరాయింపులను ప్రోత్సహించడాన్ని ప్రజలు ఆక్షేపించారు. ఈ నేపథ్యంలో పార్టీలో చేరడానికి ముందుకొచ్చే శాసనసభ్యులకు తలుపులు తెరవాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి వచ్చింది. ఇప్పుడు తాము ఆ పనిచేయకపోతే ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు భారతీయ జనతా పార్టీలో చేరిపోతారని కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు. దీంతో చేరికలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు చెబుతున్నారు. తన పార్టీ నుంచి వలసలను నిరోధించడానికి కేసీఆర్ ఏం చేస్తారో చూడాలి. లోక్‌సభ ఎన్నికల్లో కనీసం పది స్థానాలను హస్తగతం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం రేవంత్ రెడ్డి వ్యూహాన్ని సిద్ధం చేస్తున్నారు. ఇక భారతీయ జనతా పార్టీ విషయానికి వస్తే, ఆ పార్టీ శాసనసభ ఎన్నికల్లో ఎనిమిది స్థానాలను మాత్రమే గెలుచుకున్నప్పటికీ ప్రస్తుతం మంచి ఊపు మీదే ఉంది. దక్షిణ తెలంగాణలో పార్టీ బలహీనంగా ఉన్న విషయాన్ని గమనించిన కమలనాథులు ఆ దిశగా ఫోకస్ పెట్టారు. ప్రజల్లో అంతో ఇంతో పట్టు ఉన్న నాయకులను గుర్తించి ఎంపీ అభ్యర్థులుగా బరిలో దించే ప్రయత్నాల్లో ఉన్నారు. ఖమ్మం నుంచి జలగం వెంకట్రావ్, మహబూబాబాద్ నుంచి సీతారాం నాయక్‌ను పార్టీలో చేర్చుకున్నారు. గత ఎన్నికల్లో నాలుగు సీట్లు గెలుచుకున్న బీజేపీ ఇప్పుడు అంతకంటే ఎక్కువ సీట్లు గెలుచుకోవడం కోసం పావులు కదుపుతోంది. ఐదు, అంతకు మించి సీట్లు గెలుచుకోగలిగితే రాష్ట్రంలో బీజేపీ ప్రధాన ప్రతిపక్షంగా అవతరిస్తుంది. ప్రధాని మోదీ ఇప్పటికే తెలంగాణలో రెండు రోజులు ప్రచారం చేశారు. తెలంగాణలో బలపడితే ఆ తర్వాత ఇతర దక్షిణాది రాష్ట్రాలకు విస్తరించవచ్చునన్నది కమలనాథుల మనోగతం. కర్ణాటకలో ఈసారి బీజేపీ మెజారిటీ ఎంపీ సీట్లు గెలుచుకుంటుందన్న అభిప్రాయం బలంగా ఉంది. తెలంగాణలో కూడా మరింత దూకుడు ప్రదర్శిస్తే మెజారిటీ సీట్లు గెలుచుకోవచ్చునని లెక్కలు వేసుకుంటున్నారు. ప్రధాని మోదీ గ్లామర్ అదనపు బలం కనుక లక్ష్య సాధన అసాధ్యం కాదని బీజేపీ నాయకులు నమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల తర్వాత బీజేపీ నుంచి ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థతకు గీటురాయి కానుంది. బీజేపీ మాత్రం సేఫ్ జోన్‌లో ఉంది. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఏర్పాటు దాదాపు ఖాయంగా కనిపిస్తున్నందున ఆ పార్టీ నాయకులు సమరోత్సాహంతో ఉన్నారు. అసలు సిసలు విషమ పరీక్షను కేసీఆర్ ఎదుర్కోబోతున్నారు. ఉద్యమ సమయంలోనూ, ఆ తర్వాతా అధికారంలో ఉన్న తొమ్మిదిన్నరేళ్లలో అపర చాణక్యుడిగా, రాజకీయ గండర గండడుగా పేరొందిన కేసీఆర్ ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల తర్వాత పార్టీని నిలబెట్టుకోగలరా? లేదా? అన్న పరీక్షను ఎదుర్కోబోతున్నారు. గతంలో పదేళ్లపాటు, ఇప్పుడు ఐదేళ్లుగా జగన్‌రెడ్డి దాష్టీకాన్ని ఎదుర్కొంటూ పార్టీని నిలబెట్టుకున్న తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు బాటలో కేసీఆర్ పయనించి నిలబడగలరా? లేదా? అన్నది త్వరలోనే తేలిపోతుంది. రెండవ పర్యాయం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీని, చంద్రబాబును ఈసడించుకున్న కేసీఆర్, ఇప్పుడు అదే తెలుగుదేశం పార్టీని ప్రేరణగా తీసుకొని ప్రతిపక్షంలో రాణిద్దామని చెప్పడం కాలమహిమే!



వంచనాశిల్పం జగన్!

ఇప్పుడు ఆంధ్ర రాజకీయాలకు వద్దాం. చంద్రబాబు పాలన అంటేనే గ్రాఫిక్స్ మాయాజాలం అని ఐదేళ్ల క్రితం ప్రజలకు నూరిపోశారు. రాజధాని అమరావతి నిర్మాణం ఎలా ఉండబోతున్నదో వివరించడానికే అప్పట్లో చంద్రబాబు గ్రాఫిక్స్‌లో చూపించారు. అయినా వైసీపీ ప్రచారాన్ని నమ్మిన ప్రజలు జగన్మోహన్ రెడ్డికి అధికారం కట్టబెట్టారు. ఈ ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో భవిష్యత్ ప్రణాళికలు అటుంచి, సినిమా సెట్టింగులతో జనాన్ని మాయ చేయడాన్ని ఇప్పుడు కళ్లారా చూస్తున్నాం. కొద్ది రోజుల క్రితం కుప్పం పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి జగన్.. కృష్ణా జలాలను కుప్పంకు తరలిస్తున్నానని గొప్పలు చెప్పుకొన్నారు. ఆర్భాటంగా గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నట్టు బిల్డప్ ఇచ్చారు. కార్యక్రమం ముగిసిన వెంటనే అధికారులు వచ్చి అక్కడ ఏర్పాటు చేసిన గేట్లు తొలగించి ఎత్తుకుపోవడాన్ని చూశాం. ఈ సన్నివేశం సినిమా షూటింగ్ పూర్తికాగానే సెట్టింగ్స్ తొలగించినట్టు అనిపించింది. ఈ సెట్టింగ్ బాగోతాన్ని మరవక ముందే విశాఖపట్నంలో అలల వంతెన ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. కార్యక్రమం పూర్తయిందో లేదో ఆ అలల వంతెన ముక్కలు ముక్కలుగా విడిపోయి సముద్రంలో తేలియాడటాన్ని చూశాం. తాజాగా అదే విశాఖపట్నంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సు అంటూ హడావిడి చేశారు. ఇంకేముందీ విశాఖ దశ తిరుగుతుందని అమాయకులు నమ్మారు. తీరా చూస్తే నాటి సదస్సులో పాల్గొన్నవారిలో అత్యధికులు గ్రామ సచివాలయ సిబ్బంది కావడం విస్మయానికి గురిచేసింది. సచివాలయ సిబ్బందికి కోట్లు తగిలించి సదస్సులో కూర్చోబెట్టారు. కొంతకాలం క్రితం రాష్ట్రంలోని భూములన్నింటినీ సర్వే చేయించి సర్వే రాళ్లు పాతించబోతున్నట్టు ప్రకటించారు. సదరు సరిహద్దు రాళ్లపై జగన్మోహన్ రెడ్డి బొమ్మ ఉండాలని అధికారులు ఆదేశాలు కూడా జారీ చేశారు. పొలాల్లో పక్షుల నుంచి పంటలను కాపాడుకోవడం కోసం దిష్టిబొమ్మలను నిలబెట్టినట్టుగా సరిహద్దు రాళ్లపై జగన్ బొమ్మలు ఏంటి? అని అప్పట్లోనే విమర్శలు వచ్చాయి. సీన్ కట్ చేస్తే అధికారుల మాటలు నమ్మి తాము తయారు చేసిన సరిహద్దు రాళ్లలో ఒక్కటి కూడా ప్రభుత్వం కొనలేదని, ఫలితంగా తాము భారీగా నష్టపోయామని గ్రానైట్ వ్యాపారులు ఇప్పుడు మొత్తుకుంటున్నారు. ఇలా చెప్పుకొంటూ పోతే ఈ ఐదేళ్లలో జగన్ ఏర్పాటు చేయించిన సినిమా సెట్లకు, ఫేక్ ప్రచారాలకు అంతే లేదు. అయినా మాకు జగనే కావాలని ప్రజలందరూ ముక్తకంఠంతో కోరుకోవాలని జగన్ అండ్ కో భావిస్తున్నారు. చంద్రబాబు పాలన అంతా గ్రాఫిక్స్ మాయాజాలం అని విమర్శించిన వారు ఇప్పుడు ఏమంటారో? అర్ధ సత్యాలు, అసత్యాలు ప్రచారం చేయడం రాజకీయ నాయకులకు పరిపాటే. అయితే జగన్ తరహాలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలలో సినిమా సెట్టింగులు వేయించడాన్ని ఇప్పుడే చూస్తున్నాం. అందుకే కాబోలు, జగన్‌ను ఫేక్ ముఖ్యమంత్రి అని, జగన్ పాలనను ఫేక్ పాలన అని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. అసత్యాలు ప్రచారం చేసే వారిలో ఎక్కడో ఒకచోట వెరపు కనిపిస్తుంది. కానీ వేల మంది సమక్షంలో అమాయకంగా ముఖం పెట్టి అలవోకగా అసత్యాలు చెబుతున్న జగన్ వంటి వారిని ఇప్పుడే చూస్తున్నాం. రాష్ట్రంలో దిశ చట్టం అమలులో లేకపోయినా సదరు చట్టం ఉన్నట్టుగా ఐదేళ్లుగా ప్రజలను మభ్యపెడుతూనే ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన చట్టాన్ని కేంద్రం తిరస్కరించినా దిశ పోలీస్ స్టేషన్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్టుగా హడావిడి చేశారు. సర్వత్రా 'మోసం గురూ' అన్నట్టుగా ఐదేళ్ల పాలన సాగింది. సంక్షేమ పథకాల అమలులో లంచాలకు తావు లేకుండా చేశామని జగన్ చెప్పుకొంటారు. సంక్షేమం పేరిట ప్రజలకు మజ్జిగ పోస్తూ మీగడ మాత్రమే తినడానికి అలవాటు పడిన జగన్ వంటి వారు ఇలాంటి పథకాల అమలులో కక్కుర్తి ఎందుకు పడతారు? తమ ఆకలి తీర్చడానికి ఇసుక, మద్యం వంటివి ఉండనే ఉంటాయి కదా! అందుకే సంక్షేమ పథకాలను పైసా లంచం లేకుండా అందిస్తున్నామని ఆయన చెప్పుకొంటారు. సంక్షేమం మాటున పాలకులు చేసే దోపిడీ గురించి తెలుసుకొనే అవసరం గానీ, తీరిక గానీ ప్రజలకు ఉండదు అని జగన్‌కు బాగా తెలుసు. వచ్చే వారం ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. ఇక చూడండి.. అప్పటి నుంచి పోలింగ్ జరిగే వరకు జగన్మోహన్ రెడ్డి తన ముఖంలో నవరసాలనూ పండిస్తారు. తల్లీ లేదు.. చెల్లీ లేదు.. చెప్పుకొందామంటే బాబాయి కూడా లేడు అని ప్రజల ముందుకు వెళ్లి బిక్క ముఖం పెట్టవచ్చు. వైసీపీతో సంబంధం లేకుండా పార్టీ గౌరవ అధ్యక్షురాలి పదవి నుంచి తల్లి విజయమ్మను తానే తొలగించిన విషయం మాత్రం అంగీకరించరు. తండ్రి రాజశేఖర రెడ్డి కోరుకున్నట్టుగా ఆస్తిలో సమాన వాటాను చెల్లి షర్మిలకు పంచి ఇవ్వడానికి నిరాకరించి తరిమేసిన విషయాన్ని మాత్రం చెప్పరు. బాబాయిని సొంత ఇంట్లోనే కిరాతకంగా నరికి చంపించిన వారికి అండగా ఉంటూ పక్కన పెట్టుకున్న విషయాన్ని మాత్రం చెప్పరు గాక చెప్పరు. పైగా వివేకానంద రెడ్డిని ఆయన ఏకైక కుమార్తె డాక్టర్ సునీతా రెడ్డి, అల్లుడు రాజశేఖర రెడ్డి చంపించారని తన రోత మీడియాలో పుంఖానుపుంఖాలుగా రోత రాతలు రాయిస్తున్నారు. ఇంతకు మించిన నటన, వంచన ఉంటుందా? జగన్మోహన్ రెడ్డి అనే వ్యక్తిని సంపూర్ణంగా ఆవిష్కరించాలంటే కనీసం పది మందైనా పీహెచ్‌డీలు చేయాల్సిందే. అయినా మేక వన్నె పులులు, పయోముఖ విషకుంభాలు ఎవరో ప్రజలు తెలుసుకోలేరా?

> 2014లో కేసీఆర్‌కు 63 మంది ఎమ్మెల్యేలే ఉండేవారు. దీంతో ప్రభుత్వ సుస్థిరత కోసం తెలుగుదేశం, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఆయన టీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ బలం కూడా 64 మందే. ఈ కారణంగా నాడు కేసీఆర్ చూపిన బాటలో ఇప్పుడు తాము కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటే తప్పేమిటి అని కాంగ్రెస్ ముఖ్యులు ప్రశ్నిస్తున్నారు.

> ఫిరాయింపులకు గతంలో తెర లేపింది కేసీఆరే కనుక ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే పనిచేసినా వారిని ప్రశ్నించే నైతికత ఆయనకు ఉండదు. ఈ పరిస్థితిని అనుకూలంగా మలచుకోవడానికి కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. 2014లో అత్తెసరు మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసి వచ్చినందున ఫిరాయింపులను ప్రోత్సహించినా కేసీఆర్‌ను ప్రజలు సమర్థించారు. 2018లో 88 స్థానాలను గెలుచుకున్నప్పటికీ ఫిరాయింపులను ప్రోత్సహించడాన్ని ప్రజలు ఆక్షేపించారు. ఈ నేపథ్యంలో పార్టీలో చేరడానికి ముందుకొచ్చే శాసనసభ్యులకు తలుపులు తెరవాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి వచ్చింది. ఇప్పుడు తాము ఆ పనిచేయకపోతే ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు భారతీయ జనతా పార్టీలో చేరిపోతారని కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు. దీంతో చేరికలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు చెబుతున్నారు.

అవును.. మోదీ పెద్దన్నే!

ఐదేళ్ల క్రితం జగన్‌కు అండగా నిలబడిన తల్లి ఇప్పుడు సైలెంటయ్యారు. తనకు ద్రోహం చేసిన అన్నకు వ్యతిరేకంగా రాజకీయ రణ క్షేత్రంలో షర్మిల మోహరించారు. తండ్రి హంతకులను కాపాడుతున్న అన్న జగన్‌కు వ్యతిరేకంగా డాక్టర్ సునీత సైతం తన వంతు ప్రచారం చేస్తున్నారు. తనలాంటి వారికి న్యాయం జరగాలంటే జగన్‌ను ఓడించాల్సిందే అని ఆమె పిలుపు కూడా ఇచ్చారు. మరోవైపు జగన్‌రెడ్డి రాజకీయ ప్రత్యర్థుల మధ్య పొత్తు పొడుస్తోంది. మిగతా విషయాలను లెక్క చేయకపోయినా, తెలుగుదేశం–జనసేనతో చేతులు కలపడానికి భారతీయ జనతా పార్టీ ముందుకు రావడం మాత్రం జగన్‌ను కలవరానికి గురిచేస్తోంది. గత రెండు రోజులుగా వైసీపీ నాయకులు చేస్తున్న ప్రకటనలు, ప్రచార మాధ్యమాల ద్వారా చేస్తున్న ప్రచారాన్ని బట్టి మూడు పార్టీల కలయిక జగన్ అండ్ కోకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నట్టు ఉంది. నిజానికి ఓట్లపరంగా బీజేపీతో కలవడం వల్ల తెలుగుదేశం–జనసేన కూటమికి కలిగే ప్రయోజనం పెద్దగా ఉండదు. అయినా వైసీపీ ఎందుకు కలవరపడుతోంది అంటే అందుకు కారణం ఉంది. జాతీయ స్థాయిలో భారతీయ జనతా పార్టీ బలీయమైన శక్తిగా ఆవిర్భవించింది. ప్రధాని మోదీని ఢీకొనే సత్తా ఉన్న నాయకుడు కనిపించడం లేదు. కాంగ్రెస్ పార్టీ బలహీనపడిపోవడంతో ప్రాంతీయ పార్టీలు కూడా కేంద్ర ప్రభుత్వాన్ని, ముఖ్యంగా ప్రధాని మోదీ రాజకీయాన్ని ఎదిరించి నిలబడలేకపోతున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ ఉద్దేశంతో ప్రధానమంత్రిని 'పెద్దన్న' అని సంబోధించారో గానీ జాతీయ రాజకీయాలలో ఇప్పుడు మోదీ నిజంగానే 'పెద్దన్న' పాత్ర పోషిస్తున్నారు. రాష్ట్రాలలో బలంగా ఉన్న ప్రాంతీయ పార్టీలు కూడా మోదీ అధికారం ముందు నిలబడలేక పోతున్నాయి. తెలంగాణలో నిన్నటి వరకూ అధికారంలో ఉండి బలమైన శక్తిగా కనబడిన భారత రాష్ట్ర సమితి ఇప్పుడు తన మనుగడ కోసం బీజేపీతో పొత్తు కోసం అర్రులు చాస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీతో పాటు కాంగ్రెస్ ఉనికి నామమాత్రం. అక్కడ ప్రాంతీయ పార్టీలే బలంగా ఉన్నాయి. అయినా అధికారంలో ఉన్న వైసీపీ, ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం–జనసేన కూటమి కూడా బీజేపీ కటాక్షం కోసం వెంపర్లాడుతున్నాయి. దేశవ్యాప్తంగా నెలకొన్న ఈ పరిస్థితులను ఆసరా చేసుకొని లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుచుకోవాలని మోదీ–షా ద్వయం సంకల్పం పెట్టుకుంది. ఈ క్రమంలో తనతో పొత్తు పెట్టుకోవడానికి ఉత్సుకత ప్రదర్శిస్తున్న ప్రాంతీయ పార్టీల మెడలు వంచి అధిక సంఖ్యలో సీట్లు పొందాలని బీజేపీ పెద్దలు పావులు కదుపుతున్నారు. ఒడిశాలో ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌ను దారిలోకి తెచ్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం–జనసేన కూటమి కూడా అదే దారిలో ఉంది. కమలనాథులను సంతృప్తి పరచడం కోసం ఆరేడు లోక్‌సభ సీట్లు ఇవ్వడానికి కూడా చంద్రబాబు సిద్ధపడుతున్నారు. పొత్తులకు సంబంధించి ప్రాథమికంగా అవగాహన కుదిరినప్పటికీ తుది దశ చర్చల కోసం చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఢిల్లీలోనే మకాం వేయాల్సిన పరిస్థితి. నిజానికి తెలుగుదేశం–జనసేన అవసరం బీజేపీకే ఉంది. అయినా బీజేపీ పిలుపు కోసం బాబు–పవన్ ఎదురుచూడాల్సిన పరిస్థితి. ఇతర రాష్ట్రాలలో సీట్ల సర్దుబాటు చర్చలతో అమిత్ షా బిజీగా ఉండవచ్చు గానీ, ఢిల్లీలో ఖాళీగా కూర్చోవాల్సి రావడం బాబు–పవన్‌కు ఒకరకంగా అవమానమే. అయినా కేంద్ర ప్రభుత్వ ఆధిపత్యానికి తల వొంచక తప్పని నిస్సహాయత ఆ రెండు పార్టీలది. తెలుగుదేశం–జనసేనతో బీజేపీ చేతులు కలిపితే ఎన్నికల్లో తాను అనుకున్న విధంగా అక్రమాలకు పాల్పడలేనని గ్రహించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, కొద్ది రోజుల క్రితం ఢిల్లీకి పరుగెత్తారు. ప్రధాని మోదీని కలసి తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకోవద్దని ప్రాధేయపడ్డారు. తన ప్రయత్నాలు ఫలించే అవకాశం సన్నగిల్లడంతో జగన్‌రెడ్డి చివరి ప్రయత్నంగా తనకు అనుకూలమైన ఒక మీడియా సంస్థతో సర్వే నివేదికను ప్రసారం చేయించారు. అయినా మూడు పార్టీల మధ్య పొత్తు పొడుస్తున్నది. ఇందుకు కారణం లేకపోలేదు. ఆంధ్రప్రదేశ్‌లో నెలకొన్న పరిస్థితులపై కమలనాథులకు తత్వం బోధపడింది. ఆరెస్సెస్ కూడా తన ఫీడ్ బ్యాక్ అందించింది. రాష్ట్రంలో హైందవ సంస్కృతిని జగన్మోహన్ రెడ్డి ధ్వంసం చేస్తున్నారని ఆరెస్సెస్ గుర్రుగా ఉంది. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీ కూడా పొత్తుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. అత్యంత విశ్వాసపాత్రుడిగా ఉంటున్న జగన్‌రెడ్డిని వదులుకోవడానికి ఇష్టం లేకపోయినా పొత్తు పెట్టుకోక తప్పని స్థితికి బీజేపీ పెద్దలు వచ్చారని చెబుతున్నారు. ఈ పొత్తుల వ్యవహారంపై తెలుగుదేశం–జనసేన పార్టీలను విమర్శిస్తున్న వైసీపీ నాయకులు బీజేపీని మాత్రం పల్లెత్తు మాట అనడం లేదు. కమలనాథులతో వైరం పెట్టుకునే సాహసం జగన్ చెయ్యలేరు. రాష్ట్రంలో అధికారం కోల్పోయినా తనను కేసుల బారి నుంచి ఆదుకోవాల్సింది కేంద్ర ప్రభుత్వమే కనుక బీజేపీ జోలికి పోకుండా జగన్ అండ్ కో జాగ్రత్త పడుతున్నారు. జగన్ అండ్ కో భయాల విషయం అలా ఉంచితే బీజేపీతో పొత్తు మొదటికే మోసం రాకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం తెలుగుదేశం–జనసేనపై ఉంది. ఏ పరిస్థితుల్లో, ఏ కారణాలతో పొత్తు పెట్టుకోవలసి వస్తున్నదో ఆ రెండు పార్టీలూ ప్రజలకు వివరించాలి. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని పైకి లేపి అభివృద్ధి పథంలో నడిపించడానికి బీజేపీతో పొత్తు ఎలా ఉపకరిస్తుందో ప్రజలకు నచ్చచెప్పగలగాలి. అప్పుడే పొత్తుల వల్ల ఉపయోగం ఉంటుంది. వ్రతం చెడినా ఫలితం దక్కాలి కదా!

> తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ ఉద్దేశంతో ప్రధానమంత్రిని 'పెద్దన్న' అని సంబోధించారో గానీ జాతీయ రాజకీయాలలో ఇప్పుడు మోదీ నిజంగానే 'పెద్దన్న' పాత్ర పోషిస్తున్నారు. రాష్ట్రాలలో బలంగా ఉన్న ప్రాంతీయ పార్టీలు కూడా మోదీ అధికారం ముందు నిలబడలేక పోతున్నాయి. తెలంగాణలో నిన్నటి వరకూ అధికారంలో ఉండి బలమైన శక్తిగా కనబడిన భారత రాష్ట్ర సమితి ఇప్పుడు తన మనుగడ కోసం బీజేపీతో పొత్తు కోసం అర్రులు చాస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీతో పాటు కాంగ్రెస్ ఉనికి నామమాత్రం. అక్కడ ప్రాంతీయ పార్టీలే బలంగా ఉన్నాయి. అయినా అధికారంలో ఉన్న వైసీపీ, ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం–జనసేన కూటమి కూడా బీజేపీ కటాక్షం కోసం వెంపర్లాడుతున్నాయి. దేశవ్యాప్తంగా నెలకొన్న ఈ పరిస్థితులను ఆసరా చేసుకొని లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుచుకోవాలని మోదీ–షా ద్వయం సంకల్పం పెట్టుకుంది.

చరిత్ర అచ్చంగా శాస్త్రమే

> బ్రిటీష్ చరిత్రకారులు చేసిన వక్రీకరణలను సరిదిద్దుతూ దేశభక్తినీ, సంస్కృతిపట్ల గౌరవాన్ని పెంపొందించడానికి కృషిచేసిన భండార్కర్, రాయ్ చౌదరీ, జయస్వాల్, మజుందార్ వంటి జాతీయవాద చరిత్రకారులు ప్రాచీన పాలకుల చారిత్రకతను నిర్ధారించడానికి ప్రయత్నించకపోలేదు. అయితే వారు లేని స్వర్ణయుగాల్ని సృష్టించడానికి ప్రయత్నించిన మాట నిజమేకానీ శాస్త్రీయంగా రుజువుకాని అచారిత్రకులను చరిత్రలో ఇరికించలేదు.



'చరిత్రను ఇకనైనా చక్కదిద్దుకోవాలి!' అనే మార్చి 3 నాటి ఆంధ్రజ్యోతి వ్యాసంలో చిఱ్ఱావూరి శివరామకృష్ణశర్మ 'సత్యమైన ఉదాత్తమైన దేశభక్తిని కలిగించే భారతదేశ చరిత్ర వెలువడాలని' ఆకాంక్షించారు. వారి ఆకాంక్షలో వ్యక్తమైన సత్యం ఏ దేశ చరిత్ర అయినా చేరుకోవలసిన గమ్యమే. అయితే వర్తమానంలో నిలబడి గతం తాలూకూ సత్యాన్ని ఆవిష్కరించడం కష్టసాధ్యమైన పని. కష్టమే అయినా చరిత్రకారుని కర్తవ్యమే అది. ఒక ఆంగ్ల కవిని ఉటంకిస్తూ ప్రసిద్ధ చరిత్రకారుడు ఇహెచ్ కార్ అన్నట్టు ఈ క్రమంలో తప్పులు చేయకుండా ఉండడం చరిత్రకారుని బాధ్యతే కాని సుగుణం ఎంత మాత్రమూ కాదు. భారతీయ గతానికి చెందిన అనేక అనుశ్రుతాలు, కథలు, గాథలు చరిత్రలో భాగమైపోవాలని శర్మ అభిలషించారు. ఏది వాస్తవమో ఏది కల్పనో తెలియనంత గజిబిజిగా అల్లుకుపోయిన భారతీయ గతానికి చెందిన ఈ కథనాలు చరిత్రలో స్థానం పొందడానికి అనేక పరీక్షలను ఎదుర్కొని ఉత్తీర్ణత సాధించవలసి ఉంటుంది. గతానికి చెందిన ప్రతి సమాచారమూ చరిత్ర కాదు. శాస్త్రీయంగా నిరూపితమైన వాస్తవమే చరిత్ర అవుతుంది. వాస్తవం కాని దాన్ని చేరిస్తే చరిత్ర మౌలిక లక్షణాన్ని కోల్పోతుంది. ఒకానొక గాథ చరిత్రగా నిరూపితమయ్యేవరకు శాస్త్రీయమైన ఆధారాలను అన్వేషించుకోవడమే చెయ్యవలసింది.

చరిత్ర పునర్నిర్మాణానికి ముడిసరుకు గతం విడిచి వెళ్లిన ఆనవాళ్లు. ఇవి కొన్ని లిఖితరూపంలోనూ కొన్ని వస్తురూపంలోనూ ఉంటాయి. కుండపెంకుల నుంచి మహానిర్మాణాలవరకు ఉండే వస్తురూప ఆధారాలది చరిత్ర పునర్నిర్మాణంలో శాస్త్రీయమైన పాత్ర. కానీ లిఖిత రూపంలో ఉండే వాఙ్మయం అట్లా కాదు. ఇది మాట్లాడుతుంది. మనంతట మనల్ని అర్థం చేసుకోనివ్వదు. దేన్ని ఎలా అర్థం చేసుకోవాలో చెప్పేస్తుంది. వస్తు వాఙ్మయ ఆధారాల మధ్య మరొక తేడా ఉంది. వస్తురూపంలో ఉండే ఆధారం ఏ కాలానికి చెందిందో ఆ కాలం గురించీ లేదంటే తర్వాత కాలాల గురించీ మాట్లాడుతుంది. కానీ ఒక కాలంలో సృష్టించబడిన వాఙ్మయం అంతకుముందున్న అనేక కాలాల గురించి మాట్లాడే అవకాశం ఉంది. అప్పుడది జ్ఞాపకం నుంచి మాట్లాడుతుంది. జ్ఞాపకాలున్నచోట మతిమరపులుంటాయి. ఈ రెండు ఉన్నచోట మార్పులు చేర్పులు చోటుచేసుకుంటాయి. అంతే కాక వాఙ్మయసృష్టిలో వ్యక్తిగత అభిరుచులకు ఆస్కారం ఉంది. కాబట్టి వాఙ్మయ ఆధారం ఒక్కటే ఉన్నపుడు దాన్ని పరమ సత్యంగా అంగీకరించలేము.

ఈ నేపథ్యం నుంచి పరిశీలించినపుడు శివరామకృష్ణశర్మ ప్రస్తావించిన శకపురుషుడు విక్రమాదిత్యుడు ఒకరు అటూ ఇటూ కాకుండా సరిగ్గా 99,999 మంది శకుల్ని అంతమొందించడం శాస్త్రీయం కాదు. 140 కోట్ల జనాభాతో అలరారుతున్న భారతదేశాన్ని రక్షించడానికి ఇప్పుడున్న సైన్యమే 25 లక్షలకు మించనప్పుడు కలియుగం 3068 సం. నాటి విక్రమార్కుడి పదదళం మూడు కోట్లు ఎలా ఉంటుందీ? ఇన్ని అసంగతాల మధ్య కాళిదాసు అతని ఆస్థానంలో ఉన్నారని చెబుతున్న వేరు వేరు శాస్త్రాలలో దిగ్గజాల వంటి కవిపండితుల్లో ఎవరున్నట్టు? ఎవరు లేనట్టు? బ్రాహ్మీ, దేవనాగరి లిపుల సమగ్ర రూపకల్పన జరిగి మూడు వేల ఏళ్లు కూడా కానప్పుడు కాళిదాసు రచన జ్యోతిర్విద్యాభరణాన్ని క్రీ.శ.4–5 శతాబ్దాల మధ్య కాక వేరే ఎక్కడ పెట్టగలం?


రామాయణ భారతాలని చరిత్ర పాఠాలుగా చేర్చడాన్ని శివరామకృష్ణశర్మ స్వాగతించారు. ఎన్‌సిఇఆర్‌టి ఉప కమిటీ చైర్మన్ ఐజాక్ ఈ ప్రకటన చేస్తూ వాటిని ఇకనుంచి mythగా చదవడానికి వీల్లేదన్నారు. ఎప్పటినుంచో సాహిత్య పాఠాలుగా ఉన్న ఈ ఇతిహాసాలు ఇంకెంతకాలమైనా ఆ పాఠాలుగా కొనసాగడానికి అభ్యంతరం లేదు కానీ చరిత్రలో భాగం కాగల చారిత్రక ఆధారాలు వాటికి లేవు. రామసేతువులు, సముద్రంలో మునిగిన ద్వారకలూ వాటిని చరిత్రగట్టును తాకించలేవు. పౌరాణికవ్యక్తులైన శ్రీరాముడికి ధర్మరాజుకీ మధ్య, ధర్మరాజుకీ చారిత్రకవ్యక్తి అయిన చంద్రగుప్తమౌర్యునికి మధ్య పాలించిన పాలకుల వివరాలను ఆశిస్తున్నారు శర్మగారు. పదకొండు వేల సంవత్సరాలు పాలించాడని చెబుతున్న శ్రీరాముడు, వేలాది సంవత్సరాలు విస్తరించాయంటున్న కృత త్రేతా ద్వాపర యుగాలను శాస్త్రీయంగా రుజువైన పదిహేను వేల ఏండ్లు మించని రాతియుగ, లోహయుగాలలోకి ఎట్లా ఇరికిస్తారు?

డిడి కొశాంబి, రొమిల్లా థాపర్ వంటి చరిత్రకారులు విస్తారంగా ఉన్న ప్రాచీన గాథాసంపదని కొట్టి పారవేయలేదు. వాటి వెనుక ఉన్న శాస్త్రీయమైన అర్థాలను వెలికి తీసే ప్రయత్నం చేశారు. గోవులను గాచిన శ్రీకృష్ణుణ్ణి పశుపాలక సమాజానికీ, నాగలి ధరించి తిరుగాడిన బలరాముణ్ణి వ్యావసాయిక సమాజానికి ప్రతినిధులుగా గుర్తించారు. గోగ్రహణం జరిగితే గగ్గోలు పెట్టిన విరాటుడి సంపదంతా గోవులేనని నిర్ధారించారు. నాగేటి చాలు అనే అర్థం ఉన్న సీత, జనకుడు భూమి దున్నుతుంటే బయటపడడం గురించి విచికిత్స చేశారు. అడుగు పెట్టినంతమేర శ్రీరాముడు వనవాసం చేసిన దండకారణ్యాన్ని ఆర్యభూమిని చేశాడన్నారు. రాక్షసులెవరో దేవతలెవరో జాతి పరంగా వింగడించారు. అంటే సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరిణామాలను భారతీయ సాంస్కృతిక గాథా వారసత్వంలో గుర్తించడానికి ఆస్కారం ఉంది కానీ ప్రాచీన వాఙ్మయంలో అసంఖ్యాకంగా కనిపిస్తున్న రాజుల వంశావళి (genealogy)ని, సంవత్సరానుక్రమణిక (chronology)లను నిర్ధారించడం సాధ్యం కాదు. బ్రిటీష్ చరిత్రకారులు చేసిన వక్రీకరణలను సరిదిద్దుతూ దేశభక్తినీ, సంస్కృతిపట్ల గౌరవాన్ని పెంపొందించడానికి కృషిచేసిన భండార్కర్, రాయ్ చౌదరీ, జయస్వాల్, మజుందార్ వంటి జాతీయవాద చరిత్రకారులు ఈ పాలకుల చారిత్రకతను నిర్ధారించడానికి ప్రయత్నించకపోలేదు. అయితే వారు లేని స్వర్ణయుగాల్ని సృష్టించడానికి ప్రయత్నించిన మాట నిజమేకానీ శాస్త్రీయంగా రుజువుకాని అచారిత్రకులను చరిత్రలో ఇరికించలేదు.

చరిత్ర అంటే ఒకానొక గతంలో జరిగిన సంఘటనల వెనుక జరిగిన పరిణామాల మధ్య నెలకొన్న కార్యకారణ సంబంధాల వివరణ లేదా విశ్లేషణ. ఒక వర్తమానం గతంగా మారిన తర్వాత దాన్ని పునర్నిర్మించినపుడు అది చరిత్ర అవుతుంది. వర్తమానంలో నిలుచుని జరుగుతున్న సందర్భాన్ని నిక్షిప్తం చేసే వ్యక్తి నేల మీద నిలబడి సమాంతరంగా జరుగుతున్న దృశ్యాన్నిచూసే వ్యక్తిలాంటివాడు. ఈ వీక్షణలో ఆ వ్యక్తికి కొన్ని కోణాలు కనిపించకపోవచ్చు. కానీ వర్తమానం గతంగా మారినపుడు చూసే చరిత్రకారుని చూపు పర్వతంమీద నుంచి క్రిందకు చూసే దృష్టి లాంటిది. అతను వర్తులాకారంలో తిరుగుతూ చూసినపుడు అన్నీ కాకపోయినా అనేక పార్శ్వాలు కనిపిస్తాయి. వాటి వెనుక అనేక వాస్తవాలు దర్శనమిస్తాయి. ఏ వాస్తవం గతంతోనూ భవిష్యత్తుతోనూ సంబంధం కలిగి ఉంటుందో దాన్నే చారిత్రక వాస్తవం అంటారు చరిత్రకారులు. చరిత్రకారుడు భూత, వర్తమాన కాలాల్ని ఒక దాని వెలుగులో మరొకదాన్ని అర్థం చేసుకునే క్రమంలో చారిత్రక వాస్తవాన్ని గుర్తిస్తాడని కూడా అంటారు.

చరిత్ర అచ్చంగా శాస్త్రమే, అంతకంటే ఎక్కువా కాదు తక్కువా కాదు అన్నాడు జెబి బ్యూరీ. కథల్ని గాథల్నీ చరిత్రగా అంగీకరించనంత మాత్రాన భారతీయ గతం పట్ల వ్యతిరేకత ఉన్నట్టు కాదు. ఉన్నది శాస్త్రీయంగా రుజువైన దాన్నే చరిత్రగా అంగీకరించాలనే నిబద్ధత మాత్రమే. ఎక్కడో చదివినట్టు 'బతికి ఉన్నవాళ్ల గురించే మనకు సరిగ్గా తెలియదు. ఇక ఎప్పుడో చనిపోయినవాళ్ల గురించి ఎంత తెలుస్తుందీ?' అది తెలుసుకోవడానికి ఎంత జాగ్రత్త కావాలీ, శాస్త్రీయత ఉండాలీ?!

■ కొప్పర్తి వెంకటరమణమూర్తి





చంచల్‌గూడ జైలు

చంచల్‌గూడ జైలు తరలిపోనుందా..?

సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటనతో మళ్లీ తెరపైకి ప్రతిపాదన

సైదాబాద్, మార్చి9 (ఆంధ్రజ్యోతి): చంచల్‌గూడ జైలు తరలిపోనుందా.. అంటే అవుననే సంకేతాలే వస్తున్నాయి. జైలు స్థానంలో రెసిడెన్షియల్ పాఠశాలలు, విద్యాసంస్థలు ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో ప్రతిపాదన మళ్లీ తెరపైకి వచ్చింది. గత సీఎం కేసీఆర్, మంత్రులు జైలును తరలిస్తామని ప్రకటించినా కార్యరూపం దాల్చలేదు. తాజాగా శుక్రవారం ఫరూక్‌నగర్‌లో మెట్రో కారిడార్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చర్చనీయాంశంగా మారింది.

గత పదేళ్లుగా హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చంచల్‌గూడ జైలును మరోచోటికి తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. జైలుకు చెందిన 45 ఎకరాల భూమిలో విద్యాసంస్థలు లేదా హార్డ్‌వేర్ పార్క్ వంటివి ఏర్పాటు చేసి ప్రజలకు ఉపయోగపడేలా, నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా చూడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తూ వస్తున్నారు. అందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినా కార్యరూపం దాల్చలేదు. కానీ, సీఎం రేవంత్‌రెడ్డి చంచల్‌గూడ జైలు తరలింపుపై త్వరలో స్పష్టమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ఎంతో మంది ఉద్యమనేతలను..

దేశంలోని పురాతన కారాగారాలలో చంచల్‌గూడ జైలు ఒకటి. ఇందులో కరడుగట్టిన నేరస్థులే కాదు.. సాయుధ పోరాటాల నుంచి తెలంగాణ తొలి, మలి ఉద్యమాలలో పాల్గొన్న ఎంతోమంది ఉద్యమనేతలు, మావోయిస్టు అగ్రనేతలు జైలు జీవితం గడిపారు. హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ గతంలో కేంద్రమంత్రిగా జైలు సందర్శనకు వచ్చినప్పుడు ఎమర్జెన్సీ కాలంలో ఏడాదిపాటు కారాగారంలో ఉన్నట్లు గుర్తుచేసుకున్నారు. అంతేగాకుండా సీబీఐ, ఏసీబీ కేసులలో నిందితులను ఈ జైలుకే రిమాండ్‌కు

మిగతా 8వ పేజీలో..

వాటర్ ఫౌంటెయిన్

నేడు ప్రారంభం..

సంజీవయ్య చిల్డ్రన్స్ పార్కు సమీపంలోని హుస్సేన్‌సాగర్ జలాల్లో పర్యాటకశాఖ కొత్తగా వాటర్ ఫౌంటెయిన్‌ను ఏర్పాటు చేస్తున్నది. దీనిని ఆదివారం ప్రారంభించనున్నారు.



అంకెల్లో ఘనం.. భర్తీలో శూన్యం..!

- నంబర్లకే పరిమితమవుతున్న ఉర్దూ మీడియం పోస్టులు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ-ఏ, సీ, డీ రిజర్వేషన్ కేటగిరీలో భర్తీకాని పరిస్థితి
- ఆయా రిజర్వేషన్లలో అభ్యర్థులు లేక ఎప్పుడూ బ్యాక్‌లాగ్‌లోనే..
- ఉపాధ్యాయుల కొరతతో ఉర్దూ విద్యార్థులకు అందని పాఠాలు

8

ఉప్పల్ అభివృద్ధికి నిధులిస్తా..

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఉప్పల్, మార్చి 9(ఆంధ్రజ్యోతి): ఉప్పల్ సమస్యలపై ఈ ప్రాంత ఎంపీగా తనకు సంపూర్ణ అవగాహన ఉందని, ఈ ప్రాంత అభివృద్ధికి తగినన్ని నిధులు మంజూరు చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. శనివారం ఉప్పల్ నల్లచెరువు వద్ద కొత్తగా నిర్మించిన మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'ఈ ప్రాంతం ఎంపీగా నన్ను గెలిపించారు. ఇక్కడున్న దోమల సమస్య, రోడ్ల విస్తరణ, ఫ్లై ఓవర్, భగాయత్, చెరువుల్లో గుర్రపు డెక్క, మూసీ మురికి సమస్యలన్నీ నాకు బాగా తెలుసు. రాష్ట్రంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నా. ఉప్పల్ సమస్యలను కూడా పరిష్కరిస్తా..' అని అన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరిన విధంగా చెరువులు, ప్రభుత్వ భూములను ఆక్రమించిన కబ్జాదారుపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువుల్లో గుర్రపు డెక్కను వెంటనే తొలగించి దోమల సమస్యను పరిష్కరించాలని జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అధికారులకు సూచించారు. స్థానిక ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి కోరినట్లు ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి తప్పకుండా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

సీఎంకు సమస్యల ఏకరువు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు సమస్యలను ఏకరువు పెట్టారు. ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ రోడ్డు సమస్యను పరిష్కరించాలని, అదేవిధంగా ఉప్పల్ భగాయత్‌లో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలకు స్థలం కేటాయించి పక్కా భవనాలు నిర్మించాలని, మెట్రో రైల్‌ను కుషాయిగూడ వరకు, ఇటు ఘట్‌కేసర్ వరకు పొడిగించాలని కోరారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్‌లో ఉన్న చెరువుల్లో పూడిక పేరుకుపోయిందన్నారు. పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగించాలని, ప్రజలకు దోమల బెడదను నివారించాలని కోరారు. ఈ సమావేశంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు, జలమండలి అధికారులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.



ఉప్పల్ నల్ల చెరువు వద్ద జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

మేడ్చల్ అభివృద్ధి బాధ్యత నాదే: సీఎం 8

సిగ్నల్ ఫ్రీ జంక్షన్‌గా బైరామల్‌గూడ

సెకండ్ లెవల్ వంతెనను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ సిటీ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగర సిగలో మరో వంతెన చేరింది. బైరామల్‌గూడ చౌరస్తాలో సెకండ్ లెవల్ వంతెన అందుబాటులోకి వచ్చింది. రూ.194 కోట్లతో నిర్మించిన వంతెనను సీఎం రేవంత్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ నగరం నలువైపులా ఫార్మా, ఐటీ పరిశ్రమలు వచ్చేలా అభివృద్ధి చేపట్టాలన్నది సర్కారు లక్ష్యమన్నారు. ట్రాఫిక్ సమస్యలకు మెగా మాస్టర్‌ప్లాన్-2050లో పరిష్కారం చూపుతామన్నారు. అవసరమైన చోట వంతెనలు, అండర్‌పాస్‌లతో పాటు రోడ్ల విస్తరణను చేపడతామని ఆయన వివరించారు. అభివృద్ధి, సంక్షేమంలో ప్రజలు కోరుకున్న మార్పు చూపెడతామన్నారు. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ శివారు ప్రాంతాల నుంచి నగరంలోకి రావడానికి ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్నాయని, ఎస్ఆర్‌డీపీతో కొంత మేర సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. 42 ప్రాజెక్టులకుగాను 36 పూర్తయ్యాయని, మరిన్ని పురోగతిలో ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం ఏదైనా అందరి సహకారంతోనే అభివృద్ధి జరుగుతున్నదని, ఇందుకు సహకరించాలని సీఎంను కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీలు యెగ్గె మల్లేశం, బొగ్గారపు దయానంద్, పట్నం మహేందర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, జీహెచ్ఎంసీ

మిగతా 8వ పేజీలో..



చెత్త యార్డులకు తప్పని కష్టాలు

- ఏర్పాటును క్షేత్రస్థాయిలో వ్యతిరేకిస్తోన్న స్థానికులు
- ప్యారానగర్‌లో నిలిచిన పనులు
- లక్డారంలో ముందుకు పడని అడుగులు
- తలకొండపల్లిలో అడ్డుకొంటున్న మాజీ ఎమ్మెల్సీ

హైదరాబాద్ సిటీ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో నూతన డంపింగ్ యార్డుల ఏర్పాటులో ప్రతిబంధకాలు ఎదురవుతున్నాయి. మహానగర చెత్తను తమ ఏరియాల్లో వేసే ప్రతిపాదనను పలు ప్రాంతాల్లోని స్థానికులు వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు సంబంధించి పరిసర గ్రామాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందుల నేపథ్యంలో తాము మున్ముందు అదే దుస్థితి ఎదుర్కోవాల్సి వస్తుందేమో అన్న ఆందోళన వారిలో వ్యక్తమవుతోంది.

గ్రేటర్ పరిధిలోని ప్యారానగర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటు పనులు ఇటీవల ప్రారంభం కాగా పరిసర ప్రాంతాల ప్రజలు నిరసన వ్యక్తం చేయడంతో తాత్కాలికంగా పనులు నిలిచిపోయాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ చెత్తను ఇక్కడ వేయనిచ్చేది లేదని వారు ఖరాకండిగా చెబుతున్నారు. దీంతో డంపింగ్ యార్డు ఏర్పాటుపై సందిగ్ధం నెలకొంది. అయితే, జవహర్‌నగర్ పరిస్థితి తలెత్తకుండా విదేశాల తరహాలో క్లోజ్డ్ సర్క్యూట్(పూర్తిగా మూసి ఉంచడం) విధానంలో కొత్త డంపింగ్ యార్డును ఏర్పాటు చేస్తామని జీహెచ్ఎంసీ అధికారులు చెబుతున్నారు.

మూడు ప్రాంతాల్లో ప్రతిపాదన..

జవహర్‌నగర్ డంపింగ్ యార్డుపై ఒత్తిడి, రవాణా వ్యయం తగ్గించడం లక్ష్యంగా నగరం

మిగతా 8వ పేజీలో..

'షెడ్యూల్'కు ముందే

హవాలా హల్‌చల్!

- ఇప్పటికే రెండు కేసులు నమోదు
- ఎన్నికల తేదీలు ఖరారైతే విజృంభించనున్న హవాలా రాకెట్లు



పోలీసులు పట్టుకున్న హవాలా డబ్బు (ఫైల్)

హైదరాబాద్ సిటీ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల అయిన 24గంటల వ్యవధిలోనే రంగంలోకి దిగిన హవాలా గ్యాంగులు.. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఇంకాస్త ముందంజలో ఉన్నట్లు కనిపిస్తున్నారు. అప్పట్లో 24గంటల్లో 5 కేసులు నమోదయ్యాయి. అయితే, పార్లమెంట్ ఎన్నికల తేదీలు ఖరారు కాకముందే హవాలా ఏజెంట్లు ట్రయల్స్ చేపట్టారో లేక ఎన్నికలకు సంబంధించిన డబ్బును తరలిస్తున్నారో కానీ.. రెండురోజుల్లో నగరంలో రెండు కేసులు వెలుగులోకి వచ్చాయి. రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎస్ఓటీ అధికారులు చేపట్టిన తనిఖీల్లో రూ. 50లక్షలు దొరికాయి. రియల్ ఎస్టేట్ డబ్బులని, మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు ఆ వ్యక్తి చెప్పడం గమనార్హం. మరుసటి రోజు మేడ్చల్ పరిధిలో ముగ్గురు వ్యక్తుల నుంచి రూ.19లక్షల హవాలా డబ్బును బాలానగర్ ఎస్ఓటీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎంత డబ్బు చేతులు మారుతుందో వేచి చూడాల్సిందే.

వెలసిన చెక్‌పోస్టులు

పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని వేల కోట్ల రూపాయలు ఇట్టే చేతులు మారే అవకాశముంది. మరోవైపు హవాలా డబ్బును అడ్డుకోవడానికి మూడు కమిషనరేట్లలో పోలీసులు కూడా అదే స్థాయిలో సిద్ధమవుతున్నారు. ఇప్పటికే నగర శివారు ప్రాంతాల్లో, కమిషనరేట్ల సరిహద్దుల్లో చెక్‌పోస్టులు కూడా వెలిశాయి. వాహనాల తనిఖీలు కూడా ప్రారంభమయ్యాయి.

వ్యాపారాల ముసుగులో

ఎన్నికల వేళ డబ్బు సునాయాసంగా తరలించడానికి కొందరు వ్యాపారులు కూడా హవాలా అవతారం ఎత్తుతున్నారట. తమ వ్యాపారాలు చేస్తూనే కొంత మంది చాటుగా డబ్బు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఎక్కడైనా చిక్కితే తమ వ్యాపార పత్రాలు చూపి తప్పించుకునే ప్రయత్నాలు చేస్తుంటారు. అలాంటి వ్యాపారులపై కూడా అధికారులు దృష్టి సారించేందుకు సిద్ధమవుతున్నారు.

అడుగంటుతున్న నాగార్జునసాగర్

- అత్యవసర నీటి పంపింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు
- నెలాఖరుకు ప్రారంభించే అవకాశం
- ప్రస్తుత నీటిమట్టం 514 అడుగులు

హైదరాబాద్ సిటీ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ మహా నగర దాహార్తి తీర్చడంలో కీలకంగా మారిన కృష్ణా జలాలు నాగార్జునసాగర్‌లో ప్రమాదకర స్థాయికి పడిపోతున్నాయి. నాగార్జునసాగర్ నుంచి ప్రతిరోజూ హైదరాబాద్‌కు సరఫరా అయ్యే 270ఎంజీడీ (మిలియన్ గ్యాలన్స్ పర్ డే)ల నీళ్లు ఆగిపోకుండా వాటర్‌బోర్డు అప్రమత్తమైంది. సాగర్‌లో నీటిమట్టం ప్రస్తుతం 514అడుగులు కాగా, మరో నాలుగు అడుగులు తగ్గితే జలాల తరలింపు ఆగిపోనున్నది. సాగర్‌లో నీటిమట్టం పడిపోతే కృష్ణా జలాల సరఫరా జరిగేందుకు వాటర్‌బోర్డు ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది.

గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు ఔటర్ పరిధిలోని అత్యధిక ప్రాంతాలకు కృష్ణా జలాలే ఆధారం. సాగర్ సమీపంలో పుట్టంగండి పంప్‌హౌస్, అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారానే నీటిని సేకరిస్తున్నారు. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు. అయితే, 510 అడుగులకు నీటిమట్టం పడిపోతే అక్కంపల్లి రిజర్వాయర్‌లోకి గ్రావిటీ ద్వారా రావాల్సిన నీళ్లు రావు. దాంతో నగరానికి కృష్ణాజలాల తరలింపు ఆగిపోయే ప్రమాదం ఏర్పడుతుంది. గతేడాది కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో సరైన వర్షాలు లేకపోవడంతో ఆశించిన స్థాయిలో నాగార్జునసాగర్‌లోకి నీళ్లు రాలేదు. నీటిమట్టం పెరగలేదు.

పంపింగ్ కోసం భారీ మోటార్లు

నాగార్జునసాగర్‌లో నీటిమట్టం 510అడుగులకు చేరగానే అత్యవసర పంపింగ్ ప్రారంభించేందుకు వాటర్‌బోర్డు అధికారులు చర్యలు చేపట్టారు. సుమారు నాలుగు కోట్ల వ్యయంతో పనులను వాటర్‌బోర్డు ట్రాన్స్‌మిషన్ విభాగం చేపట్టింది. మోటార్లకు మరమ్మతులు, విద్యుత్‌సరఫరా ఏర్పాట్లు చేస్తున్నారు. అత్యవసర పంపింగ్ చేయడానికి భారీ మోటార్లను అమర్చేందుకు సాగర్‌లో కాంక్రీట్ దిమ్మెలను ఏర్పాటు చేశారు. నీటిమట్టం 512అడుగులకు చేరగానే బయటకు కనిపించే దిమ్మెలపై మోటర్లను పెట్టి విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేయనున్నారు. అందుకు ప్రాథమిక పనులను ఇప్పటికే కోదండాపూర్‌లోని వాటర్‌బోర్డు ట్రీట్‌మెంట్‌ప్లాంట్ వద్ద చేపడుతున్నారు.

అత్యవసర పంపింగ్ ఇలా..

నాగార్జునసాగర్ బ్యాక్‌వాటర్ ద్వారా పుట్టగండి చానల్ ద్వారా అక్కంపల్లి బ్యాలెన్సింగ్ జలాశయంలోకి నీటిని పంపింగ్ చేయాల్సి ఉంటుంది. అక్కడి నుంచి ఎలిమినేటి మాధవరెడ్డి కెనాల్ నుంచి నీటిని సేకరించి కోదండాపూర్ రిజర్వాయర్‌కు తరలిస్తారు. అక్కడ శుద్ధి చేసిన నీటిని మూడు ఫేజ్‌ల్లో నగరానికి తరలిస్తారు. 510అడుగులకు నీటిమట్టం పడిపోయిన వెంటనే నగరానికి అత్యవసరం పంపింగ్‌ను వాటర్‌బోర్డు ప్రారంభిస్తుంది. ఇరిగేషన్ శాఖతో సమన్వయం చేసుకుంటూ కృష్ణాజలాల తరలింపు ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాల్సి ఉంటుంది. ఇబ్బందులు తలెత్తితే నీటి సరఫరా నిలిచిపోనుంది.

గండిపేట కాల్వకు పొంచి ఉన్న ప్రమాదం



మణికొండ పరిధిలో లీకవుతున్న నీరు

నార్సింగ్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): చారిత్రక గండిపేట కాల్వకు ప్రమాదం ఏర్పడింది. ప్రభుత్వం మేల్కొనకపోతే తాగునీటి కాల్వకు గండం పొంచి ఉంది. గండిపేట జలాశయం నుంచి భాగ్యనగరానికి తాగునీటినందించే ప్రధాన కాల్వ ఇది. నిజాం ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌కు తాగునీటిని అందించేందుకు గండిపేట కాన్‌డ్యూట్ (గండిపేట కాల్వ) నిర్మించారు. అయితే ఈ కాల్వకు మణికొండ ప్రాంతంలో లీకేజీలు ఏర్పడి నీరు వృథాగా పోతున్నది. గత కొన్ని నెలలుగా ఇదే పరిస్థితి కొనసాగుతుండడంతో చారిత్రక కట్టడం పూర్తిగా తడిచి నాచుపట్టింది. ఏ క్షణానైనా కూలే ప్రమాదం ఏర్పడింది. మణికొండ గార్డెన్, సెక్రటేరియట్ కాలనీ ప్రాంతంలో ఈ కాల్వకు భారీగా లీకేజీలు కనిపిస్తాయి. ఓపక్క మణికొండ ప్రాంతంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండగా, మరోపక్క లీకేజీల ద్వారా నీరు రోడ్డుపాలవుతున్నది. ఇలానే వదిలేస్తే చారిత్రక కాల్వ కూలిపోయే ప్రమాదం ఉంది.

ఆంధ్రజ్యోతి Daily CLASSIFIEDS

WANTED

★ డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు రూ.25,000 సంపాదించండి !! +91 9324912075 కి కాల్ చేయండి. AJH-00231

★ Wanted Pharmacist and X-ray Technician in Digital x-ray, Saidatta Hospital, Bagamberpet. Ph: 9246226877, 9246168743 AJH-002279

PLOT FOR SALE

★ VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 6 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, మన్న నూజివీడు రోడ్డులో కంచికచర్ల దగ్గర ఇళ్ల ప్లాట్స్ చ.గ 1,900/- నుండి 6,500/- సంప్ర : 73373 11924 AJB-221

★ మామిడి, జామ తోటల వెంచర్ 1 లక్షకే 1 గుంట ప్లాట్. నారాయణఖేడ్. అభివృద్ధి చెందుతున్న NIMZ. 2 సం.లు ఫ్రీ మేయింటెనెన్స్, స్పాట్ రిజి. Cont.: 8500664291 - ఉషశ్రీ AJH-14081

రియల్ ఎస్టేట్

★ AP రాజధాని అమరావతి పూలింగ్ ప్లాట్లు, కంతేరు, కొప్పురావూరు, నంబూరు, కాజా, చిన్న కాకాని, గుంటూరు, గోరంట్ల, మంగళగిరిలో పొలాలు, ప్లాట్లు, అమ్మదలచిన కొనదలచిన సంప్ర: BSR రియల్ ఎస్టేట్, 9908055797 AJG-184642

FLAT FOR SALE

★ హైదరాబాద్ కొండాపూర్‌లో గల జూబ్లీ గార్డెన్స్, కొత్తగూడలో సూర్య స్రవంతి అపార్ట్‌మెంట్ 503, 3BHK ఫ్లాట్ అమ్మకం (ఐటీ కంపెనీల అతి దగ్గరలో), సంప్ర: 8919501320 AJG-184568

BUSINESS OFFER

★ మీకు హోటల్ బిజినెస్ పట్ల ఆసక్తి ఉందా? తక్కువ పెట్టుబడితో మేమిచ్చే ఫ్రేమ్‌లో ఫ్రీ బిజినెస్ ప్రారంభించి కచ్చితమైన ఆదాయాన్ని పొందండి. వివరాలకు మీ పేరు, ఏరియా వాట్సాప్ పెట్టండి : 6309527444 AJH-4452

COMMERCIAL SPACE FOR SALE

★ విజయవాడ, ఎనికేపాడు నందు నెలకు 2,50,000/- అద్దె వచ్చు Commercial Space & గన్నవరంలో 740 చ.గ. నివాస స్థలం అమ్మకం. ✆ 94933 08667, 95423 08667 AJB-181886

★ N/E Corner Commercial building, 1800 to 7220sft for sale, 100 feet Main Road, Aditya Nagar, Kukatpally. Ph: 6303815198, 8886086862 AJH-31673

TRAINING

★ Acting Training Classes @ Film Nagar, Age : 16 Years to 45 Years. House wifes also can join. Film Nagar, Jubilee Hills, Hyderabad. Call : 9063634534 AJH-31675

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ADVT

క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు.
99859 21380, 99859 21386
97036 18806

ఉన్నత న్యాయస్థాన అధికార పరిధిలో మద్రాసు వద్ద
(ఆర్డినరీ ఒరిజినల్ అధికార పరిధి)
ఎ. నం. 151 ఆఫ్ 2024
ఇన్
సి.ఎస్ నం. 705 ఆఫ్ 2019

మెసర్స్ సన్ టీవి నెట్‌వర్క్ లిమిటెడ్ ప్రాతినిధ్యం వహిస్తున్న అధీకృత సంతకందారు శ్రీ ఎం. జ్యోతిబసు మురసోలి మారన్ టవర్స్, 73, ఎంఆర్‌సి నగర్ మెయిన్ రోడ్, ఎంఆర్‌సి నగర్, చెన్నై- 600028 ...దరఖాస్తుదారు/వాది

:వర్సెస్:

1 మెసర్స్ శ్రీ బాలాజీ మూవీస్ ప్రాతినిధ్యం వహిస్తున్న దీని యజమాని: శ్రీ నిరంజన్ పన్సారి, నం. 1-2-56/42, అడ్వకేట్ కాలనీ, దోమలగూడ, హైదరాబాద్, తెలంగాణ- 500029 ... 1వ రెస్పాండెంట్/ ప్రతివాది

2 మెసర్స్ పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న దీని యజమాని: శ్రీ బి. గణేష్‌బాబు, ప్లాట్ నం. 761, రోడ్ నం. 39, జూబ్లీహిల్స్, హైదరాబాద్- 500033 ... 2వ రెస్పాండెంట్/ ప్రతిపాదిత 2వ ప్రతివాది

3 మెసర్స్ యూనివర్సల్ మీడియా ప్రాతినిధ్యం వహిస్తున్న దీని యజమాని: శ్రీ డి.వి.వి.దానయ్య, ఇ.నం. 8-2-269/ఎస్/79, రోడ్ నం. 2, సాగర్ సొసైటీ, వీధి నం.3, బంజారాహిల్స్, హైదరాబాద్- 500034 ... 3వ రెస్పాండెంట్/ ప్రతిపాదిత 3వ ప్రతివాది

2వ ప్రతివాది మెసర్స్ పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న దీని యజమాని: శ్రీ బి. గణేష్‌బాబు వారు గౌరవనీయ ఉన్నత న్యాయస్థానం, మద్రాసు వారి సమక్షంలో 18.03.2024న ఉ.10.30 గం.లకు లిస్ట్ చేసినప్పుడు స్వయంగా లేదా ప్లీడర్ ద్వారా హాజరు కావాలని ఆదేశించడమైనదని గమనించగలరు. లేనిపక్షంలో మీ గైర్హాజరులో సదరు విషయంపై నిర్ణయం తీసుకోబడుతుంది.

ఎం. నరేంద్రన్
మెసర్స్ కింగ్&పాట్రిడ్జ్ తరుపున
కౌన్సిల్ ఫర్ ప్లెయింటిఫ్
క్యాథలిక్ సెంటర్, 2వ అంతస్తు, నం. 108 ఆర్మేనియన్ స్ట్రీట్, చెన్నై- 600001.ఫోన్: 044-25389721

ఉన్నత న్యాయస్థాన అధికార పరిధిలో మద్రాసు వద్ద
(ఆర్డినరీ ఒరిజినల్ అధికార పరిధి)
ఎ. నం. 150 ఆఫ్ 2024
ఇన్
సి.ఎస్ నం. 210 ఆఫ్ 2020

మెసర్స్ సన్ టీవి నెట్‌వర్క్ లిమిటెడ్ ప్రాతినిధ్యం వహిస్తున్న అధీకృత సంతకందారు శ్రీ ఎమ్. జ్యోతిబసు మురసోలి మారన్ టవర్స్, 73, ఎంఆర్‌సి నగర్ మెయిన్ రోడ్, ఎమ్ఆర్‌సి నగర్, చెన్నై- 600028 ...దరఖాస్తుదారు/వాది

:వర్సెస్:

1 మెసర్స్ శ్రీ బాలాజీ మూవీస్ ప్రాతినిధ్యం వహిస్తున్న దీని యజమాని: శ్రీ నిరంజన్ పన్సారి, నం. 1-2-56/42, అడ్వకేట్ కాలనీ, దోమలగూడ, హైదరాబాద్, తెలంగాణ- 500029 ... 1వ రెస్పాండెంట్/ ప్రతివాది

2 మెసర్స్ 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై.లి. ప్రాతినిధ్యం వహిస్తున్న దీని డైరెక్టర్: శ్రీ అచంట రామబ్రహ్మం, ఇ.నం. 8-2-269/3/82, రోడ్ నం. 2, సాగర్ సొసైటీ, బంజారాహిల్స్, హైదరాబాద్- 34 ... 2వ రెస్పాండెంట్/ ప్రతిపాదిత 2వ ప్రతివాది

3. జి.కె. ఫిలిమ్ కార్పొరేషన్ ప్రాతినిధ్యం వహిస్తున్న దీని యజమాని: శ్రీ విక్రం కృష్ణ, నం. 27, సెంథిల్ అండావర్ కోయిల్ స్ట్రీట్, ధనలక్ష్మి కాలనీ, వాదపలని, చెన్నై-600026 ... 3వ రెస్పాండెంట్/ ప్రతిపాదిత 3వ ప్రతివాది

4. మెసర్స్ ఐవివి సినిమా ప్రాతినిధ్యం వహిస్తున్న దీని యజమాని: శ్రీ ఇ.వి.వి. సత్యనారాయణ, ప్లాట్ నం. 59, రోడ్ నం.8, ఫిలింనగర్, హైదరాబాద్-33 ... 4వ రెస్పాండెంట్/ ప్రతిపాదిత 4వ ప్రతివాది

5. మెసర్స్ వారాహి చలనచిత్రం ప్రాతినిధ్యం వహిస్తున్న దీని యజమాని: శ్రీ రంగనాథ సాయి కొర్రపాటి, సి-101, జెవిఎంఆర్ నైట్ లోటస్, నం. 8-1-293/ఎ/1, ఓ.యు. కాలనీ, షేక్‌పేట్, మణికొండ, హైదరాబాద్- 500008. ... 5వ రెస్పాండెంట్/ ప్రతిపాదిత 5వ ప్రతివాది

6. రామలక్ష్మి సినీ క్రియేషన్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న దీని యజమాని: కుమారి ఎల్. శిరీష, ఫ్లాట్ నం. 103, ప్లాట్ నం. 132, సాయికృష్ణ రెసిడెన్సీ, కావూరి హిల్స్, ఫేజ్-2, మాదాపూర్, హైదరాబాద్-500081 ... 6వ రెస్పాండెంట్/ ప్రతిపాదిత 6వ ప్రతివాది

7. శ్రీ బాలాజీ సినీ మీడియా ప్రాతినిధ్యం వహిస్తున్న దీని భాగస్వాములు: శ్రీ జె. భగవాన్&శ్రీ పుల్లారావు, 8-2-293/3, ఫ్లాట్ నం. 303, ఇ-మెయ్యా రోడ్ నం.14, బంజారా హిల్స్, హైదరాబాద్-500034 ... 7వ రెస్పాండెంట్/ ప్రతిపాదిత 7వ ప్రతివాది

2వ, 6వ మరియు 7వ ప్రతివాదులు మెసర్స్ 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై.లి., రామలక్ష్మి సినీ క్రియేషన్స్ మరియు శ్రీ బాలాజీ సినీ మీడియా వారు గౌరవనీయ ఉన్నత న్యాయస్థానం, మద్రాసు వారి సమక్షంలో 18.03.2024న ఉ.10.30 గం.లకు లిస్ట్ చేసినప్పుడు స్వయంగా లేదా ప్లీడర్ ద్వారా హాజరు కావాలని ఆదేశించడమైనదని గమనించగలరు. లేనిపక్షంలో మీ గైర్హాజరులో సదరు విషయంపై నిర్ణయం తీసుకోబడుతుంది.

ఎం. నరేంద్రన్
మెసర్స్ కింగ్&పాట్రిడ్జ్ తరుపున
కౌన్సిల్ ఫర్ ప్లెయింటిఫ్
క్యాథలిక్ సెంటర్, 2వ అంతస్తు, నం. 108 ఆర్మేనియన్ స్ట్రీట్, చెన్నై- 600001.ఫోన్: 044-25389721

జగద్గిరిగుట్టలో 13 ఏళ్ల బాలికపై అత్యాచారం

జీడిమెట్ల, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): కామంతో కళ్లు మూసుకుపోయిన ఓ వ్యక్తి పలుసార్లు కత్తితో బెదిరించి 13 ఏళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయాన్ని బాలిక తల్లికి చెప్పగా, జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆల్విన్‌కాలనీ జలకన్య హోటల్ సమీపంలో నివాసముంటున్న ఓ మహిళ(29)కు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 2016లో భార్యాభర్తల మధ్య గొడవలు రావడంతో పిల్లలను భర్త దగ్గరే వదిలేసి మహిళ ఒంటరిగా ఉంటున్నది. ప్రస్తుతం బేగంపేటలోని ఓ వాణిజ్య సముదాయంలో పనిచేస్తున్నది. భర్త నుంచి విడిపోయిన తర్వాత 2018లో ఆమెకు చంద్రశేఖర్ అలియాస్ సిద్దు అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఏడో తరగతి చదువుతున్న 13 ఏళ్ల కుమార్తె దసరాకు పాఠశాలకు సెలవులు రావడంతో తల్లి వద్దకు వచ్చింది. తల్లి బయటకు వెళ్లిన సమయంలో బాలికపై సిద్దు బలవంతంగా పలుసార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. అతడి అరాచకాలకు భయపడి బాలిక ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించడంతో తల్లి ప్రశ్నించగా వివరంగా చెప్పింది. దీంతో తల్లి జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా, సిద్దుపై పోక్సో చట్టం కింద కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పహాడిషరీఫ్‌లో పాతబస్తీ రౌడీషీటర్ హత్య

● గొంతు కోసిన గుర్తు తెలియని వ్యక్తులు

పహాడిషరీఫ్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): పాతబస్తీ కాలాపత్తర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్‌ను శనివారం పహాడిషరీఫ్ ఓమర్‌కాలనీలోని దర్గా ప్రాంగణంలో గుర్తు తెలియని వ్యక్తులు గొంతు కోసి హత్య చేశారు. పహాడిషరీఫ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహ్మద్ ఉస్మాన్(35) కాలాపత్తర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీషీటర్. సంవత్సరకాలంగా పహాడిషరీఫ్ ఓమర్ కాలనీలోని దర్గాకు వచ్చిపోతున్నాడు. శనివారం దర్గాలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఉస్మాన్ గొంతు కోసి పరారయ్యారు. స్థానికుల సమాచారం మేరకు మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంత్‌రెడ్డి, పహాడిషరీఫ్ ఇన్‌స్పెక్టర్ గురువారెడ్డి, ఎస్‌ఐ మధుసూదన్‌లు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. అప్పటికే అతడు మృతిచెందగా, క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్‌తో ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఉస్మాన్

యువతిని వేధిస్తున్న యువకుడి దారుణ హత్య

రాయదుర్గం, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): యువతిని వేధిస్తున్న ఓ యువకుడిని దారుణంగా హత్య చేసిన సంఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... టౌలిచౌకికి చెందిన విశాల్‌సింగ్(32) మణికొండకు చెందిన యువతి(25)వెంటపడుతూ ప్రేమిస్తున్నానని ప్రపోజ్ చేశాడు. ఈవిషయం యువతి తల్లిదండ్రులకు చెప్పడంతో విశాల్‌సింగ్‌ను హెచ్చరించారు. అయినా విశాల్‌సింగ్ వేధింపులు ఎక్కువ కావడంతో యువతి సోదరుడు శ్యామ్‌సింగ్ శుక్రవారం సాయంత్రం విశాల్‌సింగ్‌తో మాట్లాడాలని, అతడిని మణికొండకు తీసుకురావాలని విశాల్‌సింగ్ దగ్గరి బంధువైన అర్జున్‌సింగ్‌ను కోరాడు. శ్యామ్‌సింగ్ సూచనల మేరకు అర్జున్‌సింగ్ విశాల్‌సింగ్‌ను రాత్రి 8గంటలకు మణికొండకు తీసుకొచ్చాడు. అనంతరం మణికొండలోని ఖాళీ ప్రదేశంలో శ్యామ్‌సింగ్, అర్జున్‌సింగ్, విశాల్‌సింగ్ ముగ్గురూ కలిసి మద్యం తాగారు. ఈక్రమంలో శ్యామ్‌సింగ్ సోదరి వ్యవహారాన్ని విశాల్‌సింగ్ లేవనెత్తాడు. దీంతో ఇద్దరి మధ్య మాటామాటా పెరిగింది. ఒక దశలో విశాల్‌సింగ్ ఆ యువతి పట్ల అసభ్య పదజాలాన్ని వాడాడు. దీంతో విశాల్‌సింగ్ శ్యామ్‌సింగ్ మధ్య గొడవ పెద్దదయింది. దీంతో శ్యామ్‌సింగ్‌తో పాటు అతడి మనుషులు అర్జున్‌సింగ్, సుమెన్, రాజేష్, సోని, శ్యామా, భయ్యా, అర్జున్‌లు అక్కడికి చేరుకొని విశాల్‌సింగ్‌ను కర్రలతో దాడి చేశారు. అనంతరం తీవ్రగాయాలైన విశాల్‌సింగ్‌ను దాడిచేసిన వారే శుక్రవారం రాత్రి 12 గంటలకు ఉస్మానియా ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున 2 గంటలకు మృతిచెందారు. ఈ విషయం తెలిసిన నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. ఆస్పత్రి సిబ్బంది మృతుడి కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వడంతో మృతుడి మామ రాజేష్‌సింగ్ రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.



విశాల్‌సింగ్


BHIMAA SHIVA THANDAVAM నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.25,9.30
తారకరామ - కాచిగూడ 11.15,2.15

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ఈశ్వర్ 70 - అత్తాపూర్ | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ | సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం | శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | రంగ 70ఎంఎం - జీడిమెట్ల | నర్తకి 70 ఎ/సి - అల్వాల్
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ | సంగీత 70 - ఆర్.సి.పురం | శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట | శివశక్తి 70 ఎంఎం - కాప్రా | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
తాక్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట | లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్
మరియు మీ అభిమాన థియేటర్లలో
BHUVANESHWARI PICTURES

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.15am

SUPER HIT నేడే చూడండి



ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI PICTURES 9885291789

SUPER HIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15

SUPER HIT నేడే చూడండి



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.20am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30pm
సినిమాస్ - మూసారాంబాగ్ 10.55am
జీవీకే - మదీనగూడ 1.45pm
వెర్టెక్స్ సత్య - కవాడిగూడ 5.00pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.10pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00am
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.30pm

SUPER HIT నేడే చూడండి



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

GLOBAL CINEMAS LLP
SUCHIN CINEMAS 9030161717
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659


చిన్న అనంతగిరి శివాలయంలో కల్యాణ మహోత్సవంలో భక్తులు


వీధుల్లో శివపార్వతులను ఊరేగిస్తున్న భక్తులు


18 వ వర్ధంతి
మంచికి మారుపేరుగా, ఆదరణ అనుబంధాలతో అందరినీ ఆదరించి, ప్రేమానురాగాలను పంచిన మీ మధుర జ్ఞాపకాలు మా మదిలో సదా పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో...
భార్య: టి. లక్ష్మమ్మ
కీ॥శే॥తోలుకంటి క్రిష్ణాగౌడ్ గారు
మరణం: 10.03.2006
శ్రీ దుర్గా బార్ & A/C రెస్టారెంట్
మైలార్‌దేవ్‌పల్లి, రాజేంద్రనగర్ సర్కిల్
చిన్నానలు-చిన్నమ్మలు: టి. గండయ్య గౌడ్-టి.లక్ష్మమ్మ, టి. మణెమ్మ
అక్కలు: టి. లక్ష్మమ్మ, పద్మమ్మ
మరదలు: లక్ష్మమ్మ
తమ్ముళ్ళు-మరదళ్ళు: టి.వల్లంపాస గౌడ్-చిన్నమ్మ, టి.పాండురయ్య గౌడ్-ప్రమోద, టి. ప్రకాశ్‌గౌడ్-సులోచన (ఎమ్మెల్యే, రాజేంద్రనగర్), టి.ప్రేమ్‌దాస్ గౌడ్-సుజాత (మాజీ కార్పొరేటర్, మైలార్‌దేవ్‌పల్లి), టి. సుధాకర్ గౌడ్-దేవమ్మ, టి. దేవదాస్ గౌడ్-లక్ష్మమ్మ
కుమార్తెలు-అల్లుళ్ళు: ఎన్.జయమ్మ-ఎన్.మురళి గౌడ్, ఎ.సంధ్యారాణి-ఎ.ప్రవీణ్ గౌడ్
మేనబావ-అక్క: జి.నాగమల్లయ్య గౌడ్-లక్ష్మమ్మ
కుమారులు-కోడళ్ళు: టి.బాల్‌రాజ్ గౌడ్ -శోభ, టి. శివరాజ్ గౌడ్ - సాధన, టి. ధనరాజ్ గౌడ్ - శ్రీతి, టి.చినరాజ్‌గౌడ్ -లావణ్య
అన్నలు-వదినలు: టి.అంజయ్య గౌడ్-సుజాత, టి.బాల్‌శెట్టి గౌడ్-బంగమ్మ
మరియు కుమారులు, కోడళ్ళు, కూతుళ్ళు, అల్లుళ్ళు, అక్కలు, చెల్లెళ్ళు, బావలు, బావ మరుదులు, మనుమలు, మనుమరాండ్రు, బంధుమిత్రులు.
అడ్రస్: ఇం. నం.8-1-183/1, ప్రగతి కాలనీ, మైలార్‌దేవ్‌పల్లి రాజేంద్రనగర్ ఫోన్: 040-24366276

అంగరంగా వైభవంగా శివపార్వతుల కల్యాణం

రాజేంద్రనగర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): అత్తాపూర్ రాంబాగ్‌లోని చిన్నఅనంతగిరి శివాలయంలో శుక్రవారం అర్ధరాత్రి తర్వాత శివపార్వతుల కల్యాణ మహోత్సవం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ప్రణవభక్త సమాజం సభ్యుల పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు వెంకటేశ్వర్లు వేద మంత్రోచ్ఛరణల మధ్య కల్యాణం జరిపించారు. అనంతరం ఉత్సవ విగ్రహమూర్తులను ఊరేగించారు. ఏపీలోని శ్రీశైలంలో రాత్రి 12గంటల తర్వాత కళ్యాణం నిర్వహించిన మాదిరిగానే, చిన్న అనంతగిరి శివాలయం లోనూ అర్ధరాత్రి తర్వాత కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.


పూలతో ఏర్పాటు చేసిన త్రిశూలం, నంది విగ్రహం

మహా అన్నదానం

శనివారం చిన్నఅనంతగిరి శివాలయంలో ప్రణవభక్త సమాజం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 10వేల మంది భక్తులు పాల్గొన్నట్లు ప్రణవభక్త సమాజం సభ్యులు తెలిపారు. శివాలయం ప్రాంగణంలోని దేవాలయాలు, పరిసరాలను పూలతో నంది విగ్రహం, త్రిశూలం ఆకారంతో వారు అందంగా అలంకరించారు. కార్యక్రమంలో ప్రణవభక్త సమాజం అధ్యక్షుడు మోండ్ర నర్సింహ, ప్రధానకార్యదర్శి పుస్తకాల అశోక్, ఉపాధ్యక్షులు బర్ల మల్లారెడ్డి, సనివెళ్లి క్రిష్ణ, సంయుక్త కార్యదర్శులు కొండమీది హరినాథ్, గండయ్య, కోశాధికారి ఎస్.బి.హరినాథ్, ముఖ్య సలహాదారులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బుద్వేల్‌లో జాగరణ

మహాశివరాత్రి సందర్భంగా ఉపవాసం ఉన్న భక్తులు జాగరణ చేయడానికి బుద్వేల్ బీజేఆర్ యూత్ ఆధ్వర్యంలో ఈదమ్మ దేవాలయ ఆవరణలో ఆర్కెస్ట్రా ఏర్పాటు చేశారు. భక్తిగీతాలు, కోలాటాలతో ఆ ప్రాంతం శివనామ స్మరణతో మార్మోగింది.

శ్రీమహా శివరాత్రి జాగరణ్ సేవా సమితి ఆధ్వర్యంలో...

అఫ్జల్‌గంజ్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): శ్రీమహా శివరాత్రి జాగరణ్ సేవాసమితి అధ్యక్షుడు మాడిశెట్టి సదానంద్‌గుప్తా, రాజేందర్ సింగ్, రంజిత్‌కుమార్‌వర్మ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి మహా శివుని జాగరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి మాధవీలత, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్, కార్పొరేటర్లు జి.శంకర్‌యాదవ్, లాల్‌సింగ్, శశికళ కృష్ణ, వాసవీ సేవ కేంద్రం అధ్యక్షుడు రమేశ్‌గుప్తా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి 11 గంటలకు ప్రారంభమైన జాగరణ తెల్లవారుజాము వరకు కొనసాగింది. గోషామహల్‌లో నిర్వహించిన మహాశివుని జాగరణ, పల్లకిసేవ అంగరంగా వైభవంగా కొనసాగింది. భక్తులు భక్తి పారవశ్యంతో మహాశివుని పాటలను ఆలపించారు.


కోలాటం ఆడుతున్న భక్తులు


శివరాత్రి జాగరణలో బీజేపీ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి మాధవీలత, ఎమ్మెల్సీ దయానంద్


గోషామహల్‌లో పల్లకిసేవలో భక్తులు

మహిళలు అభివృద్ధి చెందితేనే... సమాజ అభివృద్ధి

నార్సింగ్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): మహిళలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతున్నదని చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం బండ్లగూడలోని కీర్తి రిచ్ మండ్‌విల్లాలో జరిగిన గేటెడ్ కమ్యూనిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళా దినోత్సవం సందర్భంగా విశ్వేశ్వర్‌రెడ్డి కేక్‌కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో దూసుకుపోతున్నారన్న ఆయన, సృష్టిని నడిపించడంలో మహిళల పాత్ర ఎంతో ఉన్నదని కొనియాడారు. స్త్రీలు పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో రాణించడం సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో కొండా గౌతమిరెడ్డి, స్వర్ణలత, భీమార్జున్‌రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మహిళలతో కలిసి కేక్‌కట్ చేస్తున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

మసీదుల వద్ద పోలీస్ బందోబస్తు

రాజేంద్రనగర్, మార్చి9(ఆంధ్రజ్యోతి): రంజాన్ పండగ సందర్భంగా మసీదుల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని రాజేంద్రనగర్ ఏసీపీ టీ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో చింతల్‌మెట్, సులేమాన్‌నగర్, ఎంఎం పహడీ, నౌనెంబర్ తదితర ప్రాంతాలలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని చెప్పారు.

అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ వెంకట్రామిరెడ్డి, సిబ్బందితో కలసి శనివారం ఆయన సులేమాన్‌నగర్ పరిసర బస్తీలలో పర్యటించారు. యువకులు, పార్టీ నాయకులు, మతపెద్దలు, మసీదు కమిటీ ప్రతినిధులతో కలసి మాట్లాడారు. రంజాన్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఎవరైనా గొడవలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీ షీటర్లపై పోలీసులు నిఘా ఉంటున్నదని ఏసీపీ చెప్పారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే 100 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.


స్థానికులతో మాట్లాడుతున్న ఏసీపీ టి.శ్రీనివాస్

మేజర్ జయసుధకు మహిళారత్న పురస్కారం

● త్వరలో అందజేయనున్న హైకోర్టు న్యాయమూర్తి

గోషామహల్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): కస్తుర్బా మహిళా డిగ్రీ, పీజీ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్, ఎన్‌సీసీ అధికారి మేజర్ డి. జయసుధ మహిళారత్న-2024 పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ విషయాన్ని సౌత్ ఇండియా అడ్వకెట్స్ జాక్ అధ్యక్షుడు సుధానాగేందర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. త్వరలో జరగబోయే కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందా ముఖ్య అతిథిగా హాజరై అవార్డును అందజేస్తారని ఆయన చెప్పారు.



మక్కా మసీదులో రంజాన్ ప్రార్థనలకు ఏర్పాట్లు

చార్మినార్ మార్చి 9 (ఆంధ్రజ్యోతి): రంజాన్ పండగ మరి కొద్దిరోజుల్లో ప్రారంభం కానుంది. నెలవంక కనిపించగానే రంజాన్ మాసం ప్రారంభమవుతుంది. రంజాన్ నెలలో 30 రోజులపాటు ముస్లింలు ఐదుసార్లు మసీదులకు వెళ్లి ప్రార్థనలు చేస్తుంటారు. సాయంత్రం ప్రార్థనల అనంతరం వారు ఉపవాస దీక్షను విడిచిపెడుతుంటారు. మతపెద్దలు, ముతవల్లీలు మక్కా మసీద్‌తోపాటు ఇతర మసీదుల్లో అలంకరణ పనులు చేపట్టారు. విద్యుత్ దీపాలు, తాగునీటి సదుపాయం, పారిశుధ్య పనులు చేయిస్తున్నారు. దాంతో పాతబస్తీలో ముందుగానే రంజాన్ వాతావరణం నెలకొన్నది.



'అభయ' ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత శిక్షణ

కుషాయిగూడ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): కెనరా బ్యాంకు, అభయ-అసోసియేషన్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ స్వచ్ఛంద సంస్థ, ప్రొ-ఫ్యాషన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్, డిజిటల్ మీడియాలో ఉచిత శిక్షణనిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20వ తేదీ నుంచి పదిహేను రోజులపాటు శిక్షణ ఉంటుందని వారు చెప్పారు. ఆసక్తి ఉన్న మహిళలు వివరాల కోసం 89782 08945 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని వారు కోరారు.

బంధువుల ఇంటికెళ్లిన యువతి అదృశ్యం

పహాడిషరీఫ్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): బంధువుల ఇంటికి వెళ్లిన యువతి అదృశ్యమైంది. ఈ ఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... బండ్లగూడ నూరినగర్‌లో ఫరీదా బేగం కమార్తె నాజియాఫాతీమా(19)తో కలిసి ఉంటుంది. ఈ నెల 1న షాహీన్‌నగర్‌లో ఉంటున్న పిన్ని షాహీన్ ఉన్నీసా ఇంటికి వెళ్లింది. ఈ నెల 8న పిన్ని ఇంటి నుంచి బయటకు వెళ్లిన నాజియాఫాతీమ సాయంత్రం అవుతున్నా తల్లి వద్దకు రాలేదు. ఆందోళన చెందిన తల్లి ఫరీదాబేగం శనివారం బాలాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


నాజియా ఫాతీమా

'మేక్ ఇన్ ఇండియా' ఖాదీకి విశేష ఆదరణ

శిక్షణ పూర్తి చేసుకున్న 1,000 మందికి సర్టిఫికెట్ల ప్రదానం

గోషామహల్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశంలోని ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తులు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందాయని కేవీఐసీ చైర్మన్ మనోజ్ కుమార్ పేర్కొన్నారు. జీవనోపాధి పొందడానికి కుటీర పరిశ్రమలు దోహదం చేస్తాయని ఆయన అన్నారు. శనివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆత్మనిర్భర్ భారత్ ద్వారా శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామోద్యోగ్ వికాస్ యోజన కింద వివిధ విభాగాల్లో శిక్షణ పొందిన 1,000 మందికి మనోజ్ కుమార్ సర్టిఫికెట్లు అందజేసి మాట్లాడారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో ఖాదీ పరిశ్రమలను ప్రొత్సహిస్తూ, వారికి 33 శాతం నిధులు పెంచడం వలన చేతి వృత్తుల వారు ఖాదీ పరిశ్రమ వైపు మళ్లారని ఆయన పేర్కొన్నారు. నరేంద్ర మోదీ వోకల్ ఫర్ లోకల్, మేక్ ఇన్ ఇండియా పిలుపుతో ఖాదీకి యువత నుంచి విశేష ఆదరణ లభించిందన్నారు. దీంతో ఖాదీ గ్రామీణ ఉత్పత్తుల టర్నోవర్ రూ.1.34 కోట్లకు దాటిందని.. 9.50 లక్షల కంటే ఎక్కువ మందికి ఉపాధి కల్పించిందన్నారు. కార్యక్రమంలో శిక్షణ పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.



సర్టిపికెట్లు అందజేస్తున్న కేవీఐసీ చైర్మన్ మనోజ్ కుమార్

కానిస్టేబుల్‌పై దాడి చేసిన ముగ్గురి అరెస్ట్

అడ్డగుట్ట, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): కానిస్టేబుల్‌పై దాడి చేసి తీవ్రంగా గారిపరిచిన ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గోపాలపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రామంతాపూర్‌కు చెందిన చరణ్, నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబులుగా పనిచేస్తున్నాడు. ఈ నెల 7న విధులు ముగించుకుని ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తుండగా సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్ వైపునకు వస్తున్నాడు. యాకుత్‌పురాకు చెందిన మహ్మద్ ఫైజల్ (19), మహ్మద్ రాజ్ అలీఖాన్(20), మహ్మద్ షకీల్ ఆర్. రెహ్మాన్ ముగ్గురు యాక్టివా వాహనంపై వచ్చి, కానిస్టేబుల్ వాహనానిన ఢీకొట్టారు. వారి మధ్య జరిగిన గొడవ పెద్దది కావడంతో ఆగ్రహించిన ముగ్గురు కానిస్టేబుల్ దాడి చేసి ముఖం, ఒంటిపై కొట్టారు. ఈ ప్రమాదంలో కానిస్టేబుల్ కాలు విరిగింది. అదే రోజు కానిస్టేబుల్ చరణ్ గోపాల్‌పురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు సమీపంలోని సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించి, శనివారం అరెస్ట్ చేశారు.

వాహన తనిఖీలలో రూ. 14 లక్షలు పట్టివేత

బోయిన్‌పల్లి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): పోలీసుల వాహన తనిఖీలలో రూ. 14 లక్షలు పట్టుబడ్డాయి. ఎస్‌ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. త్వరలో పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలున్నందున బోయిన్‌పల్లిపోలీసులు ఈ నెల 8న అర్ధరాత్రి బేగంపేట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ వద్ద వాహనాల తనిఖీలను చేపట్టారు. తనిఖీల్లో భాగంగా అటు వైపు వచ్చిన కేపీహెచ్‌బీకి చెందిన సంపత్‌రెడ్డి(69) కారును ఆపి తనిఖీ చేశారు. కారులో రూ.14 లక్షలు పట్టుబడ్డాయి. నగదుకు సంబంధించి సరైన పత్రాలు లేకపోవడం, పొంతనలేని సమాధానాలు చెప్పడంతో ఆ మొత్తాన్ని స్వాధీనం చేసుకుని శనివారం ఐటీ అధికారులకు అప్పగించినట్లు ఎస్‌ఐ తెలిపారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ సమితి, నిరుద్యోగ జేఏసీ నాయకులు

టీఎస్‌పీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టాలి

● రాజ్యాంగ విరుద్ధమైన క్రమబద్ధీకరణ జీవో 16ను రద్దు చేయాలి

పంజాగుట్ట, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలోని నిరుద్యోగుల పట్ల శాపంగా పరిణమించిన జీవో నెంబర్ 16ను రద్దుచేసి టీఎస్‌పీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టాలని నిరుద్యోగ జేఏసీ(ఓయూ),ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ సమితి డిమాండ్ చేశాయి. శనివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ చైర్మన్ శంకర్, సమితి అధ్యక్షుడు సైదులు రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో 10 ఏళ్ల నుంచి విద్యా రంగం విధ్వంసానికి గురైందని ఆరోపించారు. ఖాళీగా ఉన్న జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులను టీఎస్పీఎస్సీ ద్వారా ఎప్పుడు భర్తీ చేస్తారని నిరుద్యోగులు ఎదురుచూస్తుంటే, గత ప్రభుత్వం జీవో 16 ద్వారా 5,544 జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులను క్రమబద్ధీకరణ చేస్తూ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందన్నారు. నియామకాల్లో సహజ నియామక ప్రక్రియకు తిలోదకాలిస్తూ నోటిఫికేషన్, రూల్ ఆఫ్ రిజర్వేషన్, రాత పరీక్ష, మెరిట్ లిస్ట్, ఇంటర్వ్యూలాంటివి పాటించలేదన్నారు. గతంలో సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఎలాంటి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ చెల్లదని, అది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15, 16, 21లకు విరుద్ధమని స్పష్టంగా తీర్పు ఇచ్చిందని వారు గుర్తు చేశారు. ఇటీవలి కాలంలో పశ్చిమ బెంగాల్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల హైకోర్టులు కూడా ఇదే తీర్పును సమర్థిస్తూ తీర్పు నిచ్చాయని వారన్నారు. గత సంవత్సరం మే 4న రాష్ట్ర హైకోర్టు తుది తీర్పు వచ్చే వరకు కాంట్రాక్ట్ ఉద్యోగులకు నియామక ఉత్తర్వులు ఇవ్వవద్దని మధ్యంతర ఆదేశాలు వెలువరించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే జీవో 16ను రద్దుచేసి డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ లెక్చరర్లలో చాలా మంది అర్హతలు లేకున్నా నకిలీ సర్టిఫికెట్లు, దొంగ డాక్టరేట్ పట్టాలతో నియామకం అయ్యారన్నారు. సమావేశంలో నాయకులు సత్యనారాయణ, ఖలీల్, బ్రహ్మాచారి, సురేందర్ బాలకృష్ణ, బాబు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని మెహిదీపట్నం జోన్ వార్తల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/0GWL2WN లో చదవండి.
Note: Andhrajyothi.com/editions/hyd/set-6 abids, mehadipatnam, charminarలో చూడగలరు.
నోట్: htpps://epaper.andhrajyothy.comలో లాగిన్ అయిన తరువాత క్యూఆర్‌కోడ్‌ని స్కాన్ చేయగలరు.

కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రామస్వామి

అఫ్జల్‌గంజ్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): కుల్సుంపురా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బి.రామస్వామి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న పి.అశోక్ కుమార్ డీజీ మల్టీ జోన్‌కు బదిలీ అయ్యారు. శనివారం స్టేషన్‌కు వచ్చిన రామస్వామి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. శాంతిభద్రల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. రౌడీషీటర్లు ప్రవర్తన మార్చుకుని సత్ప్రవర్తనతో నడచుకోవాలని సూచించారు.


బాధ్యతలు స్వీకరిస్తున్న రామస్వామి


రమేశ్‌కు నియామకపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకటేశ్

జాంబాగ్ వీరహనుమాన్ ఆలయం అధ్యక్షుడిగా కొత్తపల్లి రమేశ్

అఫ్జల్‌గంజ్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): జాంబాగ్ వీర హనుమాన్ దేవాలయం అధ్యక్షుడిగా కొత్తపల్లి రమేశ్ మేరు నియమితులయ్యారు. శనివారం దేవాలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమేశ్ మేరును నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకుని, నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మేరు సంఘం నాయకులు ఎస్.బి.సంగే వార్, జ్ఞానేశ్వర్, డాక్టర్ జి.హరికిషన్, కె.నవీన్, కె.సంజయ్, నాగ్‌రాజ్, హర్షవర్ధన్ గౌడ్, ప్రవీణ్‌యాదవ్, జి.మహేశ్‌గౌడ్, ఎం.వేణుగోపాల్, నాగరాజు, ఎం.వెంకటేశ్, అశ్విన్‌కుమార్, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

'చేవెళ్లలో బీజేపీ విజయం ఖాయం'

పహాడిషరీఫ్ మార్చి 9 (ఆంధ్రజ్యోతి): రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్లలో బీజేపీ విజయం సాధించడం ఖాయమని బీజేపీ నాయకులు పెరమోని నరేష్ యాదవ్, ఎండీ నయీమ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్రంలోని ప్రధాని మోదీ అమలు చేస్తున్న సంక్షమ పథకాలే రాష్ట్రంలో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తాయని వారన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన చేవెళ్ల పార్లమెంట్ ప్రజలు బీజేపీకే పట్టం కట్టనున్నారని పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో మహేశ్వరం నియోజకవర్గంలో బీజేపీ అధిక్యత ఓట్లు సాధిస్తుందన్నారు,

నేడు సావిత్రీబాయి పూలే వర్ధంతి

రాజేంద్రనగర్, మార్చి9(ఆంధ్రజ్యోతి): సావిత్రిబాయిపూలే వర్ధంతిని ఈ నెల 10న రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నామని మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు కె. కృష్ణమాచారి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాలు ప్రతినిధులు పాల్గొని సావిత్రిబాయి పూలేకు నివాళులర్పించాలన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే మహిళల విద్యకోసం సావిత్రిబాయి పూలే కృషి చేశారని కృష్ణామాచారి పేర్కొన్నారు.

సుభాన్ కాలనీలోని గోదాంపై ఎస్‌వోటీ పోలీసుల దాడులు

● నకిలీ అల్లం వెల్లుల్లీ పేస్టు స్వాధీనం

● చార్మినార్ రంగేలికిడికి చెందిన అహ్మద్ అరెస్ట్


అల్లం వెల్లుల్లీ పేస్ట్‌తో పట్టుబడిని మహ్మద్ అహ్మద్

రాజేంద్రనగర్, మార్చి9(ఆంధ్రజ్యోతి): కాటేదాన్ సుభాన్ కాలనీలో ఉన్న గోదాంపై శనివారం రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు దాడులు చేశారు. అపరిశుభ్ర వాతారవణంలో సింథటిక్ కెమికల్స్ కలిపి నకిలీ అల్లం వెల్లుల్లీ పేస్టు తయారు చేస్తున్నట్టు గుర్తించారు. చార్మినార్ రంగేలికిడికి చెందిన మహ్మద్ అహ్మద్(33)ను అరెస్ట్ చేశారు. అతడి నుంచి రూ.2.8 లక్షల విలువచేసే యంత్రాలు, 3,500 కిలోల నకిలీ అల్లం వెల్లుల్లీపేస్ట్, ముడి సరుకులను స్వాధీనం చేసుకున్నారు. మహ్మద్ అహ్మద్ తీసుకున్న ఎఫ్ఎస్ఎస్ఎఐ లైసెన్సు రెండేళ్ల క్రితమే ముగిసినట్లు పోలీసులు కనుగొన్నారు. అల్లం వెల్లుల్లీపేస్ట్‌లో సింథటిక్ ఫుడ్ కలర్, గమ్‌పౌడర్, సోడియం బెంజోయేట్(నెఫ్రోటాక్సిక్ పదార్థం), కెమికల్ పౌడర్, చెడిపోయిన వెల్లుల్లి తొక్కలను వేసి తయారు చేస్తున్నట్లు ఎస్‌వోటీ పోలీసులు గుర్తించారు.

స్వాధీనం చేసుకున్న సామగ్రి

25 కిలోల చొప్పున వదులుగా 44 టబ్బులలో ఉన్న ఒక టన్ను కల్తీ అల్లం వెల్లుల్లీ పేస్ట్, రెండు టన్నుల ప్యాక్ చేసిన వెల్లుల్లీ పేస్ట్, సంచుల్లో ఉన్న 500 కిలోల ముడి వెల్లుల్లి మెటిరీయల్, రెండు గ్రైండింగ్ మెషన్లు, వదులుగా ఉండే సోడియం బెంజోయేట్ రసాయన పొడి, గమ్ పౌడర్, రంగు కోసం పసుపు పొడి, స్టిక్కర్లు, ప్యాకింగ్ పెట్టెలను స్వాధీనం చేసుకున్నారు. రోషన్ అల్లం వెల్లుల్లీ పేస్ట్, మాస్ డైమండ్, స్వచ్ఛమైన అల్లం పేర్లతో మార్కెట్‌లో విక్రయిస్తున్నట్లు ఎస్‌ఓటీ పోలీసులు తెలిపారు. తదుపరి విచారణ నిమిత్తం మహ్మద్ అహ్మద్‌తోపాటు స్వాధీనం చేసుకున్న సామగ్రిని మైలార్‌దేవుపల్లి పోలీసులకు అప్పగించారు.

ఆహ్వానం


జూబ్లీహిల్స్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీవేంకటేశ్వర స్వామి అలివేలు మంగమ్మ భూదేవి కల్యాణ మహోత్సవాలకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను శనివారం ఆమె కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న టీటీడీ లోకల్ బాడీ వైస్ చైర్మన్ మెట్టు రాఘవేంద్ర
అఫ్జల్‌గంజ్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి)

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
గోవిందరావు : 9703618721, రాజ్ కుమార్: 9985921389
కె. అనిల్ కుమార్: 99854 03628

మేడ్చల్ అభివృద్ధి బాధ్యత నాదే..

● ప్రజాదీవెన సభలో సీఎం రేవంత్‌రెడ్డి

మేడ్చల్ మార్చి 9 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పదేళ్లుగా మేడ్చల్ అభివృద్ధి ఆగిపోయిందని, గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన మేడ్చల్ ప్రాంతాన్ని అభివృ ద్ధి చేసే బాధ్యత తనదేనని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో శనివారం సాయంత్రం నిర్వహించిన మేడ్చల్ ప్రజాదీవెన సభలో ఆయన మాట్లాడారు. మేడ్చల్ జిల్లా సంపూర్ణంగా అభివృద్ధి చెందాలంటే ఈ ప్రాంతంలో ఐటీ హబ్‌లు, వ్యాపార సంస్థలు, మెట్రో రైలు ఎలివేటర్ కారిడార్లు రావాలన్నారు. అందుకుగాను ప్రజల సహకారం తమ ప్రభుత్వానికి అవసరమన్నారు. జిల్లాలో ఒక్క ఎమ్మెల్యే లేకపోవడంతో ఈ ప్రాంతం అభివృద్ధి కుంటు పడే ఆస్కారం ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి స్థానం నుంచి తమ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే దగ్గరుండి తాను జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. బీజేపీ తరఫున పోటీ చేయనున్న ఈటల రాజేందర్ మేడ్చల్ ప్రాంతానికి చేసిందేమీ లేదన్నారు. అధికారం కోసం వస్తున్న ఈటలకు ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సభలో మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, జిల్లా పరిషత్ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, నాయకులు సుధీర్‌రెడ్డి, వజ్రేష్‌యాదవ్, హరివర్ధన్‌రెడ్డి, నక్క ప్రభాకర్‌గౌడ్, మాజీ సర్పంచ్ బి.ఈశ్వర్‌పాల్గొన్నారు.


ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి చెక్కు అందజేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం : శ్రీధర్‌బాబు

కూకట్‌పల్లి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): గత పాలకుల తప్పిదాలను రూపుమాపి అర్హులైన రైతులు, కౌలురైతులకు రైతుబంధు అందించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ వారికి అండగా నిలబడుతుందని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం కూకట్‌పల్లిలోని పీఎస్‌ఎం పాఠశాల ఆడిటోరియంలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమానికి శ్రీధర్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఆత్మహత్య చేసుకొన్న 75 మంది రైతుల కుటుంబాలకు రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మానసిక ధైర్యం కల్పిస్తే కొంతమేరకు ఆత్మహత్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. రైతులు కేవలం కొన్ని పంటలకే పరిమితమవుతున్నారని, ఆదాయమార్గాలు పెంచే పంటల వైపు మొగ్గు చూపేలా ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాల్సిన అవసరముందని అన్నారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు సీహెచ్.హనుమంతరావు, శాంత బయోటెక్ చైర్మన్ కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి, కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్, భారతీయం సత్యవాణి, కిసాన్ జాగరణ్ అధ్యక్షుడు పి.సుధాకర్‌రావు, అనిల్, మాధవరం కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కేఏపాల్, పక్కన బాబుమోహన్, తదితరులు

కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్‌తో పొత్తుకు సిద్ధం

● వరంగల్ నుంచి ఎంపీగా బాబుమోహన్ పోటీ : కేఏ పాల్

బర్కత్‌పుర, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ పార్టీలతో పొత్తు పెట్టుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రజాశాంతి పార్టీ జాతీయ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. ఏపీలో 25 ఎంపీ, 175 అసెంబ్లీ స్థానాలకు ఒంటరిగా పోటీ చేస్తున్నామని తెలిపారు. వరంగల్ నుంచి ఎంపీగా మాజీ మంత్రి, సినీనటుడు బాబుమోహన్, విశాఖపట్నం నుంచి తాను ఎంపీగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బాబుమోహన్‌తో కలిసి ఆయన మాట్లాడారు. 'పాల్ రావాలి.. పాలన మారాలి.. అప్పుల ఊబి నుంచి దేశాన్ని రక్షించాలి..' అని అన్నివర్గాల ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. బాబుమోహన్ మాట్లాడుతూ ఎంపీ టికెట్ ఇస్తానని బీజేపీ మోసం చేసిందని ఆరోపించారు. ఈసారి వరంగల్ నుంచి విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో విశ్రాంత ఐఏఎస్ రోశయ్య, ప్రజాశాంతి పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటరెడ్డి, కోశాధికారి జ్యోతి, పీవీ రావు, సుబ్బారావు, ధన్‌రాజ్ పాల్గొన్నారు.

అంకెల్లో ఘనం.. భర్తీలో శూన్యం..!



హైదరాబాద్ సిటీ, మార్చి 9(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉర్దూ మీడియం పోస్టుల భర్తీ ఆసక్తికరంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన మెగా డీఎస్సీ ప్రకటన నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాలోని ఉర్దూ పోస్టుల అంశం మరోసారి చర్చకు వచ్చింది. వివిధ కేటగిరీల్లో అర్హులైన అభ్యర్థులు లేకపోయినప్పటికీ వారికి ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్, లాంగ్వేజ్ పండిట్ పోస్టులను కేటాయిస్తుండడంతో తరచూ బ్యాక్‌లాగ్‌లో ఉంటున్నాయని ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘాల నాయకులు వాపోతున్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపించి రిజర్వేషన్ల విషయాన్ని పరిశీలించాలని వారు కోరుతున్నారు. జిల్లాలోని 16 మండలాల పరిధిలో 691 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలున్నాయి. ఇందులో 1,12,805 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి 6,802 మంది స్కూల్ అసిస్టెంట్లు, ఎస్‌జీటీలు, పీఈటీలు, లాంగ్వేజ్ పండిట్లు బోధనలు అందిస్తున్నారు. కాగా, మొత్తం 691పాఠశాలల్లో 200 మిక్స్‌డ్ ఉర్దూ (తెలుగు, ఇంగ్లిష్ కలిపి ఉన్న) స్కూళ్లు ఉన్నాయి. అలాగే 13 పూర్తి ఉర్దూ మీడియం పాఠశాలలు నడుస్తున్నాయి.

ఉర్దూలో సబ్జెక్టు టీచర్లు కరువు..

జిల్లాలోని తెలుగు, ఇంగ్లిష్ మీడియం స్కూళ్ల కంటే ఉర్దూ మీడియం పాఠశాలల నిర్వహణ అధ్వానంగా మారింది. ఆయా ప్రాంతాల్లో ఉన్న పూర్తి ఉర్దూ మీడియం స్కూళ్లలో లాంగ్వేజ్ (ఇంగ్లిష్, ఉర్దూ) టీచర్లే తప్ప.. సబ్జెక్టు (గణితం, ఫిజికల్ సైన్స్, బయాలాజికల్ సైన్స్, సోషల్) బోధించే వారు కరువయ్యారు. ఉదాహరణకు సికింద్రాబాద్ జోన్ పరిధిలోని నల్లగుట్ట (న్యూ) బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10 వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. ఇందులో 85 మంది పిల్లలు చదువుతున్నారు. ఇక్కడ కేవలం ఉర్దూ, ఇంగ్లిష్ లాంగ్వేజ్ బోధించే ఉపాధ్యాయులు మాత్రమే ఉండగా.. సబ్జెక్టులు చెప్పేందుకు ఎవరూ లేరు. దీంతో లాంగ్వేజ్‌లు చెబుతున్న ఉపాధ్యాయులే మొక్కుబడిగా గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులను బోధిస్తూ నెట్టుకొస్తున్నారు. అలాగే గోషామహల్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 45 మంది విద్యార్థులుండగా.. ఇద్దరు లాంగ్వేజ్ టీచర్లతోపాటు ఒక సోషల్ టీచర్ ఉన్నారు. కాగా, జీజీహెచ్‌ఎస్ హైదర్‌గూడ ఉర్దూ పాఠశాలలో 59 మంది విద్యార్థులకు ఇంగ్లిష్, సైన్స్ టీచర్ మాత్రమే ఉండగా.. ఇతర క్లాసులు చెప్పేవారు అందుబాటులో లేరు. దీంతో ఇక్కడ ఇంగ్లిష్ మీడియంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులే వారికి పాఠాలు చెబుతున్నారు. వీటితో పాటు పాటు కాచిగూడ, బహదూర్‌పురా, చార్మినార్, ఆసిఫ్‌నగర్ ప్రాంతాల్లోని పలు పాఠశాలల్లో సైతం ప్రధాన సబ్జెక్టులను బోధించే ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

భర్తీకి నోచుకోని పోస్టులు..

రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే హైదరాబాద్‌లోనే ఉర్దూ మీడియం స్కూళ్లు ఎక్కువగా ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో ఉర్దూ చదువుతున్న విద్యార్థులు 3,850 మంది ఉన్నట్లు సమాచారం. అయితే, ఉర్దూ మీడియంలోని వివిధ కేటగిరీల్లో ఉద్యోగ విరమణ పొందుతున్న టీచర్ పోస్టులను భర్తీ చేసేందుకు డీఎస్సీ ద్వారా అధికారికంగా నోటిఫికేషన్ ఇస్తున్నారే.. కానీ నియామకాలు జరగని పరిస్థితి నెలకొంటున్నది. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ కింద పోస్టులను చూపిస్తున్నప్పటికీ.. ఆయా రిజర్వేషన్లలో ఉర్దూ మీడియంలో చదివిన అభ్యర్థులు లేకపోవడంతో భర్తీకి నోచుకోవడం లేదు. దీంతో ఎప్పటిలాగే అంకెల్లో ఎక్కువగా.. భర్తీలో శూన్యంగా ఉం డడం పరిపాటిగా మారింది. ఫలితంగా ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులకు నిత్యం అరకొర బోధనలే అందుతున్నాయి.

డీ రిజర్వ్ చేస్తేనే ప్రయోజనం..!

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన మెగా డీఎస్సీలో హైదరాబాద్ జిల్లాకు వివిధ కేటగిరీల్లో 878 పోస్టులు వచ్చాయి. ఇందులో తెలుగు, ఇంగ్లిష్‌తోపాటు ఉర్దూ మీడియంలో కూడా ఖాళీలు ఎక్కువగా ఉన్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ పలు రిజర్వేషన్లలో అర్హులైన అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యే పరిస్థితి లేకపోవడంతో అవి ఎప్పటిలాగే మిగిలిపోయే అవకాశం ఉంది. ఉదాహరణకు ఎస్‌జీటీ ఉర్దూ మీడియంలో ఎస్సీ రిజర్వేషన్ కింద 42, ఎస్టీ రిజర్వేషన్‌లో 23, బీసీ-ఏలో 20, బీసీ-సీలో 3, బీసీ-డీలో 19 పోస్టులను చూపించారు. కాగా, ఆయా రిజర్వేషన్లకు చెందిన అభ్యర్థులు ఉర్దూ మీడియంలో లేకపోవడంతో మళ్లీ ఖాళీగానే ఉండే అవకాశముంది. ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ-ఎ, సీ, డీలో ప్రకటించిన పోస్టులను డీ రిజర్వ్ (రిజర్వేషన్ తొలగించి) చేసి వాటిని ఓపెన్ కేటగిరీల్లో చేర్చితే ప్రయోజనం ఉంటుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. కాగా, గత శుక్రవారం ఫారూక్‌నగర్‌లో జరిగిన ఓల్డ్‌సిటీ మెట్రో పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఇదే విషయాన్ని ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ.. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకురావడం గమనార్హం.

ఉర్దూ మీడియంలోని పోస్టులు ఇలా..

సబ్జెక్టు	జనరల్	ఎస్సీ	ఎస్టీ	బీసీ-ఏ	బీసీ-బీ	బీసీ-సీ	బీసీ-డీ	బీసీ-ఈ
లాంగ్వేజ్ పండిట్	08	05	04	03	03	01	01	01
పీఈటీ	05	05	02	02	02	01	01	01
స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్	04	04	02	03	02	01	00	00
స్కూల్ అసిస్టెంట్ గణితం	01	03	01	02	00	00	01	00
ఎస్‌జీటీ	28	42	23	20	24	03	19	04

ఉర్దూ పిల్లలకు న్యాయం చేయాలి

జిల్లాలోని ఉర్దూ పాఠశాలల్లో తగినంత మంది ఉపాధ్యాయులు లేకపోవడంతో బోధనలు కుంటుపడుతున్నాయి. ప్రధానంగా ఉర్దూ సబ్జెక్టు టీచర్ల కొరత ఉండడంతో తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో బోధించే టీచర్లే వారికి పాఠాలు బోధిస్తున్నారు. దీంతో పాఠాలు సరిగా అర్థం కాకపోవడంతో ఉర్దూ పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం తాజాగా ప్రకటించిన ఉర్దూ పోస్టుల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ-ఏ, సీ, డీ రిజర్వేషన్ల ఖాళీలను కూడా ఓపెన్ కేటగిరీ కింద భర్తీ చేస్తే టీచర్ల కొరతను తీర్చే అవకాశం ఉంటుంది.

\- ఇఫ్తేకరుద్దీన్, ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు

సీఎస్‌ఈ ఆచార్యుల కొరత

● సర్క్యూట్ బ్రాంచీల నుంచి బదిలీకి జేఎన్‌టీయూ అనుమతి

హైదరాబాద్ సిటీ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ కాలేజీల్లో బీటెక్ కంప్యూటర్ సైన్స్ బోధించేందుకు ఎలక్ట్రికల్ ప్రొఫెసర్లను అనుమతించాలని జేఎన్‌టీయూ కీలక నిర్ణయం తీసుకుంది. అఖిల భారత సాంకేతిక విద్యామండలి సూచనల మేరకు కొన్ని షరతులతో అనుమతిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇకపై కంప్యూటర్ సైన్స్ బోధనకు సర్క్యూట్ బ్రాంచిలైన ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్(ఈఈఈ), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్(ఈసీఈ), ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్(ఈఐఈ) బోధిస్తున్న ఆచార్యులు కూడా అర్హులేనని స్పష్టం చేశారు. ఈ మేరకు అన్ని ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలకు సర్క్యులర్ జారీ చేశారు. అయితే, సదరు సర్క్యూట్ బ్రాంచీల ప్రొఫెసర్లు కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టుల్లో 10క్రెడిట్స్‌కు సమానమైన మూడు ఎన్‌పీటీఈఎల్(నేషనల్ ప్రోగామ్ ఆన్ టెక్నాలజీ ఎన్‌హాన్స్‌డ్ లెర్నింగ్) లేదా జేఎన్‌టీయూ ఆఫర్ చేస్తున్న సర్టిఫికెట్ కోర్సులు చేసి ఉండాలని షరతు పెట్టారు.

కరెంట్ మోటార్‌ను తాకి
బాలుడి మృతి

మదీన, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు కరెంట్ మోటార్‌ను పట్టుకుని 14 నెలల పసిబాలుడు మృతిచెందాడు. బహదూర్‌పురా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కిషన్‌బాగ్ అబద్దాల బాబానగర్‌కు చెందిన అబ్దుల్ రెహమాన్, షగుఫతా పర్వీన్‌ల కుమారుడు ఫైజ్ శనివారం సాయంత్రం ఇంటి సంప్ వద్ద ఉన్న విద్యుత్ మోటార్‌ను పట్టుకున్నాడు. ఆ సమయంలో ఇంట్లో వారు ఎవరి పనుల్లో వారు ఉండి బాలుడిని గమనించలేదు. కాసేపటి తర్వాత విద్యుత్ షాక్‌కు గురైన బాలుడిని గమనించిన కుటుంబ సభ్యులు నీలోఫర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందాడు. బహదూర్‌పురా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చంచల్‌గూడ జైలు
తరలిపోనుందా..?

(5వ పేజీ తరువాయి)

తరలిస్తారు. విదేశీ, ఐఎస్ఐ ఖైదీలను ప్రత్యేక భద్రతా ఏర్పాట్లతో ఉంచుతారు.

రేవంత్ రెడ్డి, జగన్ ఈ జైలులోనే..

అక్రమాస్తుల కేసులో ఏపీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఓటుకు నోటుకు కేసులో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఈ జైలులోనే రిమాండ్‌లో ఉన్నారు. అంతేగాకుండా గనుల వ్యాపారి గాలి జనార్ధన్‌రెడ్డితో పాటు సీబీఐ, ఏసీబీ కేసుల్లో పలువురు ప్రముఖులు, బడా వ్యాపారవేత్తలు, మాజీ ఐఏఎస్ అధికారులు, సత్యం రామలింగరాజు, కృషి బ్యాంకు చైర్మన్ కోసరాజు వెంకటేశ్వర్‌రావు, నకిలీ స్టాంపుల కుంభకోణం సృష్టించిన అబ్దుల్ కరీం తెల్గీ, ముంబాయి డాన్ అబూసలేం వంటి వారు చాలాకాలం ఇక్కడే రిమాండ్‌లో ఉన్నారు.

తరలించొద్దు

చారిత్రక నేపథ్యం కలిగిన చంచల్‌గూడ జైలును ప్రభుత్వం తరలించే ఆలోచన చేయవద్దని పలువురు కోరుతున్నారు. జైలు కూల్చివేస్తే 148 ఏళ్ల జైలు చరిత్ర కాలగర్భంలో కలిసిపోనుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాజీ సీఎం కేసీఆర్ అప్పట్లో చంచల్‌గూడ జైలు తరలింపు ప్రకటన చేసి తర్వాత నిర్ణయాన్ని మార్చుకున్నారని, తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి తెరపైకి తీసుకువచ్చారని అంటున్నారు. విద్యాసంస్థలు, హార్డ్‌వేర్ పార్కుల ఏర్పాటుకు నగర శివారు ప్రాంతాలలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని, అందులో ఏర్పాటు చేస్తే అందరికీ అనుకూలంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. వరంగల్ జైలు కూల్చివేతతోనే జైళ్ల శాఖకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, చంచల్‌గూడ జైలు విషయంలో సీఎం పునరాలోచించాలని కోరుతున్నారు.

చెత్త యార్డులకు తప్పని కష్టాలు

(5వ పేజీ తరువాయి)

నలువైపులా చెత్త నిర్వహణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని జీహెచ్‌ఎంసీ నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్యారానగర్, మెదక్ జిల్లాలోని లక్డారం, శంషాబాద్ వైపున తలకొండపల్లిలో ప్రభుత్వ స్థలాలను గుర్తించారు. ప్యారానగర్‌లోని 150 ఎకరాల స్థలాన్ని డంపింగ్ యార్డు కోసం కేటాయిస్తు రెవెన్యూ విభాగం గతంలోనే ఉత్తర్వులు జారీ చేసింది. ఆ భూముల్లోకి వెళ్లేందుకు నాలుగు లేన్ల రహదారి నిర్మాణం కోసం చెట్ల తొలగింపు, ఇతరత్రా పనులు కొన్నాళ్ల క్రితం మొదలు పెట్టారు. వీటిని స్థానికులు అడ్డుకుని జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. దీంతో పనులు నిలిచిపోయాయి. త్వరలో తిరిగి ప్రారంభిస్తామని అధికారులు చెబుతున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం లక్డారంలో 100 ఎకరాల స్థలం కేటాయింపుపై ఇంకా నిర్ణయం జరుగలేదు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లిలో డంపింగ్ యార్డు ఏర్పాటును గత ప్రభుత్వ హయాంలో స్థానికంగా ఉండే ఓ ఎమ్మెల్సీ అడ్డుకున్నారు. దీంతో ఇక్కడి ప్రతిపాదనలో అడుగు కూడా ముందుకు పడలేదు.

అధునాతన పరిజ్ఞానం.. దుర్వాసన రాకుండా..

కొత్తగా ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డులో చెత్త నిల్వ చేసే ప్రాంతాలను పూర్తిగా మూసి ఉంచనున్నారు. పొడి చెత్తతో విద్యుదుత్పత్తి చేసేలా ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారు. గ్రేటర్‌లోని చెత్తతో 100 మెగావాట్ల సామర్థ్యంతో ప్లాంట్లు ఏర్పాటు చేయాలన్నది లక్ష్యం. ఇందులో ఇప్పటికే జవహర్‌నగర్‌లో 24 మెగావాట్ల ప్లాంట్ అందుబాటులోకి వచ్చింది. మరో 24 మెగావాట్ల ప్లాంట్ పురోగతిలో ఉంది. దుండిగల్‌లో 14.5 మెగావాట్ల ప్లాంట్ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. ప్యారానగర్‌లోనూ మరో ప్లాంట్ ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు పొడి చెత్తను విద్యుదుత్పత్తికి వినియోగించనున్నారు. తడి చెత్తలో బయోమిథనైజేషన్ ద్వారా గ్యాస్ తయారు చేస్తామని ఓ అధికారి చెప్పారు. యూరప్, ఇటలీ, జర్మనీ దేశాల్లో వినియోగించే సాంకేతికతతో చెత్త నిర్వహణ చేపట్టనున్నారు. దీంతో దుర్వాసన మాత్రమే కాదు.. లీచెట్(హానికర ద్రవ వ్యర్థాలు) దాదాపుగా వెలువడదని, పర్యావరణంపైనా ప్రభావం పడకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. జవహర్‌నగర్ పరిస్థితి పునరావృతం కాకుండా ముందస్తు ఏర్పాట్లు చేశాకే కొత్త డంపింగ్ యార్డుకు చెత్త తరలింపు జరుగుతుందని పేర్కొన్నారు.





పెళ్లయిన విషయం దాచి పెట్టి..
బాలికపై వ్యక్తి లైంగికదాడి

● గర్భం దాల్చడంతో విషయం వెలుగులోకి..

● పోలీసులకు బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు


డీజే శేఖర్

సరూర్‌నగర్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): పెళ్లయిన విషయం దాచిపెట్టిన ఓ వ్యక్తి.. తనకు పరిచయమైన బాలిక(17)ను ప్రేమపేరుతో మాయమాటలు చెప్పి లోబరచుకుని పలుమార్లు లైంగికదాడికి పాల్పడ్డాడు. బాలిక గర్భం దాల్చడంతో విషయం బయటకు పొక్కింది. బాధితురాలి తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. రాచకొండ కమిషనరేట్ పరిధి మీర్‌పేట్ పోలీసుస్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది ఈ ఘటన. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం గౌరారం గ్రామానికి చెందిన ఓ బాలిక(17) కుటుంబసభ్యులు మీర్‌పేట్‌లోని లెనిన్‌నగర్ ప్రాంతంలో నివసిస్తున్నారు. బాలిక ఇంటర్ చదువుతోంది. అదే గ్రామానికి చెందిన శేఖర్ అలియాస్ డీజే శేఖర్(28) జిల్లెలగూడలోని అంబేద్కర్‌నగర్‌లో ఉంటూ డీజే ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. అతడికి అప్పటికే పెళ్లయి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓటు వేసేందుకు బాలిక తల్లిదండ్రులు గౌరారం వెళ్లిన క్రమంలో ఇద్దరికి పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచి బాలికను ప్రేమ, పెళ్లి పేరుతో మభ్యపెట్టి పలుసార్లు లైంగికదాడికి పాల్పడ్డాడు. బాలిక గర్భం దాల్చడంతో ఎవరికి చెప్పవద్దని బెదిరించి బలవంతగా గర్భ విచ్ఛిన్న మాత్రలు వేయించాడు. బాలికకు రక్తస్రావమై అస్వస్థతకు గురవగా తల్లిదండ్రులు ఆస్పత్రిలో చేర్పించడంతో అసలు విషయం వెలుగు చూసింది. ఈ మేరకు బాలిక తల్లిదండ్రులు గత గురువారం మీర్‌పేట్ పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. శనివారం నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

బీజేపీకి రవీంద్రనాయక్ రాజీనామా

పంజాగుట్ట, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో అవినీతి, ఆశ్రిత పక్షపాత అణచివేతకు గురవుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులు, నిరుద్యోగులు, నిరుపేదలను కాపాడేందుకు బీజేపీయే సరైన వేదికని 2019లో పార్టీలో చేరానని, అధిష్ఠానం పట్టించుకోకపోవడంతో ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నానని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ మంత్రి డి.రవీంద్ర నాయక్ ప్రకటించారు. రాజకీయ జీవితం చివరి దశలో ఉన్న తాను నల్గొండ పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా పోటీకి బీజేపీ నాయకత్వాన్ని అభ్యర్థించినా పట్టించుకోలేదని ఆరోపించారు. త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. సమావేశంలో దక్షిణ భారత్, మహారాష్ట్ర, మధ్యభారత్ బంజారా సేవాలాల్ సమితి జాతీయ కన్వీనర్ భరత్, జి.రవినాయక్, సేవాలాల్ ఉత్సవ సమితి చైర్మన్ అశోక్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రముఖ స్త్రీవాద రచయిత్రి ఓల్గా

సృష్టిని నడిపించడంలో మహిళలే కీలకం

● మహిళా దినోత్సవంలో వక్తలు

నార్సింగ్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): సృష్టిని నడిపించడంలో మహిళల పాత్ర ఎంతో ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. కష్టనష్టాల మధ్య సామాజిక అవరోధాలను ఎదుర్కొంటూ ముందుకు సాగి చరిత్రలో ప్రముఖంగా నిలిచిన మహిళల త్యాగాలను వారు కొనియాడారు. సుశీల నారాయణరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో సినారె నిలయం విశ్వంభరలో శనివారం మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ స్త్రీవాద రచయిత్రి ఓల్గా, కర్ణాటక సంగీత విద్యాంసురాలు, నర్తకి బెంగళూరు నాగరత్నమ్మ, హిందుస్తానీ సంగీత విద్యాంసురాలు నైనాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగీత నృత్యాల్లో ప్రావీణ్యం, సంస్కృతం, తెలుగు, కన్నడ, తమిళం వంటి భాషల్లో పాండిత్యం సంపాదించాలని మహిళలకు సూచించారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షురాలు సి.గంగ, సినారె కుటుంబసభ్యులు, రచయితలు, కళాకారులు పాల్గొన్నారు.

న్యాయవాదికి లెక్స్ ఫాల్కాన్ అవార్డు


అవార్డు అందుకుంటున్న అన్నపూర్ణ

అడ్డగుట్ట, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ సివిల్ కోర్టు క్రిమినల్ న్యాయవాది అన్నపూర్ణకు లెక్స్ ఫాల్కాన్ అవార్డు దక్కింది. న్యూఢిల్లీలో ఈ నెల 6,7,8వ తేదీల్లో సుప్రీం కోర్టు జడ్జిల ఆధ్వర్యంలో లెక్స్‌టాక్ వరల్డ్ కాన్ఫరెన్స్ జరిగింది. ఈ సందర్భంగా ఆమెకు అవార్డు అందజేశారు. శనివారం ఆమె స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. 16 ఏళ్ల న్యాయవాద వృత్తిలో తనకు అనేక అవార్డులు వచ్చాయని, సుప్రీంకోర్టు న్యాయవాదుల నుంచి లెక్స్ ఫాల్కాన్ అవార్డు రావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

సిగ్నల్ ఫ్రీ జంక్షన్‌గా బైరామల్‌గూడ

(5వ పేజీ తరువాయి)

కమిషనర్ రోనాల్డ్‌రోస్, ఇంజనీర్ ఇన్ చీఫ్ జియావుద్దీన్, చీఫ్ ఇంజనీర్ దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసి విన్నవిస్తా : సుధీర్‌రెడ్డి

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో చాలా సమస్యలున్నాయని, ఇపుడు ప్రస్తావించడం సబబు కాదన్నారు. వ్యక్తిగతంగా తాను సీఎంను కలిసి విన్నవిస్తానని అన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ అయినందున ఇక్కడి సమస్యలపై సీఎంకు అవగాహన ఉందని, వాటిని పరిష్కరించేందుకు చొరవ చూపాలని రేవంత్‌రెడ్డికి ఆయన విజ్ఞప్తి చేశారు. సభలో సమస్యలు ప్రస్తావించకుండా వ్యక్తిగతంగా రేవంత్‌ను కలుస్తానని సుధీర్‌రెడ్డి వ్యాఖ్యానించడం చర్చనీయాంశమైంది.



అలనాటి కథ

బాలాసింగ్.. ఓ జ్ఞాపకం

'బంగారం ఉంటే చాలదు.. దానిని రక్షించుకోవటానికి కత్తి పట్టడం కూడా రావాలి'- ఇది రాజనీతి. మా చిన్నప్పుడు - రాజవంశాలకు చెందిన పిల్లలందరికీ- ఆడమగ తేడా లేకుండా ఆత్మరక్షణ విద్యలు నేర్పించేవారు. అందమైన మా ప్యాలెస్‌లలో అనేక ప్రమాదాలు పొంచి ఉండేవి. శత్రువులు చేసే విష ప్రయోగాలు.. వ్యూహాలు.. ప్రతి వ్యూహాలు... నా చిన్నతనంలో ఇలాంటివెన్నో చూశాను. హఠాత్తుగా ఎదురయ్యే ప్రమాదాల నుంచి నన్ను రక్షించటానికి బాలాసింగ్ అనే బాడీగార్డ్ ఎప్పుడూ నా వెంటే ఉండేవాడు.



నా చిన్నతనంలో మమ్మల్ని పెంచటానికి యూరోపియన్ గవర్నెస్‌లు ఉండేవారు. ప్రతి రాజ కుటుంబంలోనూ పిల్లల పెంపకానికి వీరు తప్పనిసరిగా ఉండేవారు. పిల్లలకు యూరోపియన్ మేనర్స్ నేర్పించటం.. వారికి పాశ్చాత్య సంస్కృతి సంప్రదాయాలు తెలియచెప్పటం వీరి బాధ్యత. ఇక్కడ ఒక విషయం తప్పనిసరిగా చెప్పాలి... వీరు అందరూ అనుకొనే మాదిరి ఆయాలు కాదు. ఉన్నత బ్రిటిష్ ఉద్యోగులు, రెసిడెంట్స్, వైస్రాయ్ మొదలైనవారి దగ్గరి బంధువులే! ఇంగ్లాండ్ సమాజంలో ఉన్నతులే! అందువల్ల వీరిని కూడా అందరూ ఆదరంగా చూసేవారు. నాకు కేథరిన్ అనే గవర్నెస్ ఉండేది. ఆమే నాకు ఎవరైనా కనిపించినప్పుడు గుడ్ మార్నింగ్, గుడ్ నైట్ చెప్పటం, షేక్‌హ్యాండ్ ఇవ్వటం, ప్యాలెస్‌లోని ఫ్లవర్‌వాజ్‌లలో పూలు సర్దడం మొదలైనవి నేర్పించింది. ఇతర రాజకుటుంబీలను... బ్రిటిష్ ఉన్నతోద్యోగులను కలిసినప్పుడు... తను కూడా నా వెంటే వచ్చేది. ఖాళీ సమయాల్లో చిన్న చిన్న ఎంబ్రైడరీ పనులు చేసేది. ఈమెతో పాటుగా నన్ను ఎప్పుడూ వెంట పెట్టుకొని ఉండే- నా బాడీగార్డ్ బాలా సింగ్ గురించి కూడా తప్పనిసరిగా చెప్పాలి.

నాకు రెండు, మూడేళ్ల వయస్సు ఉన్నప్పటి నుంచే బాలాసింగ్ నాకు బాడీగార్డ్. అందుకే నా చిన్నప్పటి ఫొటోలలో కూడా తను నా వెనకే నిలబడి ఉంటాడు. ఆరున్నర అడుగుల పొడవు..తీక్షణమైన చూపులు.. బంద్‌గాలా.. తలపాగలతో బాలాసింగ్ రాజసం ఉట్టిపడుతూ ఉండేవాడు. ఉదయం లేచిన దగ్గరి నుంచి రాత్రి నిద్రపోయే దాకా నన్ను, మా చెల్లిని, ఇద్దరు తమ్ముళ్లను రక్షించటం.. మాకు యుద్ధ విద్యలు నేర్పించటం తన విధి. మేము బయటకు వెళ్తే- కారు ముందు సీటులో తను కూర్చునేవాడు. ఉదయం మాకు పాఠాలు చెప్పటానికి మాస్టార్లు వచ్చేవారు. సాయంత్రం బాలాసింగ్ మా చేత చెక్క కత్తులతో ప్రాక్టీసు చేయించేవాడు. షూటింగ్‌లో మాకు ఓనమాలు నేర్పింది బాలాసింగే! పిల్లలందరిలోనూ నాకే షూటింగ్ బాగా వచ్చేది. గురి తప్పకుండా కాల్చేదాన్ని. వీటన్నింటితో పాటుగా కనిపించని శత్రువులను ఎదుర్కొనటానికి రకరకాల శిక్షణలు ఇచ్చేవాడు. ధ్యానంలో కూర్చుని మా చుట్టు పక్కల పరిసరాలలో ఏం జరుగుతోందనే విషయాన్ని గమనించగలిగిన ఏకాగ్రతను అలవరుచుకొన్నా.

బాలాసింగ్ మరొక ప్రధానమైన బాధ్యత మమ్మల్ని విషప్రయోగాల నుంచి కాపాడటం. ఇప్పుడు చాలా మందికి తెలియదు కానీ.. ఒకప్పుడు రాజకుటుంబీకులపై విషప్రయోగాలు జరిగేవి. వీటి నుంచి రక్షించటానికి మాకు ప్రత్యేకమైన ప్లేట్లను తయారు చేయించారు. ఏ మాత్రం విషాహారం తగిలినా- ఆ ప్లేట్ల రంగు మారిపోయేది. మా నాన్నగారు ధన్‌రాజ్‌గిర్‌పై జరిగిన ఒక విష ప్రయోగం నాకు ఇప్పటికీ గుర్తుంది. నాన్నగారు తాగే నీటిలో కొందరు శత్రువులు విషం కలిపారు. హఠాత్తుగా నాన్నకు ఎగశ్వాస, విపరీతమైన చెమటలు పట్టడం మొదలయ్యాయి. వెంటనే డాక్టర్లు వచ్చారు. వారికి విషప్రయోగం జరిగిందని అర్థమయిపోయింది. ఆ విష ప్రయోగానికి విరుగుడు షాంపైన్ అని డాక్టర్లు తేల్చి చెప్పారు. వెండి గిన్నెలో షాంపైన్ పోసి దానిని పట్టిస్తే- విష ప్రభావం తగ్గిపోతుందని చెప్పారు. వెంటనే నాన్న చేత షాంపైన్ తాగించారు. ఈ లోపులో ఈ విషయం హైదరాబాద్ అంతా పాకిపోయింది. అందరూ ప్యాలెస్ దగ్గరకు రావటం మొదలుపెట్టారు. నాన్న ప్రమాదం నుంచి బయటపడ్డారని తెలిసిన వెంటనే ప్యాలెస్ అంతా దీపాలు వెలిగించారు. బాణసంచా కాల్చారు. మిఠాయిలు పంచిపెట్టారు. నాన్న గౌరవార్థం సైనికులు గాలిలోకి కాల్పులు జరిపారు.

బాలాసింగ్ నాకు బాడీగార్డ్ మాత్రమే కాదు. కొన్ని విషయాలలో మార్గదర్శి కూడా. బాలాసింగ్‌కు మా ప్యాలెస్‌లో దాగి ఉన్న రహస్యాలెన్నో తెలుసు. ధ్యాన్‌బాగ్ ఆవరణలో మా పూర్వీకులు నిర్మించిన ఒక గుడి ఉంది. దీనిని మఠ్ అనే వాళ్లం. ఆ మఠ్‌లో అనేక రహస్యాలు ఉండేవని... దాని లోపల దాగి ఉన్న అపారమైన సందపను ఒక శ్వేతనాగు కాపాడుతూ ఉంటుందని నమ్మకం. నేను ప్యాలెస్ నుంచి మఠ్‌కు వెళ్తూ ఉండేదాన్ని. ఒక రోజు మఠ్ దగ్గరకు వెళ్లినప్పుడు- "మేమ్ సాబ్.. మీరు మౌనంగా ధ్యానం చేయండి.." అన్నాడు. నేను ధ్యానం చేయటం మొదలుపెట్టా. కళ్ల ముందు ఒక శ్వేతనాగు కనిపించింది. ఆ తర్వాత అప్పుడప్పుడు నాకు కలలో ఆ శ్వేత నాగు కనిపించేది. నాన్న మరణించిన తర్వాత మళ్లీ ఆ శ్వేతనాగు ఎప్పుడూ కలలోకి రాలేదు. కానీ ఆ శ్వేతనాగు ఆకారం ఇప్పటికీ నా కళ్లముందు కదలాడుతూనే ఉంటుంది. బాలాసింగ్ కుటుంబం నాలుగు తరాల పాటు మాతోనే ఉంది. మా కుటుంబ చరిత్రలో వీరందరూ ఒక విడదీయరాని భాగం. చరిత్రలో వీరి గురించి ప్రత్యేక అధ్యాయాలు ఉండకపోవచ్చు.. కానీ మా మనస్సుల్లో మాత్రం ఎప్పటికీ ఉండిపోయారు.

(పూణే ప్యాలెస్‌లో మస్నద్ మీద నేను. నా వెనుక బాలాసింగ్)

• రాజకుమారి ఇందిరాదేవి ధన్‌రాజ్‌గిర్

సండే సెలబ్రిటీ



గాయని సునీత గురించి తెలుగు వారికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. గాయనిగా, డబ్బింగ్ ఆర్టిస్టుగా, టెలివిజన్ షో హోస్ట్‌గా ఆమె బహుముఖ ప్రజ్ఞ కనబరిచారు. దాదాపు ఐదు సంవత్సరాల విరామం తర్వాత ఆమె మళ్లీ ప్రేక్షకుల ముందుకు వచ్చి ఒక లైవ్‌షో చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 'నవ్య'కు ఆమె ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ విశేషాలోకి వెళ్తే...

చేతిలో ఫోన్ ఉన్నవారందరూ హీరోలే..

చాలా కాలం తర్వాత కచేరీ చేస్తున్నట్లున్నారు..!

అవునండి. 2019లో శిల్పకళావేదికలో నా కచేరీ జరిగింది. బాలుగారు మధ్యలో హఠాత్తుగా స్టేజీ మీదకు రావటం, అందరూ షోను ఆస్వాదించడం... ఇలా ఆ జ్ఞాపకాలన్నీ ఇంకా పదిలంగా ఉన్నాయి. మళ్లీ చాలా కాలం తర్వాత ప్రేక్షకుల ముందుకు రాబోతున్నా. ఈ నెల 22న అదే శిల్పకళావేదికలో షో చేస్తున్నా. దీని కోసం బాగా ప్రాక్టీసు చేస్తున్నా. టెన్షన్‌గా కూడా ఉంది.

అప్పటికీ, ఇప్పటికీ మార్పులేమైనా వచ్చాయా?

అప్పుడు పూర్తిగా పాట పాడేవాళ్లం. ఇప్పుడు షోలలో మిడ్లి రోజులు వచ్చేశాయి. షోల దాకా ఎందుకూ... సినిమాల్లో కూడా ఒక పల్లవి, ఒక చరణం మాత్రమే ఉండే రోజులు వచ్చేశాయి.

ఇప్పుడు అందరి జీవితాల్లోనూ సోషల్ మీడియా ఒక ప్రధానమైన పాత్ర వహిస్తోంది. దీనివల్ల మన జీవితాల్లో ఏవైనా మార్పులు వచ్చాయా?

నాకు అవసరమా? అనవసరమా? అనే విషయాన్ని ఆలోచించకుండా ఒకప్పుడు నేను సోషల్ మీడియాలోకి అడుగుపెట్టా. నా అకౌంట్‌కు ఉన్న లైక్‌ల కౌంట్ నామీద ఎలాంటి ప్రభావం చూపించదు. అయితే ఏదైనా ఒక విషయానికి సంబంధించి నిజాలు చెప్పాల్సి వచ్చినా, ఏదైనా అబద్ధం ప్రచారంలోకి వస్తున్నప్పుడు అది నిజం కాదని చెప్పాల్సి వచ్చినా సోషల్ మీడియా ఒక వేదికగా మారింది.ప్రస్తుత పరిస్థితుల్లో సోషల్ మీడియా తప్పనిసరి.

> **అందరూ పాడవచ్చు. కానీ ఎక్కడ పాడుతున్నా రనేది ముఖ్యం. రికార్డింగ్ స్టూడియోలో అందరూ పాడలేరు. అందుకే కొద్ది మంది మాత్రమే ప్లేబ్యాక్ సింగర్స్ అవుతారు. సోషల్ మీడియాకు సంబంధించి నేను కొన్ని పరిధులు ఏర్పరుచుకున్నాను. నేను హోం టూర్లు చేయను. నా ఫ్రిజ్‌లో ఏముందో, బ్యాగ్‌లో ఏముందో చూపించను. నాకు లక్షల మంది ఫాలోవర్స్ ఉండకపోవచ్చు. కానీ నన్ను అభిమానించేవారు మాత్రం నా గురించి తెలుసుకోవాలనుకుంటూ ఉంటారు. వారితో కమ్యూనికేట్ చేస్తూనే ఉంటా.**

యంగ్ టాలెంట్‌కు ఇదొక వేదిక అంటున్నారు..?

తమ టాలెంట్‌ను ప్రపంచానికి చూపించాలనుకొనే వారికి ఇది వేదిక అనటంలో సందేహంలేదు. ఫ్యాన్ బేస్ కూడా పెరుగుతుంది. అయితే అక్కడ ఎవరి టార్గెట్ వాళ్లది. ఉదాహరణకు నేను ఒక పాట పాడి పెట్టాననుకోండి... నేను అవకాశాల కోసం ఆ పాటను పెట్టడంలేదు. అందరూ చూసి ఆనందించాలనేది నా టార్గెట్. ఇంకొకరి టార్గెట్ వేరేగా ఉండవచ్చు.

సోషల్ మీడియాలో మంచి ఎక్కువా? చెడు ఎక్కువా?

సోషల్ మీడియా ఇంత చొచ్చుకు రాని సమయంలో- టాలెంట్ మీదే ఎక్కువగా ఫోకస్ ఉండేది. ఇప్పుడు వ్యక్తుల పట్ల ఆసక్తి బాగా పెరిగిపోయింది. నేను 2011 నుంచి సోషల్ మీడియాలో ఉన్నా. అప్పటి నుంచి వస్తున్న మార్పులన్నింటినీ గమనిస్తూనే ఉన్నా. ఈ మధ్యకాలంలో అందరి చేతుల్లో స్మార్ట్‌ఫోన్లు వచ్చేసాయి. ఫ్రీ వైఫై చాలా చోట్ల అందుబాటులోకి వచ్చేసింది. దాంతో చేతిలో ఫోన్ ఉన్నవారందరూ హీరోలే కదా! నా ఉద్దేశంలో సోషల్ మీడియాలో మంచి ఉంది, చెడూ ఉంది. మనకు ఏదైనా చెప్పాలనిపించినప్పుడు దీనిని ఉపయోగించుకుంటే కోట్ల మందికి ఒకేసారి వెళ్లిపోతుంది. మీకో సంఘటన చెబుతాను. నేను "మా తోటలో మామిడి కాయ కాసింది" అని పెడితే- "సునీత తల్లి కాబోతోంది" అని రాసేశారు. నేను మళ్లీ అదే వేదిక మీదకు వెళ్లి "నాయనలారా.. నన్ను అర్థం చేసుకోండి" అని అడిగా.



> **నా పిల్లలు నేను పాడితే తప్ప పడుకొనేవారు కాదు. అంత అదృష్టం ఎంత మంది అమ్మలకు లభిస్తుంది? ఇప్పటికీ మా అమ్మ 'నగుమోము... ఒక్కసారిపాడవే' అంటుంది. ఆ విధంగా చూస్తే నేను ఎంతో అదృష్టవంతురాలిని.**

అయితే మీరూ సోషల్ విక్టిమే అనుకుంటా...

అవును.. కానీ ఎవరినైనా బోనులో వేసి కొడుతున్నప్పుడు- కొద్దికాలానికి ఆ దెబ్బల బాధ తెలియదు. 'నన్ను ట్రోల్ చేసేవాళ్లు, విమర్శించే వారు నా జీవితాన్ని డిసైడ్ చేసేవాళ్లు కాదు' అనే విషయాన్ని నమ్మటం మొదలుపెట్టాక ప్రశాంతత వచ్చింది. నా సొంత మనుషులకు నేను ఏం చేస్తున్నానో తెలుసు. అలాంటప్పుడు ఎవరికో నేనెందుకు సమాధానాలు ఇవ్వాలి? ఈ ఆలోచనల వల్ల చాలా మార్పు వచ్చింది. ఆ తర్వాత నా గురించి మంచిగా రాయటం మొదలుపెట్టారు.



> **పెళ్లి తర్వాత మీలో మార్పు ఏదైనా వచ్చిందా?" అని అడుగుతూ ఉంటారు. నాలో ఎలాంటి మార్పు రాలేదు. నా ఐడెంటిటీని ఎప్పటికీ మార్చుకోను. ఇప్పటికీ నేను ఇంట్లో భోజనమే తింటా. బయటకు వెళ్లి కూరగాయలు కొనుక్కుంటా. పాటలు పాడుకుంటా. ఇవన్నీ నాకు నచ్చే పనులు. వీటినెందుకు మార్చుకోవాలి?**

కొందరు గాయకులు కెరీర్ పీక్‌లో ఉన్నప్పుడు హఠాత్తుగా మాయమవుతారు. కారణం?

మార్పు సహజంగానే వస్తుంది. కానీ ఇక్కడ ఒక విషయాన్ని చెప్పాలి. ఫిమేల్ సింగర్స్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. మహిళల శరీరంలో ఈస్ట్రోజిన్ అనే హార్మోన్ చాలా కీలకమైన పాత్ర పోషిస్తుంది. 40ల తర్వాత గాయనీమణుల శరీరంలో మార్పులు వస్తాయి. ఆ ప్రభావం గొంతుపై కూడా పడుతుంది. గొంతు డ్రై అయిపోతుంది. చిన్నప్పటి నుంచి సాధన ఉండి, ఆత్మవిశ్వాసం ఉన్న సింగర్స్ మరో పదేళ్లపాటు పాడగలుగుతారు. ఈ విషయాన్ని అంగీకరించి, ప్రతికూల ఆలోచనలను దరిచేరనివ్వకపోతే సమస్యలు ఎదురుకావు. పాడటం అనేది దేవుడు కొందరికి మాత్రమే ఇచ్చిన వరం. కొన్ని కోట్ల మందిని ప్రభావితం చేసే శక్తి పాటకు ఉంటుంది. అందువల్ల దానిని సమాజహితానికి వాడుకుంటే మంచిది.

> **రామారావుగారి చివరి రోజుల్లో లక్ష్మీపార్వతి గారు రాసిన కొన్ని పాటలను రికార్డింగ్ చేయించాలనుకున్నారు. అప్పుడు నేను ప్రాక్టీస్ కోసం వాళ్లింటికి వెళ్లేదాన్ని. ఒక రోజు ఆయన నేను పాడుతుంటే విన్నారు. నన్ను పిలిచి "నీ గొంతు సుశీలగారి గొంతులా తియ్యగా, సన్నగా ఉంది. వారు మాకు అత్యంత ముఖ్యులు" అన్నారు. అదొక మరిచిపోలేని ప్రశంస. అన్నమయ్యలో 'చాలు.. చాలు...' పాట విని ఒక రోజు ఏఎన్నార్ గారు ఫోన్ చేశారు. 'ఎంత బాగా పాడవమ్మా. స్నేహ ఆ పాటకు తగ్గట్టుగా యాక్ట్ చేస్తే చాలు. పాట విని పిక్చరైజేషన్ ఊహించుకోగలిగామంటే దాన్ని పాడిన వారు గొప్ప ప్లేబ్యాక్ సింగర్ అని అర్థం' అన్నారు. ఆ మాటలకు ఆ రోజు బాగా ఎమోషనల్ అయిపోయా!**

మీరు అలాంటి కార్యక్రమాలేవైనా చేస్తూ ఉంటారా?

నేను చేసే కార్యక్రమాల గురించి చెప్పటం నాకు ఇష్టం ఉండదు. అయినా మీరు అడిగారు కాబట్టి చెబుతున్నా.. చివరి దశలో ఉన్న క్యాన్సర్ పేషెంట్లకు మందులు పనిచేయవు. అలాంటి వారి దగ్గరకు వెళ్లి పాటలు పాడుతుంటా. దానివల్ల వారికి స్వాంతన లభిస్తుంది. నాకు మానసికంగా తృప్తిగా అనిపిస్తుంది.

ఇప్పటి తరం గాయనీ గాయకులపై మీ అభిప్రాయమేమిటి?

కొందరిలో తపన, టాలెంట్ ఉన్నాయి. కానీ ఓపిక లేదు. సరైన మార్గదర్శకత్వం అందించే వారు లేదు. ఇక్కడ ఎవరి జర్నీ వారిది. నాకు పాడటం వెనకున్న టెక్నిక్స్ తెలుసుకోవటానికి పదేళ్లు పట్టింది. 28 ఏళ్ల తర్వాత కూడా నేర్చుకుంటూనే ఉన్నా. అందువల్ల ఓపికగా ఉంటే అవకాశాలు లభిస్తాయి.

• సీవీఎల్ఎన్ ప్రసాద్

> **నా జీవితానికి ఒక పరమార్థం ఉంది. దాన్ని కోసమే నేను అన్వేషిస్తున్నా. నాకు ఆధ్యాత్మికత అంటే ఏమిటో తెలియదు. కానీ ఇప్పటికైతే నేను ఒక వ్యక్తిగా సంపూర్ణత్వాన్ని సాధించానని అనుకోవటం లేదు.**



> **నేను ప్రస్తుత తరంతో పోటీ పడటం లేదు. ఎందుకంటే నా విలువ నాకు బాగా తెలుసు. ఇప్పటిదాకా నేను ఏ ఒక్కరి దగ్గరకు వెళ్లి అవకాశం ఇవ్వమని అడగలేదు. అందరూ నన్ను పిలిపించి పాడించుకున్నవారే!**

> **మాటలో, ఉచ్చారణలో స్పష్టత తప్పనిసరిగా ఉండాలి. అలా పాడటం గాయకుల బాధ్యత. కొన్నిసార్లు తప్పు జరిగే అవకాశం ఉంటుంది. నా ఉద్దేశంలో పాటను వింటూ కాగితంపై రాసుకోగలగాలి. అంతే తప్ప గూగుల్‌కు వెళ్లి లిరిక్స్ కోసం వెతికే పరిస్థితి ఉండకూడదు. ఈ విషయంలో మనకన్నా తమిళం, కన్నడం వాళ్లు చాలా కచ్చితంగా ఉంటారు. నేను కన్నడంలో చాలా పాటలు పాడాను. అక్కడ రికార్డింగ్ సమయంలో పక్కనే కూర్చుని ఉచ్చారణ స్పష్టంగా ఉండేలా పాడించుకుంటారు.**



> **నా ఉద్దేశంలో ఒక గాయనికి మృదుత్వం ఉండాలి. లాలన, పాలన ఆమె వ్యక్తిత్వమై ఉండాలి. భావాన్ని అనుభవించి పాడితేనే మృదుత్వం వస్తుంది. ఒక వ్యక్తి తాలూకు వ్యక్తిత్వ ప్రభావం పాట మీద కూడా ఉంటుంది.**

> **రమ్య బెహరా చాలా మంచి సింగర్. చాలా బాగా పాడుతుంది. మంచి టాలెంటెడ్. సాహితీ చాగంటి, హరిణి కూడా బాగా పాడతారు. అనురాగ్ కులకర్ణి చాలా బాగా పాడుతున్నాడు.**



సెలబ్ ఫిట్

ఖుషీ ఖుషీగా..

కరీనా... కత్రినా రోజులు పోయాయి. అనుష్కా... దీపికను దాటి సారా... సుహానా తరం మెరుపులు మొదలయ్యాయి. అలా బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన మరో నటి... శ్రీదేవి వారసురాలు... ఖుషీ కపూర్. చూడచక్కని ఫిజిక్... ఇన్‌స్టా రీల్స్‌తో... సినిమాల్లోకి రాకముందే కుర్రకారు మనసు దోచుకుంది.



శ్రీదేవి, బోనీకపూర్ పెద్ద కుమార్తె జాన్వీ కపూర్ ఇప్పటికే వరుస చిత్రాలతో బిజీ అయిపోయింది. గత ఏడాది చివర్లో రెండో కూతురు ఖుషీ కపూర్ కూడా తెర మీదకు వచ్చింది. జోయా అక్తర్ దర్శకత్వంలో విడుదలైన 'ది ఆర్చీస్'లో షారూక్ కూతురు సుహానాతో కలిసి నటించింది. ఇద్దరికీ అదే తొలి చిత్రం. ప్రస్తుతం ఒక హిందీ సినిమా చేస్తోంది ఖుషీ. బోనీ కపూర్, శ్రీదేవి, అనిల్ కపూర్, సంజయ్ కపూర్, అర్జున్ కపూర్... ఆమెకున్న సినీ నేపథ్యానికి భారీ బడ్జెట్ చిత్రాలతో కెరీర్ మొదలు పెట్టవచ్చు. కానీ నటనకు అవకాశం గల పాత్రలైతే తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు వస్తుందన్నది ఖుషీ ఆలోచన. అందుకే వచ్చిన అవకాశాలన్నీ ఒప్పుకోవడంలేదు.

ముంబయిలోని 'ఎకోల్ మాండియల్ వరల్డ్ స్కూల్'లో చదివిన ఖుషీ... వేరే రంగంలో కెరీర్‌ను ఎప్పుడూ ఊహించుకోలేదు. కుటుంబమంతా పరిశ్రమకు చెందినవారే కావడంతో... ఆమె అడుగులు కూడా అటువైపే పడ్డాయి. ఆ దారిలోనే అమెరికా వెళ్లి 'న్యూయార్క్ ఫిలిమ్ అకాడమీ'లో ఏడాదిపాటు నటనలో శిక్షణ తీసుకుంది. తిరిగి వచ్చాక 'స్నీక్ అప్' అనే షార్ట్ ఫిలిమ్‌లో నటించింది ఆమె. అయితే ఈ మధ్యలో ఇన్‌స్టా రీల్స్‌తో, తన లేటెస్ట్ ఫొటోషూట్స్‌తో సామాజిక మాధ్యమాల ద్వారా అభిమానులను సంపాదించుకుంది. ఇన్‌స్టాలో దాదాపు పదిహేను లక్షలమంది ఆమెను ఫాలో అవుతున్నారు. తన ఆహార నియమాలు, వ్యాయామాల చిత్రాలు, వీడియోలను పోస్ట్ చేస్తూ... అభిమానులను ఆ దిశగా ప్రోత్సహిస్తోంది. ఇవికాకుండా పలు బ్రాండ్లకు ప్రచారకర్తగా కూడా వ్యవహరిస్తున్న ఖుషీ... పేరుకు తగ్గట్టుగానే ఎప్పుడూ సంతోషంగా, ఉత్సాహంగా కనిపిస్తుంది.

వర్కవుట్ ఇలా...

ఖుషీ కపూర్ వర్కవుట్స్‌లో పిలెట్స్ నుంచి ఫుల్‌బాడీ వర్కవుట్స్ వరకు అన్నీ ఉంటాయి.

- ఉదయం ట్రెడ్‌మిల్‌పై జాగింగ్, రన్నింగ్‌లతో కూడిన కార్డియో సెషన్.
- శరీరాన్ని అతిగా కష్టపెట్టకుండా, కావల్సిన ఫలితాలను ఇచ్చే వ్యాయామం పిలెట్స్. ఇది సులువుగా చేసుకోదగినది. కొన్నిసార్లు కార్డియోకు బదులుగా దీనిపైనే ఎక్కువ దృష్టి పెడుతుంది ఖుషీ కపూర్.
- వర్కవుట్‌కు ముందు, తరువాత మజిల్ స్ట్రెచింగ్. వ్యాయామాలకు ముందు స్ట్రెచింగ్ చేస్తే శరీరం వార్మప్ అవుతుంది. తరువాత చేస్తే శరీరం చల్లబడుతుంది. ముఖ్యంగా దీనివల్ల కండరాల పెళుసుదనం పోయి... వ్యాయామానికి అనుకూలంగా మారతాయి. పోశ్చర్ కూడా మెరుగవుతుంది.
- ఖుషీ ఫిట్‌నెస్ సెషన్స్‌లో రోజూ ఒకేరకమైన వ్యాయామాలు ఉండవు. బోర్ కొట్టకుండా బ్యాడ్మింటన్, టెన్నిస్‌లాంటి ఏదో ఒక ఆట దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలంటుంది ఖుషీ. ఆట సరదాతో పాటు మానసిక ఉల్లాసాన్నిస్తుందనేది ఆమె ట్రైనర్ మాట.
- వెయిట్స్, స్క్వాట్స్ సెషన్స్. కండరాలు దృఢంగా తయారవ్వడానికి, సామర్థ్యం పెరగడానికి ఇవి దోహదపడతాయి.
- ఫుల్ బాడీ వర్కవుట్. శరీరంలోని అన్ని భాగాలకూ వ్యాయామం లభిస్తుంది. దీనివల్ల శారీరక దృఢత్వంతో పాటు బ్యాలెన్స్, ఫ్లెక్సిబిలిటీ లాంటి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అన్నిటికీ మించి ఆరోగ్యకరమైన జీవనం సాగించడానికి క్రమంతప్పని వ్యాయామం సంజీవనిలా పని చేస్తుంది.

ఇదీ మెనూ...

ఖుషీ మెనూ పుష్కలంగా విటమిన్లు, పోషకాలు, పీచుపదార్థాలతో ఆరోగ్యకరమైన, సమతుల ఆహారం ఉంటుంది.

- ఉదయం తాజా పండ్లు, ఎగ్‌వైట్, ఓట్స్
- మధ్యాహ్నం భోజనంలో వెజిటబుల్ సలాడ్, చికెన్‌తో బ్రౌన్‌రైస్, పప్పు. లేదంటే శాండ్‌విచ్.
- రాత్రి డిన్నర్‌లో కూడా దాదాపు లంచ్ తరహా ఆహారమే ఉంటుంది.
- పంచదారతో తయారు చేసిన వంటలు, ద్రావకాలు, జంక్‌ఫుడ్స్‌కు దూరం
- రోజంతా శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడానికి పుష్కలంగా నీళ్లు తాగుతుంది.

నవ్య 'దృశ్యం పేజీ' లో ఆసక్తికర కథనాల కోసం... ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/5uUzG06 లో చదవండి.



ఆస్కార్ అవార్డు అందుకున్న గీత రచయిత చంద్రబోస్ శనివారం మంత్రి కొండా సురేఖతో కలిసి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

మంచి విజయం అందించారు



'భీమ' చిత్రాన్ని ఆదరించి ఇంత మంచి విజయం అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఇంత మంచి కథను నా దగ్గరకు తెచ్చి, సినిమాను అద్భుతంగా తీసిన దర్శకుడు హర్షకు కృతజ్ఞతలు' అన్నారు హీరో గోపీచంద్. తను నటించిన 'భీమ' ఇటీవల విడుదలై విజయం సాధించిన నేపథ్యంలో శనివారం జరిగిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ 'సినిమాకు కావాల్సినదంతా సమకూర్చి ఎక్కడా రాజీపడకుండా సినిమాను నిర్మించిన రాధామోహన్ గారికి, శ్రీధర్ గారికీ ధన్యవాదాలు. ఇంకా సినిమా చూడనివారు తప్పకుండా థియేటర్‌కు వెళ్లి చూడండి' అని కోరారు. గోపీచంద్‌తో 'పంతం' సినిమాతో ఏర్పడిన అనుబంధం అలాగే కొనసాగుతోందని నిర్మాత రాధామోహన్ చెప్పారు. ఎక్కడా రాజీపడకుండా తీశాం. సినిమా విజువల్స్ రిచ్‌నెస్ తెరపై కనిపిస్తాయి' అన్నారు రాధామోహన్. టీమ్ వర్క్‌కు నిదర్శనం ఈ విజయమని దర్శకుడు హర్ష చెప్పారు.

జూనియర్ ఎన్టీఆర్ నటన ఇష్టం



గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో శనివారం జరిగిన మహిళా దినోత్సవానికి నటి రాధిక ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశ్వవిద్యాలయం తరపున ఆమెకు 2024 విశిష్ట మహిళా ప్రతిభ పురస్కారాన్ని వీసీ ఆచార్య పి.రాజశేఖర్ అందజేశారు. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ తెలుగులో అగ్ర హీరోలైన అక్కినేని నాగేశ్వరరావు, శోభన్‌బాబు, చిరంజీవితో ఎక్కువ సినిమాలలో నటించానని ఆమె తెలిపారు. జూనియర్ ఎన్టీఆర్ సినిమాలను చూస్తూ ఉంటానని, ఆయన నటన చాలా బాగుంటుందని కితాబిచ్చారు.

యూత్‌ను ఆకట్టుకుంటుంది

శ్రీవిష్ణు



యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించే బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం 'రోటి కపడా రొమాన్స్'. హర్ష నర్రా, సందీప్, సుప్రజ్, మేఘ లేఖ, ఖుష్బూ చౌదరి హీరో హీరోయిన్లుగా నటించారు. విక్రమ్ రెడ్డి దర్శకుడు. ఏప్రిల్ 12న చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం టీజర్‌ను హీరో శ్రీవిష్ణు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "యూత్‌కు బాగా కనెక్ట్ అయ్యే సినిమాలా అనిపిస్తోంది" అని అన్నారు. నిర్మాత బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ "కంటెంట్‌ను నమ్మి చేసిన సినిమా ఇది" అని అన్నారు. మరో నిర్మాత సృజన్ కుమార్ బొజ్జం మాట్లాడుతూ "కథను నమ్మి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా చేసిన సినిమా ఇది" అని అన్నారు. దర్శకుడు విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ "కొత్త వాళ్లతో ఇలాంటి సినిమా తీయడం ఓ మిరాకిల్. మాకు ఈ టైటిల్ ఇచ్చి ఎంకరేజ్ చేస్తున్న నిర్మాత దిల్ రాజుకు రుణపడి వుంటాం" అని అన్నారు.

ఆ రెండు విషయాలపై క్లారిటీగా ఉన్నాం



సాయిరామ్ శంకర్, యషా శివకుమార్, హెబ్బా పటేల్ కాంబినేషన్‌లో రూపొందిన 'వెయ్ దరువెయ్' చిత్రం ఈ నెల 15న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత దేవరాజ్ పోతూరు మీడియాతో మాట్లాడుతూ 'మా బేనర్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. దర్శకుడు నవీన్ రెడ్డి చెప్పిన కథ నచ్చింది. రెండు విషయాలపై క్లారిటీగా ఉండాలని ముందే అనుకున్నాం. అవేమిటంటే 35 రోజుల్లో సినిమాను పూర్తి చేయడం, యూనిట్ అంతా అనుకున్న సమయానికి సెట్‌లో ఉండేలా చూడడం. అలా ఓ పద్ధతి ప్రకారం షూటింగ్ పూర్తి చేశాం. దీని వల్ల నిర్మాణ వ్యయం తగ్గింది.' అన్నారు.

వినోదం పంచే పెళ్లినాటి సిత్రాలు



లక్ష్మణ్, భ్రమరాంబిక, కిశోరి దాత్రక్ ప్రధాన తారాగణంగా తెరకెక్కిన చిత్రం 'సీతారాం సిత్రాలు'. డి. నాగశశిధర్‌రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. పార్థసారథి, డి. నాగేందర్‌రెడ్డి, కృష్ణ చంద్ర విజయభట్టు నిర్మించారు. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తెచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రం కాన్సెప్ట్ ట్రైలర్‌ను దర్శకుడు మారుతి విడుదల చేశారు. 'సీతారాం చిత్రాలు టైటిల్, ట్రైలర్ బాగున్నాయి' అని ఆయన యూనిట్‌ను అభినందించారు. పాత రోజుల్లో పెళ్లి వీసీఆర్ క్యాసెట్ నేపథ్యంలో సాగే కథతో వినోదాత్మకంగా తెరకెక్కించినట్లు దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: రుద్రకిరణ్. సినిమాటోగ్రఫీ: అరుణ్‌కుమార్.

థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో



అర్జున్ అంబటి, చైతన్యరావు హీరోలుగా నటించిన చిత్రం 'తెప్ప సముద్రం'. కిశోరి దాత్రక్ హీరోయిన్. రవిశంకర్ ప్రధాన పాత్ర పోషించారు. సతీశ్ రాపోలు దర్శకత్వంలో నీరుకంటి మంజుల రాఘవేందర్ గౌడ్ నిర్మించారు. ఈ చిత్రం టీజర్‌ను హీరో అల్లరి నరేశ్ విడుదల చేసి, సినిమా ఘన విజయం అందుకోవాలని ఆకాంక్షించారు. ఏప్రిల్ 12న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు దర్శకుడు తెలిపారు. థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు నిర్మాత చెప్పారు. సంగీతం: పి. ఆర్, సినిమాటోగ్రఫీ: శేఖర్ పోచంపల్లి

దిక్సూచి DIKSUCHI

టీఎస్ ఐసెట్

తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి(టీఎస్‌సీహెచ్‌ఈ)- ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(టీఎస్ ఐసెట్) 2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీని ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్, అనుబంధ కళాశాలల్లో ఎంబీఏ, ఎంసీఏ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలు కల్పిస్తారు. ఈ పరీక్షని వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ నిర్వహిస్తోంది. తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్ష సిలబస్, మాక్ టెస్ట్‌ల వివరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.

అర్హత: ఎంబీఏలో ప్రవేశానికి ద్వితీయశ్రేణి మార్కులతో బీఏ/బీకాం/బీఎస్సీ/బీబీఏ/బీబీఎం/బీసీఏ/బీఈ/బీటెక్/బీఫార్మసీ ఉత్తీర్ణులై ఉండాలి.

- ఎంసీఏలో ప్రవేశానికి మేథమెటిక్స్ ఒక సబ్జెక్ట్‌గా ఇంటర్ ఉత్తీర్ణతతోపాటు కనీసం 50 శాతం మార్కులతో బీసీఏ/బీఎస్సీ/బీకాం/బీఏ పూర్తిచేసి ఉండాలి.

టీఎస్ ఐసెట్ వివరాలు: దీనిని ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు. అన్నీ మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలే ఇస్తారు. పరీక్ష సమయం రెండున్నర గంటలు. మొత్తం మార్కులు 200. ఈ పరీక్షలో మూడు సెక్షన్‌లు ఉంటాయి. అనలిటికల్ ఎబిలిటీ సెక్షన్‌లో డేటా సఫిషియెన్సీ నుంచి 20 ప్రశ్నలు, ప్రాబ్లం సాల్వింగ్ (సిరీస్, డేటా అనాలిసిస్, కోడింగ్ అండ్ డీకోడింగ్, డేట్, టైం, అరేంజ్‌మెంట్) అంశాల నుంచి 55 ప్రశ్నలు; మేథమెటిక్ ఎబిలిటీ సెక్షన్‌లో అర్థమెటికల్ ఎబిలిటీ నుంచి 35, ఆల్జీబ్రిక్ అండ్ జామెట్రికల్ ఎబిలిటీ నుంచి 30, స్టాటిస్టికల్ ఎబిలిటీ నుంచి 10 ప్రశ్నలు అడుగుతారు. కమ్యూనికేషన్ ఎబిలిటీ సెక్షన్‌లో మీనింగ్స్, సినోనమ్స్-ఆంటోనమ్స్, వర్బ్(టెన్స్-వాయిస్), ఫ్రేజల్ వర్బ్స్-ఇడియమ్స్, ఆర్టికల్స్-ప్రిపోజిషన్స్, కంప్యూటర్ టర్మినాలజీ, బిజినెస్ టర్మినాలజీ అంశాల నుంచి ఒక్కోదానిలో 5 ప్రశ్నలు, కాంప్రహెన్షన్ నుంచి 15 ప్రశ్నలు అడుగుతారు.

- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఏప్రిల్ 30
- **టీఎస్ ఐసెట్ తేదీలు:** జూన్ 4, 5
- **వెబ్‌సైట్:** https://icet.tsche.ac.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/x7iTw4uలో చదవండి.

నిట్ వరంగల్‌లో పీజీ, పీహెచ్‌డీ

వరంగల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్ వరంగల్)- ఎంబీఏ, ఎంటెక్(సెల్ఫ్ ఫైనాన్స్), పీహెచ్‌డీ జూలై సెషన్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి విడివిడిగా నోటిఫికేషన్‌లు విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఆసక్తి గల అభ్యర్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు.

- **వెబ్‌సైట్:** *www.nitw.ac.in*



ఎంబీఏ

సంస్థ ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్(డీఓఎంఎస్) ఈ ప్రోగ్రామ్‌ని నిర్వహిస్తుంది. ఇది రెండేళ్ల వ్యవధి గల ఫుల్ టైమ్ ప్రోగ్రామ్. ఇందులో నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. మొత్తం 77 సీట్లు ఉన్నాయి.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 16

పీహెచ్‌డీ

ఫుల్ టైం, పార్ట్ టైం విధానాల్లో ప్రోగ్రామ్ అందుబాటులో ఉంది. మొత్తం 13 కేటగిరీల్లో అడ్మిషన్స్ నిర్వహిస్తారు.

విభాగాలు: సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ, మేథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, మేనేజ్‌మెంట్ స్టడీస్

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 3

ఎంటెక్(సెల్ఫ్ ఫైనాన్స్)

ఇది ఫుల్ టైమ్ రెసిడెన్షియల్ ప్రోగ్రామ్. అకడమిక్ మెరిట్ ఆధారంగా షార్ట్‌లిస్ట్ చేసిన అభ్యర్థులకు రిటెన్ టెస్ట్/ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులకు అడ్మిషన్స్ ఇస్తారు.

విభాగాలు-స్పెషలైజేషన్‌లు:

- **సివిల్ ఇంజనీరింగ్:** ఇంజనీరింగ్ స్ట్రక్చర్స్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్, జియో ఇన్ఫర్మాటిక్స్, జియో టెక్నికల్ ఇంజనీరింగ్, వాటర్ రిసోర్సెస్ ఇంజనీరింగ్, ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీరింగ్, కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్
- **ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్:** పవర్ ఎలక్ట్రానిక్స్ అండ్ డ్రైవ్స్, పవర్ సిస్టమ్స్ ఇంజనీరింగ్, స్మార్ట్ ఎలక్ట్రిక్ గ్రిడ్
- **ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ & కెమికల్ ఇంజనీరింగ్ (జాయింట్ కోర్సు):** కంట్రోల్ అండ్ ఆటోమేషన్
- **మెకానికల్ ఇంజనీరింగ్:** థర్మల్ ఇంజనీరింగ్, మాన్యుఫాక్చరింగ్ ఇంజనీరింగ్, కంప్యూటర్ ఇంటిగ్రేటెడ్ మాన్యుఫాక్చరింగ్, మెషిన్ డిజైన్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్
- **ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్:** ఎంబెడెడ్ అండ్ మెషిన్ లెర్నింగ్ సిస్టమ్, వీఎల్ఎస్ఐ సిస్టమ్స్ డిజైన్, అడ్వాన్స్‌డ్ కమ్యూనికేషన్ సిస్టమ్స్
- **మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్:** మెటీరియల్స్ టెక్నాలజీ, వెల్డింగ్ టెక్నాలజీ అండ్ నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్
- **కెమికల్ ఇంజనీరింగ్:** కెమికల్ ఇంజనీరింగ్, సస్టయినబుల్ ఎనర్జీ జెనరేషన్ అండ్ స్టోరేజ్ టెక్నాలజీస్
- **కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్:** కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ
- బయోటెక్నాలజీ

దరఖాస్తు ఫీజు: రూ.1600


ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 30

యోగాలో ఫౌండేషన్ కోర్సు

భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వశాఖ న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా (ఎండీఎన్‌ఐవై)- ఫౌండేషన్ కోర్స్ ఇన్ యోగా సైన్స్ ఫర్ వెల్‌నెస్(ఎఫ్‌సీవైఎస్‌డబ్ల్యూ)'లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సు వ్యవధి రెండు నెలలు. ఇది వీకెండ్ కోర్సు. దీనిని ఆఫ్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. ఏప్రిల్ 6 నుంచి తరగతులు ప్రారంభమౌతాయి. వారాంతాల్లో ఉదయం ఏడు గంటల నుంచి పది గంటల వరకు శిక్షణ తరగతులు ఉంటాయి. మొత్తం 60 సీట్లు ఉన్నాయి. కనీసం పదిహేనేళ్లు నిండిన అభ్యర్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు.

- **కోర్సు ఫీజు:** రూ.2,500
- **రిజిస్ట్రేషన్ ఫీజు:** రూ.250
- **సర్టిఫికేషన్ ఫీజు:** రూ.250
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 26
- **వెబ్‌సైట్:** www.yogamdniy.nic.in

బిట్స్ పిలానీలో హయ్యర్ డిగ్రీ



పిలానీలోని బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్(బిట్స్)- హయ్యర్ డిగ్రీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. హైదరాబాద్, గోవా, పిలానీ క్యాంపస్‌లలో ఎంఈ ప్రోగ్రామ్‌లు; గోవా మినహా అన్ని క్యాంపస్‌లలో ఎంఫార్మసీ ప్రోగ్రామ్‌లు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. ఏడాదికి రెండు చొప్పున నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. బిట్స్ హెచ్‌డీ అడ్మిషన్ టెస్ట్ ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు. ప్రోగ్రామ్‌ను అనుసరించి గేట్/జీప్యాట్ వ్యాలిడ్ స్కోర్ ఉన్నవారు అడ్మిషన్ టెస్ట్ రాయనవసరం లేదు. ఈ రెండు కేటగిరీలవారికి సమానంగా సీట్లు కేటాయించారు. రెంటికీ కటాఫ్ స్కోర్ వివరాలను అడ్మిషన్ కమిటీ ప్రకటిస్తుంది.

ఎంఈ విభాగాలు: బయోటెక్నాలజీ, కెమికల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్(ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్, స్ట్రక్చరల్ ఇంజనీరింగ్, ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీరింగ్), కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, డిజైన్ ఇంజనీరింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్, మాన్యుఫాక్చరింగ్ సిస్టమ్స్, మెకానికల్ ఇంజనీరింగ్, మైక్రో ఎలక్ట్రానిక్స్, సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్

ఎంఫార్మసీ విభాగాలు: ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ, ఫార్మాస్యూటిక్స్, ఫార్మకాలజీ

అర్హత వివరాలు: ఎంఈ, ఎంఫార్మసీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి సంబంధిత ఇంజనీరింగ్/ఫార్మసీ విభాగాల్లో ప్రథమ శ్రేణి మార్కులతో ఇంటిగ్రేటెడ్ ఫస్ట్ డిగ్రీ ఆఫ్ బిట్స్ లేదా తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి. పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.

ఎంపిక: ఎంఈ(సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్ మినహా), ఎంఫార్మసీ సీట్లను బిట్స్ హెచ్‌డీ అడ్మిషన్ టెస్ట్ లేదా గేట్/జీప్యాట్ వ్యాలిడ్ స్కోర్ ఆధారంగా భర్తీ చేస్తారు. గేట్ 2024/2023/2022, జీప్యాట్ 2024/2023/2022 స్కోర్లను పరిగణనలోకి తీసుకొంటారు. ఎంఈ(సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్) సీట్లను పూర్తిగా బిట్స్ హెచ్‌డీ అడ్మిషన్ టెస్ట్ స్కోర్ ఆధారంగా భర్తీ చేస్తారు.

బిట్స్ హెచ్‌డీ అడ్మిషన్ టెస్ట్: దీనిని ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తారు. ఇందులో రెండు టెస్ట్‌లు ఉంటాయి. మొదటి టెస్ట్‌ను అభ్యర్థులందరూ తప్పనిసరిగా రాయాలి. రెండో టెస్ట్ అభ్యర్థి ఎంచుకున్న స్ట్రీమ్ మేరకు ఉంటుంది. ఒక్కో ప్రశ్నకు మూడు మార్కులు కేటాయించారు. సమాధానాన్ని తప్పుగా గుర్తిస్తే ఒక మార్కు కోత విధిస్తారు. ప్రశ్నపత్రం ఆంగ్ల మాధ్యమంలో ఉంటుంది.

మొదటి టెస్ట్: పరీక్ష సమయం 45 నిమిషాలు. ఇందులో మొత్తం 30 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. కోర్ మేథమెటిక్స్, ఇంగ్లీష్ లాంగ్వేజ్ స్కిల్స్ అండ్ రీజనింగ్ అంశాల నుంచి ఒక్కోదానిలో 15 ప్రశ్నలు అడుగుతారు.

రెండో టెస్ట్: పరీక్ష సమయం 105 నిమిషాలు. ఇందులో మొత్తం 70 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. ఎంఈ (సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్), ఎంఈ(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్) ప్రోగ్రామ్‌లకు నిర్వహించే ఎగ్జామ్‌లో 50 ప్రశ్నలు ఇస్తారు. పరీక్ష సమయం గంట. విభాగాలకు నిర్దేశించిన సిలబస్‌ను వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

ఫైనాన్షియల్ అసిస్టెన్స్: గేట్/జీప్యాట్ వ్యాలిడ్ స్కోర్ ద్వారా అడ్మిషన్ పొందిన అభ్యర్థులకు నెలకు రూ.13,400లు చొప్పున ట్యూషన్ ఫీజులో రాయితీ ఇస్తారు. బిట్స్ అడ్మిషన్ టెస్ట్ ద్వారా ప్రవేశాలు పొందిన అభ్యర్థులకు నెలకు రూ.13,400ల స్టయిపెండ్ ఇస్తారు. అభ్యర్థులందరూ వారానికి ఎనిమిది నుంచి పది గంటలసేపు అకడమిక్ వర్క్ చేయాల్సి ఉంటుంది.

- **దరఖాస్తు ఫీజు:** బిట్స్ హెచ్‌డీ అడ్మిషన్ టెస్ట్ రాసేవారికి రూ.3,400; గేట్/జీప్యాట్ వ్యాలిడ్ స్కోర్ ఉన్నవారికి రూ.1000
- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఏప్రిల్ 19
- **తరగతులు ప్రారంభం:** ఆగస్టు 2 నుంచి
- **వెబ్‌సైట్:** www.bitsadmission.com/hd







యువహో.. జయహో

ఇన్నింగ్స్ 64 రన్స్‌తో భారత్ విజయం

- 4-1తో సిరీస్ కైవసం
- అశ్విన్‌కు ఐదు వికెట్లు
- ఆఖరి టెస్టులో ఇంగ్లండ్ చిత్తు



బజ్‌బాల్ గేమ్‌తో ఇంగ్లండ్ జట్టు ప్రపంచ క్రికెట్‌లో దూసుకెళ్తుండవచ్చు గాక.. కానీ భారత గడ్డపై వారి ఆటలు సాగవని యువ ఆటగాళ్లతో కూడిన టీమిండియా నిరూపించింది. స్టార్లు లేకపోయినా, ఏకంగా ఐదుగురు అరంగేట్రం చేసి.. ఇంగ్లండ్‌కు ఈ ఐదు టెస్టుల సిరీస్‌ను ఓ పీడకలగా మార్చారు. నాణ్యమైన స్పిన్నర్లను ఎదుర్కొనే క్రమంలో స్టోక్స్ సేన పసికూనలా తడబడింది. మూడో రోజు పూర్తిగా ఆడకుండానే రెండు సెషన్లకే చాప చుట్టేసింది. వందో టెస్టు ఆడిన అశ్విన్ మొత్తంగా 9 వికెట్లతో వహ్వా.. అనిపించాడు.

ధర్మశాల: ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌కు భారత జట్టు అదిరే ముగింపునిచ్చింది. ఆఖరి టెస్టులో కేవలం రెండున్నర రోజుల్లోనే ప్రత్యర్థి ఆట కట్టించి ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ఐదు వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించిన అశ్విన్.. మొత్తంగా 9 వికెట్లతో కెరీర్‌లో వందో టెస్టును చిరస్మరణీయం చేసుకున్నాడు. అలాగే జట్టు వరుసగా నాలుగు విజయాలతో సిరీస్‌ను 4-1తో దక్కించుకుంది. హైదరాబాద్‌లో జరిగిన తొలి టెస్టులో మాత్రమే ఇంగ్లండ్ నెగ్గింది. వారి బజ్‌బాల్ శకంలో సిరీస్ కోల్పోవడం ఇదే తొలిసారి. మరోవైపు ఇంగ్లండ్ బౌలర్ జేమ్స్ అండర్సన్ 700 వికెట్ల మైలురాయిని చేరుకుని టెస్టుల్లో మురళీధరన్, షేన్‌వార్న్ తర్వాత అత్యధిక వికెట్లు సాధించిన మూడో ఆటగాడయ్యాడు. శనివారం మూడో రోజు భారత్ తొలి ఇన్నింగ్స్‌ను 477 పరుగుల వద్ద ముగించింది. తొలి సెషన్‌లో కేవలం నాలుగు పరుగులే జత చేసి కుల్దీప్ (30), బుమ్రా (20) అవుటయ్యారు. దీంతో జట్టుకు 259 పరుగుల ఆధిక్యం లభించింది. స్పిన్నర్ బషీర్‌కు ఐదు, అండర్సన్.. హార్ట్‌లీకి రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 48.1 ఓవర్లలో 195 పరుగులకే కుప్పకూలింది. దీంతో భారత్‌కు ఇన్నింగ్స్ విజయం దక్కింది. రూట్ (84), బెయిర్‌స్టో (39) మాత్రమే రాణించారు. బుమ్రా, కుల్దీప్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా కుల్దీప్, ప్లేయర్ ఆఫ్ ద సిరీస్‌గా జైస్వాల్ నిలిచారు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 218 పరుగులు చేసింది. వెన్ను నొప్పి కారణంగా కెప్టెన్ రోహిత్ మూడో రోజు ఆటలో బరిలోకి దిగలేదు. దీంతో బుమ్రా బాధ్యతలు తీసుకున్నాడు.



అశ్విన్ ఆరంభం నుంచే..: మూడో రోజు ఆట ఆరంభమైన 20 నిమిషాల్లోనే భారత్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. ఈ సంతోషంతో రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించిన ఇంగ్లండ్ ఫ్లాట్ వికెట్‌పై చెలరేగుతుందేమో అనిపించింది. కానీ స్పిన్నర్లను ఎదుర్కోవడమే రాదన్నట్టుగా టపటపా వికెట్లను కోల్పోతూ పెవిలియన్ చేరారు. జో రూట్ మాత్రమే ఎదురొడ్డి నిలిచి ఆఖరి వికెట్‌గా వెనుదిరిగాడు. రెండో ఓవర్‌లోనే అశ్విన్ వికెట్ల పతనాన్ని ఆరంభించి టాపార్డర్ పనిబట్టాడు. డకెట్ (2), క్రాలే (0), పోప్ (19) వికెట్లను అశ్విన్ తీయగా.. బెయిర్‌స్టో ఉన్న కాసేపు ఫోర్లు, సిక్సర్లతో చెలరేగాడు. కానీ కుల్దీప్ అద్భుత బంతికి అతను ఎల్బీగా వెనుదిరిగాడు. స్టోక్స్ (2), అశ్విన్ ఓవర్‌లో వెనుదిరిగాడు. దీంతో జట్టు తొలి సెషన్ ముగిసేసరికే 103/5తో దయనీయంగా కనిపించింది.

వికెట్లు టపటపా: భారత్ ఆధిక్యానికి 157 పరుగులు వెనుకబడిన దశలో రెండో సెషన్‌ను ఆరంభించిన ఇంగ్లండ్ వేగంగా మిగిలిన 5 వికెట్లను కోల్పోయింది. ఆరంభంలోనే ఫోక్స్(8)ను అవుట్ చేసిన అశ్విన్ తన ఐదు వికెట్లను పూర్తి చేశాడు. హార్ట్‌లీ (20), ఉడ్ (0)లను బుమ్రా వరుస ఓవర్లలో దెబ్బతీయడంతో జట్టు 141/8 స్కోరుతో నిలిచింది. ఈ దశలో రూట్‌కు బషీర్ (13) సహకారమందించగా తొమ్మిదో వికెట్‌కు 48 పరుగులు జత చేరాయి. కానీ బషీర్‌ను జడేజా, సెంచరీ దిశగా సాగుతున్న రూట్‌ను కుల్దీప్ స్వల్ప వ్యవధిలోనే అవుట్ చేయడంతో ఇంగ్లండ్ కథ ముగిసింది.

భారత్ 579 టెస్టులు ఆడగా, ఇందులో విజయాలు (178), ఓటములు (178) సమానం కావడం ఇదే తొలిసారి. 222 మ్యాచ్‌లు డ్రా కాగా, ఓ మ్యాచ్ టైగా ముగిసింది.

ఐదు టెస్టుల సిరీస్‌లోని తొలి టెస్టులో ఓడి వరుసగా నాలుగు మ్యాచ్‌లు నెగ్గడం ఏ జట్టుకైనా 112 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. చివరిగా 1911-12లో ఇంగ్లండ్ జట్టు ఆస్ట్రేలియాపై ఇలా గెలిచింది.

స్కోరుబోర్డు

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: 218;
భారత్ తొలి ఇన్నింగ్స్: 477.

ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్: క్రాలే (సి) సర్ఫరాజ్ (బి) అశ్విన్ 0; డకెట్ (బి) అశ్విన్ 2; పోప్ (సి) జైస్వాల్ (బి) అశ్విన్ 19; రూట్ (సి) బుమ్రా (బి) కుల్దీప్ 84; బెయిర్‌స్టో (ఎల్బీ) కుల్దీప్ 39; స్టోక్స్ (బి) అశ్విన్ 2; ఫోక్స్ (బి) అశ్విన్ 8; హార్ట్‌లీ (ఎల్బీ) బుమ్రా 20; ఉడ్ (ఎల్బీ) బుమ్రా 0; బషీర్ (బి) జడేజా 13; అండర్సన్ (నాటౌట్) 0; **ఎక్స్‌ట్రాలు: 8; మొత్తం: 48.1 ఓవర్లలో 195 ఆలౌట్. వికెట్ల పతనం:** 1-2, 2-21, 3-36, 4-92, 5-103, 6-113, 7-141, 8-141, 9-189, 10-195. **బౌలింగ్:** బుమ్రా 10-2-38-2; అశ్విన్ 14-0-77-5; జడేజా 9-1-25-1; కుల్దీప్ 14.1-0-40-2; సిరాజ్ 1-0-8-0.



1 టెస్టుల్లో 700 వికెట్లు తీసిన తొలి పేసర్‌గా అండర్సన్. ఓవరాల్‌గా మురళీధరన్ (800), షేన్ వార్న్ (709) తర్వాత నిలిచాడు.

1 టెస్టుల్లో ఎక్కువ సార్లు (36) 5+ వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా హ్యాడ్లీ సరసన నిలిచిన అశ్విన్. మురళీధరన్ (67), షేన్ వార్న్ (37) టాప్‌లో ఉన్నారు.

3 భారత్ తరఫున ఎక్కువ సార్లు (36) 5+ వికెట్లు తీసిన బౌలర్‌గా అశ్విన్. కుంబ్లే (35)ను దాటేశాడు. అలాగే వందో టెస్టులో ఉత్తమ గణాంకాలు (9/128) నమోదు చేసిన బౌలర్‌గా.. రెండు ఇన్నింగ్స్‌లోనూ 4+ వికెట్లు తీసిన ఏకైక బౌలర్‌గానూ నిలిచాడు. అంతేకాదు.. అరంగేట్ర టెస్టుతో పాటు వందో టెస్టులోనూ ఐదు వికెట్లు తీసిన బౌలర్ అతనొక్కడే కావడం విశేషం.

ప్లేఆఫ్స్‌కు ముంబై

- హర్మన్‌ప్రీత్ మెరుపుదాడి
- 7 వికెట్లతో గుజరాత్ చిత్తు


హర్మన్

నేటి మ్యాచ్
ఢిల్లీ x బెంగళూరు
రాత్రి 7.30 నుంచి

న్యూఢిల్లీ: హర్మన్‌ప్రీత్ కౌర్ (48 బంతుల్లో 10 ఫోర్లు 5 సిక్స్‌లతో 95 నాటౌట్) తుపాను ఇన్నింగ్స్‌తో.. ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లింది. డబ్ల్యూపీఎల్‌లో శనివారం జరిగిన థ్రిల్లింగ్ మ్యాచ్‌లో ముంబై 7 వికెట్లతో గుజరాత్ జెయింట్స్‌పై గెలిచింది. 7 మ్యాచ్‌ల నుంచి 10 పాయింట్లు సాధించిన ముంబై.. టాప్‌లో నిలిచి ప్లేఆఫ్స్ బెర్త్‌ను ఖరారు చేసుకొంది. తొలుత గుజరాత్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 190 పరుగులు చేసింది. హేమలత (74), కెప్టెన్ బెత్ మూనీ (66) అర్ధ శతకాలు చేశారు. ఛేదనలో ముంబై 19.5 ఓవర్లలో 191/3 స్కోరు చేసి నెగ్గింది. యాస్తిక (49) రాణించింది. హర్మన్, కెర్ (12 నాటౌట్) నాలుగో వికెట్‌కు అజేయంగా 93 రన్స్ జోడించి.. జట్టుకు అద్భుత విజయాన్ని అందించారు. 40 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద హర్మన్ క్యాచ్‌ను లిచ్‌ఫీల్డ్ చేజార్చడం మ్యాచ్‌ను మలుపు తిప్పింది. గెలుపునకు చివరి 18 బంతుల్లో 47 పరుగులు కావాల్సి ఉండగా.. రాణా వేసిన 18వ ఓవర్‌లో హర్మన్ 24 రన్స్ రాబట్టడంతో సమీకరణం ఒక్కసారిగా మారిపోయింది.

స్వల్ప స్కోర్లు: గుజరాత్: 20 ఓవర్లలో 190/7 (హేమలత 74, బెత్ మూనీ 66; ఇషాక్ 2/31); **ముంబై:** 19.5 ఓవర్లలో 191/3 (హర్మన్‌ప్రీత్ 95 నాటౌట్, యాస్తిక 49, గార్డ్‌నర్ 1/22).

ముంబై X విదర్భ రంజీ ఫైనల్ నేటి నుంచి

తుషార హ్యాట్రిక్


లంకదే సిరీస్

సిల్హెట్ (బంగ్లాదేశ్): ఓపెనర్ కుశాల్ మెండిస్ (55 బంతుల్లో 86) ఇన్నింగ్స్‌కు తోడు, పేసర్ నువాన్ తుషార (5/20) హ్యాట్రిక్ సహా ఐదు వికెట్లతో విజృంభించడంతో.. ఆఖరి, మూడో టీ20లో శ్రీలంక 28 పరుగుల తేడాతో ఆతిథ్య బంగ్లాదేశ్‌ను చిత్తుచేసింది. ఫలితంగా మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1తో గెలుచుకొంది. 175 పరుగుల ఛేదనలో తుషార సూపర్ స్పెల్ (4-1-20-5) ధాటికి బంగ్లా 19.4 ఓవర్లలో 146 పరుగులకే కుప్పకూలింది. అంతకుముందు లంక 20 ఓవర్లలో 174/7 స్కోరు చేసింది. టీ20ల్లో హ్యాట్రిక్ తీసిన ఐదో లంక బౌలర్‌గా నిలిచిన తుషార 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

టెస్టులు ఆడితే.. డబ్బే డబ్బు

మ్యాచ్ ఫీజుకు 300 శాతం ప్రోత్సాహకం
బీసీసీఐ సంచలన నిర్ణయం

న్యూఢిల్లీ: టీ20 లీగ్‌ల ఒరవడిలో.. ప్రశ్నార్థకంగా మారిన టెస్టు క్రికెట్‌ను కాపాడుకొనేందుకు బీసీసీఐ విప్లవాత్మక నిర్ణయం తీసుకొంది. సుదీర్ఘ ఫార్మాట్ ఆడే ఆటగాళ్లను ప్రోత్సహించడంలో భాగంగా 'టెస్టు క్రికెట్ ఇన్సెంటివ్ స్కీమ్'ను బీసీసీఐ కార్యదర్శి జై షా శనివారం ప్రకటించాడు. ఈ పథకం కింద.. ఒక సీజన్‌లో కనీసం 75శాతం, అంతకంటే ఎక్కువ టెస్టులు ఆడిన ఆటగాడికి అతడి మ్యాచ్ ఫీజుకు అదనంగా మూడు రెట్లు ప్రోత్సాహకాన్ని అందించనున్నారు. సాధారణంగా 10 టెస్టులు ఆడితే మ్యాచ్ ఫీజు కింద (టెస్టుకు రూ. 15 లక్షల చొప్పున) 1.5 కోట్లతోపాటు ప్రోత్సాహకం కింద మూడింతలు, అంటే రూ. 4.5 కోట్లు అదనంగా సంపాదిస్తాడు. నాన్ ప్లేయింగ్ ఆటగాళ్లకు సగం లభిస్తుంది. టాప్ గ్రేడ్ వార్షిక కాంట్రాక్ట్‌లున్న ఆటగాళ్లకు కూడా ఈ స్కీమ్ వర్తిస్తుంది. 50శాతం కంటే తక్కువ మ్యాచ్‌లు ఆడిన వారికి మ్యాచ్ ఫీజు రూ. 15 లక్షలు (తుది జట్టులో ఆడితే) మాత్రమే చెల్లిస్తారు. 50-75 శాతం (6 లేదా 7 ఆడితే) లోపు మ్యాచ్‌లు ఆడిన వారికి ప్రోత్సాహకం కింద మ్యాచ్‌కు అదనంగా రూ. 30 లక్షలు లభిస్తాయి. ఉదాహరణకు ఆరు టెస్టులు ఆడిన ఆటగాడు రూ. 90 లక్షలు మ్యాచ్ ఫీజుతోపాటు ఇన్సెంటివ్స్ కింద రూ. 1.8కోట్లు.. అంటే సీజన్‌కు రూ.2.70 కోట్లు ఆర్జిస్తాడు. ఇటీవల ఇషాన్, శ్రేయాస్, దీపక్ చాహర్ లాంటి క్రికెటర్లు.. ఐపీఎల్ కోసం రంజీలు ఆడడానికి విముఖత వ్యక్తం చేసిన నేపథ్యంలో బోర్డు ఈ కీలక నిర్ణయం తీసుకొంది.

ఫెడ్‌కప్‌లో సంగీత, తేజకు పతకాలు



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ జూనియర్ ఫెడ్ కప్‌లో తెలుగు అథ్లెట్లు సాయి సంగీత, హిమతేజ పతకాలు కొల్లగొట్టారు. లఖ్‌నవూలోని సాయ్ సెంటర్‌లో జరిగిన ఈ పోటీల్లో నాగర్‌కర్నూల్‌కు చెందిన హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ అథ్లెట్ సంగీత 400 మీటర్ల పరుగులో స్వర్ణం.. 100 మీటర్ల స్ప్రింట్‌లో నెల్లూరుకు చెందిన సాయ్ (హైదరాబాద్) అథ్లెట్ హిమతేజ కాంస్యం అందుకున్నారు.

హుసాముద్దీన్ పరాజయం

బస్టో ఆర్సిజియో (ఇటలీ): ప్రపంచ ఒలింపిక్ బాక్సింగ్ క్వాలిఫయర్ టోర్నమెంట్‌లో హుసాముద్దీన్‌కు నిరాశ ఎదురైంది. 57 కిలోల విభాగం రెండో రౌండ్‌లో హుసాం 0-4తో జూడ్ (ఐర్లాండ్) చేతిలో ఓడాడు.

పోరాడుతున్న కివీస్

క్రైస్ట్‌చర్చ్: కేన్ విలియమ్సన్ (51) అర్ధ శతకం చేయడంతో.. ఆస్ట్రేలియాతో రెండో టెస్టులో న్యూజిలాండ్ పోరాడుతోంది. 94 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన కివీస్ రెండోరోజు ఆట చివరికి 134/2 స్కోరు చేసింది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 124/4తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆసీస్ 256 రన్స్‌కు ఆలౌటైంది. హెన్రీ 7 వికెట్లు తీశాడు. కివీస్ తొలి ఇన్నింగ్స్‌లో 162 రన్స్ చేసింది.

దేశంలో 8.7 కోట్ల

స్టాక్ మార్కెట్ మదుపరులు

17.4 శాతం వాటాతో అగ్రస్థానంలో మహారాష్ట్ర

తొమ్మిదో స్థానంలో ఆంధ్రప్రదేశ్ : ఎన్ఎస్ఈ



ముంబై: దేశంలో స్టాక్ మార్కెట్ మదుపరుల సంఖ్య ఏటికేటికి పెరిగిపోతోంది. 2015 మార్చి నాటికి 1.79 కోట్లుగా ఉన్న వీరి సంఖ్య ఈ ఏడాది జనవరి నెలాఖరుకు 389 శాతం పెరిగి 8.7 కోట్లకు చేరింది. ఇందులో దాదాపు 54 శాతం మదుపరులు మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, గుజరాత్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఉన్నట్టు ఎన్ఎస్ఈ విడుదల చేసిన తాజా గణాంకాలు తెలుపుతున్నాయి. మొత్తం మదుపరుల్లో 17.4 శాతం (1.53 కోట్లు) వాటాతో మహారాష్ట్ర అగ్రస్థానంలో ఉంది. అయితే 2014 మార్చి నెలాఖరుతో పోలిస్తే ఈ ఏడాది జనవరి నెలాఖరుకు దేశంలోని మొత్తం స్టాక్ మార్కెట్ మదుపరుల్లో మహారాష్ట్ర మదుపరుల వాటా 19.9 శాతం నుంచి 17.4 శాతానికి పడిపోయింది.

రెండో స్థానంలో ఉత్తర ప్రదేశ్

ఇదే సమయంలో ఉత్తర ప్రదేశ్‌లో స్టాక్ మార్కెట్ పెట్టుబడుల కల్చర్ బాగా పెరిగింది. దీంతో 2022 నవంబరులో గుజరాత్‌ని తోసిపుచ్చి ఉత్తర ప్రదేశ్ రెండో స్థానానికి ఎదిగింది. 2014 మార్చి నాటికి దేశంలోని స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లలో ఆ రాష్ట్ర వాటా కేవలం 6.9 శాతం. ఈ ఏడాది జనవరి నెలాఖరు నాటికి అది 10.7 శాతానికి చేరింది. ఇదే సమయంలో మదుపరుల సంఖ్యా 12.4 లక్షల నుంచి 93.6 లక్షలకు చేరింది.

మూడో స్థానంలో గుజరాత్

స్టాక్ మార్కెట్ కల్చర్ అధికంగా ఉండే గుజరాత్ ప్రస్తుతం మదుపరుల పరంగా చూస్తే తొమ్మిది శాతంతో మూడో స్థానంలో ఉంది. పశ్చిమ బెంగాల్, కర్ణాటక, రాజస్థాన్ రాష్ట్రాలు 5.6 శాతం చొప్పున వరుసగా నాలుగు, ఐదు, ఆరో స్థానాల్లో నిలిచాయి. స్టాక్ మదుపరులపరంగా చూస్తే ఆంధ్రప్రదేశ్ 4.6 శాతం (40.05 లక్షల మంది) వాటాతో తొమ్మిదో స్థానంలో ఉంది. ఏపీ కంటే ముందు 5.5 శాతం (48.6 లక్షల మంది) వాటాతో తమిళనాడు ఏడు, 4.8 శాతం (41.8 లక్షల మంది) వాటాతో మధ్యప్రదేశ్ ఎనిమిదో స్థానంలో నిలిచాయి. ఢిల్లీ (4.6 శాతం), బిహార్ (4.1 శాతం) వరుసగా తరువాతి స్థానాల్లో నిలిచాయి. 2015 మార్చితో పోలిస్తే బిహార్ స్థానం 1.6 శాతం (2.94 లక్షల మంది) నుంచి 4.1 శాతానికి (35.9 లక్షల మంది) పెరగడం విశేషం.

యాక్సిస్ క్రిసిల్ ఐబీఎక్స్ డెట్ ఇండెక్స్ ఫండ్

యాక్సిస్ మ్యూచువల్ ఫండ్.. యాక్సిస్ క్రిసిల్ ఐబీఎక్స్ ఎస్‌డీఎల్ జూన్ 2034 డెట్ ఇండెక్స్ ఫండ్‌ను విడుదల చేసిం ది. ఇది ఓపెన్ ఎండెడ్ టార్గెట్ మెచ్యూరిటీ ఫండ్. ఇది క్రిసిల్ ఐబీఎక్స్ ఎస్‌డీఎల్ ఇండెక్స్- జూన్ 2034 ఫండ్‌లో ఇన్వెస్ట్ చేస్తుంది. ఈ ఫండ్ మెచ్యూరిటీ తేదీ 2034 జూన్ 30. కనీస పెట్టుబడి రూ.5,000. ఈ ఫండ్ ముగింపు తేదీ మార్చి 12.

బంధన్ లాంగ్ డ్యూరేషన్ ఫండ్

బంధన్ మ్యూచువల్ ఫండ్.. బంధన్ లాంగ్ డ్యూరేషన్ ఫండ్‌ను తీసుకువచ్చింది. ఇది ఓపెన్ ఎండెడ్, దీర్ఘకాలిక డెట్ పథకం. ఈ ఫండ్.. డెట్, మనీ మార్కెట్ సెక్యూరిటీలకు సంబంధించిన వివిధ పోర్టుఫోలియోల్లో ఇన్వెస్ట్ చేస్తుంది. ఈ ఫండ్ కనీస పెట్టుబడి రూ.1,000. ఆ తర్వాత రూపాయి చొప్పున పెట్టుబడులు పెంచుకుంటూ పోవచ్చు. ఈ న్యూ ఫండ్ ఆఫర్ ఈ నెల 18 వరకు అందుబాటులో ఉంటుంది.

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	66,270 ▲	60,750 ▲	79,100 ▲
ముంబై	64,955 ▲	59,499 ▲	72,265 ▲

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

9వ తేదీ		విజయవాడ	433
హైదరాబాద్	430	విశాఖపట్నం	475
10వ తేదీ		వరంగల్	432
చిత్తూరు	523	దజను గుడ్లు రూ.72	
గోదావరి	433		



ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	112	గోదావరి	116
వరంగల్	112	విజయవాడ	116
కరీంనగర్	112	గుంటూరు	116
మహబూబ్‌నగర్	112	ఒంగోలు	116
కర్నూలు	112	చిత్తూరు	120
విశాఖపట్నం	113		



బిజినెస్

వచ్చే ఐదేళ్లలో 10 లక్షల ఉద్యోగాలు

చిప్‌ల తయారీ రంగంలో నియామకాల వెల్లువ!

ఈ ఏడాదిలో 50,000 వరకు అవకాశాలు



న్యూఢిల్లీ: దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సెమీ కండక్టర్ల (చిప్) తయారీ రంగంలో నిపుణులకు భారీ డిమాండ్ నెలకొంది. ఈ ఏడాది చిప్‌ల తయారీ ఇండస్ట్రీలో ఉద్యోగుల డిమాండ్ 40,000-50,000 స్థాయిలో ఉండవచ్చని, గత ఏడాదితో పోలిస్తే 25-30 శాతం పెరగవచ్చని ప్రముఖ స్టాఫింగ్ సేవల కంపెనీ ర్యాండ్‌స్టడ్ అంటోంది. వచ్చే ఐదేళ్లలో ఈ రంగం 8-10 లక్షలకు పైగా నియామకాలు చేపట్టవని అంచనా వేసింది. చిప్‌ల తయారీలో భారత్‌ను అంతర్జాతీయ హబ్‌గా అభివృద్ధి చేయాలని మోదీ సర్కారు లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగా, 1,500 కోట్ల డాలర్ల (దాదాపు రూ.1.25 లక్షల కోట్లు) విలువైన పెట్టుబడులతో కూడిన మూడు చిప్‌ల తయారీ ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ గతనెలలోనే ఆమోదం తెలిపింది.

చిప్‌ల తయారీ రంగంలో నిపుణులకు డిమాండ్ ఆల్‌టైం రికార్డు స్థాయికి చేరుకుందని, వీటి తయారీకి అవసరమైన మౌలిక వసతులు, ఇండస్ట్రియల్ పార్క్స్, టెస్టింగ్ సిస్టమ్స్, ఆర్ అండ్ డీ వసతుల అభివృద్ధికి భారీ సంఖ్యలో ఉద్యోగులు అవసరమని ర్యాండ్‌స్టడ్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ వై గిరి అన్నారు. గుజరాత్, బెంగళూరు, తెలంగాణ, తమిళనాడు, అసోం రాష్ట్రాల్లోని ఈ రంగ కంపెనీల్లో సేల్స్, ఫీల్డ్ అప్లికేషన్ ఇంజనీర్స్, ఎక్విప్‌మెంట్ సర్వీస్ ఇంజనీర్, పర్చేజ్ మేనేజర్స్ విభాగాల్లో ఎంట్రీ, మిడ్ లెవెల్ ఉద్యోగుల నియామకాలు పెరిగాయన్నారు. అలాగే, వచ్చే కొన్నేళ్లలో చిప్ డిజైన్, ఫ్యాబ్రికేషన్, చిప్ అసెంబ్లింగ్, టెస్టింగ్, మార్కింగ్ అండ్ ప్యాకేజింగ్ వసతుల్లో నియామకాలు జోరందుకోవచ్చని ఇండస్ట్రీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఉన్నతోద్యోగుల విషయానికొస్తే, ఫీల్డ్ ఇంజనీరింగ్, ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్ విభాగాల్లో వైస్ ప్రెసిడెంట్, డైరెక్టర్ స్థాయి వారికి డిమాండ్ పెరగనుందని గిరి పేర్కొన్నారు.

ప్రస్తుతం ఈ రంగంలో నిపుణుల కొరత అధికంగా ఉండటంతో కంపెనీలు ఇప్పటికే అనుభవం కలిగిన వారితోపాటు ప్రాంగణ నియామకాల ద్వారా ఫ్రెషర్లను సైతం నియమించుకునే ఆలోచనలో ఉన్నాయట. ఉద్యోగావకాశాలతోపాటు ఈ రంగంలో పనిచేసే వారికి వేతనాలూ భారీ స్థాయిలోనే లభించనున్నాయి. ఎంట్రీ లెవెల్ డిజైన్ ఇంజనీర్లకు రూ.15-20 లక్షల నుంచి ఎగ్జిక్యూటివ్ పోస్టులకు రూ.2.5 కోట్ల వరకు వార్షిక ప్యాకేజీ లభించవచ్చని ఏబీసీ కన్సల్టెంట్స్ ప్రతినిధి మురళీ మోహన్ అన్నారు. సెమీకాన్ మాన్యుఫాక్చరింగ్, ఔట్‌సోర్స్‌డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్ (ఓఎస్ఏటీ) విభాగాల్లో నిపుణుల కొరత అధికంగా ఉందని, 4-12 ఏళ్ల అనుభవం కలిగిన వారి నియామకాలు అధికంగా జరుగుతున్నాయని మురళీ అన్నారు.

బిట్‌కాయిన్ @ 70,000 డాలర్లు

ప్రముఖ క్రిప్టో కరెన్సీ బిట్‌కాయిన్ తొలిసారిగా 70,000 డాలర్ల మైలురాయికి చేరడం ద్వారా సరికొత్త ఆల్‌టైం రికార్డును నమోదు చేసింది. అమెరికాలో స్పాట్ ఎక్స్ఛేంజీలో ట్రేడవుతున్న క్రిప్టో కరెన్సీలకు ఇన్వెస్టర్ల నుంచి డిమాండ్ పెరుగుతుండటంతో పాటు త్వరలో ఫెడ్ రేట్లు తగ్గవచ్చన్న అంచనాలు కూడా బిట్‌కాయిన్ ర్యాలీకి కారణమని ఇండస్ట్రీ విశ్లేషకులు తెలిపారు.

ఈ ఏడాది ఆఫీస్ స్పేస్‌కు భలే గిరాకీ

- 5.5 కోట్ల చదరపు అడుగుల స్థలానికి డిమాండ్
- ఫిక్కీ-కోలియర్స్ నివేదిక వెల్లడి



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఆరు ప్రధాన నగరాల్లో కార్యాలయ (ఆఫీస్) స్థలాలకు ఈ ఏడాది అద్భుతమైన డిమాండ్ ఉండనుందని ఫిక్కీ-కోలియర్స్ నివేదిక వెల్లడించింది. దేశీయ, విదేశీ సంస్థలు తమ వ్యాపార కార్యకలాపాల విస్తరణ కోసం దాదాపు 5-5.5 కోట్ల చదరపు అడుగుల స్థలాన్ని లీజుకు తీసుకోవచ్చని అంచనా వేస్తున్నట్లు ఇండియా ఆఫీస్: రీపర్పస్డ్ టు స్కేల్ అప్ పేరుతో రూపొందించిన నివేదికలో ఫిక్కీ-కోలియర్స్ తెలిపాయి. ప్రస్తుతం దేశంలోని ఆరు ప్రధాన నగరాలైన బెంగళూరు, చెన్నై, ఢిల్లీ-ఎన్‌సీఆర్, హైదరాబాద్, ముంబై, పుణెల్లో 5.82 కోట్ల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్‌ను లీజుకు తీసుకున్నాయని పేర్కొంది. అయితే ఈ ఏడాది పరిస్థితులు ఆశాజనకంగా ఉండటంతో దేశీయ, బహుళ జాతి సంస్థలు ఈ నగరాల్లో సుమారు 5-5.5 కోట్ల చదరపు అడుగుల గ్రేడ్-ఏ కార్యాలయ స్థలాన్ని లీజుకు తీసుకోవచ్చని భావిస్తున్నట్లు వెల్లడించింది. డిమాండ్ మరింత పెరిగితే లీజుకు తీసుకునే స్థలం 6 కోట్ల చదరపు అడుగుల వరకు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. భారత్‌లో ఆఫీస్ స్పేస్‌కు డిమాండ్ 5 కోట్ల చదరపు అడుగుల కంటే ఎక్కువగా ఉండటం వరుసగా ఇది మూడో ఏడాదని కోలియర్స్ ఇండియా ఎండీ అర్పిత్ మెహరోత్రా అన్నారు. 2019లో దేశీయ, విదేశీ సంస్థలు లీజుకు తీసుకున్న గ్రేడ్ ఏ ఆఫీస్ స్పేస్ 34 శాతంగా ఉండగా 2023 నాటికి ఇది 50 శాతానికి చేరుకుందని నివేదిక తెలిపింది.

రూ.66,000 ఎగువకు బంగారం

మరో రూ.540 పెరుగుదలతో సరికొత్త రికార్డు గరిష్ఠానికి చేరిక



హైదరాబాద్: గత కొన్ని రోజులుగా బంగారం ధరలు ఎగబాకుతూనే ఉన్నాయి. శనివారం పసిడి ధర తొలిసారిగా రూ.66,000 మైలురాయిని అధిగమించి సరికొత్త రికార్డు స్థాయిని నమోదు చేసుకుంది. హైదరాబాద్ మార్కెట్లో పది గ్రాముల మేలిమి (24 క్యారెట్లు) బంగారం మరో రూ.540 పెరుగుదలతో రూ.66,270కి చేరుకుంది. 22 క్యారెట్ల స్వచ్ఛత లోహం రూ.500 పెరిగి రూ.60,750 ధర పలికింది. కిలో వెండి రూ.79,100 స్థాయిలో అమ్ముడుపోయింది. అంతర్జాతీయంగా విలువైన లోహాలకు డిమాండ్ ఒక్కసారిగా పెరగడం ఇందుకు కారణమైంది. గడిచిన ఐదు రోజుల్లో పది గ్రాముల మేలిమి బంగారం ధర రూ.2,180 పెరిగింది.

మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లోనూ ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ సరికొత్త జీవిత కాల గరిష్ఠ స్థాయి 2,185 డాలర్లకు చేరుకుంది. సిల్వర్ 24.52 డాలర్ల వద్ద ట్రేడైంది. అమెరికాలో విడుదలైన తాజా నిరుద్యోగ గణాంకాలు, ఫెడ్ రేట్ల తగ్గింపు త్వరలోనే ప్రారంభం కావచ్చన్న అంచనాలను పెంచాయి. దాంతో విలువైన లోహాల్లోకి పెట్టుబడులు మరింత పెరిగాయి. ఎందుకంటే, ఫెడ్ రేట్లు-గోల్డ్ డిమాండ్‌ది విలోమ సంబంధం. ఫెడ్ రేట్లు పెరుగుతున్న సమయంలో బంగారం కంటే స్థిర ఆదాయాన్ని పంచే బాండ్లు, మార్కెట్ ఫండ్స్‌కు డిమాండ్ పెరుగుతుంది. వడ్డీ రేట్లు తగ్గుతున్న సందర్భంలో బాండ్ల నుంచి పెట్టుబడులు విలువైన లోహాల్లోకి మళ్లుతుంటాయి.

హౌసింగ్ మార్కెట్‌పై ఇన్వెస్టర్ల నజర్

హౌసింగ్ మార్కెట్‌పై పెట్టుబడిదారులు మళ్లీ ఆసక్తి చూపిస్తున్నారు. పెట్టుబడుల కోసం ఇళ్లను కొనుగోలు చేసే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోందని ఫిక్కీ-అనరాక్ సర్వే తెలిపింది. సుమారు 36 శాతం మంది పెట్టుబడుల ద్వారా లాభాలను ఆర్జించేందుకు ఇళ్లు కొనుగోలు చేయాలని చూస్తున్నట్లు వెల్లడించారని ఫిక్కీ-అనరాక్ కన్స్యూమర్ సెంటిమెంట్ సర్వే పేర్కొంది. ఆదాయాలు పెరగటం, కొవిడ్ అనంతరం మారిన పరిణామాలు, వర్క్ ఫ్రమ్ హోమ్ వంటి అంశాలతో మరింత విశాలమైన ఇళ్లను కొనుగోలు చేయాలని కొనుగోలుదారులు భావిస్తున్నారని తెలిపింది. కొనుగోలుదారుల అభిరుచులు మారిపోవటంతో దేశవ్యాప్తంగా పెద్ద, లగ్జరీ గృహాలకు డిమాండ్ గణనీయంగా పెరుగుతోందని సర్వే వెల్లడించింది. అంతేకాకుండా చాలా మంది కొనుగోలుదారులు.. లాభాల కోసమే గృహాలపై పెట్టుబడులు పెట్టాలని చూస్తున్నట్లు వెల్లడించారని పేర్కొంది.

నేడు బీజేపీ రెండో జాబితా!

ఢిల్లీకి కిషన్ రెడ్డి.. నడ్డా, షాతో సమావేశం

హైదరాబాద్/న్యూఢిల్లీ, మార్చి 9(ఆంధ్రజ్యోతి): తెలంగాణతో పాటు గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో మిగతా లోక్‌సభ స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ఖరారు చేసేందుకు శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత కసరత్తు కొనసాగింది. మూడు రాష్ట్రాలకు చెందిన కోర్ గ్రూప్ నాయకులతో పార్టీ కేంద్ర కార్యాలయంలో అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షా విస్తృతంగా చర్చించారు. మిగతా స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై ఆదివారం జరిగే పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో ఆమోదముద్ర పడుతుందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. తెలంగాణలో 9 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ, మిగిలిన 8 స్థానాలక ప్రకటించాల్సి ఉంది. ఈ విషయమై చర్చించేందుకు హైకమాండ్ నుంచి పిలుపు రావడంతో బీజే పీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి శనివారం హుటాహుటిన ఢిల్లీ వెళ్లారు. రాత్రి నడ్డా, అమిత్ షాతో భేటీ అయ్యారు. బీఆర్ఎస్ మాజీ ఎంపీలు సీతారాం నాయక్, నగేశ్, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు జలగం వెంకట్రావ్, సైదిరెడ్డి, అరూరి రమేశ్, బీఆర్ఎస్‌కు చెందిన గాయకుడు మిట్టపల్లి సురేందర్‌ల చేరికపై ప్రధానంగా చర్చించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. సీతారాం నాయక్ చేరిక, ఆయనకు మహబూబాబాద్ టికెట్ ఖరారు లాంఛనమే అని బీజేపీ ముఖ్య నేత ఒకరు వెల్లడించారు. నగేశ్‌ను ఆదిలాబాద్ నుంచి బరిలో నిలపనున్నట్టు తెలిసింది. మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు తనయుడు, జలగం వెంకట్రావ్‌తో బీజేపీ పెద్దలు చర్చించారు. పెద్దపల్లి నుంచి మిట్టపల్లి సురేందర్‌ను, నల్లగొండ నుంచి సైదిరెడ్డి, వరంగల్ నుంచి అరూరి రమేశ్‌ను బరిలో నిలపాలని బీజేపీ భావిస్తోంది. నాలుగు లేదా ఐదు స్థానాలకు అభ్యర్థులతో రెండో జాబితాను ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. మహబూబ్ నగర్ కోసం డీకే అరుణ, జితేందర్ రెడ్డి పోటీ పడుతున్నారు. దీనిపై కూడా అమిత్ షాతో కిషన్ రెడ్డి చర్చించినట్లు సమాచారం. మెదక్ అభ్యర్థిపైనా స్పష్టత వచ్చినట్లు తెలిసింది.

14 నుంచి 'గ్లోబల్ స్పిరిచ్యువాలిటీ మహోత్సవ్'

- 15న రాష్ట్రపతి చేతుల మీదుగా కన్హా శాంతివనంలో ప్రారంభం
- 100 దేశాల నుంచి 300కు పైగా గురువుల రాక: కిషన్‌రెడ్డి


సమావేశంలో పాల్గొన్న చినజీయర్ స్వామి, కిషన్‌రెడ్డి తదితరులు

హైదరాబాద్ సిటీ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): సంస్కృతి, ఆధ్యాత్మిక మార్గనిర్దేశనంతో భారత్ యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇది 140 కోట్ల మంది భారతీయులకు గర్వకారణమని చెప్పారు. ఈనెల 14 నుంచి 17 వరకు రంగారెడ్డి జిల్లా కన్హా శాంతివనంలో కేంద్ర సాంస్కృతిక శాఖ, హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థతో కలిసి 'గ్లోబల్ స్పిరిచ్యువాలిటీ మహోత్సవ్-2024' నిర్వహించబోతున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన విశేషాలను శనివారం మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి పంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి ఆధ్యాత్మిక గురువులందరినీ ఒక వేదికపైకి తీసుకురాబోతున్నామని.. 'మనశ్శాంతి నుంచి విశ్వ శాంతి వైపు' బాటలు వేయాలనే ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనలకనుగుణంగా కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ నెల 15న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని.. 16న ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పాల్గొంటారని చెప్పారు. 17న వివిధ దేశాలకు చెందిన గురువులు పలు అంశాలపై చర్చలు జరుపుతారని వెల్లడించారు. దాదాపు 100 దేశాల నుంచి 300కు పైగా ఆ ధ్యాత్మిక గురువులతో పాటుగా దాదాపు లక్ష మంది వరకు పాల్గొంటారని అంచనా వేస్తున్నామన్నారు. సమావేశంలో రామచంద్ర విఎషన్ అధ్యక్షుడు, హార్ట్‌ఫుల్‌నెస్ గ్లోబల్ గైడ్ కమలేశ్ డీ పటేల్ (దాజీ), చినజీయర్ స్వామి, స్వామి బోధ మయానందతో పాటుగా పలు మిషనరీల ప్రతినిధులు పాల్గొన్నారు.


కరీంనగర్ జిల్లా గంగాధరలో మాట్లాడుతున్న బండి సంజయ్‌కుమార్

కేసీఆర్ కుటుంబం విదేశాలకే..

- వాళ్లు తెలంగాణను నాశనం చేశారు: బండి సంజయ్

గంగాధర, మార్చి 9: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవకుంటే కేసీఆర్ కుటుంబం విదేశాలకు వెళ్లడం ఖాయమని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఆయన నిర్వహిస్తున్న ప్రజాహిత యాత్ర శనివారం కరీంనగర్ జిల్లా గంగాధరకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ.. ఉద్యమాన్ని అడ్డుపెట్టుకు గెలిచిన కేసీఆర్ కోట్లకు ఎదిగాడని ఆరోపించారు. బీఆర్ఎస్ గుడిని మింగితే.. కాంగ్రెస్ గుడితో పాటు లింగాన్ని మింగేలా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రధానమంత్రి అభ్యర్థిలేని కాంగ్రెస్‌కు ఎందుకు ఓటెయ్యాలని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీల పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. 4 వేల పింఛన్, మహిళలకు రూ.2500, ఇళ్లు జాగ లేని పేదవారికి ఐదు లక్షలు, రెండు లక్షల రుణమాఫీ, 15 వేల రైతుభరోసా ఇవ్వకుండా మోసం చేస్తోందని ఆయన మండిపడ్డారు.

బీజేపీకి మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ రాజీనామా

న్యూఢిల్లీ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): బీజేపీకి మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ శనివారం రాజీనామా చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో నల్లగొండ నుంచి పోటీ చేయాలని ఆశించిన తనకు బీజేపీ టికెట్ నిరాకరించడంతో పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాజకీయ జీవితంలో చివరి దశలో ఉన్నానని, తనకు ఈ ఒక్కసారి టికెట్ ఇవ్వాలని కోరితే బీజేపీ నాయకత్వం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో జరిగిన అవినీతి, భూ కుంభకోణాలపై విచారణకు నిరంతరం పోరాడుతూనే ఉంటానని రవీంద్ర నాయక్ తెలిపారు.

జాతీయ కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్‌గా కోదండరెడ్డి

న్యూఢిల్లీ, మార్చి 9(ఆంధ్రజ్యోతి): ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్‌గా ఆ పార్టీ సీనియర్‌నేత కోదండరెడ్డి మరోసారి నియమితులయ్యారు. వైస్ చైర్మన్లుగా కోదండరెడ్డి సహా ఆరుగురిని నియమిస్తూ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం ప్రకటన విడుదల చేశారు. ఆల్ ఇండియా ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా తెలంగాణ నేతలైన.. మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, బెల్లయ్యనాయక్, డాక్టర్ నరేష్ జాదవ్‌లను ఎంపిక చేశారు. నేషనల్ కోఆర్డినేటర్లుగా కృష్ణారావు, పార్థసారథి, నేషనల్ జాయింట్ కోఆర్డినేటర్లుగా సీతారాం నన్నూరిని నియమించారు.

సీఎంను కలిసిన కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థులు

హైదరాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థులు వంశీచంద్‌రెడ్డి (మహబూబ్‌నగర్), సురేశ్ షెట్కార్ (జహీరాబాద్), బలరాంనాయక్ (మహబూబాబాద్) శనివారం సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. తమకు లోక్‌సభ టికెట్ రావడంలో సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బలరాం నాయక్ కుటుంబ సమేతంగా రేవంత్‌ను కలిశారు. అలాగే కర్ణాటక మంత్రి జమీర్ హమీద్ ఖాన్ శనివారం సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

మహబూబ్‌నగర్ రాత మారుస్తా: వంశీచంద్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల సహకారంతో మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గం రాత మారుస్తానని ఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్‌రెడ్డి అన్నారు. తనకు మహబూబ్‌నగర్ లోక్‌సభ టికెట్‌ను కేటాయించిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నేతలు సోనియా, రాహుల్‌గాంధీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వారు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు.

అధికారం పోయాక కవితకు మహిళలు గుర్తొచ్చారా?: ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

హైదరాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురాని మహిళలు.. అధికారం పోయాక గుర్తుకు వచ్చారా అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను కాంగ్రెస్ ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ప్రశ్నించారు. ఇంతకాలం పక్కన పెట్టిన జాగృతిని ఆమె మళ్లీ తెరిచారని అన్నారు. వర్ధన్నపేట, పాలకుర్తి నియోజకవర్గాల నుంచి పలువురు బీఆర్ఎస్ నేతలు శనివారం గాంధీభవన్‌లో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యేలు నాగరాజు, యశస్వినీరెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా యశస్వినీ రెడ్డి మాట్లాడారు. మాజీ మంత్రి పుష్పలీల మాట్లాడుతూ.. మహిళలకు సమాన అవకాశాలు అన్న సంగతి కవితకు పదేళ్లుగా ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు.

సీపీఐకి ఒక ఎంపీ స్థానం ఇవ్వండి

- కాంగ్రెస్‌కు విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే కూనంనేని

హైదరాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): పొత్తులో భాగంగా మిత్రధర్మంగా లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీకి ఒక స్థానాన్ని కేటాయించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేశారు. శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ తరఫున పోటీ చేయబోయే అభ్యర్థులను ప్రకటించిన ఎంపీ స్థానాల్లో సీపీఐ కోరిన స్థానం కూడా ఉందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు పెట్టుకోవడం దురదృష్టకరమని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌ను కోరారు.

రేవంత్ మరో ఏక్‌నాథ్ షిండే

- లోక్‌సభ ఎన్నికల తర్వాత బీజేపీ గూటికి: బీఆర్ఎస్

హైదరాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల తర్వాత సీఎం రేవంత్ బీజేపీతో జత కట్టడం ఖాయమని బీఆర్ఎస్ ఆరోపించింది. మోదీని పెద్దన్నగా రేవంత్ అభివర్ణించడంతో వారిద్దరి బంధం బలపడిందని బీఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, క్రాంతికిరణ్, నన్నపునేని నరేందర్ అన్నారు. వారు మీడియాతో శనివారం మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత రేవంత్ మరో ఏక్‌నాథ్ షిండే అవుతారని ఆరోపించారు. మోదీ దగ్గర బీజేపీ సీఎంలకు దొరకని ప్రాధాన్యం ఆయనకు లభిస్తోందన్నారు. తెలంగాణలో పోటీ చేయకుండా టీడీపీ కాంగ్రెస్‌కు సహకరించిందని వారు ఆరోపించారు.

ఆ విద్యుత్తు కేంద్రాలూ.. కాళేశ్వరం లాంటివే

యాదాద్రి, భద్రాద్రి థర్మల్ కేంద్రాల విద్యుత్తుతో ప్రజలపై భారం

- వీటిని వాడుకోవాలా? వదిలేయాలా? అనే దానిపై చర్చించి త్వరలో నిర్ణయం
- వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టం
- 40,33,702 మందికి జీరో బిల్లులు
- కొండలు, గుట్టలకు రైతుబంధు ఇవ్వం
- వేతనాల చెల్లింపులో అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలకు ప్రాధాన్యం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి



హైదరాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రాలకు సంబంధించి ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ విద్యుత్తు కేంద్రాలు కూడా కాళేశ్వరం ఎత్తిపోతల పథకం లాంటివేనన్నారు. అయితే వీటి నిర్మాణం కోసం ఇప్పటికే రూ.వేలు కోట్లు ఖర్చు చేసినందున.. వీటిని వాడుకోవాలా? లేక వదిలేయాలా? అనే దానిపై త్వరలోనే చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ మేరకు శనివారం సచివాలయంలో డిప్యూటీ సీఎం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భద్రాద్రి థర్మల్ కేంద్రంలో కాలం చెల్లిన టెక్నాలజీతో ప్లాంట్‌ను కట్టారని, ఈ కేంద్రంలో ఉత్పత్తి చేసే విద్యుత్తుకు యూనిట్‌కు రూ.6 పైనే పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక యాదాద్రి థర్మల్ కేంద్రానికి బొగ్గు తరలింపు సమస్య ఉందన్నారు. థర్మల్ కేంద్రాలను బొగ్గు బ్లాకుల ఉదరభాగం (పిట్‌హెడ్)లో కట్టాలని, కానీ.. యాదాద్రి కేంద్రాన్ని అలా నిర్మించనందున సుదూర ప్రాంతం నుంచి బొగ్గు తరలించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దీంతో ఈ కేంద్రంలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తుకూ యూనిట్‌కు రూ.6 పైనే పడుతుందని తెలిపారు. దీంతోపాటు ప్లాంటు ఏర్పాటు సకాలంలో పూర్తి కానందువల్ల నిర్మాణ వ్యయం కూడా పెరిగి.. ప్రజలపై తీవ్రంగా భారం పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఈ రెండు థర్మల్ కేంద్రాలను వినియోగించుకునే అంశంపై ఆలోచించాల్సి ఉందని చెప్పారు. ఇక.. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కరెంట్ కోతలే ఉంటాయన్న బీఆర్ఎస్ ఆరోపణలపై స్పందిస్తూ, బీఆర్ఎస్ పార్టీ టెంపరరీ పార్టీ అని, కొంతకాలం అధికారంలో ఉందని, మళ్లీ అధికారంలోకి వస్తుందో లేదో తెలియదని వ్యాఖ్యానించారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టే ప్రసక్తే లేదన్నారు.

కరెంటు బిల్లులు కట్టాల్సిన అవసరం లేదు..

తెల్లరేషన్‌కార్డు/ఆహారభద్రత కార్డు కలిగి ఉండి.. ప్రజాపాలనలో దరఖాస్తు చేసినప్పటికీ కరెంట్ బిల్లు వస్తే.. చెల్లించాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అన్నారు. బిల్లు చెల్లించాల్సిందిగా అధికారులు కూడా వేధించరని, వారంతా జీరో బిల్లు కోసం మళ్లీ ఎంపీడీవో/మునిసిపల్ కార్యాలయాలకు వెళ్లి, దరఖాస్తులు సమర్పించాలని, ఆ తర్వాత ఈఆర్‌వో (ఎలక్ట్రిసిటీ రెవెన్యూ కార్యాలయాల)లో ఆ వివరాలు అందించాలని సూచించారు. ఆ తర్వాత వివరాలన్నీ పరిశీలించి, జీరో సవరణ బిల్లులు జారీ చేస్తామని చెప్పారు. ఇప్పటిదాకా 40,33,702 మందికి వినియోగదారులకు 'గృహజ్యోతి' కింద జీరో బిల్లులు జారీ చేశామని, జీరో బిల్లులు అందని వారిలో అర్హులు ఉంటే వారికి కూడా సవరణ జీరో బిల్లులు జారీ చేశామని వెల్లడించారు. గత ప్రభుత్వం రేషన్‌కార్డులు ఇవ్వలేదని, ఆ కారణం వల్లే చాలా మందికి ఈ పథకం ప్రయోజనం కలగడం లేదని తెలిపారు. గృహజ్యోతి పథకం నిరంతర ప్రక్రియగా అమలవుతుందని చెప్పారు. ఇక భూమిని సాగు చేయకపోయినా, పంటలు పండించకపోయినా.. కొండలు, గుట్టలకు గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చిందని భట్టివిక్రమార్క ఆరోపించారు. అటువంటి కొండలు, గుట్టలకు తమ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వబోదని, సాగు చేసేవారికే ఈ పథకం కింద సహాయం అందుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే రైతుబంధు లక్ష్యం కావాలని ఆయన అన్నారు.

రిజర్వాయర్ నిండుగా ఫ్లోటింగ్ సోలార్ పెట్టబోం..

రిజర్వాయర్లు, కెనాల్‌పై సోలార్ ప్లాంట్లు పెట్టనున్నామని, దీనికోసం అధ్యయనం చేయిస్తున్నామని భట్టివిక్రమార్క చెప్పారు. రిజర్వాయర్ నిండా ఫ్లోటింగ్ సోలార్ ఉండబోదని, కొంత ప్రాంతానికే పరిమితమవుతుందని అన్నారు. త్వరలో సంప్రదాయేతర ఇంధన వనరుల పాలసీ తేనున్నామని, రానున్న రోజుల్లో విూగులు విద్యుత్తు రాష్ట్రంగా తెలంగాణను మార్చనున్నామని వివరించారు. ఏప్రిల్, మే నెలల్లో విద్యుత్తు వినియోగం భారీగా పెరిగి, డిమాండ్ 16,500 మెగావాట్లకు చేరే అవకాశం ఉందని, దీనికి తగ్గట్లుగా విద్యుత్తు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. గత రెండేళ్లతో పోలిస్తే.. రాష్ట్ర విద్యుత్తు వినియోగం గణనీయంగా పెరిగిందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ కావాలా? కరెంట్ కావాలా? అని ప్రచారం చేశారని, లేనిది ఉన్నట్లుగా.. ఉన్నది లేనట్లుగా ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈనెల 8వ తేదీన 15,623 మెగావాట్ల డిమాండ్ నెలకొందని గుర్తు చేశారు. విద్యుత్తు సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూస్తున్నామన్నారు. జెన్‌కో, ట్రాన్స్‌కోలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమ నియామకాలపై సమగ్ర నివేదిక కోరామని తెలిపారు. ఆ నివేదిక చేతికి వచ్చాక అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇక సెస్‌ను ఉత్తర డిస్కమ్‌లో విలీనం చేసే అంశంపై నివేదిక ఇవ్వాలని ఎన్పీడీసీఎల్ సీఎండీని కోరామన్నారు.

పొదుపు సంఘాలకు లక్ష కోట్ల రుణాలు..

ఇందిరాక్రాంతి పథం కింద రానున్న ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల రుణాలు పొదుపు సంఘాలకు ఇవ్వాలనేది టార్గెట్‌గా పెట్టుకున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నెల 12న వడ్డీ లేని రుణాలకు చెక్కులు పంపిణీ చేస్తామన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఈ పథకాన్ని నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ఇక ఉద్యోగులు/పెన్షనర్లకు రానున్న రోజుల్లో కూడా కచ్చితంగా ఒకటో తేదీనే జీతాలు ఇస్తామని ప్రకటించారు. అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఏఎన్ఎంలను ప్రాధాన్య జాబితాలో చేర్చి, వేతనాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం పదేళ్లలో రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసి, రాష్ట్రాన్ని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ఈ నెల 11వ తేదీన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని భద్రాచలంలో ప్రారంభిస్తున్నామని ఆయన చెప్పారు.

బీఆర్ఎస్-బీఎస్పీ పొత్తు ఉండేనా?

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లి చర్చించిన అనంతరం ఇరువురు నేతలు పొత్తుపై ప్రకటన చేసిన విషయం తెలిసిందే. అయితే బీఎస్పీ అధినేత్రి మాయావతి శనివారం చేసిన ప్రకటన ఈ పొత్తుపై సందేహాలు కలిగిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని, ఇండియా కూటమి సహా ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోబోమని మాయావతి 'ఎక్స్'లో ప్రకటించారు. పొత్తులు, మూడో కూటమి ఏర్పాటుపై జరుగుతున్న ప్రచారలన్నీ వదంతులేనని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లో బీఎస్పీ ఒంటరిగా పోటీ చేస్తుండడంతో కొందరు అసహనానికి గురవుతూ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే మాయావతి చేసిన ఈ ప్రకటన దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కొనసాగుతుందా? లేక యూపీ వంటి రాష్ట్రాలకే పరిమితమవుతుందా? అన్న చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది. కాగా, తెలంగాణలో కూడా బీఎస్పీ ఒంటరిగానే పోటీ చేయబోతోందని ఆ పార్టీ ఎంపీ, జాతీయ మాజీ సమన్వయకర్త రాంజీ గౌతమ్ ప్రకటించారు. మేడం(మాయావతి) నిర్ణయమే ఫైనల్ అని ఆయన చెప్పారు. దీంతో ఇటు కేసీఆర్‌కు, అటు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు షాకిచ్చారు.

అయితే దీనిని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఖండించారు. మాయావతి ప్రకటనను సరిగా అర్థం చేసుకోకుండా తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఏ జాతీయ పార్టీతోగానీ, కూటములతోగానీ కలవబోమని మాత్రమే చెప్పారని తెలిపారు. అంతే తప్ప.. ఏ కూటమిలోనూ లేని ప్రాంతీయ పార్టీలతో కలవబోమని చెప్పలేదన్నారు. బీఎస్పీ హైకమాండ్ అనుమతి తోనే బీఆర్ఎస్‌తో చర్చలు జరిపామని స్పష్టం చేశారు.

కాలం కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు

- నీళ్లిచ్చే అవకాశమున్నా ఇవ్వట్లే
- కేసీఆర్ మళ్లీ సీఎం అయ్యుంటే.. 3 వేల హిటాచీలు తెప్పించి మేడిగడ్డ మరమ్మతులు చేపట్టేవారు
- దేశం, ధర్మం అని మాటలు తప్ప సంజయ్ చేసిందేమీ లేదు: కేటీఆర్


రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో మాట్లాడుతున్న కేటీఆర్

సిరిసిల్ల, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): పంటలు ఎండిపోతున్నాయంటే ఇది కాలం తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ పార్టీ తెచ్చినదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. పంటలకు నీళ్లిచ్చే అవకాశమున్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని ఆరోపించారు. కాళేశ్వరం అంటే మేడిగడ్డ ఒకటే కాదని స్పష్టం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యి ఉంటే... గుత్తేదార్లను పిలిచి, 5 వేల టిప్పర్లు, 3 వేల హిటాచీలు తెప్పించి, 2 వేల బృందాలతో మేడిగడ్డలో దెబ్బతిన్న రెండు పిల్లర్లకు రెండు నెలల్లోనే మరమ్మతులు చేయించేవారన్నారు. అంతేకాక, మళ్లీ ఎండాకాలంలోనూ పంటలకు నీళ్లు ఇచ్చేవారని పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేటల్లో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాళేశ్వరం అంటే మేడిగడ్డ ఒకటే కాదని, మూడు బ్యారేజీలు, 21 పంపులు, 19 సబ్ స్టేషన్లు, 200 కిలోమీటర్ల టన్నెల్‌లతో ఉందన్నారు. మేడిగడ్డ బ్యారేజీలోని 85 పిల్లర్లలో రెండు పిల్లర్లకు సమస్య వచ్చిందని చెప్పారు. బుద్ధి, జ్ఞానం ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బురద జల్లుడు ఆపాలని అన్నారు. 'లాగులో తొండలు స్రొరగొడుతా, కత్తిరిస్తా, మెడలో పేగులు వేసుకొని తిరుగుతా' అనేవి ముఖ్యమంత్రి మాట్లాడే మాటలేనా? అని ప్రశ్నించారు. సచివాలయానికి వెళ్లి 'లంకెబిందెలు లేవు, ఖాళీ కుండలు ఉన్నాయి' అన్నారని ఎద్దేవా చేశారు. సీఎంకు రైతుల మీద ప్రేమ లేదని, కేసీఆర్ మీద కోపాన్ని రైతులపై చూపిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి రైతులపై ప్రేమ ఉంటే క్వింటాల్‌కు రూ.500 ఇస్తానన్న బోనస్‌కు సంబంధించిన జీవోను ఎన్నికల కోడ్ రాక ముందే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి మేడిగడ్డ రెండు పిల్లర్ల మరమ్మతు చేయించాలని, ఎండాకాలంలో కనీసం గొంతు ఎండిపోకుండానైనా చూడాలని కోరారు. ఆరు గ్యారంటీలు అమలుకు వంద రోజులు పూర్తయ్యేదాకా ఓపిక పడదామని, అనంతరం కాంగ్రెస్‌కు బొంద తవ్వే పని మొదలుపెడదామని కార్యకర్తలకు కేటీఆర్ సూచించారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలపై అధికార పార్టీని నిలదీయాలని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లోనే కాంగ్రెస్ బొంద తవ్వుదామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, రేవంత్‌రెడ్డికి బుద్ధి చెప్పే తిరుగుబాటు కరీంనగర్ నుంచే మొదలవ్వాలని కోరారు. ఇక, దేశం, ధర్మం అనడం తప్ప ఎంపీ బండి సంజయ్ కరీంనగర్‌కు చేసేంది ఏమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ అంటే పార్లమెంట్‌లో నిధుల కోసం కొట్లాడే సత్తా ఉండాలన్నారు. పార్లమెంట్‌లో మాట్లాడాలంటే హిందీ, ఇంగ్లీష్ రావాలని కానీ సంజయ్ తెలుగు మాట్లాడితేనే అర్థం కాదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మతం పేరుతో యువత నెత్తి నిండా విషం నింపడం తప్ప ఆయన చేసిందేమీ లేదని మండిపడ్డారు.

ఎల్ఆర్ఎస్ ఉచితంగా చెయ్యండి

లే అవుట్ రెగ్యులరైజేషన్(ఎల్ఆర్ఎస్) స్కీమ్‌ను ఎలాంటి చార్జీలు వసూలు చేయకుండా ఉచితంగా అమలు చేయాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఎంతోపాటు మంత్రులు గతంలో ఇచ్చిన హామీలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి శనివారం ఓ లేఖ రాశారు. ఎల్ఆర్ఎస్‌పై గతంలో ఇచ్చిన మాట తప్పినందుకు, అబద్ధాలు చెప్పినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్ అంటే దోపిడీ అని అన్న ముఖ్యమంత్రి ఇప్పుడు ప్రజలను ఎందుకు దోపిడీ చేస్తున్నారో చెప్పాలని నిలదీశారు. 25.44 లక్షల దరఖాస్తుదారుల కుటుంబాలకు మేలు చేసేలా ఉచితంగా ఎల్ఆర్ఎస్ కోసం మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు.

ధరణి పెండింగ్ దరఖాస్తులు ఆన్‌లైన్‌లోకి!

- స్పెషల్ డ్రైవ్‌లో కొనసాగుతున్న క్షేత్రస్థాయి పరిశీలన
- 1.06 లక్షల దరఖాస్తుల పరిష్కారానికి డెస్క్‌వర్క్ సిద్ధం
- ఆర్డీవోలు, తహసిల్దార్ లాగిన్‌లు రాగానే వర్క్ షురూ

హైదరాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన స్పెషల్ డ్రైవ్ గడువు శనివారంతో ముగిసింది. ఇక ఈ ప్రక్రియ స్పెషల్ డ్రైవ్‌గా కాకుండా ఆదివారం నుంచి నిరంతరాయంగా కొనసాగనుంది. ధరణి పెండింగ్ దరఖాస్తులకు సంబంధించిన స్పెషల్ డ్రైవ్ ఈ నెల 1 నుంచి 9 వరకు నిర్వహించి పరిష్కారించాలని ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ డ్రైవ్‌లో ఇప్పటి వరకు 1.06 లక్షల దరఖాస్తులను రెవెన్యూ బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి, డెస్క్‌వర్క్‌ను సిద్ధం చేసినట్లు సమాచారం. పెండింగ్ దరఖాస్తుల పరిశీలనకు తహసిల్దార్ కార్యాలయం సిబ్బందిని ప్రత్యేక బృందాలుగా నియమించారు. ఈ బృందాలు ప్రస్తుతం ధరణి పెండింగ్ దరఖాస్తులకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తూ, ఫీల్డ్‌లో కూడా దరఖాస్తుదారుడే ఉన్నాడా.. లేదా? అన్నది నిర్ధారించుకునేందుకు క్షేత్ర స్థాయి సర్వే చేపట్టాయి. అర్జీదారుడు దరఖాస్తులో పేర్కొన్న వివరాలు, తహసిల్దార్ కార్యాలయంలోని రెవెన్యూ రికార్డులు, క్షేత్ర స్థాయిలో కూడా అన్ని సక్రమంగా ఉంటే ఆ దరఖాస్తును అప్రూవ్ చేసేందుకు నివేదికలను రెవెన్యూ అధికారులు సిద్ధం చేశాయి. ఒకవేళ అర్జీదారు తన దరఖాస్తులో పేర్కొన్న వివరాలు రెవెన్యూ రికార్డులకు సరిపోకున్నా, క్షేత్ర స్థాయిలో ఆ భూమి తన అధీనంలో లేకపోయినా ఆ ఫైల్‌ను రిజెక్ట్ చేసేందుకు ప్రతిపాదనల నివేదికలను కూడా సిద్ధం చేశాయి. ధరణిలో పెండింగ్‌లో దరఖాస్తులు 2,46,536 ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. 9 రోజుల పాటు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా 1.06 లక్షల దరఖాస్తులకు సంబంధించిన క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి చేసి, డెస్క్‌వర్క్ అంతా సిద్ధం చేశారు. ధరణి పోర్టల్‌లో ఆర్డీవోలు, తహసిల్దారులకు లాగిన్ ఆదేశాలు రాగానే పెండింగ్ దరఖాస్తుల ఆన్‌లైన్ వర్క్ త్వరలో ప్రారంభం అవుతుందని రెవెన్యూ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు.

లాగిన్‌లు అందుబాటులోకి రాగానే

ధరణిలో ఆర్డీవోలు, తహసిల్దారులకు ఇచ్చిన లాగిన్‌లు అందుబాటులోకి రాగానే ఆన్‌లైన్ వర్క్ అంతా కొద్ది సమయంలోనే పూర్తి చేయనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. టీఎం-7లో దరఖాస్తు చేసుకున్న నాలా కన్వర్షన్‌కు సంబంధించిన అర్జీలు, టీఎం-16 పరిధిలోకి వచ్చే భూములు అంటే ప్రభుత్వం సేకరించిన భూముల సమస్యలు, టీఎ-20 లోకి వచ్చే ఎస్ఆర్‌ఐల భూములకు సంబంధించిన సమస్యలు, టీఎం-22లో సంస్థలకు సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకాల జారీ, టీఎం-26 పరిధిలోకి వచ్చే కోర్టు కేసులకు సంబంధించిన సమస్యలు, టీఎం-33 పరిధిలోకి వచ్చిన భూ సమస్యల (మార్కెట్ విలువ రూ.5 లక్షల లోపు విలువగల భూములు) దరఖాస్తులు ఆర్డీవో లాగిన్‌లో ఆర్డీవో పరిష్కరించనున్నారు. టీఎం-4 (టెక్నికల్ మాడ్యూల్) వచ్చిన విరాసత్ దరఖాస్తులను (అసైన్డ్ భూములతో సహా), టీఎం-10 దరఖాస్తు చేసుకున్న జీపీఏ, ఎస్‌పీఏ, ఎగ్జిక్యూటివ్ జీపీఏలను, టీఎం-14లోని స్పెషల్ ల్యాండ్ మ్యాటర్, టీఎం-32లోని ఖాతా మర్జింగ్‌కు సంబంధించిన అర్జీలను తహసిల్దారు లాగిన్ ద్వారా తహసిల్దారులు పరిష్కరించనున్నారు. మిగిలిన టీఎంలో వచ్చిన దరఖాస్తులను అదనపు కలెక్టర్, కలెక్టర్, సీసీఎల్ఏ లాగిన్‌ల ద్వారా పరిష్కరించనున్నారు.

నమస్తే తెలంగాణ పత్రికపై కేసు

- చంద్రబాబు, రేవంత్ భేటీ అయ్యారంటూ.. తప్పుడు వార్తను ప్రచురించిందని ఆరోపణ
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ మహేశ్ ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్

హైదరాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఏపీ మాజీ సీఎం చంద్రబాబు నాయుడు బేగంపేట విమానాశ్రయంలో భేటీ అయ్యారంటూ వార్తను ప్రచురించిన 'నమస్తే తెలంగాణ' దినపత్రికపై కేసు నమోదైంది. దీనిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్‌గౌడ్ బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఐపీసీ సెక్షన్లు 505(1)(బీ)(సీ), 505(2) రెడ్ విత్ 109 ప్రకారం.. క్రైం నెంబర్ 154/2024 కింద కేసు నమోదైంది. ఈ ఫిర్యాదుకు సంబంధించి మహేష్ కుమార్‌గౌడ్ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 7న ఢిల్లీకి వెళ్లే సమయంలో చంద్రబాబు, రేవంత్‌రెడ్డి బేగంపేట ఎయిర్‌పోర్టులో భేటీ అయ్యారంటూ ఆ పత్రిక ఓ వార్త రాసిందని.. ఇది వాస్తవం కాదని మహేశ్ పేర్కొన్నారు. ఆ రోజు రేవంత్‌రెడ్డి బేగంపేట ఎయిర్‌పోర్టుకు మధ్యాహ్నం 3 గంటలకు వచ్చి, 3.37 గంటలకు వెళ్లిపోయారని, చంద్రబాబు మధ్యాహ్నం 2.45 గంటలకు వచ్చి, 3.07 గంటలకు వెళ్లిపోయారని వెల్లడించారు. చంద్రబాబు లాంజ్‌లోకి రాకుండానే వెళ్లిపోయారని, రేవంత్‌రెడ్డి లాంజ్‌లో 10 నిమిషాలు మాత్రమే ఉన్నారని, ఈ దృష్ట్యా ఇద్దరూ కలుసుకోవడానికి అవకాశమే లేదని వివరించారు. కానీ.. ఇద్దరూ 3.30 నుంచి 2 గంటల పాటు సమావేశమయ్యారని నమస్తే తెలంగాణ పత్రిక వార్తను ప్రచురించిందని తెలిపారు. రానున్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు.. రేవంత్ సహాయాన్ని కోరారని.. ఆర్థిక సాయం కూడా చేయాలని అడిగినట్లు రాశారని తెలిపారు. దీనికి రేవంత్ అంగీకరించారని.. ఆయన చంద్రబాబు చెప్పినట్లు ఆడుతున్నారంటూ అసత్య కథనం రాశారని మహేశ్ పేర్కొన్నారు.



సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఉద్యోగులు

ఆర్టీసీ ఉద్యోగులకు 21% ఫిట్‌మెంట్

- జూన్ 1 నుంచి అమలు.. 53,071 మందికి లబ్ధి
- సంస్థపై ఏటా రూ.418.11 కోట్ల అదనపు భారం
- ప్రభుత్వంలో విలీనం అంశాన్ని పరిశీలిస్తున్నాం..
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, మార్చి9 (ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఆర్టీసీ ఉద్యోగుల పీఆర్‌సీ సమస్య కొలిక్కి వచ్చింది. వారికి 21 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వనున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పెంచిన వేతనాలు జూన్ 1 నుంచి అమలులోకి వస్తాయని ప్రకటించారు. సంస్థలో ఒక్కో ఉద్యోగికి రూ.8 వేల నుంచి రూ.11 వేల వరకు వేతనం పెరుగుతుందన్నారు. 53,071 మందికి ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ఫిట్‌మెంట్ పెంపుతో ప్రభుత్వంపై ఏడాదికి రూ.418.11 కోట్ల అదనపు భారం పడుతుందన్నారు. శనివారం బస్ భవన్‌లో రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌తో కలిసి మంత్రి పొన్నం విలేకరులతో మాట్లాడారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక సమస్యలున్నప్పటికీ ఉద్యోగుల సంక్షేమం గురించి, సంస్థ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని పీఆర్సీ ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. 2017లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ సిబ్బందికి 16 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ ఇచ్చిందని.. ఆ తర్వాత ఇవ్వలేదని మంత్రి పొన్నం తెలిపారు. 2017 నుంచి 21 శాతం ఫిట్‌మెంట్‌తో పే స్కేల్ అమలు చేస్తామని వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా 25 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని మంత్రి చెప్పారు. ఎక్కడా సర్వీసులు తగ్గించే పరిస్థితి లేదన్నారు. త్వరలో 2,500 కొత్త బస్సులు కొననున్నట్లు చెప్పారు.

కొత్త నియామకాలు చేపడతాం..

ఆర్టీసీలో కొత్త నియామకాలు చేపడతామని, ఉద్యోగులకు బోనస్‌తో పాటు ఇతర ఆర్థిక ప్రయోజనాలు అందించే విధంగా నిర్ణయాలు తీసుకుంటామని పొన్నం తెలిపారు. కొత్త మార్గాలలో సర్వీసులు నడపాలనే డిమాండ్ దృష్ట్యా బస్సుల సంఖ్యను పెంచుతున్నట్లు చెప్పారు. ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బస్సుల రంగులు వేసి నడుపుతున్నట్లు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని బీఆర్‌ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై కోపం ఉంటే వేరే విధంగా చూసుకోవాలని, అనవసర ఆరోపణలు చేయొద్దని హితవు పలికారు. మహాలక్ష్మి పథకం కారణంగా దెబ్బతిన్న ఆటో కార్మికులను ఆదుకునేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. అధికారంలో ఉన్నపుడు వారికి రూపాయి కూడా ఇవ్వని బీఆర్‌ఎస్.. తమను రూ.15 వేలు ఇవ్వాలని కోరడాన్ని తప్పుబట్టారు. వారి ప్రభుత్వంలో ఉద్యోగుల పీఎఫ్‌నూ వాడుకున్నారని ఆరోపించారు. పే స్కేల్ 2017 బకాయిలు ఉద్యోగుల విరమణ సమయంలో వడ్డీ లేకుండా చెల్లించనున్నట్లు తెలిపారు. పేస్కేల్ 2017 సర్వీస్‌లో ఉన్న 42,057 మందికి, ఆ ఏడాది ఏప్రిల్‌లో విరమణ చేసిన 11,014 మందికి కలిపి 53,071 మందికి కొత్త ఫిట్‌మెంట్ వల్ల ప్రయోజనం చేకూరుతుందని పొన్నం పేర్కొన్నారు. బాండ్ల విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. 2013 పీఆర్‌సీ 50 శాతం బాండ్స్ బకాయి రూ.280 కోట్లను రెండు, మూడు రోజుల్లో చెల్లిస్తామన్నారు. కాగా, పీఆర్సీ ప్రకటన చరిత్రాత్మకమని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కొనియాడారు. మే నెలలో 515 కొత్త బస్సులు వస్తాయన్నారు. ప్రతి ఏడు బస్సుల్లో ఆరింటిని మహాలక్ష్మి పథకం కోసమే వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వాన్ని కూల్చే మొనగాడున్నాడా!?

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుకుంటే ఒళ్లు చింతపండు అయితది" అని హెచ్చరించారు. ప్రజల తరఫున పోరాడినందుకే 64 మంది ఎమ్మెల్యేలతో సంపూర్ణమైన మెజారిటీతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. సికింద్రాబాద్ నుంచి బోయినపల్లి పాల డెయిరీ వరకూ రూ.1,580 కోట్లతో నిర్మించనున్న డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌ను కండ్లకోయ వద్ద సీఎం రేవంత్ రెడ్డి శనివారం ప్రారంభించారు. అక్కడే మహిళా స్వయం సహాయక సంఘాలతో ఆత్మీయ సమ్మేళనం, ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. అలాగే, బైరామల్‌గూడ చౌరస్తాలో రూ.194 కోట్లతో నిర్మించిన సెకండ్ లెవల్ వంతెనను ప్రారంభించారు. ఉప్పల్ నల్ల చెరువు, నాచారం పెద్ద చెరువు వద్ద నిర్మించిన రెండు మురుగు నీటి శుద్ధి కేంద్రాలను ప్రారంభించారు. చివరిగా, శనివారం సాయంత్రం మేడ్చల్‌లో ఏర్పాటు చేసిన ప్రజా దీవెన సభలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. "దళితుడైన భట్టి విక్రమార్క సీఎల్పీ నాయకుడిగా ఉంటే ఆరు నెలలు కూడా ఉండనియ్యలే. డజను మంది ఎమ్మెల్యేలను చేర్చుకుని సీఎల్పీ పదవి కూడా గుంజుకున్నరు. ఈరోజు రైతుబిడ్డ ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చుంటే మీ కడుపు కాలుతుందా!? కళ్లు మండుతున్నయా? కడుపు కాలి, కళ్లు మండి మమ్మల్ని ఏమైనా చేయాలని చూస్తే మా కార్యకర్తలు కళ్లలో కారం పెట్టి కొడతరు. దోచుకున్న, దాచుకున్న సొమ్ముతో సంతలో పశువులు కొన్నట్టు కొందామని అనుకుంటే మీ పప్పులు ఉడకవు. ఎవరన్నా మీతో కలిసినా.. మాట్లాడినా.. రాష్ట్ర ప్రజలు సామాజిక బహిష్కరణ చేస్తరు" అని మండిపడ్డారు.



సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమైన టాటా టెక్నాలజీస్ సభ్యులు; చిత్రంలో మంత్రులు భట్టి, శ్రీధర్‌బాబు

మీ అయ్యను అసెంబ్లీకి తోలు

ధర్నా చౌక్ వద్దన్న వారు నేడు అదే ధర్నా చౌక్ వద్ద ధర్నాలు చేస్తున్నారని సీఎం రేవంత్ దుయ్యబట్టారు. మహిళా రిజర్వేషన్లపై కవిత మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. "మహిళలకు 12 శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని బెంజి కార్లో తిరుగుతూ బతుకమ్మలు ఆడే కవిత అంటోంది. 28 వేల ఉద్యోగాల్లో 43 శాతం మహిళలకు ఇచ్చాం. చేతనైతే మీ అయ్యను అసెంబ్లీకి తోలు. ప్రతి మహిళ పేరుతో సహా పూర్తి వివరాలు ఇచ్చే బాధ్యత నాది. సభలోకి రారు సన్నాసులు. రమ్మంటే పారిపోతరు. కళ్లల్లో చూడటానికి భయం. ఇంటికాడ పంటరు. ఫాంహౌస్‌లో ఉంటరు. శాసనసభ సమావేశాల్లో మీ అయ్యను రమ్మను.. ఏం చేశామో చెబుతాం" అని సవాల్ విసిరారు. కేసీఆర్ మొట్టమొదట ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు (2014-2019) దాదాపు ఐదేళ్లపాటు ఒక్క మహిళా మంత్రి కూడా లేరని, అప్పట్లో కవిత సోయి ఏమైందని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. "కాంగ్రెస్ హయాంలో 60 ఏళ్ల కిందట కట్టిన ప్రాజెక్టులు నేటికీ చెక్కు చెదరలేదు. కానీ, పని మంతుడు పందిరేస్తే కుక్క తోక తగిలి కూలినట్లుగా మేడిగడ్డ పరిస్థితి ఉంది. కుంగిన పిల్లర్లకు మరమ్మతులు చేసి నీళ్లు ఇవ్వాలని కేసీఆర్ చెబుతున్నాడు. కుంగి, బీటలు వారిన పిల్లర్ల నుంచి నీళ్లు ఎలా ఆగుతాయి!? మరమ్మతుల తర్వాత కూడా లీకేజీలు కొనసాగితే ఆ నింద కాంగ్రెస్ ప్రభుత్వంపై వేసేందుకు కుట్రలు పన్నుతున్నారు" అని మండిపడ్డారు. లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కట్టిన కాళేశ్వరం 6 నెలల్లోనే కూలిందని, పిల్లర్లు కుంగినా మేడిగడ్డ నుండి నీళ్లు ఇవ్వాలని పొంతన లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.

మోదీని బండకేసి కొట్టుడే

ప్రధాని మోదీని బండకేసి కొట్టేందుకు తెలంగాణలో ప్రజలు సిద్ధంగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. "400 సీట్లు వస్తాయని మోదీ అంటున్నాడు.. నీ సంసారం సక్కగుంటే ఏపీలో చంద్రబాబు, ఒడిసాలో నవీన్ పట్నాయక్, బిహార్‌లో నితీష్, యూపీలో అప్నాదళ్‌తో పొత్తులు ఎందుకు!? ఎన్డీయే మొత్తం అతుకుల బొంత కాదా..? నిజంగానే 400 సీట్లు గెలవబోతుంటే ఈ అతుకుల బొంత ఎందుకు.? ఇప్పటి వరకూ పడని వాళ్లను, అక్రమ కేసులు పెట్టిన వారందరినీ ఇప్పుడు నరేంద్ర మోదీ అడుక్కుంటున్నాడు" అని దుయ్యబట్టారు. మోదీ, కేసీఆర్ హయాంలో పప్పు, ఉప్పు నుంచి పెట్రోల్, సిలిండర్ వరకూ అన్నిటి ధరలూ పెరిగాయని, చివరకు 50 రూపాయల క్వార్టర్ 200 అయిందని ధ్వజమెత్తారు.

మహిళలను కోటీశ్వరులను చేస్తాం

ఇందిరమ్మ రాజ్యంలో మహిళలను కోటీశ్వరులను చేస్తామని, విద్యుత్ సబ్ స్టేషన్లలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసేలా స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈనెల 12న లక్ష మంది మెప్మా, సెర్ప్ సంఘాల మహిళలతో పరేడ్ గ్రౌండ్‌లో సమావేశం ఏర్పాటు చేసి వడ్డీ లేని రుణాల కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. 11న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభిస్తామని, మహిళల పేరుపైనే ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు.

హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటే నగర బహిష్కరణ

మెట్రో విస్తరణ పనులు, హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకోవాలని చూసే వారికి నగర బహిష్కరణ శిక్ష విధిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. నగరాభివృద్ధికి సహకరించాలని, కాళ్లలో కట్టె పెట్టే పని చేయొద్దని కోరారు. "రాబోయే వంద సంవత్సరాలకు కూడా గొప్ప నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలన్న ఆలోచనతో ప్రభుత్వం పని చేస్తోంది. నిన్న (శుక్రవారం) చాంద్రాయణగుట్టలో నేను, అసదుద్దీన్ ఒవైసీ మెట్రో విస్తరణకు పునాది రాయి వేసినం. ఆ సమయంలోనే కేంద్రం అనుమతి ఇస్తున్నామని లేఖ పంపింది. కానీ, ఇప్పుడు ఆ ప్రాజెక్టును ఆపండి అని కాళ్లలో కట్టె పెట్టే ఒకాయన ఢిల్లీకి చెప్పిండట. కేంద్రాన్ని ఉసిగొల్పి నగరాభివృద్ధిని అడ్డుకోవడం మంచిది కాదు. ఇట్లాంటి పనులు చేసే వాళ్లకు నగర బహిష్కరణ శిక్ష విధించాల్సి వస్తుంది" అని హెచ్చరించారు. మూసీలో మురుగు నీరు కలవనివ్వబోమని, మూసీలో కలిసే ప్రతి బొట్టు మురుగును శుద్ధి చేసి వదులుతామని స్పష్టం చేశారు. ఉపాధి, అవకాశాల కోసం రోజురోజుకు వచ్చే వారి సంఖ్య పెరిగిపోతోందని, అందుకు తగ్గట్టుగా హైదాబాద్‌లో వసతులు కల్పించేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికను సిద్ధం చేసిందని తెలిపారు. "వైబ్రెంట్ తెలంగాణ కోసం ప్రణాళిక రూపొందిస్తున్నాం. ఔటర్ వరకు కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, పంచాయతీలను ఒకే గొడుగు కిందకు తెచ్చి.. అన్ని వైపులా ఐటీ, ఫార్మా కంపెనీలు వచ్చేలా చూస్తాం. ఔటర్ నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు సబర్బన్ తెలంగాణ/సబ్ అర్బన్ హైదరాబాద్ కింద నగరాన్ని విస్తరించి రేడియల్ రోడ్లు, వంతెనలు కట్టి విస్తరణ చేస్తాం. వైబ్రెంట్ తెలంగాణ మాస్టర్ ప్లాన్ కోసం అంతర్జాతీయ కన్సల్టెంట్లు ముందుకొచ్చారు.త్వరలో ప్రణాళిక రూపొందిస్తారు. ప్రజల అభిప్రాయం తీసుకొని ముందుకు సాగుతాం" అని వివరించారు.



అధునాతన నైపుణ్య కేంద్రాలుగా ఐటీఐలు

- 2700 కోట్లతో వర్క్‌షాపుల నిర్మాణం
- 'టాటా టెక్నాలజీస్'తో ఎంఓయూ
- సంస్థ ప్రతినిధులతో సీఎం రేవంత్ భేటీ

హైదరాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ఐటీఐ కాలేజీలను అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాలు(స్కిల్ సెంటర్లు)గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ముందడుగు వేసింది. రాష్ట్రంలోని 65 ప్రభుత్వ ఐటీఐ కాలేజీల్లో స్కిల్ సెంటర్ల ఏర్పాటుకు 'టాటా టెక్నాలజీస్'తో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. శనివారం టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో సీఎం రేవంత్ సమావేశమయ్యారు. సీఎం, మంత్రుల సమక్షంలో అధికారులు ఎంఓయూపై సంతకాలు చేశారు. వివిధ రంగాల్లో విస్తరిస్తున్న పరిశ్రమల అవసరాలకు, ఇప్పుడున్న కోర్సులకు మధ్య భారీ అంతరముందని, దానిని తగ్గించి, యువతకు ఉపాధి అవకాశాలను అందించే కోర్సులను అందుబాటులోకి తీసుకొచ్చే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టామని సీఎం రేవంత్ చెప్పారు. ప్రభుత్వం రూ.2700 కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టును అమలు చేయనుంది. ప్రాజెక్టులో భాగంగా అవసరమైన వర్క్‌షాప్‌ల నిర్మాణం, యంత్ర పరికరాలతోపాటు శిక్షణను అందించే ట్యూటర్ల నియామకాన్ని టాటా టెక్నాలజీస్ చేపడుతుంది. ఐటీఐ కాలేజీల్లో కొత్తగా 9 లాంగ్ టెర్మ్, 23 షార్ట్ టెర్మ్ కోర్సులను ప్రవేశపెడతారు. ఏటా 9000 మందికి అడ్మిషన్లు కల్పిస్తారు. దాదాపు లక్ష మందికి షార్ట్ టెర్మ్ కోర్సుల ద్వారా శిక్షణ అందిస్తారు. ఈ విద్యా సంవత్సరం (2024-25) నుంచే ప్రాజెక్టు అమలుకు సన్నాహాలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కేవలం శిక్షణనివ్వటమే కాకుండా క్యాంపస్ ప్లేస్‌మెంట్లపై దృష్టి పెట్టాలని కోరారు. డిప్యూటీ సీఎం భట్టి , ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ హైదరాబాద్‌ను స్కిల్ డెవలప్‌మెంట్ హబ్‌గా తయారు చేసేందుకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని చెప్పారు.

ఈ దుస్థితికి మోదీ కాదు.. మనమే కారణం

- రామ మందిరాన్ని భారత ఆత్మగా చెప్పడం శోచనీయం
- ప్రముఖ గాంధేయవాది హర్ష మందర్
- రాష్ట్రపతి ప్రసంగంలోనూ రాజకీయ నాయకులను కీర్తించడమా?: జస్టిస్ సుదర్శన్ రెడ్డి
- పత్రికా స్వేచ్ఛలో ఆఫ్ఘానిస్థాన్ కన్నా మనం వెనుకంజలో ఉన్నాం: కె.శ్రీనివాస్
- పౌరహక్కుల సంఘం యాభై వసంతాల సభ
- వివిధ అంశాలపై ప్రసంగించిన మేధావులు, రచయితలు
- ఫాసిజాన్ని ఓడిద్దాం..హక్కులకై పోరాడదామని పిలుపు

హైదరాబాద్ సిటీ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రపతి ఉపన్యాసంలోనూ రాజకీయ నాయకులను కీర్తించే విచిత్ర విన్యాసం దేశ ప్రజలు మొట్టమొదటి సారిగా చూస్తున్న సందర్భం అని సుప్రీంకోర్టు విశ్రాంత జస్టిస్ సుదర్శన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఎక్కువసార్లు తమకు అనుకూలంగా తీర్పులు వెలువడినా, ఎలక్ట్రోరల్ బాండ్ల రద్దు వంటి ప్రతికూల తీర్పు పట్ల అసహనం వ్యక్తం చేయడం ప్రస్తుతం చూస్తున్నామని విమర్శించారు. సర్జికల్ స్ట్రయిక్ గగనతల దాడులు, బుల్ డోజర్ ప్రయోగాల దాకా ఫాసిజం చేరిందని ఎద్దేవా చేశారు. పౌరహక్కుల సంఘం యాభై వసంతాల సభలు శనివారం బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రారంభయ్యాయి. తొలిరోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి.."నిర్బంధ చట్టాలు-న్యాయ వ్యవస్థ" అనే అంశంపై ప్రసంగించారు. తొంభైశాతం శారీరక వైకల్యంతో బాధపడుతున్న ప్రొఫెసర్ సాయిబాబాకు ఆరోగ్య ప్రాతిపదికన బెయిల్ నిరాకరించడం న్యాయవ్యవస్థలో ఓ విషాద ఘట్టమని సుదర్శన్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. పాలకులకు రాజ్యాంగ విలువల పట్ల అవగాహన లేదని, ప్రజలే పోరాడి హక్కులను సాధించుకోవాలని జస్టిస్ సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రముఖ గాంధేయవాది హర్ష మందర్.. దేశవ్యాప్త హక్కుల పరిస్థితిపై ప్రసంగించారు. రానున్న పార్లమెంటు ఎన్నికలు స్వతంత్ర భారత్‌లోనే అత్యంత కీలకమైనవిగా అభివర్ణించారు. తొలితరం నేతలు ఈ దేశానికి రాజ్యాంగాన్ని ఆత్మగా భావిస్తే, నేటి పాలకులు మాత్రం రామ మందిరాన్ని భారత ఆత్మగా ప్రకటించడం శోచనీయమన్నారు. ముస్లింల మీద దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. గణపతి మండపంలోని అరటి పండు తిన్నాడన్న నెపంతో నడిరోడ్డు మీద ఓ పిల్లాడిని అందరూ చూస్తుండగానే అల్లరిమూక కొట్టి చంపిన ఘటనను గుర్తుచేశారు. ఒక్కరు కూడా ఆ పిల్లాడిని కాపాడేందుకు ప్రయత్నించక పోవడం... అన్యాయానికి సమాజంలో మద్దతు పెరిగిందనడానికి నిదర్శనమన్నారు. దేశంలో ఈ దుస్థితి దాపురించడానికి మోదీ కాదు, మనమే కారణమంటూ హర్ష మందిర్ ఆవేదన చెందారు. ఈ దేశాన్ని 2047నాటికి హిందూ రాజ్యంగా మార్చేందుకు అవసరమైన వ్యూహరచనలో ఆర్‌ఎస్సెస్ ఉందని, దాన్ని తిప్పికొట్టి రాజ్యాంగాన్ని రక్షించుకోడానికి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ పార్టీని ఓడించడమే తగిన పరిష్కారమని హర్ష మందర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. 'ది వైర్' అసిస్టెంట్ ఎడిటర్ ఇర్ఫాన్ ఖునుమ్ షేర్వాణి "మతం- రాజ్యాంగం- పౌరహక్కులు.. అంశంపై మాట్లాడారు. ఉత్తరాదిన ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని పూర్తిగా కాలరాస్తున్నారని, అందుకు భిన్నంగా దక్షిణాదిన కాస్తంత స్వేచ్ఛాయుత వాతావరణం ఉన్నట్టుగా అనిపిస్తుందన్నారు. ఢిల్లీలో నమాజు చేసుకుంటున్న వ్యక్తుల మీద పోలీసులు దాడి చేయడం, లవ్ జిహాద్ పేరుతో అమాయకులైన ముస్లింలను హింసించడం, ఇలాంటి అమానుషాలకు సామాజిక ఆమోదం లభించడం అత్యంత బాధాకరమని అన్నారు.



సీఎల్‌సీ యాభై వసంతాల సభలో మాట్లాడుతున్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

కొందరు జడ్జీలు పదవీకాలం అనంతరం బీజేపీ ద్వారా పదవులు పొందుతున్నారంటూ న్యాయమూర్తుల తీరును ఎండగట్టారు. 'ఆంధ్రజ్యోతి' ఎడిటర్ కె. శ్రీనివాస్ "పత్రికా స్వేచ్ఛ -నిర్బంధం' అంశంపై ప్రసంగించారు. పత్రికా స్వేచ్ఛలో ఆఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్ లాంటి దేశాలకన్నా మనం వెనుకంజలో ఉన్నామని, గత పదేళ్లలో 15మంది జర్నలిస్టులు ఉపా చట్టం కింద నిందారోపణలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకప్పుడు పత్రికా స్వేచ్ఛ విషయంలో ప్రాంతీయ మీడియా కన్నా జాతీయ మీడియా కాస్త మెరుగ్గా ఉండేదని, ఇప్పుడు ప్రాంతీయ మీడియానే కాస్త నయం అన్నట్టుగా పరిస్థితి మారిందన్నారు. జాతీయ మీడియా రానురాను స్వతంత్రతను కోల్పోతున్నదని కె.శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రభుత్వాలు తమకు నచ్చని పత్రికలకు ప్రకటనలు ఇవ్వకపోవడం, దాడులు చేయడం లాంటి విపరీత పోకడలను ఈ మధ్యకాలంలో చూస్తున్నామన్నారు. ఫాసిస్టు ప్రమాదం మరింత పెరుగుతున్న క్రమంలో ప్రజానీకాన్ని మూక భావజాలం నుంచి విముక్తి చేయడం అత్యవసరమని కె.శ్రీనివాస్ నొక్కిచెప్పారు. అందుకు ప్రజలను ప్రభావితం చేయగలిగిన శక్తులన్నీ ఏకం కావాలని ఆకాంక్షించారు. ఢిల్లీ వర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ మధు ప్రసాద్ "విద్య కాషాయికరణ" అంశంపై మాట్లాడుతూ... విద్య కాషాయికరణను శిశుమందిర్‌ల ఏర్పాటు ద్వారా 1952లోనే ఆర్‌ఎస్ఎస్ చేపట్టిందన్నారు. గాంధీ హత్యానంతరం వారి భావజాలం వైపు యువత కన్నెత్తి చూడకపోవడంతో శిశుమందిర్‌ల ద్వారా హిందూత్వను వ్యాప్తి చేశారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానాన్ని ఆయన విమర్శించారు. పౌరహక్కుల సంఘం యాభై వసంతాల సందర్భంగా తాము ఆదివారం ఊరేగింపు తీసేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారని సీఎల్‌సీ నాయకుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ తెలిపారు. విద్యావేత్తగా, సామాజిక ఉద్యమ కారుడిగా, దేశ వ్యాప్తంగా పేరొందిన ప్రొఫెసర్ హరగోపాల్‌ను నక్సలైట్ మద్దతుదారుడు అని అనడమే కాకుండా, ఆయన పాల్గొంటారనే కారణంతో ఊరేగింపునకు అనుమతి ఇవ్వ లేమని పోలీసులు చెప్పడం హస్యాస్పదమన్నారు. పాలకులు మారినా నిర్బంధాలు మారలేదని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు పోలీసుల వైఖరిని ఎండగట్టారు. ప్రొఫెసర్ హరగోపాల్ స్పందిస్తూ అధికారంలో ఉన్నప్పుడు ఒకలా.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొకలా రాజకీయ పార్టీలు ప్రవర్తించడం వాటి సహజ స్వభావమన్నారు. నాయకులకు జ్ఞాపకశక్తి తక్కువ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ ర్యాలీకి అనుమతి నిరాకరించడం పట్ల ఆందోళన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో కేంద్ర సమాచార కమిషన్ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్, సాహితీవేత్త కాత్యాయనీ విద్మహే, ప్రజాగాయని విమలక్క తదితరులు పాల్గొన్నారు.

మిగిలిన 2 గ్యారెంటీలకు శ్రీకారం

రేపు భద్రాద్రిలో 'ఇందిరమ్మ ఇల్లు' ప్రారంభం.. 12న మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2,500 సాయం

- పరేడ్ గ్రౌండ్స్‌లో లక్ష మంది ఎస్‌హెచ్‌జీ మహిళలతో ప్రభుత్వ సదస్సు
- అక్కడే ప్రకటించనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- వడ్డీ లేని రుణాలపైనా ప్రకటన చేసే ఛాన్స్
- సదస్సుకు ముందు క్యాబినెట్ భేటీ
- మహిళలకు సాయం, వడ్డీ లేని రుణాలు, రైతు భరోసాలపై చర్చ!

హైదరాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే నాలుగింటిని ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. మిగిలిన రెండు గ్యారెంటీలను అమలు చేయటానికి రంగం సిద్ధం చేసింది. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఇందిరమ్మ ఇల్లు' పథకాన్ని ప్రారంభించనున్నారు. మంగళవారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో దాదాపు లక్ష మంది స్వయం సహాయక బృందాల మహిళలతో నిర్వహించనున్న భారీ సదస్సులో.. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థికసాయం పథకంపై సీఎం కీలక ప్రకటన చేయనున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మంగళవారం సచివాలయంలోని 6వ అంతస్తులో ఉన్న క్యాబినెట్ మీటింగ్ హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభం కానుంది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున భృతిని అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చింది. ఆరు గ్యారెంటీల్లో భాగంగా అమలు చేయాల్సిన ఈ పథకంపై క్యాబినెట్ భేటీలో చర్చించనున్నారు. ప్రాథమికంగా అందిన వివరాల ప్రకారం ఎంత మంది మహిళలు అర్హులవుతారు, రాష్ట్ర ఖజానాపై ఎంత భారం పడుతుంది, ఎప్పటి నుంచి అమలు చేయాలి అన్న వివరాలపై కూలంకషంగా చర్చించి ఒక నిర్ణయానికి వచ్చే అవకాశముంది. క్యాబినెట్ సమావేశం ముగిసిన అనంతరం అదే రోజు పరేడ్ గ్రౌండ్స్ సభలో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించనున్నారు. లక్ష మంది స్వయం సహాయక బృందాల మహిళలతో ప్రభుత్వం నిర్వహించనున్న ఈ సదస్సులోనే.. మహిళలకు వడ్డీ లేని రుణాలిచ్చే అంశంపైనా సీఎం ప్రకటన చేయవచ్చని తెలుస్తోంది. దీనిపైనా క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. క్యాబినెట్‌లో చర్చకు రానున్న మరో ప్రధానాంశం.. ఎమ్మెల్సీల నియామకం. హైకోర్టు తీర్పు అనంతరం ఈ అంశం ఇప్పుడు రాష్ట్రంలో చర్చనీయంగా మారింది. గవర్నర్ కోటా కింద రెండు ఎమ్మెల్సీ పదవుల కోసం గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కుర్ర సత్యనారాయణ, దాసోజు శ్రవణ్‌ల పేర్లను ప్రతిపాదించింది. కానీ.. సాహిత్యం, సైన్స్, కళలు, సామాజిక సేవా రంగాలతో వారికి అనుబంధం లేదన్న కారణంతో వారి నియామకానికి గవర్నర్ ఆమోదం తెలుపలేదు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ రెండు ఎమ్మెల్సీ పదవులకు ప్రొఫెసర్ కోదండరామ్, అమీర్ అలీ ఖాన్‌ల పేర్లను ప్రతిపాదించింది. హైకోర్టు ఇటీవల తీర్పునిస్తూ.. ఎమ్మెల్సీల నియామకం విషయంలో రాజ్యాంబద్ధమైన నిర్ణయం తీసుకోవాలంటూ ప్రభుత్వానికి సూచించింది. ప్రస్తుతం ఈ విషయం పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలోనే దీనిపై క్యాబినెట్ సమావేశంలో చర్చించి, ఒక నిర్ణయం తీసుకుంటారని తెలిసింది. మరోవైపు, గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను తీసుకురానుంది. ఈ మేరకు పథకం అమలులో కొన్ని మార్పులు చేయాలని భావిస్తోంది. ముఖ్యంగా కొండలు, గుట్టలున్న భూములకు, రోడ్ల నిర్మాణం కింద పోయిన భూములకు రైతు భరోసాను వర్తింపజేయవద్దన్న ఆలోచనలో ఉంది. ఈ విషయాన్ని ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. దీనిపైనా క్యాబినెట్ సమావేశంలో చర్చించనున్నారు. ధరణి పోర్టల్‌లో సమస్యలు, లే-అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్(ఎల్‌ఆర్‌ఎస్) తదితర అంశాలూ క్యాబినెట్ సమావేశంలో చర్చకు రానున్నట్లు తెలుస్తోంది.



ఇప్పటికే 4 గ్యారెంటీల అమలు

ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు చికిత్స, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను ప్రారంభించిన విషయం తెలిసిందే. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున అందించే పథకం అమలుపై సంబంధిత అధికారులు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది.

దొంగలతో పోలీసుల దోస్తీ!

- 'పాస్‌పోర్టుల కేసు'లో వరుసగా పోలీసు అధికారుల అరెస్టులు
- పాస్‌పోర్టు వెరిఫికేషన్ ప్రక్రియపై ఉన్నతాధికారుల సీరియస్..

హైదరాబాద్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): నకిలీ గుర్తింపు పత్రాలతో విదేశీయులకు భారత పౌరసత్వం కల్పించి పాస్‌పోర్టులు ఇప్పించిన కేసులో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. ఈ కేసులో సీఐడీ అరెస్ట్ చేస్తున్న నిందితుల్లో వరుసగా పోలీసులు పట్టుబడుతుండటం సంచలనంగా మారింది. ఇప్పటికే ఈ కేసులో నలుగురు పోలీసు సిబ్బంది అరెస్ట్ కాగా తాజాగా మరో పోలీసు అధికారిని సీఐడీ అరెస్ట్ చేయడం పోలీసు శాఖలో చర్చనీయాంశమైంది. పాస్‌పోర్టు జారీలో స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) విచారణ అత్యంత కీలకం. సరిగ్గా ఇదే విషయాన్ని గుర్తించిన కేటుగాళ్లు ఎస్‌బీ సిబ్బందితో దోస్తీ చేశారు. 'మనోడే... కానిచ్చేయ్..' అంటూ విచారణకు వచ్చే ఎస్‌బీ సిబ్బంది చేతిలో కొంత మొత్తం పెట్టి తూతూ మంత్రంగా వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయించి పాస్‌పోర్టు వచ్చేలా చేశారు. ఒకరు, ఇద్దరు కాదు ఏకంగా వంద మంది వరకు విదేశీయులు అక్రమంగా భారత భూభాగంలోకి ప్రవేశించి పాస్‌పోర్టు ఏజెంట్ల సహకారంతో నకిలీ పత్రాలతో ఇక్కడి పౌరసత్వం పొందారు. గుర్తింపు కార్డుల సహాయంతో పాస్‌పోర్టులకు దరఖాస్తు చేయించి భారత పౌరులుగా ఇతర దేశాలకు పంపించారు. దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన ఈ కేసులో రెండ్రోజుల క్రితం ఇద్దరు ఏఎస్సైల్ని అరెస్ట్ చేసిన సీఐడీ.. తాజాగా మరో ఏఎస్సైని అరెస్ట్ చేసింది. పాస్‌పోర్టుల కేసులో సీఐడీ ఇప్పటివరకు మొత్తం 22 మంది నిందితుల్ని అరెస్ట్ చేయగా.. అందులో ఐదుగురు పోలీసులే ఉండటం ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో పంజగుట్ట పోలీసుస్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసి ప్రస్తుతం ఏఎస్సై పదోన్నతిపై షీ టీమ్స్‌లో పనిచేస్తున్న వెంకటేశ్వర్లును సీఐడీ అరెస్ట్ చేసింది. ఈ నేపథ్యంలోనే పాస్‌పోర్టు వెరిఫికేషన్‌లో లోపాలపై ఉన్నతాధికారులు సీరియస్‌గా దృష్టి సారించారు. సీఐడీ కేసు దర్యాప్తు ఆధారంగా లోపాలకు ఆస్కారం లేకుండా చర్యలు చేపడుతున్నారు.

మరోసారి తెరపైకి పంజాగుట్ట పోలీస్ స్టేషన్...

రాష్ట్రంలో కీలక పోలీసు స్టేషన్లలో పంజగుట్ట పోలీసు స్టేషన్ ఒకటి. గత కొంతకాలంగా పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఏం జరిగినా సంచలనంగా మారుతోంది. ఇక్కడ ఎస్‌హెచ్‌ఓ స్థాయి అధికారులపై కేసులు నమోదు చేయడం, పోలీసు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకేసారి ఇన్‌స్పెక్టర్ నుంచి హోంగార్డు వరకు మొత్తం ఠాణా ఒకేసారి బదిలీ చేయడం హాట్ టాపిక్‌గా మారాయి. తాజాగా పాస్‌పోర్టుల కేసులో పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు చెందిన సిబ్బంది నిందితులుగా పట్టుబడుతుండటంతో మరోసారి ఆ పీఎస్ పేరు తెరపైకి వచ్చింది.



తమిళ సినీ నిర్మాత జాఫర్ అరెస్టు

» రూ.2 వేల కోట్ల డ్రగ్స్ స్మగ్లింగ్ ఆరోపణలు



చెన్నై, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాల అక్రమ రవాణా కేసులో తమిళ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నిర్మాత జాఫర్ సాదిక్‌ను నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో(ఎన్‌సీబీ) అరెస్టు చేసింది. ఈ విషయాన్ని ఎన్‌సీబీ జాయింట్ డైరెక్టర్ జనరల్ జ్ఞానేశ్వర్ సింగ్ శనివారం ఢిల్లీలో మీడియాకు వెల్లడించారు. భారత్ నుంచి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలకు రూ.2 వేల కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను స్మగ్లింగ్ చేసినట్టు జాఫర్‌పై ఆరోపణలున్నాయి. డీఎంకే మాజీ నాయకుడైన జాఫర్ గతనెల 15వ తేదీ నుంచి పరారీలో ఉన్నాడని జ్ఞానేశ్వర్ సింగ్ చెప్పారు. తిరువనంతపురం, ముంబై, పుణె, హైదరాబాద్‌ల మీదుగా జైపూర్‌కు పారిపోయాడన్నారు. భారత్-ఆస్ట్రేలియా-న్యూజిలాండ్ మాదకద్రవ్యాల స్మగ్లింగ్ నెట్‌వర్క్‌లో అతనే కీలక సూత్రధారి అని చెప్పారు. కొబ్బరికాయలు, డ్రైఫ్రూట్స్ ముసుగులో 45 పార్సిళ్లలో మొత్తం 3,500 కిలోల సూడోపెడ్రిన్‌ను ఆస్ట్రేలియాకు పంపించాడన్నారు. ఇదే కేసులో గత నెల 25వ తేదీన ముగ్గురిని అరెస్టు చేసినట్టు చెప్పారు. కాగా, అధికార పార్టీ డీఎంకే తమిళనాడును భారతదేశ మాదకద్రవ్యాల రాజధానిగా మార్చేసిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై మండిపడ్డారు. డీఎంకే నేతల ఇళ్లు, ఆఫీసుల్లో ఎన్‌సీబీ సోదాలు చేస్తోందని చెప్పారు.

రామేశ్వరం కేఫ్ నిందితుడి ఫొటోలు విడుదల



బెంగళూరు, మార్చి 9(ఆంధ్రజ్యోతి): బెంగళూరు రామేశ్వరం కేఫ్ బాంబుపేలుళ్ల కేసులో నిందితుడి ఫొటోలను ఎన్ఐఏ శనివారం విడుదల చేసింది. అతని ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరింది. అతని కోసం ఎన్ఐఏ బృందాలు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో గాలిస్తున్నాయి. బళ్లారిలో తిరిగినట్లు సీసీ కెమెరా ఫుటేజీ ద్వారా గుర్తించిన అధికారులు మూడు రోజులుగా బళ్లారి ప్రాంతంలో మకాం వేసి గాలిస్తున్నారు. బళ్లారి జైలులో ఉన్న అనుమానిత ఉగ్రవాదులను వారెంట్ ద్వారా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నిందితుడు బళ్లారిలో సంచరించిన ప్రాంతాల్లోని సీసీ కెమెరా ఫుటేజీల ద్వారా సేకరించిన ఫొటోలను విడుదల చేశారు. నిందితుడిని గుర్తిస్తే 080 29510900, 8904241100 లేదా info.blr.nia@gov.in కు మెయిల్ ద్వారా సమాచారం ఇవ్వాలని ఎన్ఐఏ అధికారులు కోరారు.

ఈసీలో కలకలం

(మొదటి పేజీ తరువాయి)

సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసినప్పటికీ.. ప్రభుత్వం మెరుపు వేగంతో గోయల్ నియామకానికి ఆమోదం తెలపటాన్ని విచారణ సందర్భంగా ప్రశ్నించింది. ఈ విధంగా అరుణ్ గోయల్ నియామకం పెద్ద వివాదమే సృష్టించింది. ఇప్పుడు ఆయన హఠాత్ రాజీనామా కూడా పలు ప్రశ్నలు రేకెత్తిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈసీలో ఖాళీల నేపథ్యంలో కొత్త కమిషనర్ల నియామకానికి కేంద్రం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. 2020 ఆగస్టులోనూ అప్పటి ఎన్నికల సంఘం కమిషనర్లలో ఒకరైన అశోక్ లావాసా తన పదవికి రాజీనామా చేశారు. అంతకుముందు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కోడ్ ఉల్లంఘనకు సంబంధించిన పలు కేసుల్లో ఈసీ తీసుకున్న నిర్ణయాలను ఆయన వ్యతిరేకించారు. ముఖ్యంగా, మోదీ, అమిత్‌షాల కోడ్ ఉల్లంఘనలను ఆయన వ్యతిరేకించినట్లు సమాచారం.

తొలుత ఈసీలో సీఈసీ ఒక్కరే!

చాలాకాలంపాటు ఎన్నికల సంఘంలో ప్రధాన కమిషనర్ (సీఈసీ) ఒక్కరే ఉండేవారు. 1989 అక్టోబరు 16న తొలిసారిగా ఇద్దరు అదనపు కమిషనర్లను తొలిసారిగా నియమించారు. వారు మరుసటి ఏడాది జనవరి 1వ తేదీ వరకే పదవిలో ఉన్నారు. ఆ తర్వాత 1993 అక్టోబరు 1న ఇద్దరు అదనపు కమిషనర్లను నియమించారు. అప్పటి నుంచీ సీఈసీతోపాటు ఇద్దరు కమిషనర్లు నియమితులవుతున్నారు. ఏకాభిప్రాయం సాధ్యం కానప్పుడు మెజారిటీ ఆధారంగా నిర్ణయాలు ఈసీలో తీసుకుంటున్నారు.

తీవ్ర ఆందోళన కలిగిస్తోంది..: కాంగ్రెస్

లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయెల్ రాజీనామా చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని కాంగ్రెస్ పేర్కొంది. దీనిపై కచ్చితంగా వివరణ ఇవ్వాల్సిందేనని కేంద్రాన్ని డిమాండ్ చేసింది. ఎన్నికల సంఘం పనితీరులో పారదర్శకత లేదని స్పష్టమవుతోందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆరోపించారు. ప్రభుత్వ ఒత్తిడులతో రాజ్యాంగ బద్ధ సంస్థ అయిన ఎన్నికల సంఘం (ఈసీఐ) పని తీరు ప్రశ్నార్థకమవుతోందన్నారు. '2019 ఎన్నికల సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడినా క్లీన్‌చిట్ ఇవ్వడాన్ని



2022లో ఎలక్షన్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న అరుణ్ గోయల్ (ఫైల్)

అశోక్ లావాసా వ్యతిరేకించారు. దీంతో ఆయన ఎన్నో విచారణలను ఎదుర్కోవాల్సి వచ్చింది' అని వేణుగోపాల్ ట్వీట్‌లో పేర్కొన్నారు. అరుణ్ గోయెల్ రాజీనామాతో ఎదురయ్యే పరిస్థితులు చాలా ఆందోళన కలిగిస్తున్నాయని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎంపీ సాకేత్ గోఖలే అన్నారు. 'అరుణ్ గోయెల్ రాజీనామా చేశారు. మరో ఎన్నికల కమిషనర్ పోస్టు ఖాళీగానే ఉంది. ప్రస్తుతం ఎన్నికల కమిషన్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్ మాత్రమే ఉన్నారు. ఎన్నికల కమిషనర్ల నియామకాలకు మోదీ ప్రభుత్వం కొత్త చట్టం తెచ్చింది. దాన్ని అనుసరించి ప్రధాని మోదీ, మరో కేంద్ర మంత్రి మెజారిటీ ఓట్లతో కమిషనర్లను నియమించాలి. లోక్‌సభ ఎన్నికలకు ముందు ముగ్గురు ఎన్నికల కమిషనర్లలో ఇద్దరిని మోదీనే నియమించబోతున్నారు. ఇది చాలా ఆందోళనకరం' అని ట్వీట్‌లో పేర్కొన్నారు.

కమిషనర్ల నియామకం ఎలా జరుగుతుంది?

భారత రాజ్యాంగంలోని 324 నుంచి 329 అధికరణలు ఎన్నికల సంఘం సభ్యుల నియామకం, జీతభత్యాలు, కాలపరిమితి, విధులను తెలియజేస్తున్నాయి. ఆర్టికల్ 324(2) అధికరణలో సభ్యుల నియామకాన్ని రాష్ట్రపతి చేపడతారని పేర్కొంటూనే.. పార్లమెంటు ఏదైనా చట్టాన్ని చేస్తే.. దాని ప్రకారం నియామకాలు ఉండాలని స్పష్టం చేసింది. అయితే.. రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పటి నుంచి గత ఏడాది వరకు కేంద్ర ప్రభుత్వం విచక్షణ మేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), మరో ఇద్దరు ఎన్నికల కమిషనర్ల నియామకాలు జరిగేవి. సుప్రీం కోర్టు ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వం గతేడాది 'ద చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అండ్ అదర్ ఎలక్షన్ కమిషనర్స్ అపాయింట్‌మెంట్ యాక్ట్-2023' చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రకారం.. తొలుత కేంద్ర న్యాయశాఖ మంత్రి, ఇద్దరు కేంద్ర కార్యదర్శులతో సెర్చ్ కమిటీని ఏర్పాటు చేయాలి. ఈ కమిటీ ఐదుగురి పేర్లను సెలెక్షన్ కమిటీకి పంపాలి. సెలక్షన్ కమిటీకి ప్రధాని చైర్మన్‌గా ఉంటారు. లోక్‌సభలో విపక్ష నేత, ప్రధాని సూచించే కేంద్ర మంత్రి సభ్యులుగా ఉంటారు. సెలెక్షన్ కమిటీకి కొన్ని విచక్షణాధికారాలుంటాయి. సెర్చ్ కమిటీ పరిగణనలోకి తీసుకోని పేర్లను సైతం అవసరమనుకుంటే సెలెక్షన్ కమిటీ పరిశీలించవచ్చు. సెలెక్షన్ కమిటీ పంపే పేర్లకు రాష్ట్రపతి ఆమోదముద్ర వేస్తారు. సీఈసీ, కమిషనర్లు ఆరేళ్లపాటు లేదా 65 ఏళ్ల వరకూ పదవిలో ఉంటారు.

14-16 తేదీల మధ్య లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్!

న్యూఢిల్లీ, మార్చి 9(ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను మార్చి 14-16 తేదీల మధ్యన ప్రకటించే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. అదే సమయంలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తేదీలను కూడా ప్రకటించనున్నారు. ఎన్నికల కమిషన్ (ఈసీ) సోమవారం నుంచి బుధవారం వరకు జమ్మూ కశ్మీర్‌లో పర్యటించనుంది. అక్కడ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించగలమనేది మూడు రోజుల పర్యటనలో అంచనా వేయనుంది. తర్వాత ఒకటి రెండు రోజుల్లో లోక్‌సభ ఎన్నికల తేదీలను ప్రకటించవచ్చని తెలిసింది. జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలను ఈ ఏడాది సెప్టెంబరు లోపు నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. అలాగే అక్కడ అసెంబ్లీ ఎన్నికలను లోక్‌సభ ఎన్నికలతో పాటు నిర్వహించగలిగే అవకాశం ఉందేమో అంచనా వేయాలని కేంద్ర ప్రభుత్వం ఈసీని కోరింది. మరోపక్క, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఏప్రిల్ నెలాఖరులో లేదా మే మొదటి వారంలో పోలింగ్ జరిగే అవకాశముందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కాగా, లోక్‌సభ ఎన్నికల తేదీలు ప్రకటించిన వెంటనే కోడ్ అమలులోకి వస్తుంది.



చెక్ రిపబ్లిక్ దేశానికి చెందిన క్రిస్టినా పిస్కోవా ఈ ఏడాదికి గాను ప్రపంచ సుందరి కిరీటాన్ని దక్కించుకున్నారు. ముంబైలో జరిగిన 71వ ప్రపంచ సుందరి పోటీల్లో ఆమె విజేతగా నిలిచారు. కాగా, టాప్10 లో భారత దేశం నుంచి సినీ శెట్టి చోటు సాధించారు.

మహారాష్ట్రలో 30సీట్లలో బీజేపీ పోటీ?

న్యూఢిల్లీ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ కీలక రాష్ట్రాల్లో తమ భాగస్వామ్య పక్షాలతో సీట్ల సర్దుబాటుపై బీజేపీ చర్చలు ముమ్మరం చేస్తోంది. పొత్తులను వేగంగా ఖరారు చేస్తోంది. శుక్రవారం రాత్రి ఢిల్లీలోని అమిత్ షా నివాసంలో మహారాష్ట్ర మాజీ సీఎం, బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడణవీస్, ప్రస్తుత సీఎం-శివసేన అధినేత ఏక్‌నాథ్ శిందే, ఎన్సీపీ అధ్యక్షుడు అజిత్ పవార్ సమావేశమయ్యారు. ఏ పార్టీ ఎక్కడెక్కడ పోటీ చేయాలన్నదానిపై చర్చించారు. నాలుగైదు సీట్లు మినహా మిగిలిన అన్ని సీట్లపై మూడు పార్టీలూ స్పష్టతకు వచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అయితే, ఈసారి బీజేపీ మహారాష్ట్రలో కనీసం 30 సీట్లలో పోటీ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. మహారాష్ట్రలో మొత్తం 48 ఎంపీ స్థానాలు ఉన్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 25 చోట్ల పోటీ చేసి 23 చోట్ల గెలిచింది. శివసేన 23 స్థానాల్లో పోటీ చేసి 18 చోట్ల గెలిచింది. అప్పుడు యూపీఏ కూటమిలో ఉన్న ఎన్సీపీ 19 చోట్ల పోటీ చేసి కేవలం 4 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. అయితే, మహారాష్ట్రలో అప్పటి రాజకీయ పరిస్థితులు ఇప్పుడు లేవు. శివసేన, ఎన్సీపీ చీలిపోయాయి. ప్రస్తుత శిందే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ మునుపటిలా ప్రభావం చూపిస్తాయా అన్నది అనుమానమే. ఈ నేపథ్యంలో.. మహారాష్ట్రలో 30కి తగ్గకుండా సీట్లలో పోటీ చేయాలని బీజేపీ భావిస్తున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు ఎదురు దెబ్బ

» బీజేపీలో చేరిన కేంద్ర మాజీమంత్రి సురేశ్ పచౌరీ

భోపాల్, మార్చి 9 : లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతుండగా కాంగ్రెస్ పార్టీకి మధ్యప్రదేశ్‌లో ఎదురు దెబ్బ తగిలింది. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్య నేత, కేంద్ర మాజీమంత్రి సురేశ్ పచౌరీ(71) మరో 10 మంది కాంగ్రెస్ నేతలతో కలిసి శనివారం ఉదయం బీజేపీలో చేరారు. ఆయన సుదీర్ఘంగా 52 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్‌ను వీడిన వారిలో మాజీ ఎంపీ ఒకరు, ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు ఉన్నారు. బీజేపీలో చేరే ముందు పచౌరీ తన రాజీనామా లేఖను కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు పంపారు. కాంగ్రెస్ తన మూల సిద్ధాంతాలకు దూరం అవుతోందని అందులో ధ్వజమెత్తారు. బీజేపీలో చేరిన సందర్భంగా భోపాల్‌లో మాట్లాడుతూ... మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 1989లో అయోధ్యలో రామాలయం తాళాలు తీయడానికి అంగీకరించారని, దీనికి తానే సాక్షి అని చెప్పారు. రాముడికి వ్యతిరేకంగా ఉంటే వారు తనకు ఎంత ఇష్టమైనవారైనా... వదలక తప్పదన్నారు. ఇదిలా ఉండగా, అరుణాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఆ రాష్ట్ర మాజీ సీఎం నబమ్ టుకి రాజీనామా చేశారు. మరోవైపు, పశ్చిమ బెంగాల్‌లో ఝార్గ్రమ్ ఎంపీ కునార్ హెంబ్రమ్ శనివారం బీజేపీని వీడారు. వ్యక్తిగత కారణాలతో తాను పార్టీకి రాజీనామా చేసినట్లు చెప్పారు.

భారత్‌కు మాల్దీవుల మాజీ అధ్యక్షుడి క్షమాపణ

మాలె, మార్చి 9: భారత్‌తో దౌత్య వివాదం, తదనంతర పరిణామాలపై మాల్దీవుల మాజీ అధ్యక్షుడు మహ్మద్ నషీద్ ఆందోళన వ్యక్తం చేశారు. భారత్‌లో పర్యటిస్తున్న ఆయన మాల్దీవుల ప్రజల తరఫున క్షమాపణలు చెప్పారు. భారత పర్యాటకులు సెలవుల్లో తమ దేశానికి రావాలని కోరారు. భారత దళాలు తమ దేశం విడిచి వెళ్లాలని మాల్దీవులు అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు కోరినపుడు.. భారత్ సంయమనంతో వ్యవహరించిందని పేర్కొన్నారు. మాల్దీవులతో దౌత్య విభేదాల తర్వాత ఆ దేశానికి వెళ్లే భారత పర్యాటకుల సంఖ్య గతేడాదితో పోలిస్తే 33% తగ్గింది. 2023లో మార్చి 4 నాటికి 41,054 మంది భారత పర్యాటకులు మాల్దీవులను సందర్శించగా, ఈ యేడు మార్చి 2 వరకు 27,224 మంది మాత్రమే వెళ్లారు.

పాక్ 14వ అధ్యక్షుడిగా ఆసిఫ్ అలీ జర్దారీ

ఇస్లామాబాద్, మార్చి 9: పాకిస్థాన్ 14వ అధ్యక్షుడిగా పాకిస్థాన్ పీపుల్ పార్టీ (పీపీపీ)కి చెందిన ఆసిఫ్ అలీ జర్దారీ(68) ఎన్నికయ్యారు. శనివారం జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ప్రత్యర్థి సున్నీ ఇత్తేహాద్ కౌన్సిల్ (ఎస్ఐసీ) పార్టీకి చెందిన మహమ్మద్ ఖాన్‌పై విజయం సాధించి జర్దారీ రెండో సారి అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల్లో జర్దారీకి 255 ఓట్లు రాగా మహమ్మద్ ఖాన్‌కు 119 ఓట్లు వచ్చాయి. జర్దారీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికకావడంతో ప్రస్తుత అధ్యక్షుడు ఆరిఫ్ అల్వీ ఆ పదవి నుంచి వైదొలిగారు. వాస్తవానికి ఆరిఫ్ ఐదేళ్ల పదవీ కాలం గతేడాదే ముగిసినప్పటికీ ఎలక్టోరల్ కాలేజీ ఏర్పడని కారణంగా ఆయన ఇప్పటివరకు అధ్యక్షుడిగా కొనసాగారు.

మోదీ గ్యారంటీకి ఈశాన్యమే సాక్షి

» అరుణాచల్, అసోం పర్యటనలో మోదీ

» అరుణాచల్‌లో బృహత్తర సెలా టన్నెల్, రూ. 55వేల కోట్ల ప్రాజెక్టుల ప్రారంభం

ఈటానగర్, మార్చి 9: ఈశాన్య భారతంలో తాము ఐదేళ్లలో సాధించిన అభివృద్ధిని, కాంగ్రెస్‌కు చేయడానికి ఇరవై ఏళ్లు పట్టేదని ప్రధాని మోదీ అన్నారు. ఈశాన్యంలోని పలు రాష్ట్రాల్లో జరిగిన కార్యక్రమాల్లో శనివారం మోదీ పాల్గొన్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో రూ.55,600 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. బృహత్తర సెలా టన్నెల్‌ను ఈటానగర్‌లో జరిగిన కార్యక్రమంలో జాతికి అంకితం చేశారు. వికసిత్ భారత్- వికసిత్ ఈశాన్యం' పేరిట ఈ కార్యక్రమాలు చేపట్టారు. అసోంలోని గోలాఘాట్‌లోని కజిరంగా జాతీయ పార్కును సందర్శించారు. జోర్హాట్‌లో జరిగిన కార్యక్రమంలో అసోం జాతి యుద్ధవీరుడు కమాండర్ లచిత్ బర్పుకాన్ 125 అడుగుల విగ్రహాన్ని మోదీ ఆవిష్కరించారు. వాణిజ్య పర్యాటకంలో భారత్‌కూ, దక్షిణాసియా, మధ్య ఆసియాలకూ మధ్య ఈశాన్యం గొప్ప అనుసంధానకర్తగా అవతరించనున్నదని మోదీ అన్నారు. మోదీ గ్యారంటీల అమలు ఏ స్థాయిలో ఉంటుందనేది అరుణాచల్ ప్రదేశ్ సహా ఈశాన్యంలోని ఏ రాష్ట్రాన్నయినా సందర్శించి తెలుసుకోవచ్చునని పేర్కొన్నారు. ఈశాన్యంలో కనిపిస్తున్న ప్రగతి ఎన్డీయే ప్రభుత్వాల్లో జరిగిందేనన్నారు. "సెలా టన్నెల్ కోసం నేను 2019లో శంకుస్థాపన చేసినప్పుడు, చాలామంది దానిని ఒక ఎన్నికల గిమ్మిక్కుగా భావించారు. కానీ, ఐదేళ్లలో ఆ టన్నెల్‌ను పూర్తిచేసి మోదీ గ్యారంటీల అమలు ఎలా ఉంటుందో చూపించాం" అని మోదీ అన్నారు. కాగా, అసోం యుద్ధవీరుడు లచిత్ స్మృత్యర్థం జోర్హాట్‌లో తలపెట్టిన లచిత్ బర్పుకాన్ మైదాన్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు 2022లో అప్పటి రాష్ట్రపతి కోవింద్ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగానే 125 అడుగుల లచిత్ విగ్రహాన్ని మోదీ శనివారం ఆవిష్కరించారు.



'కజిరంగా'లో మోదీ సఫారీ

అసోం రాష్ట్రంలోని కజిరంగా నేషనల్ పార్క్, టైగర్ రిజర్వులను ప్రధాని మోదీ శనివారం సందర్శించారు. యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన ప్రాంతాన్ని ఆయన సందర్శించడం ఇదే తొలిసారి. రెండు గంటల సుదీర్ఘ పర్యటనలో ఏనుగు, జీపు సఫారీలను మోదీ ఆస్వాదించారు. ఇక్కడి కొహోరా రేంజ్‌లో ఉన్న మిహిముఖ్ ప్రాంతంలో ఆయన మొదట ఏనుగు సఫారీ చేశారు. అటవీ ప్రాంతంలో సంచరించడానికి అనువైన దుస్తులు (జాకెట్, టోపీ) ధరించిన ప్రధాని...నిపుణుడైన మావటి పర్యవేక్షణలో ప్రద్యుమ్న అనే ఏనుగుపై విహరించారు. మరో 16 ఏనుగుల పరివారం ఆయన్ను అనుసరించింది. ఈ సందర్భంగా లఖిమై, ప్రద్యుమ్న, ఫూల్‌మై ఏనుగులకు ఆయన స్వయంగా చెరుకు గడలు తినిపించారు. అనంతరం జీపు సఫారీ చేసిన మోదీ.. దఫ్లాంగ్ వాచ్‌టవర్ వద్ద కాసేపు ఆగి, అభయారణ్యంలోని దృశ్యాలను వీక్షించారు. ఈ పర్యటనలో భాగంగా మోదీ మహిళా ఫారెస్టు గార్డుల బృందం 'వన దుర్గా' సభ్యులతో ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. వన దుర్గా బృందం అంకితభావాన్ని ఆయన కొనియాడారు.

హిమాచల్ సంక్షోభంలో మరో మలుపు!

రిషికేశ్, మార్చి 9: కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్‌లో రాజకీయ సంక్షోభం మరో మలుపు తిరిగింది. ఆ రాష్ట్రానికి చెందిన 11 మంది ఎమ్మెల్యేలు శనివారం బీజేపీ పాలిత ఉత్తరాఖండ్ చేరుకున్నారు. వీరిలో ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముగ్గురు స్వతంత్రులు, ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరంతా ఓ ప్రత్యేక విమానంలో హరియాణాలోని పంచ్‌కుల నుంచి బయల్దేరి శుక్రవారం రాత్రి రిషికేశ్ చేరుకున్నారు. స్థానికంగా ఉన్న హోటల్ తాజ్‌లో బస చేశారు. సదరు ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.. గత నెలలో రాజ్యసభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి అభిషేక్ సింఘ్వీకి కాకుండా బీజేపీకి ఓటు వేశారు. కాంగ్రెస్‌కు తగినంత సంఖ్యాబలం ఉన్నప్పటికీ క్రాస్ ఓటింగ్ ఫలితంగా సింఘ్వీ ఆ ఎన్నికలో ఓటమి పాలయ్యారు. పార్టీ విప్‌ను ధిక్కరించినందుకు ఆ ఆరుగురు ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు వేశారు. స్పీకర్ నిర్ణయాన్ని వారు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. కాగా, ఎమ్మెల్యేలు ఉత్తరాఖండ్‌కు తరలి వెళ్లటంపై హిమాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ నేత శాంతిప్రసాద్ భట్ స్పందిస్తూ.. బీజేపీ రాజ్యాంగపరమైన తప్పిదాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో ఉన్న కేంద్ర సహాయమంత్రి బీఎల్ వర్మ మీడియాతో మాట్లాడుతూ, సుఖు ప్రభుత్వం త్వరలోనే కూలుతుందని వ్యాఖ్యానించారు. 68 సీట్ల హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీలో ప్రస్తుతం కాంగ్రెస్‌కు(ఆరుగురు అనర్హులను పక్కనపెడితే) 34 మంది ఎమ్మెల్యేలు ఉండగా బీజేపీ బలం 25 మంది ఎమ్మెల్యేలు.

13వేల అడుగుల ఎత్తులో... 2 వరుసల్లో!



న్యూఢిల్లీ, మార్చి 9: అరుణాచల్‌ప్రదేశ్‌లో నిర్మించిన సెలా టన్నెల్‌ను ప్రధాని మోదీ శనివారం ప్రారంభించారు. ప్రపంచంలోనే అతిపొడవైన 2 వరుసల టన్నెల్ ఇది. సముద్రమట్టానికి దాదాపు 13వేల అడుగుల ఎత్తులో నిర్మించిన ఈ టన్నెల్.. చైనా సరిహద్దుల్లోని తవాంగ్ ప్రాంతానికి ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లో అయినా అనుసంధానం కల్పించడమే లక్ష్యంగా నిర్మించారు. రూ.825 కోట్ల అంచనా వ్యయంతో 2019 ఫిబ్రవరిలో మోదీ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. కొవిడ్-19తోపాటు వివిధ కారణాలతో పనులు ఆలస్యమయ్యాయి. వ్యూహాత్మకంగా ఎంతో కీలకమైన సెలా టన్నెల్‌లో రెండు సొరంగాలు, 8.780 కిలోమీటర్ల అప్రోచ్ రోడ్డు ఉన్నాయి. సొరంగాలు, అప్రోచ్ రోడ్లు, లింక్ రోడ్లతో సహా ఈ ప్రాజెక్టు మొత్తం పొడవు సుమారు 12 కిలోమీటర్లు. రెండు సొరంగాల్లో మొదటిది 980 మీటర్ల పొడవైన సింగిల్ ట్యూబ్ సొరంగం కాగా, రెండోది అత్యవసర సర్వీసుల కోసం ఎస్కేప్ ట్యూబ్‌తో 1.5 కిలోమీటర్ల పొడవుతో ఉంటుంది. అసోంలోని తేజ్‌పూర్ నుంచి తవాంగ్‌ను కలిపే రహదారిపై ఈ టన్నెల్‌ను నిర్మించారు. ఈ టన్నెల్ అందుబాటులోకి రావడంతో ఇకపై ఏడాది పొడవునా చైనా సరిహద్దులకు భారత బలగాలను, ఆయుధ సామగ్రిని తరలించడానికి వీలవుతుంది. తవాంగ్ ప్రాంతానికి సామాజిక, ఆర్థిక శ్రేయస్సు కల్పించే కొత్త శకానికి సెలా టన్నెల్ నాంది పలుకుతుందని బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీఆర్‌వో) సీనియర్ అధికారి ఒకరు ఆశాభావం వ్యక్తం చేశారు. వాణిజ్యం, పర్యాటక రంగాల్లో ఉపాధి అవకాశాలు పెంచుతుందన్నారు. గతంలో సెలా పాస్‌కు వెళ్లే మార్గం సింగిల్ లేన్ కనెక్టివిటీతో ప్రమాదకరమైన మలుపులు ఉండటంతో భారీ వాహనాలు, కంటైనర్ ట్రక్కులు తవాంగ్ వ రకూ చేరుకోవడం కష్టమయ్యేదన్నారు. కాగా ఈ బృహత్తర ప్రాజెక్టును పూర్తి చేయడానికి 90లక్షలకు పైగా పని గంటలు పట్టింది. రోజూ సగటున 650 మంది సిబ్బంది, కార్మికులు ఐదేళ్లు పని చేశారు. దీని నిర్మాణంలో 71వేల టన్నుల సిమెంట్, 5 వేల టన్నుల స్టీల్, 800 టన్నుల పేలుడు పదార్థాలు వాడారు. గంటకు 80 కిలోమీటర్ల వేగంతో రోజుకు 3వేల కార్లు, 2వేల ట్రక్కులు ప్రయాణించడానికి వీలుగా ఈ సొరంగాన్ని సిద్ధం చేశారు. కాగా చైనా, భారత్ మధ్య దౌత్యపరమైన ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో సెలా పాస్‌ను ప్రారంభించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

అణు పరీక్షల దిశగా ప్రపంచం

» ఇప్పటికే సిద్ధంగా ఉన్న ఉత్తర కొరియా.. పాక్, ఇండియా అదేవైపు

ముంబై, మార్చి 9: 'ప్రపంచంలో అణ్వాయుధాలు కలిగిన దేశాలు వాటిని మరింత ఆధునికీకరించే దిశగా అడుగులు వేస్తున్నాయి. దీంతోపాటు అణు విస్ఫోటన పరీక్షకు సిద్ధమవుతున్నాయి. పాకిస్థాన్, భారత్ కూడా ఆ దిశగా ప్రయాణించే అవకాశాలు ఉన్నాయి' అని 'బులెటిన్ ఆఫ్ ది అటామిక్ సైంటిస్ట్స్' తాజా సంచిక పేర్కొంది. అణుభద్రతా నిపుణుడు, అణు వ్యవహారాలపై యూరోపియన్ పార్లమెంటు శాస్త్రీయ సలహాదారు ఫ్రాంకోయిస్ డియాజ్ మౌరిన్ ఈ సంచికలో ఒక నివేదికను ప్రచురించారు. 'అణ్వస్త్ర ప్రయోగాలను నిషేధిస్తూ అంతర్జాతీయ ఒప్పందం ఉన్నా అణ్వాయుధాల పరీక్ష అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. అణు సాయుధ సంపత్తి ఉన్న అమెరికా, రష్యా, చైనాల్లోని అణ్వాయుధ పరీక్షా కేంద్రాల్లో 2021తర్వాత నిర్మాణ కార్యక్రమాలు చురుగ్గా సాగుతున్నట్లు శాటిలైట్ చిత్రాలు స్పష్టం చేస్తున్నాయి. సమగ్ర పరీక్ష నిషేధ ఒప్పందం(సీటీబీటీ)పై సంతకాలు చేయని పాక్, ఇండియా ఆ దిశగా దృష్టిసారించాయి. ఈ దేశాలు 1998 మేలో చివరిసారిగా అణు పరీక్షలు నిర్వహించాయి. ఆ తర్వాత భారత్ అణు పరీక్షలపై మారటోరియం ప్రకటించింది. ఇది అనవసర, తొందరపాటు చర్యగా దేశంలోని పలువురు శాస్త్రవేత్తలు భావించారు. దీనిపై శాస్త్రవేత్తలు మీడియాతో మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితి తలెత్తితే మారటోరియాన్ని ఏక్షణంలోనైనా ఎత్తివేయవచ్చన్నారు. కాగా రష్యా, చైనా తమ అణుపరీక్ష కేంద్రాలు నోవాయా జెమ్లియా, లోప్ నూర్‌లలో భూగర్భ సొరంగాలను నిర్మిస్తున్నాయని నిపుణులు అనుమానిస్తున్నారు. రష్యా గతేడాది నవంబరులో సీటీబీటీ నుంచి వైదొలగింది. అమెరికా తన అణునిల్వల నిర్వహణ, పనితీరు నిర్ధారణ సామర్థ్యాలను మెరుగుపరచడానికి భూగర్భ అణు పరీక్షలు నిర్వహించాల్సిన అవసరంలేని దిశగా 'ది నేషనల్ న్యూక్లియర్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్' తన నెవాడా పరీక్షా కేంద్రాన్ని విస్తరిస్తోంది. ప్రత్యర్థులు అణు పరీక్షలను నిర్వహిస్తే 6నెలల్లో అణు పరీక్షలు నిర్వహించడానికి సిద్ధంగా ఉంది' అని నివేదిక పేర్కొంది. 21వ శతాబ్దంలో ఉత్తరకొరియా ఒక్కటే అణ్వాయుధ పరీక్షలు నిర్వహించింది. త మ నాయకుడు కిమ్ రాజకీయ నిర్ణయం తీసుకుంటే మరోసారి అణుపరీక్షలకు సిద్ధం గా ఉంది. అదే జర్నల్‌లో మరో నివేదిక ఇరాన్.. న్యూక్లియర్ క్లబ్‌లో చేరడానికి తగు సాంకేతిక సామర్థ్యం ఉందని చెప్పిందని పేర్కొంది. దక్షిణకొరియా, సౌదీఅరేబియాలు అణ్వాయుధాల తయారీ సత్తా తమకుందని ప్రకటించాయని నివేదిక గుర్తుచేసింది.



Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., printed at Aamoda Press, H.No.5-9-287/10 & 11, Plot No. 53 & 54, Prasanth Towers, Rajeev Gandhi Nagar, Moosapet, Kukatpally (Mandal), Kukatpally Municipality, Ranga Reddy District and Published at Plot No.76, Ashwini Layout, Huda Heights, Road No.70, Jubilee Hills, Hyderabad-500033. Editor: K. Srinivas. Fax No. 23558288, Phone No: 23558233 / 44 / 55, Regd. No.H/HD 674, RNI No.44903 / 86. Managing Director: Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.

అమ్మ ఎప్పటికీ నాతోనే ఉండాలి

- సాయిధరమ్ తేజ్

"హీరోగా కెరీర్ ప్రారంభించినప్పటి నుంచి మా అమ్మపేరు మీద ఓ నిర్మాణ సంస్థను ప్రారంభించాలని ఉండేది. అందుకే అమ్మ పేరు మీద విజయదుర్గ ప్రొడక్షన్స్ ప్రారంభించాను. మా అమ్మ ఎప్పుడూ నాతోనే ఉండాలి. ఇక నుంచి నా పేరును సాయి దుర్గ తేజ్‌గా మార్చుకుంటున్నాను" అని చెప్పారు సాయిధరమ్ తేజ్. ఆయన ప్రధాన పాత్రలో నటించిన మ్యూజికల్ షార్ట్ ఫీచర్ ఫిల్మ్ 'సత్య'. కలర్స్ స్వాతి ఇందులో సాయి దుర్గ తేజ్ భార్యగా నటించారు. ఈ మ్యూజికల్ షార్ట్ ఫీచర్‌ను దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంతో కలిసి సాయి దుర్గ తేజ్ సొంత సంస్థ విజయ దుర్గ ప్రొడక్షన్స్ సంస్థ



నిర్మించింది. హర్షిత్ రెడ్డి, హన్షిత నిర్మాతలు. కాగా, శుక్రవారం మహిళా దినోత్సం సందర్భంగా ఈ చిత్రం ప్రత్యేక షోను మీడియాకు ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ" ఈ సొసైటీకి తన వంతుగా ఏమైనా చేయాలని నిత్యం తపన పడతారు సాయిదుర్గ తేజ్. ఆయనతో పాటు ఈ సినిమా టీమ్ అంతా సమాజానికి తమ వంతు ఏమైనా చేయాలని చేసిన సినిమా ఇది" అని అన్నారు. దర్శకుడు నవీన్ విజయకృష్ణ మాట్లాడుతూ "సోల్జర్ పాయింట్ ఆఫ్ వ్యూలో ఈ షార్ట్ ఫీచర్ ను చెప్పాలనేది హర్షిత్ ఐడియా. ఆ ఐడియా నచ్చి నేను, సాయి జాయిన్ అయ్యాం. ఇండియాలో ఎంతో గొప్ప మహిళలు వున్నారు. అలాంటి వాళ్ల గురించి అందరికీ తెలియాలి" అని అన్నారు. హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ "శ్రుతిరంజని అందించిన సాంగ్, ఈ షార్ట్ ఫీచర్‌కు ప్రేరణగా నిలిచింది" అని అన్నారు. సింగర్ శ్రుతిరంజని ఈ చిత్రంలోని 'సౌల్ ఆఫ్ సత్య' పాటకు మ్యూజిక్, లిరిక్స్ అందించి పాడారు. ఇప్పటి వరకు దాదాపు 25 ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ఈ చిత్రం ప్రదర్శితమై, ఎన్నో అవార్డుల్ని గెలుచుకుంది.

లాల్ సలామ్

వైఫల్యానికి కారణం అదే!




సూపర్ స్టార్ రజనీకాంత్ అతిథి పాత్రలో మెరిసిన చిత్రం 'లాల్ సలామ్'. విష్ణు విశాల్, విక్రాంత్ ప్రధాన పాత్రల్లో నటించారు. రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్య రజనీకాంత్ దీనిని తెరకెక్కించారు. ఫిబ్రవరి 9న విడుదలైన ఈ చిత్రం అంచనాలను అందుకోవటంలో విఫలమై, బాక్సాఫీస్ దగ్గర చతికిలపడింది. ఈ చిత్రంపై వస్తోన్న విమర్శలపై డైరెక్టర్ ఐశ్వర్య స్పందించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఆకట్టులేకపోవడానికి గల కారణాలను ఓ యూట్యూబ్ చానల్ ఇంటర్వ్యూలో వెల్లడించారు. "మొదట రజనీకాంత్ పోషించిన మొయినుద్దీన్ భాయ్ పాత్ర నిడివి పది నిమిషాలు మాత్రమే. కానీ అభిమానులు ఆయన పాత్ర నుంచి మరింత ఆశిస్తారని, ఆ పాత్రను మరింత పొడిగించాం. దీంతో సినిమా కథాంశం అదుపు తప్పింది. సినిమా రిలీజ్‌కు రెండు రోజుల ముందు ఎడిటింగ్‌లో ఎన్నో మార్పు చేర్పులు చేశాం. అది సత్ఫలితాన్ని ఇవ్వలేదు. స్క్రిప్ట్ పూర్తయిన తర్వాత ఇందులో జత చేసిన కమర్షియల్ ఎలిమెంట్స్, సినిమా కంటెంట్‌ను డామినేట్ చేశాయి. ఈ చిత్రం విఫలమైనా, ఓ ఫిల్మ్ మేకర్‌గా ఎంతో సంతృప్తినిచ్చింది. ఈ చిత్రం ద్వారా కెరీర్‌కు ఉపయోగపడే ఎన్నో అంశాలు నేర్చుకున్నాను. వాస్తవ సంఘటనల నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలోని స్క్రీన్‌ప్లే మొదటి భాగం నాన్ లీనియర్‌గా, రెండవ భాగం లీనియర్‌గా సాగడం కూడా ప్రేక్షకులను గందరగోళానికి గురిచేసింది" అని పేర్కొంది.

బాలీవుడ్‌లో సీక్వెల్స్‌దే జోరు

సీక్వెల్స్‌తో బాలీవుడ్ సక్సెస్ రుచి చూస్తోంది అగ్రహీరోల సినిమాలు సైతం బాక్సాఫీసు దగ్గర బోల్తా పడుతున్న తరుణంలో కొనసాగింపు చిత్రాలు మాత్రం జోరు చూపిస్తున్నాయి. హిట్ చిత్రాలకు సీక్వెల్స్ తెరకెక్కించేందుకు దర్శక నిర్మాతలు ఉత్సాహం చూపుతున్నారు. దీంతో ప్రస్తుతం బాలీవుడ్‌లో పెద్ద సంఖ్యలో సీక్వెల్స్ తయారవుతున్నాయి.










సీక్వెల్‌తో అక్షయ్‌కు సక్సెస్

వరుస పరాజయాలతో సతమతమవుతున్న అక్షయ్ కుమార్ సీక్వెల్ చిత్రంతో సక్సెస్ బాటపట్టారు. గతేడాది వచ్చిన 'ఓ మై గాడ్ 2' చిత్రం తొలి వారం ప్రపంచ వ్యాప్తంగా రూ. 100 కోట్ల వసూళ్లను సాధించింది. 2012లో వచ్చిన 'ఓ మై గాడ్' చిత్రానికి ఇది సీక్వెల్. ఈ సక్సెస్‌తో ఆయన మరికొన్ని సీక్వెల్ చిత్రాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. అక్షయ్‌కుమార్, రితేష్ దేశ్‌ముఖ్ ప్రధాన పాత్రధారులుగా వచ్చిన 'హౌస్‌ఫుల్' సిరీస్ చిత్రాలు బాలీవుడ్‌లో మంచి విజయాన్ని అందుకున్నాయి. ఈ ఫ్రాంచైజీలో ఐదో సినిమాగా 'హౌస్‌ఫుల్ 5' రాబోతోంది. ఐదు భాగాలుగా తెరకెక్కుతోన్న తొలి భారతీయ చిత్రం ఇదే. దీపావళికి ఈ చిత్రం విడుదలవనుంది. తరుణ్ దర్శకత్వంలో సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. 'బచ్చన్‌పాండే' చిత్రంలో అక్షయ్‌కుమార్, అర్షద్ వార్సీ కలసి వినోదం పంచారు. ఇప్పుడు మరోసారి వీరిద్దరి కాంబినేషన్ సెట్టయింది. 'జాలీ ఎల్‌ఎల్‌బీ' తర్వాత ఈ ఫ్రాంచైజీలో మూడో చిత్రం తెరకెక్కబోతోంది. ఇది వచ్చే ఏడాది సెట్స్‌పైకి వెళ్లనుంది. సుభాష్ కపూర్ దర్శకత్వంలో స్టార్ స్టూడియోస్ నిర్మిస్తోంది. అక్షయ్‌కుమార్, సునీల్‌శెట్టి హీరోలుగా నటించిన 'ధడకన్' చిత్రానికి 23 ఏళ్ల తర్వాత సీక్వెల్ రాబోతోంది. దర్శకుడు ధర్మేష్ దర్శన్ ఈ విషయాన్ని తెలిపారు. ఇందులో నటీనటులు ఎవరనేది ప్రకటించాల్సి ఉంది. వెల్‌కమ్ ఫ్రాంచైజీలో మూడో చిత్రం తెరకెక్కుతోంది. దీనికి 'వెల్‌కమ్ టూ ది జంగిల్' అనే టైటిల్ ఖరారైంది. ఈ ఏడాది క్రిస్మస్‌కు విడుదలవుతోంది. అక్షయ్‌కుమార్, సంజయ్‌దత్, అర్షద్‌వార్సీ, జాక్వెలిన్ ఫెర్నాండేజ్, దిశా పటానీ, సునీల్ శెట్టి ప్రధాన తారాగణం.

ఖల్‌నాయక్ ఎవరు?

సంజయ్‌దత్‌కు హీరోగా ఎప్పటికీ గుర్తుండిపోయే చిత్రం 'ఖల్‌నాయక్'. ఈ సినిమా విడుదలై 30 ఏళ్లు దాటింది. 'ఖల్‌నాయక్' సీక్వెల్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సీక్వెల్‌లో హీరోగా పలువురు బాలీవుడ్ యాక్టర్ల పేర్లు మీడియాలో వినిపిస్తుండడంపై దర్శకుడు సుభాష్ ఘాయ్ స్పందించారు. మూడేళ్లుగా 'ఖల్‌నాయక్ 2' స్క్రిప్ట్ మీద పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. కథ ఓ కొలిక్కి వచ్చాక హీరో ఎవరనేది నిర్ణయిస్తామని చెప్పారు.



సెట్స్‌పైకి భులయ్యా

కార్తిక్ ఆర్యన్ అభిమానులందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'భూల్ భులయ్యా 3'. ఇంతకు ముందు వచ్చిన 'భూల్ భులయ్యా 2' బాక్సాఫీసు దగ్గర రూ. 200 కోట్లకు పైబడి వసూళ్లను సాధించింది. కరోనా తర్వాత సరైన వసూళ్ల లేక నీరసించిన బాలీవుడ్ చిత్ర పరిశ్రమకు ఈ విజయం కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. చిత్ర దర్శకుడు అనీజ్ బజ్మీ ఈ చిత్రానికి మూడో భాగం ప్రకటించారు. ఈ వారంలోనే ఈ చిత్రం సెట్స్‌పైకి వెళ్లనుంది. అనురాగ్ బసు దర్శకత్వంలో కార్తీక్ కథానాయకుడిగా 'ఆషికి 3' చిత్రం కూడా సెట్స్‌పైకి వెళ్లాల్సి ఉంది. అయితే టీ సిరీస్ సంస్థ ఈ ప్రాజెక్ట్‌ను ప్రస్తుతానికి పక్కనపెట్టినట్లు తెలిపింది.







వార్ 2, వార్ 3

హృతిక్‌రోషన్, టైగర్‌ష్రాఫ్ కథానాయకులుగా తెరకెక్కిన 'వార్' చిత్రం మంచి వసూళ్లను రాబట్టింది. హృతిక్, ఎన్టీఆర్ హీరోలుగా ఈ చిత్రానికి సీక్వెల్ తెరకెక్కుతోంది. అయాన్ ముఖర్జీ దర్శకుడు. 2025లో ప్రేక్షకుల ముందుకురానుంది. అలాగే ఎన్టీఆర్ హీరోగా ఈ ఫ్రాంచైజీలో మరిన్ని సినిమాలు చేసే అవకాశం ఉన్నట్లు యశ్‌రాజ్ ఫిల్మ్స్ ప్రకటించింది. అలాగే హృతిక్‌రోషన్ హీరోగా 'క్రిష్' ఫ్రాంచైజీలో వచ్చిన చిత్రాలు అన్నీ సూపర్‌హిట్ అయ్యాయి. త్వరలోనే ఈ ఫ్రాంచైజీలో నాలుగో చిత్రం రాబోతోంది. 'క్రిష్ 4' ప్రీ ప్రొడక్షన్ పనులు ఈ ఏడాది ప్రారంభం కానున్నాయి.

భయపెట్టే తుంబాద్

విమర్శకులను సైతం మెప్పించిన మైథలాజికల్ హారర్ చిత్రం 'తుంబాద్'. 2018లో విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంది. ఆ తర్వాత పలు భాషల్లో డబ్ అయ్యి మంచి వసూళ్లను సాధించింది. త్వరలోనే ఈ చిత్రానికి సీక్వెల్ తెరకెక్కిస్తామని హీరో, నిర్మాత సోహుమ్ షా ప్రకటించారు.

మరోసారి స్త్రీ రాక

చందేరి గ్రామస్తులను భయపెట్టడానికి 'స్త్రీ' మరోసారి వస్తోంది. శ్రద్ధాకపూర్, రాజ్‌కుమార్ రావు జంటగా ఈ చిత్రానికి సీక్వెల్ తెరకెక్కుతోంది. ఈ సస్పెన్స్ థ్రిల్లర్‌కు అమర్ కౌశిక్ దర్శకత్వం వహిస్తున్నారు. దినేశ్ విజన్ నిర్మాత. ఆగస్టులో 'స్త్రీ 2' చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది.

కిక్ 2తో హిట్ దక్కేనా

బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్ నటించిన 'కిక్' చిత్రం ఎంత పెద్ద హిట్టో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రస్తుతం వరుస ఫ్లాప్‌లతో సతమతమవుతున్న సల్మాన్ దృష్టి ఈ చిత్రం సీక్వెల్‌పై పడింది. 'కిక్ 2' చిత్రం స్క్రిప్ట్ వర్క్ జరుగుతోందని ఇటీవలే దర్శకుడు సాజిద్ నడియాడ్‌వాలా చెప్పారు. సెట్స్‌పైకి వెళ్లేందుకు ఇంకొంచెం సమయం పడుతుందని అన్నారు.

'ఇష్క్ విష్క్'కు కొనసాగింపు

షాహిద్‌కపూర్, అమృతరావు జంటగా నటించిన రొమాంటిక్ కామెడీ 'ఇష్క్‌విష్క్' చిత్రానికి సీక్వెల్ తెరకెక్కుతోంది. రాజేశ్ రోషన్ కూతురు, హృతిక్ రోషన్ సోదరి పష్మినా రోషన్ 'ఇష్క్ విష్క్ 2' చిత్రంతో వెండితెరకు హీరోయిన్‌గా పరిచయమవుతున్నారు. ఈ ఏడాదే ప్రేక్షకుల ముందుకు రానుంది. జిబ్రాన్‌ఖాన్ ఈ చిత్రంలో కథానాయకుడు. నిపున్ ధర్మాధికారి దర్శకుడు.

కొత్త డాన్ వస్తున్నాడు

అమితాబ్ బచ్చన్, షారూఖ్‌ఖాన్ 'డాన్' చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించారు. ఇప్పుడు వారి స్థానంలో రణ్‌వీర్‌సింగ్ డాన్‌గా రాబోతున్నారు. ఫర్హాన్ అక్తర్ దర్శకత్వంలో 'డాన్ 3' చిత్రం తెరకెక్కుతోంది. షారూఖ్‌ఖాన్ స్థానంలో రణ్‌వీర్‌సింగ్ హీరోగా నటిస్తున్నారు. 2025లో ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్తుందని ఫర్హాన్ తెలిపారు.

వచ్చే ఏడాది దృశ్యం 3

'దృశ్యం', 'దృశ్యం 2' చిత్రాలు ఒరిజినల్‌తో పాటు రీమేక్‌లూ ఘన విజయం అందుకున్నాయి. ఇప్పుడు ఈ చిత్రానికి మూడో భాగం తెరకెక్కుతోంది. మలయాళంతో పాటు హిందీలోనూ ఏకకాలంలో తెరకెక్కించనున్నారు. మలయాళంలో మమ్ముట్టి, హిందీలో అజయ్‌దేవగణ్ కథానాయకులుగా జీతూ జోసెఫ్ తెరకెక్కిస్తున్నారు. వచ్చే ఏడాది ఈ చిత్రం సెట్స్‌పైకి వెళ్లనుంది.



ఫామ్‌లోకి సన్నీ

బాలీవుడ్‌లో మరో సీనియర్ హీరో సన్నీ డియోల్ కూడా గతేడాది ఏడాది సీక్వెల్‌తో సక్సెస్ అయ్యారు. ఆయన హీరోగా రూపొందిన 'గదర్ 2' చిత్రం సూపర్ హిట్ చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. హీరోగా ఆయన తిరిగి ఫామ్‌లోకి వచ్చారు. 2001లో వచ్చిన 'గదర్' చిత్రానికి ఇది కొనసాగింపు. అప్పట్లో ఈ సినిమా సంచలన విజయాన్ని అందుకొంది. వసూళ్లలో పాత రికార్డులను చెరిపేసింది. ఇప్పుడు ఆయన మరో సీక్వెల్‌కు శ్రీకారం చుట్టారు. 2007లో ఆయన హీరోగా వచ్చిన 'అప్నే'కు సీక్వెల్ ప్రకటించారు. 'గదర్' దర్శకుడు అనిల్ శర్మ 'బోర్డర్' సినిమాకు సీక్వెల్ తెరకెక్కించనున్నారు. 'యమ్లా పాగ్లా దీవానా', 'మా తుఝే సలామ్', చిత్రాలకు కూడా సన్నీ సీక్వెల్స్ ప్రకటించారు.



మూడు సార్లు మారిన సినిమా టైటిల్




సెన్సార్ అభ్యంతరంతో సినిమా పేర్లు మారిన సందర్భాలు తెలుగు చిత్ర పరిశ్రమలో చాలా ఉన్నాయి. అయితే దేశంలో విధించిన అత్యయిక పరిస్థితి కారణంగా ఓ సినిమా టైటిల్ మూడు సార్లు మారిన వైనం ఎప్పుడైనా విన్నారా.. వినకపోతే ఇది చదవండి. భారతదేశంలో 1975 జూన్ 25 అర్ధరాత్రి... దేశభద్రతకు ముప్పు వాటిల్లుతుందనే భయంతో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించారు. దీని ప్రభావం మిగిలిన అన్ని పరిశ్రమలతో పాటు చలనచిత్ర పరిశ్రమ మీద కూడా పడింది. ఎమర్జెన్సీ ప్రభావం చిత్రపరిశ్రమ అనేక ఆటుపోట్లకు గురైంది. ముఖ్యంగా సెన్సార్ నిబంధనలు మరింత కఠినం కావడం, కొత్త నిబంధనలు రావడంతో చాలా మంది నిర్మాతలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సెన్సార్ ఆదేశాల మేరకు కొంత మంది నిర్మాతలు తమ చిత్రాల కథలు, టైటిల్స్ అప్పటికప్పుడు మార్చుకోవాల్సి వచ్చింది. ఇలా సెన్సార్ నిబంధనల మార్పు కారణంగా పద్మాలయా బేనర్ పై సూపర్ స్టార్ కృష్ణ నిర్మించిన చిత్రానికి రెండుసార్లు టైటిల్ మార్చాల్సి వచ్చింది. అంతే కాదు కథాపరంగా కూడా మార్పులు చేయక తప్పని పరిస్థితి ఎదురైంది. ఈ సినిమాకు మొదట పెట్టిన టైటిల్ 'రామరాజ్యంలో రక్తపాతం' అయితే సెన్సార్ అభ్యంతరం చెబుతుందేమోనసే అనుమానంతో టైటిల్‌లో స్వల్ప మార్పు చేసి 'రామరాజ్యంలో రక్తపాతమా' అని మార్చారు. 1976 జూన్ 25న ఈ సినిమాను విడుదల చేయాలని నిర్ణయించుకొని పోస్టర్స్ ఇతర పబ్లిసిటీ మెటీరియల్ థియేటర్లకు పంపించారు. అయితే జూన్ 24 సెన్సార్ బోర్డు టైటిల్ పై అభ్యంతరం తెలిపింది. 'రామరాజ్యంలో రక్తపాశం' గా మార్చాలని ఆదేశించింది. సినిమా విడుదల కావడానికి 24 గంటల వ్యవధి మాత్రమే ఉంది. అంత తక్కువ సమయంలో పేరు మార్చడం అసాధ్యమే. అయితే ప్రింట్లు ఇంకా పంపించకపోవడంతో యుద్ధ ప్రాతిపదికన టైటిల్ మార్చి రాత్రికి రాత్రి అన్ని కేంద్రాలకు పంపించారు. ఎటువంటి ఆలస్యం లేకుండా మారిన టైటిల్‌తో మార్నింగ్ షో పడింది. పోస్టర్స్‌లో రక్తపాతమా అని ఉన్నచోట రక్తపాశం అనే స్టిక్కర్ అంటించారు. ఇదంతా చూసిన పరిశ్రమ వర్గాలు, ప్రేక్షకులు కృష్ణ కృష్ణే అని ప్రశంసించారు.


ప్రయోగాత్మక ఈవెంట్స్‌కు వేదికగా.. శ్రేయాస్ లైవ్



దేశవ్యాప్తంగా సినిమా ఈవెంట్స్‌ను, ప్రమోషన్స్‌ను నిర్వహించే ప్రముఖ మీడియా సంస్థల్లో శ్రేయాస్ గ్రూప్ మొదటి స్థానంలో ఉంది. ఎంటర్టైన్‌మెంట్ రంగంలో 13 ఏళ్లను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న శ్రేయాస్ గ్రూప్ మరో అడుగు ముందుకేసి తన సంస్థ కార్యకలాపాలను విస్తరించనుంది. బిగ్ బాష్ ఎంటర్టైన్‌మెంట్‌తో కలసి 'శ్రేయాస్ లైవ్' అనే ప్లాట్‌ఫామ్‌ను లాంచ్ చేసి, ఇకపై ప్రయోగాత్మక లైవ్ అండ్ ఎంటర్టైన్‌మెంట్ ఈవెంట్లను కూడా నిర్వహించడానికి సిద్ధమైంది." శ్రేయాస్ లైవ్ ద్వారా లైవ్ ఎంటర్టైన్‌మెంట్ ఈవెంట్లను కొత్త పుంతలు తొక్కించబోతున్నాం. ప్రేక్షకులను అలరించడానికి దేశంలోని కొన్ని ప్రముఖ నగరాలను ఎంచుకుని, వాటిలో కనీసం 50 లైవ్ ఈవెంట్లను నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నాం. అలానే పేరుమోసిన కళాకారులతో వరల్డ్ టూర్లు, మ్యూజిక్ ఫెస్టివల్స్‌ను కూడా ప్లాన్ చేస్తున్నాం. ఇందులో భాగంగా మా మొదటి లైవ్ కన్సర్ట్ మార్చి 24న ప్రఖ్యాత గాయకుడు సుఖ్వీందర్ సింగ్‌తో హైదరాబాద్‌లో మీ ముందుకు రాబోతోంది" అని లాంచ్ ఈవెంట్‌లో శ్రేయాస్ గ్రూప్ ప్రకటించింది.







ఈ వారమే విడుదల

ఈ ఆదివారం నుంచి వచ్చే శనివారంలోగా విడుదలవుతున్న సినిమాలు, వెబ్‌సిరీస్‌ల వివరాలు

ఓటీటీ వేదిక	సినిమా/సిరీస్	విడుదల తేదీ
నెట్‌ఫ్లిక్స్		
టూ కిల్ ఏ టైగర్	హిందీ చిత్రం	మార్చి 10
యంగ్ రాయల్స్	హిందీ వెర్షన్	మార్చి 11
జీసస్ రెవల్యూషన్	హిందీ వెర్షన్	మార్చి 12
24 హావర్స్ విత్ గాస్పర్	హాలీవుడ్ మూవీ	మార్చి 14
లాల్‌సలామ్	తమిళ చిత్రం	మార్చి 15
మర్డర్ ముబారక్	హిందీ చిత్రం	మార్చి 15
అమెజాన్ ప్రైమ్		
బిగ్‌గర్ల్స్ డోంట్ క్రై	హిందీ సిరీస్	మార్చి 14
డిస్నీ ప్లస్ హాట్‌స్టార్		
ఆస్కార్స్ 2024	అవార్డుల వేడుక	మార్చి 11
లవర్	తమిళ చిత్రం	మార్చి 15
సేవ్ ది టైగర్స్	తెలుగు సిరీస్	మార్చి 15
సోనీ లివ్		
భ్రమయుగం	మలయాళ చిత్రం	మార్చి 15
లయన్స్ గేట్ ప్లే		
నో వే అప్	తెలుగు వెర్షన్	మార్చి 15
జియో సినిమా		
హను-మాన్	హిందీ వెర్షన్	మార్చి 16

ఆంధ్రజ్యోతి
దిక్సూచి
diksuchi@andhrajyothy.com
హైదరాబాద్ ● ఆదివారం 10 మార్చి 2024



పిలానీలోని బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్(బిట్స్)- హయ్యర్ డిగ్రీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. హైదరాబాద్, గోవా, పిలానీ క్యాంపస్‌లలో ఎంఈ ప్రోగ్రామ్‌లు; గోవా మినహా అన్ని క్యాంపస్‌లలో ఎంఫార్మసీ ప్రోగ్రామ్‌లు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. ఏడాదికి రెండు చొప్పున నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. బిట్స్ హెచ్‌డీ అడ్మిషన్ టెస్ట్ ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు. ప్రోగ్రామ్‌ను అనుసరించి గేట్/జీప్యాట్ వ్యాలిడ్ స్కోర్ ఉన్నవారు అడ్మిషన్ టెస్ట్ రాయనవసరం లేదు. ఈ రెండు కేటగిరీలవారికి సమానంగా సీట్లు కేటాయించారు. రెంటికీ కటాఫ్ స్కోర్ వివరాలను అడ్మిషన్ కమిటీ ప్రకటిస్తుంది.

బిట్స్ పిలానీలో హయ్యర్ డిగ్రీ

ఎంఈ విభాగాలు: బయోటెక్నాలజీ, కెమికల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్(ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్, స్ట్రక్చరల్ ఇంజనీరింగ్, ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీరింగ్), కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, డిజైన్ ఇంజనీరింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్, మాన్యుఫాక్చరింగ్ సిస్టమ్స్, మెకానికల్ ఇంజనీరింగ్, మైక్రో ఎలక్ట్రానిక్స్, సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్

ఎంఫార్మసీ విభాగాలు: ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ, ఫార్మాస్యూటిక్స్, ఫార్మకాలజీ

అర్హత వివరాలు: ఎంఈ, ఎంఫార్మసీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి సంబంధిత ఇంజనీరింగ్/ఫార్మసీ విభాగాల్లో ప్రథమ శ్రేణి మార్కులతో ఇంటిగ్రేటెడ్ ఫస్ట్ డిగ్రీ ఆఫ్ బిట్స్ లేదా తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి. పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.

ఎంపిక: ఎంఈ(సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్ మినహా), ఎంఫార్మసీ సీట్లను బిట్స్ హెచ్‌డీ అడ్మిషన్ టెస్ట్ లేదా గేట్/జీప్యాట్ వ్యాలిడ్ స్కోర్ ఆధారంగా భర్తీ చేస్తారు. గేట్ 2024/2023/2022, జీప్యాట్ 2024/2023/2022 స్కోర్లను పరిగణనలోకి తీసుకొంటారు. ఎంఈ(సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్) సీట్లను పూర్తిగా బిట్స్ హెచ్‌డీ అడ్మిషన్ టెస్ట్ స్కోర్ ఆధారంగా భర్తీ చేస్తారు.

బిట్స్ హెచ్‌డీ అడ్మిషన్ టెస్ట్: దీనిని ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తారు. ఇందులో రెండు టెస్ట్‌లు ఉంటాయి. మొదటి టెస్ట్‌ను అభ్యర్థులందరూ తప్పనిసరిగా రాయాలి. రెండో టెస్ట్ అభ్యర్థి ఎంచుకున్న స్ట్రీమ్ మేరకు ఉంటుంది. ఒక్కో ప్రశ్నకు మూడు మార్కులు కేటాయించారు. సమాధానాన్ని తప్పుగా గుర్తిస్తే ఒక మార్కు కోత విధిస్తారు. ప్రశ్నపత్రం ఆంగ్ల మాధ్యమంలో ఉంటుంది.

మొదటి టెస్ట్: పరీక్ష సమయం 45 నిమిషాలు. ఇందులో మొత్తం 30 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. కోర్ మేథమెటిక్స్, ఇంగ్లీష్ లాంగ్వేజ్ స్కిల్స్ అండ్ రీజనింగ్ అంశాల నుంచి ఒక్కోదానిలో 15 ప్రశ్నలు అడుగుతారు.

రెండో టెస్ట్: పరీక్ష సమయం 105 నిమిషాలు. ఇందులో మొత్తం 70 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. ఎంఈ (సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్), ఎంఈ(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్) ప్రోగ్రామ్‌లకు నిర్వహించే ఎగ్జామ్‌లో 50 ప్రశ్నలు ఇస్తారు. పరీక్ష సమయం గంట. విభాగాలకు నిర్దేశించిన సిలబస్‌ను వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

ఫైనాన్షియల్ అసిస్టెన్స్: గేట్/జీప్యాట్ వ్యాలిడ్ స్కోర్ ద్వారా అడ్మిషన్ పొందిన అభ్యర్థులకు నెలకు రూ.13,400లు చొప్పున ట్యూషన్ ఫీజులో రాయితీ ఇస్తారు. బిట్స్ అడ్మిషన్ టెస్ట్ ద్వారా ప్రవేశాలు పొందిన అభ్యర్థులకు నెలకు రూ.13,400ల స్టయిపెండ్ ఇస్తారు. అభ్యర్థులందరూ వారానికి ఎనిమిది నుంచి పది గంటలసేపు అకడమిక్ వర్క్ చేయాల్సి ఉంటుంది.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** బిట్స్ హెచ్‌డీ అడ్మిషన్ టెస్ట్ రాసేవారికి రూ.3,400; గేట్/జీప్యాట్ వ్యాలిడ్ స్కోర్ ఉన్నవారికి రూ.1000
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఏప్రిల్ 19
- **ఆన్‌లైన్ దరఖాస్తులో కరెక్షన్స్:** ఏప్రిల్ 22 నుంచి 23 వరకు
- **బిట్స్ హెచ్‌డీ టెస్ట్ సెంటర్ అలాట్‌మెంట్:** ఏప్రిల్ 27
- **స్లాట్ అండ్ డేట్ బుకింగ్:** ఏప్రిల్ 29 నుంచి మే 2 వరకు
- **హాల్‌టికెట్స్ డౌన్‌లోడింగ్:** మే 16 నుంచి
- **పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం
- **బిట్స్ హెచ్‌డీ ఆన్‌లైన్ టెస్ట్:** మే 19, 24
- **ఎంపికైన అభ్యర్థుల లిస్ట్ విడుదల:** జూన్ 7
- **అడ్మిషన్ ఫీజు చెల్లించేందుకు చివరి తేదీ:** జూలై 13
- **అభ్యర్థుల రిపోర్టింగ్ తేదీ:** జూలై 29
- **ఓరియంటేషన్ ప్రోగ్రామ్:** జూలై 31
- **కోర్సు వర్క్ రిజిస్ట్రేషన్:** ఆగస్టు 1
- **తరగతులు ప్రారంభం:** ఆగస్టు 2 నుంచి
- **వెబ్‌సైట్:** www.bitsadmission.com/hd

యోగాలో ఫౌండేషన్ కోర్సు



భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా (ఎండీఎన్‌ఐవై)- 'ఫౌండేషన్ కోర్స్ ఇన్ యోగా సైన్స్ ఫర్ వెల్‌నెస్(ఎఫ్‌సీవైఎస్‌సీడబ్ల్యూ)'లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సు వ్యవధి రెండు నెలలు. ఇది వీకెండ్ కోర్సు. దీనిని ఆఫ్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. ఏప్రిల్ 6 నుంచి తరగతులు ప్రారంభమౌతాయి. వారాంతాల్లో ఉదయం ఏడు గంటల నుంచి పది గంటల వరకు శిక్షణ తరగతులు ఉంటాయి. మొత్తం 60 సీట్లు ఉన్నాయి. కనీసం పదిహేనేళ్లు నిండిన అభ్యర్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు.

ముఖ్య సమాచారం

- **కోర్సు ఫీజు:** రూ.2,500
- **రిజిస్ట్రేషన్ ఫీజు:** రూ.250
- **సర్టిఫికేషన్ ఫీజు:** రూ.250
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 26
- **శిక్షణ వేదిక:** మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా(ఎండీఎన్‌ఐవై), 68, అశోక్ రోడ్, న్యూఢిల్లీ-110001
- **వెబ్‌సైట్:** www.yogamdniy.nic.in

ఏసీఎస్ఐఆర్‌లో పీజీ, పీహెచ్‌డీ



అకాడమీ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇన్నోవేటివ్ రీసెర్చ్(ఏసీఎస్ఐఆర్)- ఎంటెక్, పీహెచ్‌డీ, ఇంటిగ్రేటెడ్ ఎంటెక్-పీహెచ్‌డీ(ఐడీడీపీ) ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. పీహెచ్‌డీలో సైన్సెస్, ఇంజనీరింగ్, మెడికల్ రీసెర్చ్ విభాగాలు ఎంచుకోవచ్చు. సంస్థ నిబంధనల ప్రకారం సీఎస్ఐఆర్ డిపార్ట్‌మెంట్‌లలో పనిచేస్తున్న ప్రాజెక్ట్ అసిస్టెంట్‌లు, సీనియర్ రీసెర్చ్ ఫెలోలు, గ్రూప్ 4 సైంటిస్ట్‌లు, గ్రూప్ 3 టెక్నికల్ స్టాఫ్ కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రోగ్రామ్‌లకు నిర్దేశించిన ప్రకారం అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ/ఎంట్రెన్స్ టెస్ట్ ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు.


అర్హత: పీహెచ్‌డీలో సైన్స్ విభాగాలకు సంబంధిత స్పెషలైజేషన్‌తో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఇంజనీరింగ్ విభాగాలకు నాలుగేళ్ల బీఈ/బీటెక్/బీఎస్‌తోపాటు ఎంఈ/ఎంటెక్; అయిదేళ్ల వ్యవధిగల ఇంటిగ్రేటెడ్ ఎంటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. మెడికల్ రీసెర్చ్ విభాగానికి డీఎం/ఎంసీహెచ్/ఎండీ/ఎంఎస్/మాస్టర్స్ డిగ్రీ ఇన్ సైన్స్/ఎంబీబీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి. ఇంటిగ్రేటెడ్ ఎంటెక్-పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నాలుగేళ్ల వ్యవధిగల బీఈ/బీటెక్/బీఎస్ ఉత్తీర్ణులు అప్లయ్ చేసుకోవచ్చు. ఎంటెక్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి సంబంధిత డిగ్రీ కోర్సు పూర్తిచేసి ఉండాలి.

- పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లకు నిర్దేశించిన ప్రకారం సీఎస్ఐఆర్/యూజీసీ/డీబీటీ/డీఎస్‌టీ నుంచి జేఆర్ఎఫ్/ఎస్ఆర్ఎఫ్ లేదా ఇన్‌స్పయిర్ ఫెలోషిప్/ఆర్‌జీఎన్ఎఫ్/గేట్ స్కోర్ ఉండాలి. ఇటువంటి నేషనల్ ఫెలోషిప్ అర్హత లేనివారు ఇన్‌స్టిట్యూషనల్ ఫెలోషిప్(డీఎస్‌టీ-బీఎస్ఐపీ/డీఎస్‌టీ-ఐఏఎస్ఎస్‌టీ/డబ్ల్యూఐఐ/టీఐజీఎస్/టీసీజీ-సీఆర్ఈఎస్‌టీ)కోసం అప్లయ్ చేసుకోవచ్చు.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు: జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూసీ అభ్యర్థులకు రూ.1000; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.500
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 30
- ఇంటర్వ్యూ/టెస్ట్ తేదీలు: మే 20 నుంచి జూన్ 5 వరకు
- ఎంపికైన అభ్యర్థుల లిస్ట్ విడుదల: జూలై 12న
- ప్రోగ్రామ్‌లలో జాయినింగ్ తేదీలు: జూలై 20 నుంచి ఆగస్టు 8 వరకు
- వెబ్‌సైట్: www.acsir.res.in/admissions

జాబ్ కార్నర్



సీబీఎస్ఈలో గ్రూప్- ఎ, బి, సి పోస్టులు

న్యూఢిల్లీలోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్... డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 118

1. అసిస్టెంట్ సెక్రటరీ(అడ్మినిస్ట్రేషన్): 18 పోస్టులు
2. అసిస్టెంట్ సెక్రటరీ(అడకమిక్): 16 పోస్టులు
3. అసిస్టెంట్ సెక్రటరీ(స్కిల్ ఎడ్యుకేషన్): 8 పోస్టులు
4. అసిస్టెంట్ సెక్రటరీ(ట్రెయినింగ్): 22 పోస్టులు
5. అకౌంట్స్ ఆఫీసర్: 3 పోస్టులు
6. జూనియర్ ఇంజనీర్: 17 పోస్టులు
7. జూనియర్ ట్రాన్స్‌లేషన్ ఆఫీసర్: 7 పోస్టులు
8. అకౌంటెంట్: 7 పోస్టులు
9. జూనియర్ అకౌంటెంట్: 20 పోస్టులు

అర్హతలు: పోస్టును అనుసరించి విద్యార్హతలు, అనుభవం తదితర పూర్తి సమాచారం మార్చి 12న సంస్థ వెబ్‌సైట్‌లో లభ్యమవుతుంది.
ఎంపిక విధానం: రాత పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన తదితరాల ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభం: మార్చి 12
ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: ఏప్రిల్ 11
వెబ్‌సైట్: https://www.cbse.gov.in/

ఎంవోఐఎల్‌లో గ్రాడ్యుయేట్ ట్రెయినీలు

మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్, నాగ్‌పూర్... కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 44

1. గ్రాడ్యుయేట్ ట్రెయినీ(గనులు): 13
2. గ్రాడ్యుయేట్ ట్రెయినీ(మెకానికల్): 5
3. గ్రాడ్యుయేట్ ట్రెయినీ(ఎలక్ట్రికల్): 4
4. మేనేజ్‌మెంట్ ట్రెయినీ(జియాలజీ), గ్రాడ్యుయేట్ ట్రెయినీ(ప్రాసెస్): 1
5. గ్రాడ్యుయేట్ ట్రెయినీ(కెమికల్, మెటలర్జీ, మినరల్ ప్రాసెసింగ్): 3
6. మేనేజ్‌మెంట్ ట్రెయినీ(మెటీరియల్స్): 5
7. మేనేజ్‌మెంట్ ట్రెయినీ(కాంట్రాక్ట్ మేనేజ్‌మెంట్): 1
8. మేనేజ్‌మెంట్ ట్రెయినీ(పర్స్/వెల్): 5
9. మేనేజ్‌మెంట్ ట్రెయినీ(ఫైనాన్స్): 5
10. మేనేజర్(సర్వే): 2

విభాగాలు: మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, జియాలజీ, ప్రాసెస్, మెటీరియల్స్, కాంట్రాక్ట్ మేనేజ్‌మెంట్, పర్సనల్, ఫైనాన్స్, సర్వే
అర్హత: పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో బీఈ, బీటెక్, ఎంటెక్, గ్రాడ్యుయేట్, ఎంబీఏ, డిప్లొమా, పీజీ, డిగ్రీ, ఇంజనీరింగ్‌లలో ఉత్తీర్ణత.
వేతనం: నెలకు రూ.50,000 - రూ.1,60,000
వయోపరిమితి: 53 సంవత్సరాలు మించరాదు
దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 21
వెబ్‌సైట్: https://www.moil.nic.in/

బెల్‌లో ప్రాజెక్ట్ ఇంజనీర్లు

బెంగళూరులోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్... తాత్కాలిక ప్రాతిపదికన కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

1. ప్రాజెక్టు ఇంజనీర్-1: 10
2. ట్రెయినీ ఇంజనీర్-1: 11

అర్హత: పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో బీఈ, బీటెక్‌తో పాటు పని అనుభవం ఉండాలి.
వయోపరిమితి: 28 సంవత్సరాలు మించరాదు
వేతనం: నెలకు రూ.40,000- రూ.55,000
దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 23
వెబ్‌సైట్: https://bel-india.in/

ఐటీడీసీలో అసిస్టెంట్ మేనేజర్లు

భారత టూరిజం డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐటీడీసీ)... ఒప్పంద ప్రాతిపదికన కింద పేర్కొన్న ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

1. అసిస్టెంట్ మేనేజర్: 6 పోస్టులు
2. చెఫ్: 3 పోస్టులు
3. అసిస్టెంట్ మేనేజర్(ఈవెంట్స్): 2 పోస్టులు
4. అసిస్టెంట్ మేనేజర్(సివిల్): 3 పోస్టులు
5. అసిస్టెంట్ మేనేజర్(ఈఅండ్ఎం): 3 పోస్టులు
6. అసిస్టెంట్ మేనేజర్(లీగల్): 1 పోస్టు
7. అసిస్టెంట్ లెక్చరర్స్: 4 పోస్టులు

అర్హత: లా డిగ్రీ, హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా, హాస్పిటాలజీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్/మేనేజ్‌మెంట్, ఎలక్ట్రికల్/మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీతో పాటు సంబంధిత పని అనుభవం ఉండాలి.
వయోపరిమితి: 30 ఏళ్లు. అసిస్టెంట్ మేనేజర్(లీగల్) పోస్టుకు 32 ఏళ్లు మించరాదు.
జీతం: రూ.60,000
దరఖాస్తు ఫీజు: రూ.500. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ అభ్యర్థులకు ఫీజులో మినహాయింపు ఉంటుంది.
దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 14
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
వెబ్‌సైట్: itdc.co.in/

ఐఆర్ఈఎల్‌లో మేనేజర్లు

ముంబయిలోని ఇండియన్ రేర్ ఎర్త్స్ లిమిటెడ్...శాశ్వత ప్రాతిపదికన కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 10

1. మేనేజర్(టెక్నికల్)
2. డిప్యూటీ మేనేజర్(టెక్నికల్)
3. అసిస్టెంట్ మేనేజర్(టెక్నికల్)

అర్హత: ఇంజనీరింగ్ ఉత్తీర్ణతతో పాటు ఫీల్డ్‌లో పనిచేసిన అనుభవం ఉండాలి.
వయోపరిమితి: మేనేజర్ పోస్టుకు 35 ఏళ్లు, డిప్యూటీ మేనేజర్‌కు 32 ఏళ్లు, అసిస్టెంట్ మేనేజర్‌కు 28 ఏళ్లు మించరాదు.
వేతనం: నెలకు మేనేజర్‌కు రూ.60,000 - రూ.1,80,000, డిప్యూటీ మేనేజర్‌కు రూ.50,000- రూ.1,60,000, అసిస్టెంట్ మేనేజర్‌కు రూ.40,000- రూ.1,40,000
దరఖాస్తు చివరి తేదీ: మార్చి 21
ఎంపిక విధానం: ఇంటర్వ్యూ, సైకోమెట్రిక్ టెస్ట్
దరఖాస్తు రుసుము: జనరల్ అభ్యర్థులకు రూ.500. ఎస్సీ, ఎస్టీ, ఈఎస్ఎమ్ అభ్యర్థులకు మినహాయింపు ఉంటుంది.
వెబ్‌సైట్: https://www.irel.co.in/careers

ఐఐటీఎంలో నాన్ టీచింగ్ ఖాళీలు

చెన్నైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్... కింద పేర్కొన్న నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 41

1. సూపరింటెండింగ్ ఇంజనీర్: 1 పోస్టు
2. జూనియర్ టెక్నీషియన్: 40

విభాగాలు: సివిల్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, మెకానికల్, ఈసీఈ, ఈఅండ్ఐ, ఈఈ, బయాలజీ/లైఫ్ సైన్స్, బయోటెక్నాలజీ, బయోమెడికల్, జువాలజీ, ఫిజిక్స్
అర్హత: పోస్టును అనుసరించి ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఎంఈ/ఎంటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 2
వెబ్‌సైట్: https://www.iitm.ac.in/




మీకు తెలుసా?

- గ్రేట్ వాల్ ఆఫ్ చైనా పొడవు 21,196 కి.మీ. అయితే ఇందులో ఒన్ థై త్రీ వంతు పాడైపోయింది. వెడల్పు 6.5 మీటర్లు ఉంది. పది లక్షల మంది ఈ గోడను కట్టారట.
- ఆరు శతాబ్దాల క్రితమే 'ఖిన్ షీ హువాంగ్' అనే చైనా చక్రవర్తి ఈ గోడను నిర్మించారు. 16 వ శతాబ్దం దాకా ఎన్నో పునర్ నిర్మాణాలకు లోనైంది. ఇప్పటికీ నిలిచింది.
- అంతర్యుద్ధకాలంలో జనాలను కాపాడుకోవటానికి దీన్ని నిర్మించారు. కొండరాళ్లను, మట్టి ఉపయోగించి ఈ పొడవైన గోడను కట్టారు. వాస్తవానికి చైనా ఏకీకరణ కోసమే ఖిన్ ఈ పనిని తలపెట్టారు.
- 67 కుడ్య బురుజులల్లో వ్లాగ్జింగ్ అనే బురుజు సముద్ర మట్టానికి




980 మీటర్ల ఎత్తులో ఉంది.
- ఈ బురుజు తపాలా, సంజ్ఞలు చేయటం కోసం, శత్రువుల కదలికలను కనిపెట్టడానికి ఉపయోగించుకునేవాళ్లు.
- చైనాలో గొప్ప నిర్మాణం ఇదే. దాదాపు రెండు వేళ ఏళ్ల ఆయా రాజులు దీన్ని కడుతూనే ఉన్నారట.
- ఉత్తరభాగంను 'బడాలింగ్' అని పిలుస్తారు. దీన్ని ఇటుకలతో నిర్మించారు. ఎత్తు 7.8 మీటర్లు.
- 1987లో యునెస్కో వరల్డ్ హెరిటేజ్‌గా ఈ గోడను గుర్తించింది.
- పల్లెవాసులు తమ ఇళ్లు కట్టుకోవటానికి ఈ గోడ రాళ్లను తీసుకెళ్లారు. చాలా చోట్ల పాడైపోయింది. అయినప్పటికీ మానవుడు నిర్మించిన అద్భుతమైన వింతల్లో ఇదొకటిగా కీర్తింపబడుతోంది.
- చైనావాల్‌ను సందర్శించాలంటే మే మాసం నుంచి అక్టోబర్ మాసం వరకే వెళ్లాలి. ఈ సమయంలో పిల్లల సెలవులు ఉండటం వల్ల అత్యధికంగా జనాలు వస్తారు. ఎలాంటి ఇబ్బందులు కలగవు. చలికాలంలో మంచు వల్ల ఎక్కడివారు అక్కడ నిలబడిపోతారు. ఇబ్బందులకు గురవుతారు. అందుకే చలికాలం అనువుగా ఉండదు.
- ఒకరోజులోనే లక్షమంది ఈ గోడను చూడటానికి జనాలు వచ్చిన రోజులు కోకొల్లలు.
- 2700 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ గోడ పాతది అని అనిపిస్తుంది కానీ అయితే దీని బలం మాత్రం అద్భుతమే.


సరైన నీడ ఏది?



10 తేడాలను గుర్తించండి



దారి కనుక్కోండి



డైలీ సుడోకు - 251

9		6	2				5	
						3		
1			8	5				
3	6	9			1	4	8	
	8	4	6			9	7	1
				9	8			4
		3						
	5				2	6		3

సుడోకు - 250 సమాధానం

5	2	3	8	6	9	1	4	7
8	7	1	4	3	2	9	6	5
9	4	6	7	5	1	2	8	3
2	8	7	6	1	4	3	5	9
3	5	4	9	2	8	7	1	6
6	1	9	3	7	5	4	2	8
1	3	2	5	8	7	6	9	4
4	6	8	1	9	3	5	7	2
7	9	5	2	4	6	8	3	1

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.